ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-9-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 222, పేజీలు : 10+4 వెల : 8.00


మొరాకోలో పెను భూకంపం 800 మంది పైగా మృతి
5లో

ఢిల్లీ డిక్లరేషన్‌కు ఏకాభిప్రాయంతో జి-20 ఆమోదం



శనివారం న్యూఢిల్లీలో జి-20 శిఖరాగ్ర సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

# జి-20లోకి ఎయు

## భారత్ ప్రతిపాదనను ఏకగ్రీవంగా ఆమోదించిన 20 దేశాల కూటమి

### విపత్తులతో అలమటిస్తున్న ఆఫ్రికా దేశాలను అక్కున చేర్చుకున్న శిఖరాగ్ర సమావేశం

### ఆఫ్రికా యూనియన్ అధ్యక్షుడు అజాలి అస్సోమానిని ప్రధాన టేబుల్ వద్దకు ఆహ్వానించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** భారత్ అధ్యక్షతన న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న జి20 సమావేశాల తొలిరోజే భారత్ ఘనతకెక్కింది. సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఆఫ్రికా దేశాల కలలు సాకారం అయ్యాయి. 90వ దశకంలో జి20 కూటమి ఆవిర్భావంనుంచి సభ్యత్వంకోసం కృషిచేస్తున్న ఆఫ్రికాదేశాల కూటమి చివరకు తన కృషిని ఫలింపచేసుకుంది. తొలిరోజు ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆఫ్రికా దేశాల కూటమి జి20లో శాశ్వత సభ్యత్వం ఇచ్చేందుకు జి20 కూటమి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని ప్రకటించారు. అంతేకాకుండా ఆఫ్రికా యూనియన్ అధ్యక్షుడు అజాలి అస్సోమానిని ప్రధాన టేబుల్‌వద్దకు ప్రధానిమోడీ ఆహ్వానించారు. జి20లో చేరడంవల్ల ఆఫ్రికన్ దేశాలకు, ఇటు కూటమికి పరస్పరప్రయోజనాలున్నాయని చెపుతున్నారు. యుద్ధం, తీవ్రవాదం, ఆకలి, విపత్తుల బాధిత దేశాలుగా ఆఫ్రికా



ఆఫ్రికా యూనియన్ అధ్యక్షుడు అజాలి అస్సోమానిని ఆలింగనం చేస్తున్న ప్రధాని మోడీ

దేశాలను చిత్రీకరిస్తుండటాన్ని అక్కడి నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కొన్ని దేశాలుమాత్రం ఆఫ్రికాను మధ్యవర్తిగా ఉపయోగించుకుంటున్నాయి. అక్కడి సహజవనరులను దోచుకుంటు తర్వాత పక్కన పెడుతున్నాయన్న వాదన ఆఫ్రికాదేశాల్లో నెలకొంది. కీలకమైన వనరులు శక్తిసామర్థ్యాలున్న ఆఫ్రికన్ యూనియన్‌కు జి20లో శాశ్వత సభ్యత్వం కల్పించడం అంటే 55దేశాలున్న ఒక ఖండాన్ని ఒకప్రపంచశక్తిగా గుర్తించడమేనన్న అభిప్రాయం వివిధ దేశాధినేతలు వెల్లడిం చారు. జి20లో సభ్యత్వం కల్పించడంవల్ల ప్రపంచంలోనే అతిపెద్ద స్వేఛ్ఛావాణిజ్యకేంద్రంగా మారుతుంది. వాతావరణ మార్పులను ఎదుర్కొనడంలో ప్రపంచానికి అవసరమైన వనరులు ఈఖండంలో అపారంగా ఉన్నాయి. ప్రపంచంలో 60శాతం పునరుత్పాదక శక్తివనరులు, ఆఫ్రికాఖండంలో ఉన్నాయి 30 శాతానికిపైగా ఖనిజాలకుఆఫ్రికాదేశాలునిలయంగా ఉన్నాయి. ≫2

# చంద్రబాబు అరెస్టు

'స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం'లో మాజీ సిఎంను అదుపులోకి తీసుకున్న సిఐడి

నంద్యాలలో నిర్బంధంలోకి తీసుకొని విజయవాడ తీసుకు వచ్చిన పోలీసులు

రాత్రి పొద్దుపోయేదాకా విచారణ జరిపిన సిఐడి అధికారులు

న్యాయవాదుల అనుమతి కోసం అధికారులకు లిఖితపూర్వక వినతి

'సిట్' కార్యాలయానికి వచ్చిన భువనేశ్వరి, లోకేష్, బాలకృష్ణ



లాయర్లకు అనుమతి కోరుతూ పత్రం ఇస్తున్న మాజీ సిఎం చంద్రబాబు



శనివారం రాత్రి సిఐడి కార్యాలయంలో చంద్రబాబును ప్రశ్నిస్తున్న అధికారులు

**విజయవాడ/నంద్యాల, సెప్టెంబరు9 ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో మాజీ సిఎం చంద్రబాబును సిఐడి అధికారులు విచారిస్తున్నారు. రాత్రి పొద్దుపోయేంత వరకు ఈ విచారణ కొనసాగే అవకాశం ఉంది.స్కిల్ కుంభకోణ వ్యవహారంలో నంద్యాల సమీపంలో అరెస్ట్ చేసిన విపక్షనేత చంద్రబాబు శనివారం సాయంత్రం విజయవాడ సమీపంలోని కుంచనపల్లిలోని సిట్ కార్యాలయానికి తీసుకుని వచ్చారు.అక్కడ ఆసక్తి పరిణామాలు చోటు చేసుకున్నాయి. చంద్రబాబుకు తమ విచారణ సహకరించాలని సిఐడి అధికారులు కోరారు. ఆయన అభియోగాలకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నట్లు వివరించారు. విజయవాడ ఎసిబి కోర్టులో విచారణ పూర్తి స్థాయిలో జరిగిన తరువాత మాత్రమే హాజరు పరుస్తామని స్పష్టంగా వివరించి తెలిపారు. ఆయనపై 20 అంశాలకు సంబంధించి విచారించి కేసు నమోదు చేసినట్లు వివరించారు.అయితే చంద్రబాబు తనకు కొంతవిశ్రాంతి కావాలని అడిగారు. అందుకు సిఐడి అధికారులు అనుమతించారు. సీఆర్పీసీ సెక్షన్50(1) నోటీసు ఇచ్చారు. 1988 ప్రివెన్షన్ ఆఫ్ కరోప్షన్ చట్టం కింద ఆయనను అదుపులోకి తీసుకున్నారు.చంద్రబాబు కొంత విరామం తీసుకున్న తరువాత స్కిల్ స్కామ్‌లో కేసులో చంద్రబాబుకు ఆయన ఎ-1 గాను, అచ్చెన్నాయుడు ఏ-2గా అచ్చెన్నాయుడు ఇతరులు ఉన్నట్లు తెలిపారు.

అంతే కాకుండా ఈ స్కామ్‌లో ప్రమేయం ఉన్న ఒకప్పటి ఆర్థిక శాఖా కార్యదర్శి,ఐఎఎస్ అధికారి పీవీ రమేష్ ఇచ్చిన వాంగూల మ్ంగా ఆధారంగానే కేసులో మిమ్మల్ని కీలక ముద్దాయిగా చేర్చామని సీఐడీ అధికారులు చంద్రబాబుకు వివరించారు. రమేష్ అప్రూవర్‌గా మారారని చంద్రబాబుకు తెలిపారు. ఆయన వద్దు అన్నా మీరు ఈ స్కామ్‌కు అవకాశం కల్పించారని అభియోగించారు.కేసులో మీరు కీలక లబ్దిదారుగా ఉన్నారని తెలిపారు. అందుకే కేసులో చంద్రబాబును ఏ1గా చేర్చినట్లు తెలిపారు.ఆయనపై 120(బి), 166,167,418, 420,465,201,109, రెడ్‌విత్ 34,37 ఐపీసీ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.దీంతో చంద్రబాబు మీరు ఏ సెక్షన్లు పెట్టుకుంటే ఏంటీ ,తనకు ఈ ≫2







అమెరికా అధ్యక్షుడు బైడెన్‌తో బ్రిటన్ ప్రధాని సునాక్ మాటా మంతి



బైడెన్‌తో కలిసి అడుగేస్తున్న ప్రధాని మోడీ

# జి-20లోకి ఎయు

≫ లిథియి అయాన్ బ్యాటరీల తయారీలో వినియోగించే కోబాల్ట్ రిపబ్లిక్‌ఆఫ్ కాంగోలో అత్యధికంగా లభిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా లభించే కోబాల్ట్‌లో సగానికిపైగా కాంగోలోనే ఉంది. తమవనరులను వినియోగించుకుంటున్న అగ్ర రాజ్యాలు తమ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధి, ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునివ్వాలని సుదీర్ఘకాలంగా అక్కడినాయకులు కోరుతున్నారు. ఇప్పటివరకూ జి20లో ఆఫ్రికా కూటమినుంచి ఒక్క దక్షిణాఫ్రి కాకు మాత్రమే ప్రాతినిధ్యం ఉంది. ఇపుడు ఎంతో విలువైన తమ సహజవనరులు కూడా వినియో గిస్తున్న అగ్రదేశాలు తమను పరిగణనలోనికి తీసుకోవాలని కెన్యా అధ్యక్షుడు విలియంరుటో కూడా విజ్ఞప్తిచేసారు. ఆఫ్రికాయూనియన్ దేశాల్లో ఏకాభిప్రాయానికి తీసుకురావడం పెద్ద సవాలే. ఒకేమాట మీద కొనసాగుతాయా అన్నదే. ఏడాదికొకసారి ఆఫ్రికన్‌యూనియన్‌కు జి20కోసం ప్రత్యేకఅధ్యక్షుడిని ఎన్నుకుంటారు. ఆనాయకుడే జి20లో తమ గళం వినిపించాలి. ఇలాంటి సమష్టిచర్యలకు ముందుకువస్తున్న ఆఫ్రికన్ నాయకులు కొవిడ్‌మహమ్మారి అనుభవంతో ఏకతాటిపైకి వచ్చారు. వసుదైక కుటుంబంపేరుతో ఒకేభూమి, ఒకే కుటుంబం ఒకే భవిష్యత్తు నినాదంతో భారత్ నిర్వహిస్తున్న ఈసదస్సులోనే ఆఫ్రికా దేశాల చిరకాల కోరిక నెరవేరింది. జి20 కూటమిలో శాశ్వత సభ్యత్వం సాధించింది. ఇక ఆఫ్రికాలో వివాదాలతో ఉన్న పశ్చిమసహారా. ఐక్యరాజ్యసమితితోపాటు ఇతర అంతర్జాతీయ వేదికల్లో ప్రాతినిధ్యంకోసం ఒత్తిడిపెంచింది. ప్రపంచబ్యాంకు వంటి సంస్థల్లో సంస్కరణలు రావాలని వాదిస్తోంది. అమెరికాయే కాకుండా ఐరోపా దేశాలుకూడా పెట్టుబడులకు ఆసక్తితో ఉన్నాయి. చైనా ఇప్పటికే ఆఫ్రికాకు అతిపెద్దభాగ స్వామిగా ఉంది. భారీస్థాయిలో రుణాలిస్తోంది. ఇక రష్యాకూడా ఆఫ్రికా దేశాలకు ఆయుధ సరఫరాదా రుగా ఉంది.

గల్ఫ్‌దేశాలుకూడా అక్కడ భారీ స్థాయిలో పెట్టుబడులు పెడుతున్నాయి. ఇక తుర్కియే దేశం అయితే ఒక విదేశీ గడ్డపై అతిపెద్ద మిలిటరీబేస్ సోమాలియాలో ఏర్పాటుచేసింది. ఇజ్రాయిల్, ఇరాన్‌లు కూడా ఆఫ్రికా ఖండంలో తమభాగస్వా ములకోసం అన్వేషణలో ఉన్నాయి. మొత్తంగా చూస్తే ఆఫ్రికాదేశాలకు జి20లో శాశ్వత భాగ స్వామ్యం కల్పించడంలో భారత్‌దే కీలక పాత్ర. ఆదిశగా ప్రధానిమోడీ విజయం సాధించినట్లేనని ప్రపంచదేశాలు కొనియాడుతున్నాయి.



ఎండాడలోని దిశ పోలీసు స్టేషన్‌లో మాజీ మంత్రి గంటా

## మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, ఆయన కుమారుడు రవితేజ అరెస్ట్, విడుదల

**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ ఎంఎల్‌ఏ, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావును,ఆయన కుమారుడు రవితేజను విశాఖ పోలీసులు అరెస్ట్ చేసారు.నేటి తెల్లవారు జామునే విశాఖలో ఆయన నివాసానికి భారీగా చేరుకున్న పోలీసులు ఆయనను, ఆయన కుమా రుడిని అరెస్ట్ చేసారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్, అమరావతి భూముల వ్యవహారంలో గంటా ప్రమేయంపై అభియోగాలు ఉన్నాయి,ఈ క్రమంలో గంటాను, ఆయన కుమారుడిని ఎండాడలోని దిశ పోలీసు స్టేషన్‌కు తీసుకుని వెళ్లారు.దిశ ఎసిపి వివేకానంద నేతృత్వంలో గంటా శ్రీనివాసరావు, రవితేజను అదుపులోకి తీసుకు న్నారు. గంటా శ్రీనివాసరావు, రవితేజలనుంచి వాంగ్మూలం తీసుకుని అనంతరం సీర్పీసీ నోటీసులు ఇచ్చి వారిని పోలీసులు విడుదల చేసినట్లు సమాచారం ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ చంద్రబాబును అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు.దేశ రాజకీయాల్లో చంద్రబాబు కీలక చర్యను పోషించారన్నారు. జగన్‌ను జైలుకు పంపించారని చంద్రబాబును అరెస్ట్ చేయించినట్లు ఉందని గంటా వ్యాఖ్యా నించారు. అమరావతి భూముల విషయంలో మొదటి సారిగా జగన్ ఆదేశాల మేరకు తనను నిందితునిగా చేర్చారన్నారు.వచ్చే ఎన్నికల్లో జగన్‌కు డిపాజిట్లు రావాన్నారు.



# చంద్రబాబు అరెస్టు

≫ కేసుతో సంబంధం లేదని చంద్రబాబు సిఐడి అధికారులకు బదులు ఇచ్చారు.తన న్యాయవాదులను లోపలికి పిలిపించాలని ఆయన సీఐడీ అధికారులను కోరినట్లు సమాచారం అందుకు సీఐడీ అధికారులు నిరాకరించ డంతో చంద్రబాబు తన న్యాయవాదులు దమ్మాలపాటి శ్రీనివాస్,పోసాని వెంకటేశ్వర్లు దమ్మాలపాటి శ్రీనివాస్, పోసాని వెంకటేశ్వర్లు,ఎం.లక్ష్మీనారాయణ, జవ్వాజి శరత్‌చం ద్రలను కలిసేందుకు అనుమతిని కోరారు.ఏపీ సీఐడీ.సీట్ తరపున అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి లోపలికి వచ్చారు.ఈ విషయాన్ని చంద్రబాబు లేవనేత్తూ తన న్యాయవాదులకు అనుమతినివ్వాలని కోరారు.చంద్రబాబును సిఐడి కార్యాలయం తీసుకుని ఎళ్ళిన తరువాత విజయవాడలోని ఏసీబీ కోర్టుకు తీసుకుని వెళ్ళున్నుట్లు సిఐడి అధికారులు చంద్రబాబుకు తెలిపారు.సీఐడీ అధికారులు చంద్రబాబు ముందు 20 ప్రశ్నలు పెట్టారు.వాటికి చంద్రబాబుకు బదులివ్వలేదు.ఆయన విచారణకు సహకరించాలని సిఐడి అధికారులు కోరారు.దాదాపు రెండుగంటల పాటు సీఐడీ అధికారులు, చంద్రబాబు నడమ ఉత్కంఠ వాతావరణం నెలకుంది. చంద్రబాబు సీఐడీ కార్యాలయంలో ఉండగానే ఆయన భార్య భువనేశ్వరి, కుమారుడు నారా లోకేష్ అక్కడి వచ్చారు.అయితే చంద్రబాబు అయిదవ ఫ్లోరులో ఉన్నందున కొంత సేపు ఆగాలని సిఐడి అధికారులు వారిని కోరారు. అంతవరకు ఫోర్త్‌ఫ్లోర్‌లో కూర్చోవాలని కోరారు.ఈ సందర్భంలో పోలీసుల వైఖరి పట్ల లోకేష్ అసహనం వ్యక్తం చేసారు.ఈ పరిణామాల నడుమ సీఐడీ అధికారులు చంద్రబాబు తన న్యాయవాదుల వస్తేనే సీఐడీ విచారణకు స్పష్టం చేసారు.ఈ క్రమంలో న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్‌ను ఆయనను కలిసేందుకు అనుమతించారు. కనకమేడల రవీంద్రకు చంద్రబాబును కలిసేం దుకు అనుమతి లభించింది. చంద్రబాబు ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నం దున ఆయనను కలుసుకునేందుకు తరువాత అక్కడకు చేరుకున్న ఇతర కుటుంబ సభ్యులు తదితరులను అనుమతినిస్తామని సీఐడీ అధికారులు వారికి తెలిపారు. చంద్రబాబును విజయవాడ జీజీహెచ్‌కు వైద్య పరీక్షలకు తీసుకుని వెళ్లేందుకు సీఐడీ సన్నద్ధమవుతుందని సమాచారం.శాంతి భద్రతల దృష్ట్యా జీజీహెచ్ భారీ బందోబస్తు ఏర్పాటు చేసేందుకు అనంతరం ఆయన విజయ వాడ అడిషనల్ జిల్లా కోర్టు(3),ఏసీబీ ప్రత్యేక కోర్టు జడ్జి వద్ద హాజరు పరిచారు. ఆయనకు సీఐడీ తరపు న్యాయవాదులుకోర్టులో రిమాండ్‌ఇవ్వాలని కోరను న్నారు. లభిస్తున్న సమాచారాన్ని అనుసరించి ఈ రాత్రి బాగా పొద్దు పోయిన తరువాత చంద్రబాబును కోర్టు హాజరు పరుస్తారంటున్నారు.ఇప్పటికే ఢిల్లీ నుంచి వచ్చిన సిద్దార్థ లూథ్రాచేరుకుని ఉన్నారు.న్యాయమూర్తి సైతం తన ఛాంబర్‌లోనే ఎదురు చూస్తున్నారు.చంద్రబాబు న్యాయవాది చంద్రబాబును నంద్యాలల్లో ఈ ఉదయం ఆరుగంటలకు అరెస్ట్‌చేసారు. నిబంధనలను అనుసరించి రేపు ఆరుగంటలలోపుగా చంద్రబాబును కోర్టుకు హాజరు పరిచే అవకాశం ఉంది.

## జి20 అతిథులకు భారతీయ వంటకాలతో అపూర్వ విందు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: జి20** శిఖరాగ్రసదస్సులో పాల్గొనేందుకు ఢిల్లీకిచేరుకున్న దేశాధినేతలు, ఇతర అతిథులకు భారత రాష్ట్రపతిద్రౌపది ముర్ము ప్రత్యేక విందు ఏర్పాటుచేసారు. సదస్సు ప్రధాన వేదిక భారత్‌మండపంలోప్రధానిమోడీతోకలిసి రాష్ట్రపతి అతిథులకుస్వయంగా స్వాగతంపలికారు. విందులో భాగంగా ప్రపంచ అగ్రనేతలకు భారతీయ వంటకా లను రుచిచూపించారు. చిరుధాన్యాలు, పనస పండుతో చేసిన గలెట్టె, గ్లేజ్డ్ ఫారెస్ట్ మష్రూమ్, చిరుధాన్యాల వంటకాలు, కేరళ రెడ్‌రౌస్, వివిధ రకాల బ్రెడ్‌లతోపాటు ముంబయి పావ్‌కూడా అంది స్తారు. డెజర్ట్‌లో యాలకులు, ఊదలతోచేసిన మధు రిమ అనే పుడ్డింగ్; ఫిగ్‌పీచ్‌కంపోట్, అంబే మొహోర్‌క్రిస్ప్స్, పాలు గోధుమలతోచేసిననట్స్ ఉన్నాయి. పానీయాల్లో కాశ్మీరీఖావా, ఫిల్టర్‌కాఫీ, డార్జిలింగ్‌టీ, పాన్‌ఫ్లేవర్డ్ చాక్లెట్లు ఏర్పాటుచేసారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:09/09/23

DAY - SINGAM SERIES Dr No:203
1st Prize Rs.100000/- 563642
2nd Prize Rs.7000/- 56630
3rd Prize Rs.3500/-
05273 09656 34218 45738 49457
51981 53028 58851 76717 79376
4th Prize Rs.200/-
0401 4713 4747 5520 6352 6776 6824
7088 8277 8999
5th Prize Rs.100/-
0718 1009 1148 1224 1921 2810 3643
7117 7667 9460
6th Prize Rs.50/-
0009 1470 2245 4541 5750 7459 8862
0171 1504 2550 4607 5865 7658 8911
0338 1573 3033 4631 5972 7771 9143
0402 1600 3362 4653 6156 7870 9157
0430 1602 3375 4663 6232 7995 9237
0701 1612 3393 4814 6404 8068 9262
0702 1613 3512 4829 6423 8069 9368
0722 1684 3574 4839 6571 8189 9553
0833 1714 3684 5032 6576 8237 9624
0945 1827 3823 5039 6784 8326 9955
1172 1836 3905 5195 6890 8448
1267 1858 4285 5232 6927 8464
1297 1929 4311 5558 7301 8509
1316 1943 4377 5589 7446 8593
1338 2202 4491 5656 7458 8723

DAY - KUIL SERIES Dr No:203
1st Prize Rs.100000/- 658120
2nd Prize Rs.7000/- 96301
3rd Prize Rs.3500/-
10393 13851 25013 32416 36367
40519 41142 55862 81040 94139
4th Prize Rs.200/-
0133 0162 0849 2403 2861 3378 7136
8071 8677 9545
5th Prize Rs.100/-
0355 0606 1805 3200 3580 5375 5484
6787 8000 9636
6th Prize Rs.50/-
0254 1962 3422 4400 6474 7962 9549
0258 1967 3518 4530 6537 7969 9627
0422 2174 3532 4684 6583 8044 9634
0447 2194 3721 4811 6603 8200 9674
0764 2520 3727 4825 6904 8379 9684
0831 2559 3769 4841 6956 8392 9742
0951 2946 3829 4864 6962 8485 9791
0976 2966 3840 4932 6978 8505 9910
0983 3023 3934 5103 7144 9087 9939
1014 3070 3959 5599 7287 9112 9987
1048 3184 3993 5717 7324 9122
1453 3225 4217 5735 7472 9143
1461 3258 4234 6079 7484 9252
1474 3314 4260 6114 7578 9412
1797 3359 4367 6235 7676 9418

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:09/09/23

DAY - ROSA SERIES Dr No:203
1st Prize Rs.100000/- 491172
2nd Prize Rs.7000/- 76282
3rd Prize Rs.3500/-
22751 24038 31905 38540 51821
60938 74398 77493 87071 95831
4th Prize Rs.200/-
0123 2918 4605 5121 7417 7767 8564
9557 9777 9962
5th Prize Rs.100/-
0314 4669 4965 6062 7516 7644 8776
8806 8927 9767
6th Prize Rs.50/-
0033 1538 3037 4510 5750 7902 8530
0073 1654 3157 4606 5869 7952 8590
0095 1689 3268 4676 5876 7962 8607
0316 2053 3473 4741 5912 8110 8720
0346 2091 3600 4810 6064 8128 9183
0751 2118 3608 4871 6760 8135 9262
0871 2130 3732 5015 6990 8154 9569
0890 2208 3924 5109 7086 8175 9608
0979 2279 3959 5359 7117 8184 9848
1000 2531 4053 5376 7181 8219 9880
1129 2551 4086 5549 7233 8271
1147 2572 4107 5578 7529 8284
1221 2651 4213 5611 7601 8370
1424 2743 4310 5705 7646 8450
1509 2793 4463 5707 7789 8523

DAY - DEAR SERIES Dr No:203
1st Prize Rs.100000/- 942800
2nd Prize Rs.7000/- 05453
3rd Prize Rs.3500/-
15877 43767 51879 52986 53189
72743 88817 95089 97449 99308
4th Prize Rs.200/-
0763 2240 3977 4769 5973 6726 7172
7650 7747 8513
5th Prize Rs.100/-
1945 4402 5507 6382 7723 8168 8276
8694 8896 9498
6th Prize Rs.50/-
0076 1679 3320 4763 5933 7725 9378
0114 2007 3489 4859 5983 7753 9552
0436 2013 3635 4965 6161 7849 9611
0598 2033 3697 5098 6211 7909 9612
0658 2035 3895 5122 6335 8125 9674
0667 2268 3905 5124 6371 8126 9736
0892 2429 4152 5209 6456 8387 9768
0956 2436 4166 5256 6501 8418 9862
0998 2472 4250 5330 6599 8517 9871
1172 2500 4349 5371 6640 8648 9885
1197 2882 4362 5547 6759 8761
1370 2978 4389 5641 6917 8852
1380 3098 4603 5671 7204 8906
1415 3173 4701 5804 7218 9068
1561 3271 4709 5863 7642 9187

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:09/09/23

DAY - THANGAM SERIES Dr No:203
1st Prize Rs.100000/- 858267
2nd Prize Rs.7000/- 82873
3rd Prize Rs.3500/-
10893 12969 15103 23870 34343
40059 55811 73342 91035 98011
4th Prize Rs.200/-
1336 4432 4682 4886 5231 5486 6573
6925 8726 8802
5th Prize Rs.100/-
0068 0085 0772 1215 2752 3806 4260
4500 5631 8458
6th Prize Rs.50/-
0054 1191 3055 4612 5977 7699 8857
0104 1204 3149 4723 6083 7744 8894
0200 1589 3461 4756 6295 7882 9104
0218 1590 3640 4909 6591 8041 9152
0225 1616 3668 5098 6616 8059 9182
0272 1641 3728 5408 6635 8240 9339
0315 1942 3748 5500 6690 8241 9427
0467 2126 4021 5615 6771 8339 9451
0567 2258 4111 5685 6984 8372 9506
0711 2331 4185 5696 7141 8575 9566
0850 2556 4282 5719 7161 8639
0853 2702 4304 5747 7239 8652
0873 2751 4360 5753 7269 8706
0895 2833 4531 5758 7338 8759
0905 2870 4578 5893 7515 8817

DAY - VAIRAM SERIES Dr No:62
1st Prize Rs.50000/- 672999
2nd Prize Rs.7000/- 52441
3rd Prize Rs.3500/-
01805 23007 23773 59780 63377
65712 75594 76474 77091 77143
4th Prize Rs.200/-
1165 1743 3378 3501 4888 5303 6956
7934 8386 9506
5th Prize Rs.100/-
1021 2545 2592 3438 4092 6941 7601
7915 9123 9695
6th Prize Rs.50/-
0096 0956 2556 3877 5101 6874 8941
0155 0961 2572 4065 5278 7425 8996
0168 0996 2657 4077 5348 7436 9064
0181 1092 2712 4234 5394 7480 9089
0217 1129 2795 4241 5429 7488 9225
0252 1394 2909 4277 5539 7503 9271
0312 1591 2921 4313 5874 7635 9516
0389 1729 3032 4392 5985 7873 9793
0507 1842 3055 4497 6038 7931 9852
0630 2006 3089 4519 6165 8222 9859
0684 2077 3210 4723 6230 8246
0724 2163 3241 4738 6254 8300
0835 2237 3368 4884 6308 8338
0836 2314 3800 4901 6364 8706
0930 2465 3864 5019 6800 8724

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:09/09/23

DAY - NALLANERAM SERIES Dr No:203
1st Prize Rs.50000/- 137530
2nd Prize Rs.7000/- 72322
3rd Prize Rs.3500/-
20960 27298 38867 40764 41600
49123 50713 74642 83029 86515
4th Prize Rs.200/-
0263 0958 1091 1958 2232 2569 3947
8594 8667 9184
5th Prize Rs.100/-
1535 3009 3555 3806 4159 4324 5132
5133 9389 9620
6th Prize Rs.50/-
0076 1816 3008 3931 6293 7870 9069
0197 1858 3054 3952 6457 8011 9237
0259 1897 3109 4220 6494 8065 9486
0378 1907 3134 4307 6633 8173 9503
0425 1945 3276 4355 6673 8272 9719
0457 1969 3485 4471 6879 8516 9750
0492 2158 3540 4482 6975 8532 9799
0737 2200 3543 4485 7045 8615 9851
0966 2329 3634 4533 7384 8645 9852
1048 2611 3693 5185 7475 8648 9876
1384 2696 3753 5491 7522 8720
1468 2843 3770 5611 7548 8820
1529 2884 3791 5660 7580 8860
1552 2935 3874 5675 7640 8985
1640 2950 3907 6240 7772 9034

DAY - MANI SERIES Dr No:62
1st Prize Rs.50000/- 494327
2nd Prize Rs.7000/- 89627
3rd Prize Rs.3500/-
12753 13367 14882 19237 29413
32160 80405 83511 89797 98351
4th Prize Rs.200/-
1299 1550 1644 2928 3993 5142 6510
6887 7784 8754
5th Prize Rs.100/-
0276 2520 4070 5693 6953 7206 7817
7978 9259 9433
6th Prize Rs.50/-
0052 1380 2863 4466 5945 7297 8746
0099 1415 2895 4671 6032 7504 8807
0139 1614 2977 4799 6146 7513 8843
0485 1620 3059 4807 6151 7637 8941
0572 2032 3177 5008 6162 7687 9267
0629 2350 3185 5021 6269 7725 9575
0693 2526 3282 5229 6275 7756 9743
0703 2552 3324 5273 6414 7869 9768
0932 2557 3371 5413 6459 7891 9848
1013 2642 3715 5481 6564 7953 9868
1101 2650 3924 5482 6587 8084
1151 2682 3967 5535 6624 8194
1204 2717 4097 5637 6783 8498
1298 2757 4243 5673 7109 8545
1379 2768 4396 5871 7274 8687

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:09/09/23

DAY - KUMARAN SERIES Dr No:203
1st Prize Rs.50000/- 333335
2nd Prize Rs.7000/- 25944
3rd Prize Rs.3500/-
01519 07574 23252 25766 25796
37212 51208 62331 73573 85028
4th Prize Rs.200/-
0758 1006 1169 1831 1859 2134 2197
3429 4873 8859
5th Prize Rs.100/-
0808 0912 2600 2929 3561 4185 4557
4569 5278 7549
6th Prize Rs.50/-
0027 1307 2668 4658 5795 7452 9071
0086 1358 2698 4726 5973 7502 9367
0091 1367 2986 4850 6003 7554 9369
0149 1446 3090 5069 6022 7616 9486
0206 1629 3175 5076 6116 7748 9524
0289 1752 3198 5162 6152 7758 9566
0338 2109 3758 5170 6279 8178 9583
0494 2225 3927 5370 6297 8290 9597
0638 2235 3959 5425 6404 8357 9700
0844 2261 4184 5563 6578 8534 9985
0945 2287 4399 5582 6778 8558
1019 2290 4408 5609 7043 8736
1053 2380 4549 5660 7047 8791
1205 2405 4566 5686 7080 8796
1287 2647 4625 5691 7136 9048

DAY - VISHNU SERIES Dr No:203
1st Prize Rs.50000/- 867175
2nd Prize Rs.7000/- 53985
3rd Prize Rs.3500/-
03068 20783 25687 28501 31968
42943 53141 59437 81715 95137
4th Prize Rs.200/-
1258 2041 2643 2675 2966 4019 5716
7429 9036 9057
5th Prize Rs.100/-
0791 0894 2557 2889 3343 4497 5474
6266 7396 8042
6th Prize Rs.50/-
0089 1796 3208 4954 5954 7807 9005
0143 1799 3324 4987 5970 8081 9115
0329 1892 3419 5096 5971 8146 9171
0347 2086 3534 5124 6292 8196 9409
0390 2140 3903 5190 6496 8271 9506
0658 2182 3905 5271 6531 8310 9691
0690 2234 3977 5345 6678 8349 9753
0709 2240 4309 5349 7197 8359 9819
1301 2324 4434 5400 7371 8381 9926
1315 2352 4466 5468 7513 8449 9958
1445 2481 4535 5519 7560 8553
1677 2619 4690 5532 7680 8555
1713 2655 4704 5558 7697 8615
1722 2784 4828 5594 7707 8745
1737 3151 4855 5832 7741 8951

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:09/09/23

SWARNALAXMI SERIES Dr No:203
1st Prize Rs.50000/- 527805
2nd Prize Rs.7000/- 49728
3rd Prize Rs.3500/-
16844 27141 38913 49219 51406
51731 62322 73402 84646 95728
4th Prize Rs.200/-
0207 0849 0931 1620 3876 4784 5618
8059 8263 8799
5th Prize Rs.100/-
0635 2376 3981 5463 5702 6548 6785
6991 8539 9598
6th Prize Rs.50/-
0083 1439 2673 4119 6020 7499 9252
0097 1543 2797 4160 6144 7569 9560
0114 1739 2799 4376 6221 7597 9582
0167 1854 2809 4511 6308 7886 9610
0210 1876 2851 4686 6357 7972 9695
0228 1903 2855 4871 6373 8062 9722
0450 1923 2937 4892 6474 8152 9742
0485 1942 3057 5117 6774 8219 9786
0545 2019 3258 5161 6858 8410 9815
0854 2064 3438 5207 6895 8529 9978
0885 2274 3536 5393 7045 8725
0967 2397 3594 5465 7143 8798
1042 2552 3679 5471 7259 8957
1055 2566 3864 5596 7375 9018
1315 2597 3865 6011 7461 9111

DAY - LION SERIES Dr No:62
1st Prize Rs.50000/- 672270
2nd Prize Rs.7000/- 61511
3rd Prize Rs.3500/-
15405 26617 37659 48794 59616
61399 61878 72642 83594 94459
4th Prize Rs.200/-
1480 1793 2962 5223 5282 6737 6888
8252 9177 9539
5th Prize Rs.100/-
0776 0881 1246 2161 5542 6591 8112
8437 8501 9585
6th Prize Rs.50/-
0086 1079 2626 4254 5684 7482 8828
0121 1459 2645 4378 5844 7525 8947
0135 1495 2663 4458 5938 7699 9099
0177 1542 2690 4544 6136 7848 9170
0182 1686 2904 4661 6274 8079 9279
0222 1976 3077 4888 6296 8091 9427
0366 2074 3249 4958 6530 8106 9668
0369 2172 3372 5074 6786 8212 9688
0538 2179 3470 5337 6878 8216 9707
0686 2205 3617 5376 6965 8328 9848
0855 2206 3750 5418 7035 8456
0865 2269 3809 5427 7095 8578
0922 2306 3961 5462 7300 8647
1056 2354 3983 5489 7335 8723
1074 2601 4016 5560 7365 8737



పోలీసులు అడ్డుకొనడంతో శనివారం రాత్రి జగ్గయ్యపేట ప్రాంతంలో రోడ్డుపైనే పడుకుని ఆందోళన జరిపిన పవన్ కల్యాణ్

## గరికపాడు చెక్‌పోస్టు వద్ద పవన్‌ను అడ్డుకున్న పోలీసులు

**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** హైదారాబాద్ నుంచి విజయవాడ జెఎస్పీ నేత పవన్ కల్యాణ్ బయలు దేరారు.ఆయనకు జగ్గయ్యపేట సమీపంలో జెఎస్పీ నేత నాదెండ్ల మనోహార్ నేతృత్వంలో జనసేన కార్యకర్తలు స్వాగతం పలికారు.అక్కడ పవన్ కల్యాణ్ విజయవాడకు బయలుదేరారు.పవన్ కల్యాణ్ శనివారం సాయంత్రం హైదరాబాద్ నుంచి విజయవాడకు ప్రత్యేక విమానంలో బయలుదేరారు.అయితే ఆయన వస్తే సున్నిత పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని పోలీసులు విమానయానశాఖకు లేఖ రాసారు.దాంతో హైదారాబాద్ బేగంపేట నుంచి బయలుదేరాల్సిన పవన్ ప్రత్యేక విమానం టేకాప్ కాలేదు.దాంతో ఆయన తన విజయవాడ ప్రయాణాన్ని రద్దు చేసుకున్నట్లు ప్రకటించారు.తరువాత వ్యూహత్మకంగా రోడ్డు మార్గంలో విజయవాడ బయలు దేరారు. ప్రస్తుతం ఆయన విజయవాడ వైపుకు కాన్వాయ్‌గా దూసుకుని వెళ్తున్నారు.అయితే ఆయన ప్రయాణాన్ని గరికపాటి చెక్‌పోస్టు ఇవతల నందిగామ ఏసీపీ జనార్దన్‌నాయుడు ఆధ్వర్యంలో జగ్గయ్యపేట సమీపంలో అడ్డుకుని వెనక్కు పంపిస్తున్నారు.ఈ క్రమంలో జనసేన కార్యకర్తలు భారీగా అక్కడకు చేరుకు న్నారు.వారికి పోలీసులకునడుమ తోపులాట చోటుచేసుకుంది. పవన్ కల్యాణ్‌ను వెనక్కు వెళ్ళిపోవాలకు విజ్ఞప్తి చేస్తున్నారు.అయితే ససేమీరా అంటూ ముందుకు దూసుకుని వెళ్తున్నారు. విజయవాడకు వెళ్లాలంటే వీసా.పాస్‌పోర్టు కావాలా అంటూ పోలీసులను నిలదీసారు.కార్యకర్తలు సైతం పోలీసులపై తెగబడుతున్నారు.పవన్ పోలీసులు అడ్డుకుంటున్నా కార్యకర్తల నడుమ ముందుకు వస్తున్నారు.

## విజయవాడ ఎసిబి కోర్టు వద్ద ఉద్రిక్తత

### రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు అరెస్ట్‌ను ఖండిస్తూ టిడిపి నిరసనలు

**విజయవాడ,సెప్టెంబరు9, ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబును ఎసిబి కోర్టులో హాజరుపర్చనున్న నేపథ్యంలో విజయవాడలో ఉద్రిక్తత నెలకుంది.చంద్రబాబును స్కిల్ స్కామ్‌లో నిందితునిగా అభియోగిస్తూ ఆయనను సీఐడీ అరెస్ట్ చేసింది.ఆయన విజయవాడకు నంద్యాల నుంచి రోడ్డు మార్గంలో విజయవాడ తరలిస్తున్నారు,ఆయనను విజయవాడ సమీపంలో సిట్ కార్యాలయంలో హాజరుపరుస్తారు.జీజీహెచ్‌లో వైద్య పరీక్షలు నిర్వహిస్తారు,అక్కడ నుంచి ఆయనను విజయవాడ సీఐడి కోర్టుకు తరలిస్తారని భావించారు.అయితే కోర్టుకు శెలవు కారణంగా ఆయన ఏసీబి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు వెల్లడించారు.

దీంతో ఈ కోర్టుకు భారీ సంఖ్యలో తెలుగు మహిళా కార్యకర్తలు అక్కడికి పెద్ద సంఖ్యలో చేరుకున్నారు.ప్రభుత్వానికి,సీఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు.దీంతో పోలీసులు వారిని అరెస్ట్ చేయడంతో ఉద్రిక్తత నెలకొంది,ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా పోలీసులు కోర్టు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు.కోర్టు వైపు రహదారుల్లో వెళ్ళేవారిని తనిఖీ చేయడంతో పాటు ఆ పరిసరాల్లో వాహనాల రాకపోకలన నిలిపివేసారు.ఇక చంద్రబాబు విజయవాడకు తరలిస్తున్న దారిపొడుగున టీడీపీ కార్యకర్తలు కాన్వాయ్‌ను అడ్డుకునే ప్రయత్నం చేసారు.ఇదే సమయంలో నారా లోకేష్ రాజోలు నుంచి విజయవాడ చేరుకున్నారు.

విజయవాడ ఏసీబీ కోర్టులో చం ద్రబాబు తరపున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్ద లూథ్రా వాదనలు వినిపిస్తారు,ఇప్పటికే ఆయన ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు.చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో టీడీపీ కీలక నేతలందరిని గృహనిర్బంధం చేసారు. అయినప్పటికి టీడీపీ కార్యకర్తలు రాస్తారోకోలు,టైర్లు దహనం వంటి చర్యలకు పాల్పడ్డారు.పోలీసులు ముందస్తుగా అప్రమత్తమై వారి చర్యలను అడ్డుకున్నారు.

## వారం - వర్జ్యం

**10-9-2023 ఆదివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, వర్షఋతువు, కృష్ణ పక్షం
ఏకాదశి రా.09-50; పునర్వసు సా.5.06
వర్జ్యం రా.2.04-3.52
దుర్ముహూర్తం సా.4-34-5.23
శుభ సమయం ఉ.7.30-8.20
రాహుకాలం సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** కొత్త కార్యక్రమాలు చేపడతారు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి.

**వృషభం:** ఆర్థిక పరిస్థితులు అనుకూలిస్తాయి. అన్ని వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ముఖ్య సమాచారం అందుతుంది.

**మిథునం:** ఆస్తి తగాదాలు పరిష్కారమవుతాయి. ఆర్థిక ఇబ్బందుల నుండి బయట పడతారు. వ్యాపారాలలో ఒడిదుడుకులు తొలగుతాయి.

**కర్కాటకం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆప్తులను కలిసి ఆనందంగా గడుపుతారు. శుభ వార్తలు అందుకొంటారు.

**సింహం:** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. రుణాలు తీరుస్తారు. కీలక సమాచారం అందుతుంది.

**కన్య:** పెట్టుబడులకు అనుకూలం. గృహ, వాహన యోగం. విందు-వినోదాల్లో పాల్గొంటారు. వ్యాపారాలు అభివృద్ధి.

**తుల:** కీలక సమాచారం అందుకొంటారు. వివాదాలకు దూరంగా ఉండండి. స్వల్ప ధన లాభం. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** కుటుంబ సమస్యల నుండి బయట పడతారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**ధనుస్సు:** ఆస్తి వివాదాలు తీరి ఊరట చెందుతారు. వాహన యోగం. అరుదైన ఆహ్వానాలు అందుకుంటాయి.

**మకరం:** కొత్త మిత్రులు పరిచయం అవుతారు. సంఘంలో గౌరవం లభిస్తుంది. సొంత నిర్ణయాలు శ్రేయస్కరం.

**కుంభం:** మిత్రుల నుండి ఒత్తిడులు ఎదురైనా అధిగమిస్తారు. దూర ప్రయాణాలు లాభిస్తాయి. వస్తు లాభం.

**మీనం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. నూతన విద్యావకాశాలు లభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బుకాయించినంత మాత్రాన నిందితుడు కాకుండా పోడు

## రెండేళ్లపాటు దర్యాప్తు చేసి, పక్కా ఆధారాలతో స్కిల్‌స్కామ్‌లో సిఐడి చంద్రబాబును అరెస్ట్ చేసింది: ప్రభుత్వ సలహాదారు సజ్జల



**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** తప్పు చేయలేదని బుకాయించినంత మాత్రాన స్కిల్ స్కామ్‌లో నిందితుడు కాకుండా పోడని ప్రభుత్వ సలహాదారులు, వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు. ఆయన అవినీతిపై పారదర్శకంగా జరిగిన దర్యాప్తులో చంద్రబాబు అరెస్ట్ అయ్యారన్నారు. టిడిపి అధినేత, అసెంబ్లీ విపక్షనేత చంద్రబాబు నాయుడు అరెస్ట్‌పై సజ్జల రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేసారు.ఆయన నోటీసులు లేకుండా, కేసు లేకుండా అరెస్ట్ చేసారనడం ప్రజలను తప్పుద్రోవ పట్టించడానికేన్నారు.ఒక కీలక వ్యక్తిని అరెస్ట్ చేసేటప్పుడు దర్యాప్తుసంస్థలు ఆషామాషీగా ఉంటాయనుకోవడం సరికాదన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో చంద్రబాబుపై అవినీతి ఆరోపణలు చేస్తూ ఆయనను సిఐడి నంద్యాల సమీపంలో అరెస్ట్ చేసింది. ఆయనను సిఐడి కోర్టు ముందు హాజరు పర్చేందుకు విజయవాడ సిఐడి కోర్టు తీసుకుని వస్తున్నారు. ఈ సందర్భంలో చంద్రబాబు తనను అన్యాయంగా అరెస్ట్ చేసారని,ఇది ఒక కుట్రపూరిత చర్యని అభియోగించారు.ఆయనకు వ్యాఖ్యలకు స్పందనగా తాడేపల్లిలోని వైఎస్సార్సీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సజ్జల మాట్లాడుతూ చంద్రబాబు ఆర్థిక నేరస్తుడన్నారు.ఇప్పటికిప్పుడుగా ఆయనను అరెస్ట్ చేయలేదన్నారు.ఈ కేసు చాలా బలీయంగా ఉందన్నారు,దాదాపు రెండేళ్ల కిందటే ఎఫ్ఐఆర్ నమోదు అయిందన్నారు.2021 డిసెంబర్9న సిఐడి ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. 2017-18లోనే జీఎస్టీ డిఐజినేతృత్వంలోని బృందం రూ.215కోట్లు దారిమళ్లినట్లు బయటపెట్టిందన్నారు.

ఎఫ్ఐఆర్ కంటే ముందే జీఎస్టీ నిఘాలో స్కామ్ బయటపడిందన్నారు. స్కాంలో అప్పటి సిఎంగా ఉన్న చంద్రబాబు పాత్ర ఉందనే బలమైన సాక్ష్యాలు సిఐడి దగ్గర ఉన్నాయన్నారు. డొల్లకంపెనీల ద్వారా నిధుల తరలించే ఆరోపణలున్నాయన్నారు. ఎఫ్ఐఆర్‌కు మందే స్కామ్ బయటపడింది. తేది లేని ఎంవోయూ కుదుర్చుకున్నారు.జీవో ప్రకారం ఏదీ జరుగలేదన్నారు.అన్ని పక్కకు పెట్టారన్నారు.ఇది నూటికి నూరుశాతం అప్పటి ప్రభుత్వ ఎయిడెడ్ స్కాం అన్నవిషయం స్పష్టమైందన్నారు. ఎంఓయూ అయ్యాక ఉన్నతాధికారులు కుడా అభ్యంతరం వ్యక్తం చేసారు.నోట్‌ఫైల్స్ లో కుడా అధికారులు ఇదే విషయాన్ని ప్రస్తావించార్నారు.డిజైన్‌టెక్ ద్వారా హావాల డబ్బు టిడిపి వాళ్ల ఖాతాల్లోకి వెళ్లిందని సిఐడి గుర్తించిందన్నారు, చంద్రబాబు ఆదేశాల ప్రకారమే స్కాం జరిగిందన్నారు. ఆధారాలు గుర్తించిన తరువాతనే సిఐడి దర్యాప్తు చేస్తోందన్నారు. ఆరోపణలు ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించడం సాధారణం అన్నారు. రెండేళ్లుగా సాగుతున్న దర్యాప్తు కేసులో ఇప్పుడు కూడా చంద్రబాబును ప్రశ్నించకపోతే ఎలా? అన్నారు. డబ్బు ఎటు నుంచి ఎటు వెళ్లిందనేది తేలడానికి సమయం పట్టిందన్నారు.లబ్ధిదారు కూడా చంద్రబాబు అని తేలడంతో అరెస్ట్ చేసార న్నారు. కరుణానిధిని అరెస్ట్ చేసినట్లు అర్ధరాత్రి ఏమీ అరెస్ట్ చేయలేదన్నారు,పకడ్బందీగా ప్లాన్ చేసిన స్కామ్ కేసులోనే చంద్రబాబు అరెస్ట్ అయ్యా రన్నారు.

చంద్రబాబు అరెస్ట్ విషయంలో అసలు విషయం పక్కకు వెళ్లేలా టిడిపి నేతలు గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. చంద్రబాబు అరెస్ట్‌లో ఎలాంటి దురుద్దేశాలు లేవన్నారు.

బలమైన ఆధారాలను సిట్ వేసామన్నారు. ఈ విషయంలో సిఎం జగన్ ప్రభుత్వం ఎంతో సమన్వయంతో ఉందన్నారు. దర్యాప్తు సంస్థలు ఎంతో స్వేచ్ఛగా దర్యాప్తు చేస్తు న్నాయన్నారు. స్వాతంత్ర్య భారతదేశంలో అత్యంత హేయమైనది ఆర్థిక నేరమన్నారు.స్కీమ్ పేరుతో స్కామ్‌ను చంద్రబాబు చేసారన్నారు.ఆర్థిక నేరాల్లో నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ఎఫ్ఐఆర్‌లో పేరులేదని చంద్రబాబు ఎవరిని డబాయిస్తున్నాడన్నారు. ఈ స్కామ్‌లో చంద్రబాబు పాత్ర ఉందన్న విషయం అందరికి తెలిసిన సంగతన్నారు. చంద్రబాబుపై సిఎం జగన్ ఎంతో ఓర్పుతో వ్యవహరించారన్నారు.వ్యక్తిగత కక్షసాధింపుకు వెళ్లని స్వాభావం సిఎం జగన్‌దన్నారు.దర్యాప్తులోనే బాబు ప్రమేయం ఉంటే బయటకు రావాలని ఆయన భావించారన్నారు. రాజకీయ ప్రమేయం ఉండకూడదనే సిఎం జగన్ రెండేళ్లు ఆగారని, చంద్రబాబు మాత్రం ఈ విషయంలో డబాయించి బయట పడాలని బయటపడాలని చూస్తే చంద్రబాబు అది సాధ్యం కాదన్నారు.



# తిరుమల నడకమార్గాల్లో 'కంచె' ఏర్పాటు ప్రతిపాదనలపై నిపుణుల కమిటీ

**తిరుమల, సెప్టెంబరు 9ప్రభాతవార్త ప్రతినిధి:** దట్టమైన శేషాచలం అటవీప్రాంతాన్ని విడదీసి మధ్యలో తిరుమలకు కాలినడక మార్గాలను (మెట్ల దారి)ఏర్పాటుచేసిన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రస్తుతం క్రూరమృగాల బారినుండి భక్తులను రక్షించడానికి చర్యలకు ఉపక్రమించింది. శేషాచలం అడవిలో ఉన్న చిరుతలు, ఎలుగుబంట్లు, రేసు కుక్కలు తదితర క్రూరమృగాలతోబాటు ఏనుగులు, హైనాలు వంటి వన్యమృగాలు సంచారం ఉంది. ఈ మధ్యకాలంలో చిరుతలు ఘాట్‌రోడ్లలో, కాలినడక మార్గాల్లో సంచరిస్తూ భక్తులను భయపెట్టడం, ఏకంగా దాడిచేయడం, చంపి తినేయడం వంటి దారుణాలకు పాల్పడ్డాయి. ఈ నేపథ్యంలో కాలినడక మార్గాల్లో భక్తుల రక్షణ చర్యలపై టిటిడి, అటవీశాఖ ప్రత్యేక దృష్టి సారించాయి. క్రూర మృగాల బారినుండి కాపాడటానికి తాత్కాలికంగా ట్రాప్ కెమెరాలు ఏర్పాటుచేయడం, కదలికలను గమనించడం, బోనులు ఏర్పాటుచేసి చిరుతలను పట్టివేయడం జరుగుతోంది.

ప్రస్తుతం నడక మార్గాల్లో చిరుతల సంచారం పెద్దగా లేకపోయినా అడవిలో సంచరిస్తూ ఆహారం, నీటికోసం దారితప్పి జనావాసాల్లోకి వచ్చేస్తున్నాయి. అవకాశం దొరికితే దాడిచేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి,. ఈ ఘట నల నేపథ్యంలో తిరుమలకు వచ్చే కాలినడక భక్తుల రక్షణకు

### 12న మెట్లమార్గాలు పరిశీలన

మరింతగా ఫోకస్‌చేస్తున్నారు. నడకదారి భక్తులకు రక్షణ కల్పించేందుకు మెట్లమార్గాల్లో ఇరువైపులా ఇనుపకంచే ఏర్పాటు ప్రతిపాదనలు టిటిడి తయారుచేసి కేంద్రానికి, రాష్ట్రానికిపంపారు. క్రూర మృగాల కదలికలు నియంత్రించడానికి, మెట్ల మార్గాల్లో రాకుండా చూసేందుకు కంచే ఏర్పాటు శరణ్యమని భావిస్తున్నారు. దీనిపై నిపుణుల కమిటీ ఈనెల 12వతేదీ తిరుపతికి చేరు కుని తిరుపతిలో స్థానికంగా ఉన్న టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, సిసిఎఫ్ నాగేశ్వరరావు, డిఎఫ్ఒ సతీశ్‌రెడ్డి, టిటిడి డిఎఫ్ఒ శ్రీనివాసులుతో కలసి మెట్లమార్గంలో నడచివెళ్లి పరిశీలించనున్నారు.

ఆతరువాత నిపుణుల కమిటీ సమావేశమై తీసుకునే నిర్ణయాలపై చర్చించనుంది. గోవింద అంటూ దేశ విదేశాల నుండి అలిపిరి మార్గంలో 8కిలోమీటర్లు, శ్రీవారిమెట్టుమార్గంలో 4కిలోమీటర్లు అటవీప్రాంతంలోనే నడచివచ్చే భక్తుల భద్రతే మొదటి ప్రాధాన్యతగా తీసుకుని అటవీప్రాంతంలోని నడకమార్గాల్లో మరింత చర్యలు తీసుకునేందుకు, కంచే ఏర్పాటు శాశ్వత పరిష్కారమని భావిస్తున్నారు. మరీ 12వ తేదీ నిపుణుల కమిటీ పరిశీలన తరువాత ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది చూడాల్సిందే.

# టిడిపి శ్రేణులపై పోలీసుల లాఠీఛార్జి, పలువురికి తీవ్రగాయాలు

**చిలకలూరిపేట,సెప్టెంబరు9,ప్రభాతవార్త:** చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి శ్రేణులపై పోలీసులు శనివారం లాఠీఛార్జిచేశారు. ఈ లాఠీఛార్జిలో నాదెండ్ల, చిలకలూరిపేటలకు చెందిన టిడిపి మండల అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మదన్‌మోహన్, టిడిపి నాయకులు జంపనిరామారావు, అమరా మణి కుమార్, రాజశేఖర్, షేక్ జానీ, వేములపల్లి శరత్, డాక్టర్ ఎండి హానీఫ్‌లకు తీవ్రగాయాలు అయ్యాయి. వీరందరూ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా వీరందరిని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ అన్ని విధాలుగా అండదండలుగా ఉంటుందని ప్రత్తిపాటి వారికి తెలిపారు.

# ఎక్కడికక్కడ అరెస్టులు

**నెల్లూరు సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడుని శనివారం తెల్లవారుజామున నంద్యాలలో అరెస్టు చేశారు. దీంతో నెల్లూరు జిల్లావ్యాప్తంగా టిడిపినేతలు నిరసనలు, ధర్నా నిర్వహించారు. మాజీ మంత్రులు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీనువాసులురెడ్డి తదితరులను పోలీసులు హౌస్ అరెస్టుచేశారు. జిల్లావ్యాప్తంగా ముఖ్యనేతలను హౌస్ అరెస్టుచేశారు.

అన్ని మండలకేంద్రాల్లో టిడిపి నేతలు ధర్నాలు, ఆందోళనలు చేయడంతో వారిని పోలీసులు అరెస్టుచేశారు.కార్పొరేటర్లను సైతం వాళ్లవాళ్ల గృహాలు నిర్భంధాలు చేశారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని గృహనిర్భంధంలో ఉంచాలని పోలీసులు ప్రయత్నించగా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి, పోలీసులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది.

# ప్రజాస్వామ్యానికి చీకటిరోజు : పత్తిపాటి

## చంద్రబాబు అరెస్ట్‌తో జగన్ అన్ని హద్దులు దాటేసారు

### నిరంకుశం మితిమీరినప్పుడు తిరుగుబాటు అనివార్యం



**చిలకలూరిపేట, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో ఎమర్జెన్సీని మించిన పరిస్థితులు నెలకొన్నాయని, హిట్లర్, గడాఫీలను మించిన అరాచకం నడుస్తుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. శనివారం ఆయన నివాసంలో ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు ఆరెస్ట్‌తో జగన్‌అన్నిహద్దులు దాటేసారని, చంద్రబాబు అక్రమ అరెస్ట్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి చీకటిరోజు అని పేర్కొన్నారు.

స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబును ఏ చట్ట ప్రకారం అరెస్ట్‌చేశారని ఆయన ప్రశ్నించారు. ఆధారాలు లేకుండా కేసులు బనాయించి అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో కుంభ కోణం జరిగిందనే ప్రచారం తప్ప ఇందులో ఏలాంటి వాస్తవం లేదన్నారు. ఇది కావాలని రాజ కీయకక్షతో చేసినపని అని ప్రత్తిపాటి మండిపడ్డారు.

చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ నిరసన తెలిపేందుకు వెళ్లకుండా ఆయనను పోలీసులు ఇంట్లోనే నిర్బందించారు. తెల్లవారకముందే ప్రత్తిపాటి ఇంటిముందు పోలీసులు పహారా కాసారు.ప్రశ్నించేవారిని అక్రమంగా అరెస్ట్‌చేసి జైళ్లలో వేస్తున్నారని, నిరంకుశత్వం మితిమీరినప్పుడు తిరుగుబాటు అనివార్య మవుతుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

జగన్ నిరంకుశ, అరాచకచర్యలకు ప్రజాకోర్టులో మూల్యం చెల్లించుకోకతప్పదని ప్రత్తిపాటి హెచ్చరించారు. ఈ అక్రమ అరెస్ట్ న్యాయస్ధానాలలో కూడా నిలబడదన్నారు. ముఖ్యమంత్రి చేతిలో చట్టం ఉందనిఅక్రమంగా అరెస్ట్‌చేస్తే న్యాయస్ధానంలో న్యాయం జరుగుతుందన్నారు. నేను జైలుకు వెళ్లి వచ్చానుకదా అని, ప్రతిపక్ష నాయకుడిని కూడా జైలులో ఉంచాలనే దురుద్దేశంతో చంద్రబాబుపై అక్రమ కేసులు ముఖ్యమంత్రి బనాయించారని అయన విమర్శించారు. నిజాయితికి నిలువుటద్దం అయిన చంద్రబాబును ఇలాంటి అక్రమకేసులు ఏమీచేయలేవని ఈ సందర్భంగా ప్రత్తిపాటి వివరించారు.

# మాజీమంత్రి పత్తిపాటి హౌస్ అరెస్టు



ప్రత్తిపాటితో చర్చిస్తున్న పట్టణ, రూరల్ సిఐలు రాజేశ్వరరావు, వై అచ్చయ్య

**చిలకలూరిపేట, సెప్టెంబర్9, ప్రభాతవార్త:** చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసన తెలుపుతారనే ఉద్దేశంతో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు నివాసాన్ని శనివారం వేకువఝామునుంచే పోలీస్ బృందం ఇంటిముందు పహారాగా ఉన్నారు. అనంతరం పట్టణ సిఐ జి రాజేశ్వరరావు, రూరల్‌సిఐ వై అచ్చయ్య, పట్టణ ఎస్ఐ ఎం మోహన్‌లు ప్రత్తిపాటి నివాసానికి వచ్చి నోటీసులు అందించి మిమ్మల్ని హౌస్ అరెస్ట్ చేస్తున్నామని, ఇంటినుంచి బయటకు వెళ్లవద్దని కోరారు. కొంచెం సేపు ఆ నోటీసునుప్రత్తిపాటి తీసుకోకుండా ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని ప్రశ్నించారు. మీరు బయటకు వస్తే శాంతిభద్రతల సమస్య వస్తుందని అందుకనే హౌస్ అరెస్ట్ చేస్తున్నామని వివరించారు.

అనంతరం నోటీస్‌మీద సంతకం చేశారు. అయినప్పటికి టిడిపి శ్రేణులు వందలాదిమంది ప్రత్తిపాటి నివాసానికి చేరుకొని చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# శ్రీకాళహస్తి టిడిపి వర్గాల్లో అలజడి

## గృహనిర్బంధాలు, అరెస్టులు



మాజీ ఎంఎల్ఏ ఎస్‌సివి నాయుడు, కార్యకర్తలను అడ్డుకుంటున్న అర్బన్ సిఐ అంజూయాదవ్

**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో శనివారం ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది.శనివారం ఉదయం తెలుగుదేశం పార్టీ నాయకుడుచంద్రబాబుఅరెస్టు చేసినట్లు వార్తలు వెలువడటంతో తెలుగుదేశం వర్గాల్లో అలజడి చోటు చేసుకుంది. అయితే ఎప్పుడు ఎం జరుగుతుందో అని ముందుజాగ్రత్తగా పోలీసులు స్పందించారు. తెలుగుదేశం నాయకులను గృహ నిర్బంధం చేసారు.మరి కొందరిని అరెస్టులు చేసారు. దాంతో ఉద్రిక్తత చోట చేసుకుంది.పలుచోట్ల దేశం ద్వితీయశ్రేణి నాయకులు ఆందోళనకు దిగగా పోలీసులు వారిని అరెస్టు చేసారు.ఉదయం 10గంటల వరకు ఆర్‌టిసి బస్సులను డిపోల్లోని గ్యారేజిలకే పరిమితం చేసారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద భారీ ఎత్తున పోలీసులు మోహరించారు.ఉదయం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పార్లమెంట్‌నియోజకవర్గ మహిళా నాయకురాలు చక్రాల ఉష బైఠాయించారు. ఆమెను అక్కడ నుంచి తొలగించుటకు టూటౌన్ ఎస్ఐ మహేష్‌బాబు వారి సిబ్బంది పోరాటం చేసినంత పని అయ్యింది. అలాగే అక్కడ ధర్నా చేస్తున్న మాజీ మార్కెటింగ్ కమిటి ఛైర్మెన్ రంగినేని చెంచయ్యానాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్,మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ మిన్నల్ రవి,ఇతర ద్వితీయ శ్రేణి నాయకులును అదుపులో తీసుకున్నారు.

**మాజీ ఎంఎల్ఏ గృహనిర్బంధం: ఇన్‌చార్జి అరెస్టు**

శ్రీకాళహస్తిలో చంద్రబాబు అరెస్టు వార్తలు దావాలనలంలా వ్యాపించాయి. సూర్యోదయానికి ముందే పోలీసులు విధి నిర్వహణలో నిమగ్నమయ్యారు. శ్రీకాళహస్తి టౌన్ సిఐ అంజూయాదవ్ వారి సిబ్బంది రంగంలో దిగారు. పట్టణానికి చెందిన మాజీశాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు ఇంటిని చుట్టుముట్టారు. ఆయనను గృహనిర్బంధం చేసినట్లు ప్రకటించారు.అక్కడ కార్యకర్తలు నల్ల కండువాలు ధరించి ఆందోళనకు పూనుకున్నారు.

ఈ సందర్భంగా ఎస్‌సివి నాయుడు మాట్లాడుతూ ఒక విజన్ గల నాయకుని ఇలా చేయటం తగదన్నారు. రాజకీయాల్లో హత్యలుండవని ఆత్మహత్యలే ఉంటాయని వివరించారు. ఆధారాల్లేని కేసులతో పబ్బం గడుపుకొనుటకు ప్రయత్నించటం దుస్సాహసం అన్నారు.ఇక శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బొజ్జల సుదీర్‌రెడ్డిని పోలీసులు అదుపులో తీసుకొని సత్యవేడు పోలీసు స్టేషన్‌కు తరలించారు.కాగా ఏర్పేడు మండల కేంద్రంలో ధర్నా చేస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి వారి గురువారెడ్డిని పోలీసులు అదుపులో తీసుకున్నారు. తొట్టంబేడు మండలంలో 36మందిపై టూటౌన్‌లో 47 మందిపై కేసులు నమోదు చేయగా శ్రీకాళహస్తి టౌన్‌లో ముందుజాగ్రత్త చర్యలుగా అదుపులో తీసుకున్నారు.

# చంద్రబాబు అరెస్ట్ అక్రమ చర్య

## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి



**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ అక్రమాల కేసులో ఎఫ్ఐఆర్‌లో చంద్రబాబు పేరు కూడా పేర్కొనలేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశరి తెలిపారు.కనీసం ఆయన నుంచి వివరణ కుడా తీసుకోలేదన్నారు,.అరెస్ట్ సమయంలో సరైన విధానాలు పాటించలేదన్నారు. ఈ వ్యవహారాన్ని బిజెపి తీవ్రంగా ఖండించింది. సిఎం జగన్ ప్రభుత్వం విపక్షాలపై కక్ష సాధింపు వైఖరితో వ్యవహరిస్తుందన్నారు, ఆయన పట్ల పోలీసులు వ్యవహార సరళి ఎంత మాత్రం బాగోలేదన్నారు,వారు విధివిధానాలకు భిన్నంగా ప్రభుత్వం ఎజెంట్లుగా పనిచేయడం సరికాదన్నారు. ఈ విషయంపై విపక్షాలతో కలిసి పోరాటం చేస్తామన్నారు. చంద్రబాబు అరెస్ట్‌ను బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యకుమార్ తీవ్రంగా ఖండించారు.ఆయన అరెస్ట్ అక్రమన్నారు.ఈ వ్యవహారంలో ప్రభుత్వం వ్యవహార సరళీ సరిగా లేదన్నారు. విపక్షాలపై అణచివేత చర్యలకు పాల్పడుతుందన్నారు.

# ఉమ్మడి చిత్తూరుజిల్లాలో తెలుగుతమ్ముళ్ల ఆందోళన

## పలువురు ముఖ్యనేతల గృహనిర్బంధం

### తిరుపతి,కుప్పంలో సిఎం జగన్ దిష్టిబొమ్మల దగ్ధం

### మధ్యాహ్నం డిపోలోనేఆర్టీసి బస్సులు



**తిరుపతి,సెప్టెంబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశంపార్టీ అధినేత, జాతీయ అధ్యక్షుడు మాజీ సిఎం చంద్రబాబునాయుడును సిఐడి పోలీసులు అరెస్టుచేయడంతో ఆయన సొంత జిల్లా ఉమ్మడిచిత్తూరు జిల్లావ్యాప్తంగా తెలుగు తమ్ముళ్లు ఆందోళన చేపట్టారు. తిరుపతి,కుప్పం ప్రాంతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దిష్టిబొమ్మలను టిడిపి నేతలు దగ్ధం చేశారు. దీంతో రెండు చోట్ల ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. తిరుపతి రీజియన్ పరిధిలో అన్ని డిపోల్లో ఆర్టీసి బస్సులు మధ్యాహ్నం వరకు డిపోకే పరిమితమయ్యాయి. ముందస్తుగా శనివారం వేకువజామునుండే 14 నియోజకవర్గాల్లో టిడిపి ముఖ్యనేతలు, ద్వితీయశ్రేణినాయకులు, పలువురు కార్యకర్తలను పోలీసులు గృహనిర్భందం చేశారు. సాయంత్రం 5గంటల వరకు బయటకు రానీయకుండా గట్టి బందోబస్తు చర్యలు తీసుకున్నారు. 2019కు ముందు అప్పటి టిడిపి ప్రభుత్వంలో స్కిల్ డెవలప్‌మెంట్ స్కీమ్‌లో అక్రమాలు, అవినీతి జరిగిందనే ఆరోపణలపై 2020లో ఈ కేసు నమోదైంది. ఈకేసు విచారణలో భాగంగా ఇటీవల అధికార వైఎస్సార్సీ ప్రభుత్వం ప్రతిపక్ష టిడిపి నేతలను టార్గెట్‌చేసి ఇబ్బందిపెడుతోందని తిరుపతిలో టిడిపి నాయకులు భగ్గుమన్నారు. నంద్యాల పర్యటనలో ఉన్న చంద్రబాబును అర్థరాత్రి సిఐడి పోలీసులు ఇబ్బంది పెట్టి అక్రమంగా అరెస్టు చేశాన్నారు. దీన్ని నిరసిస్తూ శనివారం ఉదయం నుండి తిరుపతి, చిత్తూరు. కుప్పం, పుంగనూరు, పలమనేరు, శ్రీకాళహస్తి, నగరి,పుత్తూరు ప్రాంతాల్లో టిడిపి నాయకులు శాంతియుత నిరసన తెలిపేందుకు రోడ్డుపైకి చేరారు. అప్పటికే పలువురు ముఖ్యనేతలందరినీ ఉమ్మడి చిత్తూరుజిల్లాలో పోలీసులు గృహనిర్భందం చేయడంతో శాంతియుత వాతావరణం నెలకొంది. దీనికితగ్గట్లు కొందరు బలమైన కార్యకర్తలు రోడ్డుపైకి వచ్చి తిరుపతిలోని పాత నగరపాలకసంస్థ కార్యాలయం వద్ద సిఎం జగన్ దిష్టిబోమ్మను దగ్ధం చేశారు. విషయం తెలుసుకున్న తిరుపతి పోలీసులు అక్కడకు చేరుకుని దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కార్యకర్తలపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేశారు. టిడిపి ముఖ్యనేతలైన అమరనాథరెడ్డి, మబ్బుదేవనారాయణరెడ్డి, సుగుణమ్మ, నరసింహయాదవ్, సూరాసుధాకర్‌రెడ్డి, పుష్పావతియాదవ్, శ్రీదర్‌వర్మ, ఆర్‌సి మునికృష్ణ,సింగంశెట్టి సుబ్బరామయ్య తదితరులను గృహనిర్భందం చేసి సాయంత్రం విడుదల చేశారు. ఆ తరువాత చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ టిడిపి శ్రేణులు తిరుపతిలోని వెస్టు పోలీసుస్టేషన్ ముందు బైటాయించి నిరసన తెలిపారు.



టిడిపి శ్రేణులకు వాహనం వద్ద దారి ఇవ్వమని చెపుతున్న చంద్రబాబు

# జాతీయ రహదారిపై గంటపాటు ఆగిన చంద్రబాబు కాన్వాయ్

## నిర్బంధాలు, లాఠీచార్జిలను దాటి అధినేతకు అండగా టిడిపి శ్రేణులు రాస్తారోకో

**చిలకలూరిపేట, సెప్టెంబరు 9,ప్రభాతవార్త:** మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా శనివారం ఉదయం జాతీయ రహదారిపై నియోజకవర్గపరిధిలోని టిడిపి శ్రేణులు వేలాదిగా పాల్గొని గంటసేపు జాతీయరహదారిని స్తంభింపచేశారు. చంద్రబాబును జాతీయ రహదారి మీదుగా విజయవాడ తీసుకువెళుతున్న సమాచారం తెలుసుకోవడంతో టిడిపి శ్రేణులను ప్రత్తిపాటి సమీకరించి చంద్రబాబు కాన్వాయ్‌ను జాతీయ రహదారిపై నిలిపివేసి, నిరసన వ్యక్తం చేయడంలో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావుపూర్తిస్థాయిలో సక్సెస్ అయ్యారు. చంద్రబాబునాయుడు జాతీయ రహదారిమీదుగా వస్తూ మార్టూరుకు సమీపంలో వచ్చిన సమాచారాన్ని తెలుసుకొని ప్రత్తిపాటి నివాసం వద్దనున్న వేలాదిమంది కార్యకర్తలు వేరువేరు మార్గాలగుండా జాతీయ రహదారిపైకి చేరుకున్నారు. పోలీసులు విడివిడిగా చేరుకున్న టిడిపి శ్రేణులను అడ్డుకోవడం కష్టమైంది.జాతీయ రహదారిపై అన్నక్యాంటీన్‌కు చెందిన వాహనాన్ని, మరొకప్రక్కన కొన్ని జీపులను టిడిపి శ్రేణులు అడ్డుపెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఇది తెలుసుకున్న పోలీసులు రాంగ్‌రూట్‌లో చంద్రబాబు వస్తున్న వాహనాన్ని మరలించడాన్ని తెలుసుకోవడంతో రెండవవైపుకూడా టిడిపి శ్రేణులు చేరుకొని కాన్వాయ్‌ను అడ్డుకున్నారు. దాదాపు గంటపాలు నిలిపివేయడంతో పోలీసులు ఏమీచేయలేని పరిస్థితులలో చంద్రబాబునాయుడు వాహనం నుంచి బయటకు వచ్చి కాన్వాయ్‌కి దారి ఇవ్వవలసినదిగా టిడిపి శ్రేణులకు నచ్చచెప్పడంతోటిడిపి శ్రేణులు కాన్వాయ్‌కు దారి ఇచ్చారు. ఇదే అదనుగా కాన్వాయ్‌ని వేగంగా పోలీసులు తరలించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాలు, పట్టణపరిధిలోని నాయకులు, కార్యకర్తలు వేలాదిగా పాల్గొన్నారు.

వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆరోగ్య శాఖలోని అన్ని స్థాయిల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. అత్యవసర సేవలకు ఎక్కడా అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు. గర్భిణుల ఆరోగ్యాలపై దృష్టి సారించాలని, కేసీఆర్ కిట్ డేటా ఆధారంగా డెలివరీ డేట్ తెలుసుకొని ముందస్తుగా ఆసుపత్రులకు తరలించాలన్నారు. 102, 108 వాహన సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాల న్నారు. పాముకాటు, కుక్కకాటు ముందులను అన్ని పీహెచ్‌సీల్లో అందుబాటులో ఉంచామని, ఎక్కడా లేవని



మాట రావొద్దని మంత్రి అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉంటుంది కాబట్టి జిల్లా వైద్యాధికారులు పంచాయతీ, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నివారణ చర్యలు తీసుకోవాలని మంత్రి హరీష్ రావు ఆదేశించారు. జిల్లాస్థాయిలో పరిస్థితులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మలేరియా, డెంగీ కేసులు నమోదైతే తక్షణ వైద్య సేవలు అందేలా చూడాలని వైద్యాధికారులను మంత్రి ఆదేశించారు. అవసరమైన చోట ఓపీ సేవలను పెంచాలని ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేసి సేవలందించాలని మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు.

# విస్తరిస్తున్న సీజనల్ వ్యాధులు

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రంలో కొద్దిరోజుల వరకు కురిసిన భారీ వర్షాలు, వరదలతోపాటు ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలకు వరదలు తోడవడంతో సీజనల్ వ్యాధులు మరింత పెరుగుతున్నాయి. ప్రతి ఏడాది ఉండే డెంగ్యూ, మలేరియాతోపాటు ఈ సారి కొత్తగా కండ్ల కలక కూడా రాష్ట్రంలో తోడై ప్రజలను ఇబ్బందులకు గురిచేసింది. సీజనల్ వ్యాధులతోపాటు వైరల్ జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైరల్ ఫీవర్ ఇంట్లో ఒక్కరికి వస్తే ఇంటి మొత్తానికి వస్తున్న పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇక ఈ సీజనల్ వ్యాధులైతే ఏజెన్సీ ప్రాంతాల్లో మరీ దారుణంగా ఉన్నాయి. మన్యం ప్రాంతాల్లో గూడేలకు గూడేలు వైరల్ జ్వరాలతో బాధపడుతున్నాయి. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల కారణంగానే సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా మానవ జీవన శైలిలో మార్పుల కారణంగా క్యాన్సర్ రోగుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోంది. వారికి సాధారణంగా ఉండే దీర్ఘకాలిక వ్యాధుల కారణంగా క్యాన్సర్ కూడా వారికి సోకుతోంది. అయితే ఇది వారికి సోకినట్టు కొన్ని సందర్భాల్లో త్వరగా తెలియడం లేదు. దీంతో వ్యాధి ముదిరిన తరువాత తెలియడంతో ప్రమాదకర స్థాయికి వెళుతున్నాయి. తద్వారా మరణాలు కూడా సంభవిస్తున్నాయి. కాబట్టి క్యాన్సర్‌ను ముందుగానే తెలుసుకునేలా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. రాష్ట్రంలో ఈసారి సీజనల్ వ్యాధులకు తోడుగా కండ్లకలక కూడా తోడయింది. కండ్ల కలక కూడా అంటు వ్యాధి కావడం.. సీజనల్ వ్యాధిగా ఉండటంతో ఇంట్లో ఒకరికి రాగానే త్వరగా అందరికీ అంటుకొని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కళ్ల కలక కేసులు కూడా కొనసాగుతున్నాయి. హైరాబాద్‌లోని సరోజినీదేవి కంటి ఆసుపత్రితోపాటు ఎల్వీప్రసాద్ ఆసుపత్రిలోనూ కేసులు కొనసాగుతున్నాయి. ఒక్క సరోజిని ఆసుపత్రిలోనే రోజుకు 50 వరకు నమోదవుతున్నట్టు తెలుస్తోంది. కళ్ల కలక కేసులు తెలంగాణలోనే కాకుండా అటు ఆంధ్రప్రదేశ్‌తోపాటు ఒడిశాలోనూ కొనసాగుతున్నాయి.

వర్షాకాలంలో వైరస్ ఇన్ఫెక్షన్స్ లలో కళ్ల కలక కూడా ఉందని వైద్యులు చెబుతున్నారు. వర్షాల వల్ల గాలిలో తేమ, చెమ్మ కారణంగా వైరస్, ఫంగల్ ఇన్ఫెక్షన్లు వ్యాపిస్తుంటాయని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం కళ్ల కలకతో హాస్పిటల్‌కి వస్తున్న బాధితుల్లో ఎక్కువ మందికి అడెనో వైరస్ వంటి ప్రత్యేక వైరస్ కారణమని పరీక్షల్లో తేలినట్టు కంటివైద్యులు చెబుతున్నారు. వైరస్ వల్ల వచ్చే ఫోలిక్యులర్ కళ్ల కలకతో కంటి చూపునకు ప్రమాదం లేదని వైద్యులు చెబుతున్నారు.



అలాగని నిర్లక్ష్యం చేయకూడదని సూచిస్తున్నారు. ఈ సీజన్‌లో కళ్లను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యులు చెబుతున్నారు. బయట నుంచి వచ్చాక గోరువెచ్చని నీటితో కళ్లు, ముఖం కడుక్కోవాలని వైద్యులు సూచిస్తున్నారు. తీవ్రమైన కళ్ల కలక విషయంలో అప్రమత్తత అవసరమని డాక్టర్లు చెబుతున్నారు. కళ్ల కలక ఎక్కువ ఇబ్బందికరంగా ఉంటే తప్పకుండా వైద్యులను సంప్రదించాలని నిపుణులు చూపిస్తున్నారు. దేశవ్యాప్తంగా కరోనా పాజిటివ్ కేసులు గత కొద్ది రోజులుగా స్థిరంగా ఉండంతోపాటు.. రాష్ట్రంలోనూ ఒకటి, రెండు తప్ప నమోదు కావడం లేదు. కానీ కరోనా కేసులు పెరగకపోయినప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా డెంగ్యూ, వైరల్ ఫీవర్, కండ్ల కలక కేసులు పెరుగుతున్నాయి. రాష్ట్ర రాజధాని

హైదరాబాద్‌తోపాటు అన్ని జిల్లాల్లోనూ డెంగ్యూ కేసులు నమోదవడంతోపాటు విష జ్వరాలు పెరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్న ఔట్ పేషంట్లలో ఎక్కువ కేసులు డెంగ్యూవి ఉంటున్నాయి. ఆ తరువాత వైరల్ ఫీవర్ కేసులు ఎక్కువగా ఉంటున్నాయి. ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ చేరుతున్న వారిలో కూడా డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసి ఆగిపోయిన తరువాత ఇపుడు తిరిగి వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాల్లో వరద నీరు నిలిచి ఉండటంతో వాటిలో పుట్టే దోమల కారణంగా డెంగ్యూ జ్వరాలు ప్రబలుతున్నాయి. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో అయితే చెప్పాల్సిన అవసరమే లేదు. వీటితోపాటు హైదరాబాద్ లోని బస్తీల్లోనూ నీరు నిల్వఉన్న ప్రాంతాల్లో డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రోజు డెంగ్యూ కేసులు 12వేల నుంచి 15వేల వరకు నమోదవుతున్నట్టు వైద్య శాఖ గణాంకాల ద్వారా తెలుస్తోంది. నమోదైన కేసుల్లో డెంగ్యూ చికిత్స అందించాల్సిన కేసులు 40 శాతానికిపైగా ఉంటున్నాయి. రాష్ట్రంలో డెంగ్యూ కేసులు పెరగడానికి ప్రధాన కారణం గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో కురిసిన భారీవర్షాలే. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా చాలా చోట్ల నీరు నిల్వ ఉంది. నీరు నిల్వ ఉండటంతో ఆ నీటిలో పుట్టే దోమల ద్వారా డెంగ్యూ వ్యాధి ప్రబలుతుంది. డెంగ్యూ వ్యాధి పగలు కుట్టే దోమల వల్లనే వస్తుందని వైద్యులు చెబుతున్నారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని నిల్వ ఉన్న నీటిలో లార్వా పెరగకుండా చర్యలు తీసుకుంటే డెంగ్యూను నివారించడానికి అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఒకవేళ ఏదైనా పరిస్థితుల్లో డెంగ్యూ జ్వరం వస్తే వెంటనే చికిత్స

తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చికిత్స తీసుకోవడంలో ఆలస్యం చేసినా చికిత్సలో అలసత్వం ప్రదర్శించినా డెంగ్యూ ఫీవర్ సీరియస్ అయ్యే ప్రమాదం ఉంటుందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డెంగ్యూ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. డెంగ్యూ లక్షణాల్లో ప్రధానంగా విపరీతమైన జ్వరం, ఒళ్లు నొప్పులు, కనుగుడ్లలో నొప్పులు ఉంటాయని.. అలాగే చర్మంపై దద్దర్లు వస్తుంటాయని వైద్యులు చెబుతున్నారు. డెంగ్యూగా గుర్తించిన వెంటనే చికిత్సను తీసుకోవల్సి ఉంటుంది. డెంగ్యూ ఫీవర్‌కు సాధారణ జ్వరంచికిత్స తీసుకుంటే సరిపోదని వైద్యులంటున్నారు. సాధారణ జ్వరం ఒకటి, రెండు రోజుల్లో తగ్గిపోతుందని.. కానీ డెంగ్యూ ఫీవర్ మాత్రం 3, 4 రోజుల తరువాత పెరిగే అవకాశం ఉంటుందని.. ఇంకా సీరయస్ అయితే బ్లడ్ ప్లేట్‌లెట్స్‌ను ఇవ్వాల్సి వస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. డెంగ్యూ ఫీవర్‌ను వెంటనే గుర్తించకపోతే శరీరంలోని ఊపిరితిత్తులు, మూత్రపిండాలపై ప్రభావం పడే అవకాశం ఉంటుందని ఇంకా ఎక్కువైతే మెదడుపై కూడా ఎఫెక్ట్ పడే ప్రమాదం ఉంది. ఇది మరీ ఎక్కువైతే మృత్యువాత పడే అవకాశం కూడా ఉంటుందని వైద్యులంటున్నారు. డెంగ్యూ ఫీవర్‌పై ప్రజలు అవగాహన కల్పించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. డెంగ్యూ ఫీవర్ ప్రధానంగా దోమల వలన వస్తుండటంతో దోమలు లేకుండా చూసేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు చెబుతున్నారు. అలాగే దోమలు నిల్వ ఉండే ప్రాంతాలు.. బస్తీల్లో ఫాగింగ్‌ను చేపడుతున్నారు. గ్రామాల్లోనూ ఫాగింగ్ చేయడంతోపాటు నీరునిల్వ ఉండకుండా పంచాయతీరాజ్ శాఖ వారితో వైద్య, ఆరోగ్య శాఖ సమన్వయంతో పనిచేస్తుంది. అలాగే నీరు నిల్వ ఉండకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడేగా పాటించాలని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలను వాడాలని ప్రచారం చేయడంతోపాటు ఏజెన్సీ ప్రాంతాల్లో దోమ తెరల పంపిణీ కూడా చేపడుతున్నారు. అలాగే డెంగ్యూ ఫీవర్‌పై పరీక్షలను నిర్వహించడంతోపాటు ప్రతి గ్రామంలోనూ జ్వర పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. దగ్గు, జలుబు, జ్వరం, ఒళ్లు నొప్పులు ఉంటే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య చికిత్సలను తీసుకోవాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. ●

తమిళనాడు

# ఎందుకీ వివాదం!

**ఎ.వి.వి ప్రసాద్**

ఉదయనిధి స్టాలిన్ అనే తమిళమంత్రి చేసిన ఒక వ్యాఖ్య చినికిచినికి గాలి వానగా మారుతోంది. వారం రోజుల క్రితం చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మానికి వ్యతిరేకంగా కొన్ని వ్యాఖ్యలు చేయడం, అవి కొందరిలో ఆగ్రహావేశాలను కలిగించడంతో కొన్ని చోట్ల పరిస్థితులు ఉద్రిక్తంగా మారడం చాలామందిలో ఆందోళన కలిగించాయి. ఆయన ఆ మాటలు ఏ సందర్భంలో అన్నారు. ఎందుకన్నారన్నది వదిలేసి ఆందోళనలు ప్రారంభించడంతో అది దేశవ్యాప్తంగా కూడా సంచలనం కలిగించింది. ఒకరి తర్వాత ఒకరు వివాదాన్ని పొడిగించడంతో అది ఇప్పుడు ఓ పెద్ద జాతీయ సమస్యగా కూడా మారుతోంది. రాజకీయ రంగంలోని వారే గాక ఇతర సామాజిక రంగాలకు చెందిన మరికొందరు ముఖ్యులు కూడా 'తమవంతు' ఆజ్యంపోయడంతో వివాదం ఆరకుండా రగులుతోంది. నిజానికి దానిపై ఇంత రాద్ధాంతం అవసరమా? అనే అభిప్రాయం కూడా చాలా మందినుంచి వినిపిస్తోంది. గత శనివారం (2, సెప్టెంబర్) 'తమిళనాడు అభ్యుదయ రచయితలు, కళాకారుల అసోసియేషన్' అనే సంస్థ చెన్నైలో ఒక కార్యక్రమం ఏర్పాటు చేసింది. దానికి ఉదయనిధిని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఆయన మంత్రి, దానికితోడు ముఖ్యమంత్రి స్టాలిన్ కుమారుడు కావడంతో అతిథి మర్యాదలు బాగానే లభించాయి. ఆయనకు రాజకీయ అనుభవం, ప్రసంగాలు చేసేఅనుభవం రెండూతక్కువే. కానీ వచ్చినవేదిక అభ్యుదయ కళాకారులది కావడంతో దానికి తగ్గట్లుగా మాట్లాడాలి గనుక సనాతన వాదానికి వ్యతిరేకంగా ఓనాలుగు మాటలు మాట్లాడారు. అయితే ఆ మాటల్లో కొంచెం శ్రుతిమించడంతో అదే పెద్దవివాదానికి దారితీసింది. సనాతన భావజాలాన్ని వ్యతిరేకించాలనీ, సనాతనధర్మం డెంగ్యూ, మలేరియా, కరోనా వైరస్ వంటిదనీ, దాన్ని పూర్తిగా తొలగించడం అవసరమనీ కొంచెం ఆవేశంగానే మాట్లాడారు. రాజకీయాల్లోకి రాకముందు సినిమా రంగంలో కొంత కృషిచేసిన ఉదయనిధి (45)కి కొంత నాటకీయంగా మాటలు పలికే అలవాటుండడంతో ఈ

ప్రసంగం కూడా అదే ఫక్కీలో సాగింది. ఆయన పార్టీ డిఎంకె కావడం, తాత కరుణానిధి ద్రవిడ ఉద్యమ నేతల్లో ముఖ్యుడు కావడంతో ఉదయ నిధి మాటల్లో కూడా ఆ ఛాయలే కనిపిస్తాయి గనుక సనాతనధర్మం మనకు పనికిరాదన్నట్లుగా ఆయన ప్రసంగం సాగింది. కుల, మతాలకు వ్యతిరేకంగా ద్రవిడ ఉద్యమం సాగిందనీ, పెరియార్ రామస్వామి, కరుణానిధి వంటి అగ్ర నేతల బాటల్లో సాగాలనీ, అక్కడకు వచ్చిన వారందరికీ ఓ సందేశం కూడా ఇచ్చారు. నీట్ పరీక్షలను వ్యతిరేకిస్తూ ఇటీవల స్టాలిన్ అనేక ప్రకటనలు చేసిదేశ వ్యాప్తంగా అందరి దృష్టిలో పడడంతో ఉదయనిధికూడా ఆ తరహాలోనే ఈ ప్రసంగం కూడా చేశారు. మామూలుగా అయితే ఆయన ప్రసంగాన్ని ఎవరూ ఎక్కువ పట్టించుకొనే వారు కాదు. ఎందుకంటే



ఉదయనిధి స్టాలిన్

డిఎంకె నాయకులు ఎప్పుడు ఎక్కడ మాట్లాడినావారి ప్రసంగాలు మూసలోపోసినట్లు అదేవిధంగా ఉంటాయి. కానీ దేశంలో ఎన్నికల వాతావరణం కనిపిస్తుండడంతో ఆయన ప్రసంగం ఒక్కసారిగా పెద్దరాజకీయ దుమారాన్నే రేపింది. దానిపై వెంటనే బిజెపి, కొన్ని హిందూ సంఘాలు కత్తులునూరడంతో అదిదేశమంతా చర్చనీయాంశమైపోయింది. 'సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడం చాలదు, దాన్ని పూర్తిగానిర్మూ లించాలి' అని ఉదయనిధి చేసిన మరో వ్యాఖ్యకూడా అగ్గిని రాజేసింది. అమిత్ షావంటి అగ్రనేతలుకూడా కామెంట్లు చేయడంతో చిన్నవారందరికి ధైర్యంవచ్చి యథాశక్తి వివాదాన్ని 'లైవ్'లో ఉంచుతూ వచ్చారు. దానితో సనాతనవాదులు, దానిని వ్యతిరేకించేవారుగా రెండు వర్గాలు ఆరోపణలు, ప్రత్యారోపణలు మొదలుపెట్టారు. అయోధ్యకు చెందిన ఓ స్వామిజీ కూడా రంగంలోకి ప్రవేశించి ఉదయనిధి తలనరికితెస్తే పదికోట్లు ఇస్తానంటూ చేసిన ఓ ప్రకటన వివాదం ఎలా పక్కదారి పడుతున్నదో తెలియచేస్తుంది. ధర్నాలు, దిష్టిబొమ్మల దగ్ధాలు మొదలయ్యాయి. ఈ ఆందోళనలు పెరుగుతున్నదశలో ప్రధాని మోడీ స్వయంగా స్పందించడం, దానిపై ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రతిస్పం దించడంతో ఇరువైపులనుంచి మరింతగా వాదోప వాదాలు పెరిగాయి. ఈమధ్యలో ఒకచోట కేంద్రమాజీ మంత్రి రాజా (డిఎంకె)కూడా మరికొన్ని సమిధలుపేర్చుతూ'సనాతన ధర్మం క్షయ, హెచ్ఐవి వంటి' దంటూమరో తీవ్రమైన వ్యాఖ్యనుచేశారు. పెరుగుతున్న వేడిని దృష్టిలోఉంచుకొని దయానిధి 'నాఉద్దేశం అదికాదు, మీడియాలో వక్రీకరించారు' అంటూ కప్పదాటు యత్నాలుచేస్తుండగా, రాజా వంటివారు సమస్యను ఎగదోసే యత్నం చేయడం ఆశ్చర్యకరంగా కనిపిస్తుంది. బిజెపి సీనియర్ నేత ప్రకాష్‌జావ్డేకర్ వివాదాన్ని మరికొంచెముందుకు తీసుకువెళ్తూ, 'ఉదయనిధి సనాతన ధర్మాన్నేకాదు, మొత్తం దేశప్రజలందరిని అవమానించారంటూ మరింత నిశితంగా విమర్శించడంతో దీనినిమొత్తం ప్రజలందరి సమస్యగా మార్చి వేస్తారేమోననే ఆందోళన కనిపిస్తోంది. ఏదిఏమైనా, ఒక పాత అభిప్రాయంతో (బహుశా, ద్రవిడ సిద్ధాంతం కూడా సనాతనం దశకు వచ్చిందేమో!)వివాదాన్ని సృష్టించడానికి ప్రయత్నించడం, అది రకరకాల రంగుల్ని పులుముకొని దేశంలో ఇంకే సమస్యలేదన్నట్లుగా పెద్ద సమస్యగా పరిణమించడం ప్రస్తుత సంక్షుభిత వాతావరణంలో అవసరం లేదనేచెప్పాలి. అది బహిరంగ సభకాదు. ద్రవిడకజగం, డిఎంకె అభిమానుల కార్యక్రమం గనుక అక్కడి ప్రసంగాలను అంతకే పరి మితంచేసి వదిలివేయడమే ఉత్తమం. అయినా సనాతన ధర్మంకాని, దాని అనుయాయులుగాని అంతబలహీనులు కాదుకదా! ఏదో జరిగిపోతుందనుకోవడానికి, వివాదాన్ని పెంచకపోవడమే మంచిది. అలాగే దయానిధిగాని, ఆయన అనుచరులుగాని మళ్లీమళ్లీ అటువంటి వివాదాస్పదవ్యాఖ్యలుచేయకుండా నిగ్రహంతోవ్యవహరించడం కూడాఅవసరం. ●

మాలే

# సోలీ భవిష్యత్తుకు అధ్యక్ష ఎన్నికలే దిక్సూచి!

**గన్ని మోహన్**

ద్వీపకల్ప దేశం మాల్దీవుల ప్రజానీకం కొత్త అధ్యక్షుడి ఎన్నికకోసం ఉరకలు వేస్తున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు మహ్మద్ ఇబ్రహీమ్ సోలీహ్‌తోపాటు మొత్తంఎనిమిది మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. సోలీహ్ రెండోసారి ఎన్నికయ్యేందుకు అహరహం శ్రమిస్తున్నా గట్టిపోటీ ఎదురవుతోంది. అధికార పార్టీ మాల్దీవ్స్ డెమొక్రటిక్ పార్టీ (ఎండిపి) సోలీహ్ అభ్యర్థిత్వానికి మద్దతునిచ్చింది. ఆయనతోపాటే మాజీ అధ్యక్షుడు మహ్మద్ నషీద్ కూడా బరిలో నిలిచారు. తనకు అధికారపార్టీ అభ్యర్థిత్వం ఖరారు చేయకపోవడంతో అలిగినఆయన కొందరు ఎంపిలతోకలిసి రాజీనామాచేసి పార్టీనుంచే బయటికి వచ్చేసారు. ఎండిపి అభ్యర్థిగా సోలీనే ఎంపిక చేయడంపై ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. ఆయనతోపాటే ప్రోగ్రెసివ్‌పార్టీ ఆఫ్ మాల్దీవులు (పిపిఎం), ప్రోగ్రెసివ్ నేషనల్ కాంగ్రెస్(పిఎన్‌సి) సంకీర్ణ అభ్యర్థిని మాలే మేయర్ డా.మహ్మద్ మ్యూయిజ్జును పోటీకి దించింది. సంకీర్ణకూటమి నుంచి ఏకాభిప్రాయంతో అతడిపేరును ప్రతిపాదించారు. మాజీ అధ్యక్షుడు అబ్దుల్లా యమీన్‌పై ఎన్నికల బహిష్కరణ వేటు వేలాడుతోంది. మాల్దీవుల సుప్రీంకోర్టు ఆయనకు 11 ఏళ్ల జైలుశిక్షను విధించింది. పిపిఎం, పిఎన్‌సిలు రెండూ కలిసి సుప్రీంను ఆయన శిక్షపై సమీక్ష చేయాలని, అంతేకాకుండా యమీన్‌ను ఎన్నికల్లో పోటీకి అనుమతించాలంటూ అభ్యర్థించాయి. అయితే సుప్రీంకోర్టు మాత్రం మాల్దీవుల రాజ్యాంగం 109(ఎఫ్)ను అనుసరించి నేరపూరిత శిక్షను అనుభవించాల్సి ఉన్నందున ఆయనకు అనుమతించడం వీలుకాదని స్పష్టంచేసింది. దీనితో యమీన్ తన పార్టీ పిపిఎంకు ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం ఈరెండు పార్టీల సంకీర్ణ కూటమి డా.మహ్మద్ మ్యూయిజ్జును అధ్యక్ష అభ్యర్థిగా మద్దతిచేందుకు ముందుకువచ్చింది. డా.వహీద్ మంత్రివర్గంలో ఆయన గృహనిర్మాణ మంత్రిగా కూడా పనిచేసారు. ఇక ఆయనతోపాటే జుమ్‌హూరీపార్టీ నేత ఖాసిం ఇబ్రహీం కూడా రాష్ట్రపతి ఎన్నికల రేసులో ఉన్నారు. మాల్దీవులెన్నికల రాజకీయాల్లో కీలకమైన నాయకుడుగా ఆయనకు పేరుంది. పిపిఎం ప్రభుత్వం, 2018లో ఎండిపి ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఖాసీం విల్లాగ్రూప్‌కు ఛైర్మన్. మాల్దీవుల్లో స్పీకర్ పదవిని కూడా నిర్వహించారు. రాజ్యాంగంపై సంపూర్ణ అవగాహన ఉండటంతో ఆయన అధ్యక్ష పదవికి పోటీలోకి వచ్చారు. మొదటిసారి ఆయన పోటీపడినా రెండోరౌండ్‌లో పిపిఎం అభ్యర్థి యమీన్‌కి మద్దతిచ్చాడు. ఎండిపి అభ్యర్థి మహ్మద్ నషీద్‌కు వ్యతిరేకంగా ఎన్నికల్లో తక్కువ మార్జిన్‌తోనే ఓటమి పాలయ్యాడు. ఎండిపి నుంచి విడిపోయిన డెమొక్రాట్లు సొంతపార్టీ ఏర్పాటు చేసుకున్నారు. ఈ పార్టీ యువ ఎంపి ఇలియాస్ లబీద్‌ను అధ్యక్ష అభ్యర్థిగా ఎంపికచేసింది. ఇక మాల్దీవ్స్ నేషనల్‌పార్టీ రెండేళ్ల క్రితమే వచ్చినపార్టీ వ్యవస్థాపక సభ్యుడుమహ్మద్ నజీమ్ అధ్యక్షుడుగా బరిలో ఉన్నారు. మాల్దీవుల సంస్కరణ ఉద్యమం నాయకుడు అహ్మద్ ఫారిస్ మెమూన్ స్వతంత్రునిగా ఉన్నాడు. మాల్దీవుల మాజీ అధ్యక్షుడు అబ్దుల్లా గయూమ్ కుమారుడు. ఫారిస్ పిపిఎం ప్రభుత్వంలో మంత్రిగా కూడా ఉన్నా విభేదాలతో రాజీనామా చేశాడు. రక్షణశాఖ ఉపమంత్రి హసన్ జమీల్, మాజీ హోంమంత్రి ఉమర్‌నసీర్ మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు కూడా ఉన్నా ఇపుడు ఇబ్రహీం సోలీ ఎంతవరకూ నెట్టుకురాగలరన్నదే ప్రధాన చర్చనీయాంశంగా మారింది. జనాభాలో యువత ఎక్కువ భాగంగా ఉన్నారు. 18 ఏళ్లకు పైబడి న వారు ఓటర్లుగా ఉన్నారు. మొత్తం 2,82,395 మంది ఓటర్లు ఉంటే వారిలో 27 వేల మందికిపైగా కొత్తగా నమోదయ్యారు. రుణాల చెల్లింపు అవధిని పెంచడం, రుణాల చెల్లింపులపై శ్రద్ధచూపించడం, ఉపాధి హామీ, డిగ్రీస్థాయివరకూ ఉచిత విద్య వంటివి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలని వాటన్నింటినీ పరిష్కరిస్తామని హామీలు కూడా గుప్పించారు. ప్రస్తుత అధ్యక్షుడు ఇబ్రహీమ్ సోలీ ఐదేళ్లలో ప్రభుత్వ విజయాలు, విదేశాంగ విధానంతో ఓటర్లను ఆకట్టుకోవాలని చూస్తున్నాడు. ప్రభుత్వ ఉద్యోగులను ఆకట్టుకునేందుకు మొత్తం 44వేలమందికిపైగా ఉన్నవారికి40శాతం జీతాలు పెంచుతామని హామీ ఇచ్చాడు. ఇక పిపిఎం పిఎన్‌సి మేనిఫెస్టో అయితే భారీ ఎత్తున హామీలిచ్చింది. 65 వేల ఫ్లాట్లను మాలే అటోల్స్ చుట్టుపక్కల మత్స్యకారుల కోసం కేటాయిస్తామని ప్రకటించింది. కాగా 58,035 మంది సభ్యులతో మాల్దీవుల్లో పెద్ద పార్టీగా ఉన్న ఎండిపి ప్రతిపక్షం నుంచి ఈసారి గట్టి పోటీని ఎదుర్కొంటోంది. మొదటిరౌండ్ ఎన్నికల్లో గెలిచేందుకు 50శాతం మెజార్టీఅవసరం. 2,83,272 మంది ఓటర్లలో 1,62,935మంది రాజకీయ పార్టీల సభ్యులే ఉన్నారు. మిగిలిన 1,20,337 మంది ఎక్కడా నమోదుకాలేదు. ఈ ఓటర్లే అభ్యర్థుల విజయాన్ని నిర్ణయిస్తారు. ఐదేళ్ల పదవీకాలం కోసం రెండు రౌండ్ల ఎన్నికలు జరుగుతాయి. రెండో రౌండ్‌లో 50శాతానికిపైగా వచ్చిన మొదటి ఇద్దరు అభ్యర్థులే నిలుస్తారు. అయితే మొదటిరౌండ్‌లో మెజార్టీ సాధించిన అభ్యర్థిని ఓడించేందుకు మిగిలిన పార్టీలన్నీ సంకీర్ణ కూటమిగా ఏర్పడతాయి. బహుళ పార్టీల సంకీర్ణాలు ఏర్పడి అత్యధిక మెజార్టీ విజేతను ఓడించే ఛాన్స్ లేకపోలేదు. మొత్తంగాచూస్తే ప్రస్తుత అధ్యక్షుడు ఇబ్రహీం సోలీహ్‌కు విజయం అంత తేలిక ఏమీ కాదని స్పష్టం అవుతోంది. ఎండిపి అభ్యర్థిగా ఐదేళ్ల పాలనలో అమలు చేసిన సంస్కరణలు, కార్యాచరణను ప్రజలు విశ్వసిస్తే రెండో పర్యాయం కూడా రావచ్చు లేదంటే ప్రతిపక్ష కూటమి సంకీర్ణ అభ్యర్థికి ఈసారి ఎన్నికల్లో పట్టం కట్టే సూచనలే ఎక్కువ ఉన్నాయి. దీనితో సోలీహ్‌కి ఈఎన్నికలు భవిష్యత్ దిక్సూచిగా మారాయనడంలో సందేహంలేదు. ●



ఇబ్రహీం సోలీహ్

# సమస్యకు చావు పరిష్కారం కాదు!



రుద్రరాజు

ప్రతీ ఒక్కరి జీవితంలో మరణం అనేది తథ్యం. అయితే ఆమరణం అనేది సహజం అయితేనే ఆ జీవితానికి సార్థకత. అయితే నేటి సమాజంలో జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కోలేక, మారుతున్న జీవన పరిస్థితులలో మనిషి మనోధైర్యాన్ని కోల్పోతున్నాడు. చిన్న అపజయాన్ని కూడా తట్టుకోలేకపోతున్నాడు. చిన్న చిన్న సమస్యలను సైతం భూతద్దంలో చూస్తూ భయపడిపోయి ఆత్మహత్యలకు పాల్పడేవారు ప్రస్తుత పరిస్థితుల్లో అధికమవుతున్నారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిలో ఎక్కువ మంది క్షణికావేశంలో తీసుకుంటున్ననిర్ణయాలే ఎక్కువగా ఉంటున్నాయి. ఈ సృష్టిలో విచక్షణాశక్తి ఏకైక జీవి మనిషి మాత్రమే. ఇతర ఏ జీవులకు మేధస్సులేదు. మేధస్సు కలిగిన మనిషి మాత్రం అవివేకంగా బలవంతంగా నిండుప్రాణాన్ని తనకు తానుగా బలిపెట్టుకుంటున్నాడు. చిత్రం ఏమిటంటే సృష్టిలో ఏ ఒక్క ఇతర జీవి కూడా ఆత్మహత్యలకు పాల్పడటం లేదు. ఒకష్టం ఒనష్టం, ఒఆవేదన, ఒఆవేశం, ఆక్రోశం, అనిశ్చితి, అభద్రత, ఇలా ఏదో ఒక కారణంతో ఒత్తిడి పెంచుకుని ఒక్క క్షణంలో విలువైన ప్రాణాలను తీసుకుంటున్నాడు మేధస్సుకలిగిన మనిషి. కారణం పరిష్కారం ఉన్న సమస్యలను కూడా ఎదుర్కోలేని మానసిక బలహీనత. దాని కారణంగానే జీవన యానంలో నిండు ప్రాణాన్ని నిలువునా తీసుకుంటున్నాడు. ఏళ్లతరబడి ఎంతో అపురూపంగా తీర్చిదిద్దుకున్న ఒక నిండుప్రాణాన్ని ఎలా తీసుకోవాలనిపిస్తుంది. చావడానికి ఎంత ధైర్యం కాదుకాదు ఎంత బలహీనత, మేధస్సు కలిగిన మనిషి ఎందుకు ఇలా పిరికివాడైపోతున్నాడు. కాలక్రమేణా కాలంతోపాటు జీవనశైలిలో చాలా మార్పులు వచ్చాయి. పూర్వం నుండే ప్రేమలు అప్యాయతలు బంధాలు క్రమేపీ పలుచనైపోయాయి. వ్యక్తిగత కుటుంబాల ప్రాబల్యం పెరిగిపోయాయి. అందమైన జీవితంలో ఆనంద క్షణాలు కనుమరుగవుతున్నాయి. ఆర్థిక సమస్యలతో ఒకరు, కుటుంబ కలహాలతో మరొకరు, భార్య కాపురానికి రావడంలేదని, భర్త వేధిస్తున్నాడడని, తల్లిదండ్రులు మందలించారని, ప్రేమ విఫలమైందని, ఆకతాయిలు వేధించారని, సెల్‌ఫోన్ కొనివ్వలేదని కారణమేదైనా కావచ్చు. క్షణికావేశంతో ఎందరో మృత్యుఒడిని ఆశ్రయిస్తున్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉండేటప్పుడు కుటుంబంలో ఎవరికి ఎలాంటి బాధలు వచ్చినా, ఆపదలు ఎదురైనా మిగిలిన కుటుంబ సభ్యులంతా మద్దతుగా నిలిచి సదరు వ్యక్తిలో ఆత్మస్థైర్యాన్ని నింపేవారు. ఒకరినొకరికి తోడుగా ఉండేవారు. కానీ ప్రస్తుతం వ్యక్తిగత కుటుంబాల నిష్పత్తి వలన ఆ వ్యవస్థ కనుమరుగైంది. క్రమంగా సమస్యలు అధికమవుతున్నాయి. ధైర్యం చెప్పేవారు కరువవడంతో సున్నిత మనస్తత్వం కలిగినవారు చిన్న ఒత్తిడులకే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. భార్య కాపురానికి రావడం లేదని, భర్త వేధిస్తున్నాడని, వరకట్న వేధింపులు పెరిగాయని, గృహహింస, నయంకాని జబ్బులు, అవాంఛిత గర్భం, కుటుంబ యజమాని చనిపోవడం, సంతానం ప్రేమ వివాహం చేసుకోవడం, అనువంశిక జన్యులోపాలు కుటుంబంలో ఎవరి అండదండలు లేకపోవడం ఇలా కుటుంబ నేపథ్యంలో జరిగే సంఘటనలు ఆత్మహత్యలను ప్రేరేపిస్తున్నాయి. ఇక ప్రేమించిన వ్యక్తి నిరాకరించాడని, ప్రేమించి మోసం చేశాడని, ప్రేమ వివాహానికి తల్లిదండ్రులు అంగీకరించలేదని ఆత్మహత్యలు చేసుకునే యువత ఎంతో మంది. తనకు ఎంతో ప్రేమను పంచిజన్మనిచ్చిన తల్లిదండ్రులు, తోబుట్టువులు, బంధువులు ఎందరో ఉన్నారు. వారందర్నీ శోకంలో ముంచి ఆత్మహత్యలకు పాల్పడి సాధించేదేముంది. ఇది గ్రహించక ఎందరో బలవంతాన ప్రాణాలు తీసుకుంటున్నారు. కాలక్షేపం కోసం సరదా కోసం ఆడే ఆటలు కూడా ప్రాణాలు తీసేస్తున్నాయి. బ్లూవేల్ వంటి కిల్లర్ గేమ్ ఇప్పుడు ఆత్మహత్యలకు పురిగొల్పుతోంది. సామాజిక మాధ్యమాలు అందుబాటులోకి వచ్చిన తర్వాత ఒంటరిగా ఉండే యువత వాటి మాయలోపడి ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. పరీక్షలలో ఫెయిల్‌అయ్యామని, మంచి మార్కులు రాలేదని, మంచి ర్యాంక్ రాలేదని తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న లక్ష్యాలు చేరుకోలేకపోయామని నిలువునా ప్రాణాలు తీసుకుంటున్న వారు అనేకులు. దీనికి ప్రధానంగా తల్లిదండ్రులది లోపం. పిల్లల సామర్థ్యాన్ని గుర్తించకుండా పొరుగు పిల్లలతో



పోల్చి పిల్లలకు లక్ష్యాలు ఇవ్వడం వలన ఇవి ఎక్కువ జరుగుతున్నాయని మానసిక వైద్యులు చెబుతున్నారు. చిత్రం ఏమిటంటే నూటికి 98 శాతం మార్కులు వచ్చిన వాళ్లు కూడా 99 శాతం మార్కులు రాలేదని ఆత్మహత్యలు చేసుకున్న వాళ్లు లేకపోలేదు. ఈ స్థితికి ఖచ్చితంగా తల్లిదండ్రులదే బాధ్యత అని చెప్పవచ్చు. నేటి విద్యావిధానంలో అవాంఛనీయ పోటీ నెలకొని ఉంది. మార్కులు, ర్యాంకులే పరమావధిగా కొనసాగుతున్న విద్యావ్యవస్థలో నైతిక విద్యకు కానీ మనోవికాసానికి చెందిన అంశాలపై బోధన చేసే అవకాశం ఉపాధ్యాయులకు లేదు. తల్లిదండ్రులు కూడా కోరుకోవడం లేదు. ఇటువంటి వాతావరణంలో పిల్లల్లో సున్నిత మనస్కులు ఎక్కువగా తయారు కావడం కూడా ఒక కారణం.

మాదకద్రవ్యాలు తీసుకునేవారు, మద్యం తాగేవారు క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకుంటున్న సందర్భాలు కోకొల్లలు. మద్యం, డ్రగ్స్ మనిషిలో విచక్షణ కోల్పోయేలా చేస్తాయి. క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడేలా పురిగొల్పుతాయి. అభిమాన నటులు, నాయకులు మరణించినా లేదా ఓటమిపాలైనా తట్టుకోలేని మితిమీరిన అభిమానగణం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ మధ్యకాలంలో రైతుఆత్మహత్యలు బాగా పెరిగిపోయాయి. పంట కోసం కుటుంబ పోషణకోసం తీసుకున్న రుణాలు పెరిగి రుణగ్రస్తతకు గురైనప్పుడు, అవి తీర్చలేం అనే భీతితో ప్రాణాలు తీసుకుంటున్న చిన్న రైతులు అనేకమంది. వరుసగా పంటనష్టపోతున్న రైతులు కూడా ఈ దురాఘాతానికి పాల్పడుతున్నాడు. కుటుంబం మొత్తాన్ని అనాథలు చేస్తున్నారు. మనదేశ ప్రజానీకంలో 48.9 శాతం ప్రజలు పూర్తిగా వ్యవసాయం ఆధారంగా జీవిస్తున్నారు. సంస్కరణల నేపథ్యంలో వ్యవసాయం వెనుకబడి రైతాంగం ఆత్మహత్యలుయేటేటా ఎక్స్‌ప్రెస్‌వేగంతో దూసుకుపోతున్న చేదువాస్తవాన్ని మనంకళ్లారా చూస్తున్నాం. కోవిడ్ మహమ్మారి మానవాళిపై తీవ్ర మానసిక ఆర్థిక, సామాజిక ప్రభావాలను చూపిస్తూ ఉంది. దీనివలన ఆత్మహత్యకుకారణాలు ఈమధ్య ప్రపంచవ్యాప్తంగా పెరిగాయి. స్నేహితులతో, సన్నిహితులతో సమస్యలు, అనుకున్న ఉద్యోగం రాకపోవడం, తొలి ప్రయత్నంలోనే ఉద్యోగం రాకపోవడం, ఉద్యోగాన్ని, గౌరవాన్ని, సామాజిక హోదాను కోల్పోవడం, నిరాశ, నిద్రలేమి, ఒంటరితనం, మతిస్థిమితం కోల్పోవడం వ్యాపారంలో నష్టపోయామని, తనను దూషించారని, ఇతరులకు వచ్చిన పదోన్నతి తనకు రాలేదని, చేయని తప్పునకు తనపై నేరం మోపారని ఇలా చిన్న చిన్న కారణాలతోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు అనేకం. ఆత్మహత్యకు పాల్పడుతున్నవారిలో ఎక్కువ శాతం మంది అక్షరాస్యులు, విద్యాధికులు. అయినా ఎందుకు అలా చేస్తున్నారంటే మానసిక దౌర్భల్యమే కారణం. విరక్తి, అనాసక్తి జీవితాన్ని చాలించేలా చేస్తున్నాయి. ప్రపంచం అంతటా రోజుకు మూడువేల మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అంటే ప్రతి 40 సెకండ్లకు ఒకరి ప్రాణాలు పోతున్నాయన్నమాట. ఇలా బలవన్మరణాలకు పాల్పడుతున్నవారిలో ఎక్కువ మంది యువతీయువకులే. అదీ 15-29 ఏళ్ల మధ్యవారే ఎక్కువగా ప్రాణాలు తీసుకుంటున్నారు. 1996 నుంచి 2006 మధ్య ప్రపంచవ్యాప్తంగా ఆత్మహత్యల రేటు 60 నుంచి 90శాతం పెరిగింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) తాజా నివేదిక ప్రకారం ప్రపంచంలో ప్రతి వంద మరణాలలో ఒకటి ఆత్మహత్యలవల్ల సంభవిస్తోంది. ప్రపంచంలో ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఆత్మహత్యల విషయంలో మనదేశం 22వ ర్యాంకులోఉందని గణాంకాలు చెబుతున్నాయి. యేటా లక్షా 35వేల మంది ఇక్కడ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. భారతదేశంలోగంటకు 14ఆత్మహత్యలు జరుగుతున్నట్లు నేషనల్ క్రైమ్స్ రికార్డ్సు బ్యూరో వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకారం, ఆత్మహత్య కేసులు మహిళల్లోకంటే పురుషుల్లో రెండురెట్లు ఎక్కువ. మహిళల్లో ఈసంఖ్య లక్షకు 5.4 శాతంకాగా అదే సమయంలో ఇదిపురుషులలో 12.6శాతంగా ఉంది. అన్ని దేశాలు, ప్రాంతాలు, మతాలు సంస్కృతులు, జాతులు సమాజాలు, సామూహికంగా ఎలుగెత్తి ఆత్మహత్యలు కూడదంటున్నాయి. ఆ దిశలో ఐక్యరాజ్యసమితి సైతం చొరవచూపింది. అది సెప్టెంబరు 10వ తేదీని ఆత్మహ్యల నిరోధక దినోత్సవంగా ప్రకటించింది. సమితి అధ్యయనంలో యుద్ధం, హత్యలు, నేరాలు, దాడులు వంటి వాటికన్నా ఆత్మహత్యల వల్లే ఎక్కువ మంది చనిపోతున్నారన్నది ఆందోళన కలిగిస్తున్న విషయం. ప్రతీసమస్యకి కచ్చితంగా పరిష్కారం ఉంటుంది. పరిష్కారం లేకుండా ఏ సమస్యఉండదు అనిగమనించాలి. ధైర్యాన్నికోల్పోకుండా ప్రతీఅడుగుని ఒక సవాల్‌గా తీసుకోవాలి. చావు దేనికీ సమాధానంకాదు. కష్టాలను, సమస్యలనుమిత్రులతోనో, కుటుంబ సభ్యులతోనో పంచుకుంటే తప్పకపరిష్కారం దొరుకుతుంది. బతికి సాధించాలితప్ప చావు ఎప్పటికీ పరిష్కారం కాదు కానేరదు. ఒకటే జీవితం మనకి. కనుక ధైర్యంగా సాగుదాం. ●


అమెరికా అధ్యక్షుడు బైడెన్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు రామ్‌పోసా తదితరులతో ప్రధాని మోడీ


ఇటలీ ప్రధాని జార్జియా మెలోనితో..


రష్యా విదేశాంగమంత్రి సెర్గీలావ్రోవ్..


బంగ్లా ప్రధాని షేక్ హసీనా బేగంతో..


ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడోతో..


# ఢిల్లీ డిక్లరేషన్‌కు ఏకాభిప్రాయంతో ఆమోదం

### జీ-20 సదస్సులో కీలకపరిణామం

### సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధనకు కృషి చేస్తామని సభ్యదేశాలు హామీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** సంపన్నదేశాల కూటమి జీ20లో ఆఫ్రికా యూనియన్ దేశాలకు శాశ్వత సభ్యత్వం కల్పించిన ఘనత సాధించిన భారత్ మరో అడుగు ముందుకేసింది. న్యూఢిల్లీ డిక్లరేషన్‌ను ఏకాభిప్రాయంతో ఆమోదించ చేసుకోగలిగింది. ఢిల్లీ డిక్లరేషన్‌పై ఏకాభిప్రాయం లేకుండానే సదస్సు ముగుస్తుందని భావించిన తరుణంలో న్యూఢిల్లీ డిక్లరేషన్‌పై ఏకాభిప్రాయం వచ్చిందని ప్రధాని మోడీ స్వయంగా జీ20 సదస్సులో ప్రకటించారు. భారత్‌మండపంలో జరిగిన తొలిరోజు సదస్సులో కీలకపరిణామాలు ఆఫ్రికా కూటమి దేశాలకు జీ20లో భాగస్వామ్యం, న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు సంపూర్ణ ఏకాభిప్రాయం సాధించడం జరిగింది. భారత విదేశాంగశాఖ ఇందుకు సంబంధించి 37 పేజీల డిక్లరేషన్‌పత్రాన్ని విడుదల చేసింది. ఆరోగ్యసంరక్షణ నుంచి ఆర్థిక అంశాలవరకూ మొత్తం ఈ పత్రంలో పొందుపరిచారు. జీ20 సభ్యదేశాలమధ్య అతిపెద్ద కీలక అంశంగా రష్యా ఉక్రెయిన్ యుద్ధం సమస్య వచ్చిపడింది. కొన్ని దేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తాయని అందరూ భావించారు. అయితే నేటియుగం యుద్ధాలయుగం కాదన్న ఏకవాక్యంతో సభ్యదేశాలన్నీ ఆమోదం తెలిపాయి. ఐక్యరాజ్యసమితి పొందుపరిచిన నిబంధనల అధ్యాయాలను అన్ని దేశాలు సంపూర్ణంగా పాటించాల్సిందేనని తీర్మానించారు. యుద్ధం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఆహారభద్రత కొరవడుతుందని, ఇంధన భద్రత, సరఫరాచెయిన్స్, స్థూల ఆర్థిక స్థిరత్వం దెబ్బతింటాయని, ద్రవ్యోల్బణం భారీగా పెరుగుతుందని, వృద్ధికి ఆటంకం కలుగుతుందని సభ్యదేశాలు పేర్కొన్నాయి. న్యూఢిల్లీ డిక్లరేషన్‌లో సభ్యదేశాలన్నీ కూడా సమిష్టిగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధనకు 2030 అజెండాను అంకితభావంతో అమలుచేస్తామని ఇందుకు కట్టుబడి ఉన్నట్లు మొత్తం ప్రతినిధులు దరా పేర్కొన్నారు. ఉక్రెయిన్ యుద్ధంపై ఏకాభిప్రాయంతో ఉన్న జీ20 కూటమి సదస్సు సమితి సుస్థిర లక్ష్యాల సాధనపైనా ఏకాభిప్రాయం ప్రకటించాయి. ఇక ఆర్థికరంగాపరంగా ఈ డిక్లరేషన్ లో ఎంఎస్ఎంఇలు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రస్తావించింది. అంతర్జాతీయ వాణిజ్యరంగంలోకి ఎంఎస్ఎంఇలను సమీకృతంచేయడం ద్వారా వాటికి ఆర్థికపరిపుష్టి చేకూర్చవచ్చన్న జైపూర్ జీ20 సదస్సు పిలుపును స్వాగతించారు. అలాగే అంతర్జాతీయ అభివృద్ధి బ్యాంకులను మరింతగా అభివృద్ధిచేసి పటిష్టపరిచేందుకు నిర్ణయించారు. భారత్ అధ్యక్షతన జరిగిన జీ20 సదస్సులో అంతర్జాతీయ బ్యాంకుల పటిష్టత కీలక అజెండా అంశంగా నిలిచింది. ఇక అల్పాదాయం, మధ్య ఆదాయవనరులున్న దేశాలకు రుణపరపతిని మరింతగా చేరువచేసే అంశంపైనా చర్చకు వచ్చింది. ఇక క్రమ పద్ధతిలో సమగ్ర వ్యవస్థతో ఈ దేశాలను సైతం ఆదుకోవాల్సి ఉందని నిర్ణయించాయి. ఇక లింగవివక్షపరంగా జీ20 సదస్సులో వివక్ష నిర్మూలనకు అత్యంత కీలకప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. 2030యుఎన్ లక్ష్యాలసాధనకు అన్ని వయసుల మహిళలకు ఆర్థిక సాధికారత కల్పించడం ఒక కీలక అంశమని అన్ని దేశాలు అభిప్రాయపడ్డాయి. అన్నిరూపాల్లో పొంచి ఉన్న ఉగ్రముప్పును జీ20 దేశాధినేతలు తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా నిర్మూలించాల్సిందేనని పట్టుబట్టారు. ఫ్రాన్స్ ఆర్థిక కార్యాచరణ టాస్క్‌ఫోర్స్, ఎఫ్ఎటిఎఫ్ తరహాలో ప్రతి దేశంలోను ప్రత్యేక వ్యవస్థలు ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. మొత్తం డిక్లరేషన్‌లో ఉన్న 83 పేరాగ్రాఫ్‌లను ఏకగ్రీవంగా ఆమోదించారు. జీ20 భారత్ అధ్యక్షతన జరుగుతున్న సదస్సులో ఒకే భూమిక నినదించింది. ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకేభవిష్యత్తు నినాదంతో ఈ సదస్సును నిర్వహించామని ప్రధానిమోడీ తెలిపారు. జీ20 కూటమి ఆవిర్భవించిన 199 తర్వాత మొట్టమొదటిసారిగా ఆఫ్రికా దేశాలకూటమి జీ20లో శాశ్వత సభ్యత్వం సాధించింది. ఢిల్లీ డిక్లరేషన్‌పై జీ20 దేశాల షెర్పాల సమావేశం రెండురోజులపాటు సుదీర్ఘంగా సాగింది. ఉక్రెయిన్, వాతావరణ మార్పుల అంశాలపై ఏకాభిప్రాయం ఎలా ఉన్నా కొన్ని అంశాల్లో అంగీకారానికి వచ్చాయి. భారత్‌ప్రతినిధి అమితాబ్‌కాంత్ ఇదే సమాచారం వెల్లడించారు. ఢిల్లీడిక్లరేషన్‌ను కృషిచేసిన మంత్రులు, షెర్పాలు, అధికారులనుప్రధానిమోడీ అభినందనలతో ముంచెత్తారు. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకు సంబంధించి అన్నిదేశాల్లో ఏకాభిప్రాయానికి రాలేదని తేలింది. చివరకు రష్యా పేరు ఎత్తకుండా ఇది యుద్ధాల యుగం కాదని, యుద్ధంవల్ల ఎదురయ్యే చెడుప్రభావాలను సమిష్టిగా ఎదుర్కోనాలన్న తీర్మానంతో మొత్తం ఢిల్లీ డిక్లరేషన్ ఆమోదం పొందింది.

# జీ20 సదస్సుకు ఐ ప్యాచ్ ధరించి వచ్చిన ఒలాఫ్ షోల్స్!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు9:** ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన భారత్ మండపంలో జీ20 శిఖరాగ్ర సదస్సు ప్రారంభమైంది. ప్రపంచ దేశాల అధినేతలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సదస్సుకు హాజరైన జర్మనీ ఛాన్స్‌లర్ ఒలాఫ్ షోల్స్‌కు ప్రధాని మోడీ సాద రంగా ఆహ్వానం పలికారు. అయితే ఒలాఫ్ మాత్రం కుడి కంటికి ప్యాచ్‌ను ధరించి వచ్చారు. ఇంతకీ ఏం జరిగిందంటే, ఒలాఫ్ షోల్స్ నిత్యం వ్యాయామం చేస్తారు. గతవారం జాగింగ్ చేస్తుండగా ప్రమాద వశాత్తు ఆయన కంటికి చిన్నగాయం తగిలింది. దీంతో కుడి కన్ను ఎర్రగా మారింది. దీని కారణంగా ఆయన కొన్ని రోజులపాటు కంటి ఐ ప్యాచ్‌ను ధరించాల్సి ఉంటుందని షోల్స్ ప్రతినిధి స్టెఫెన్ హెబ్‌స్ట్రీట్ మీడియాకు తెలిపారు. తన కంటికి గాయమైనట్లు ఒలాఫ్ గతంలో ట్విటర్ వేదికగా తెలియజేశారు. అంతేకా కుండా ఐ ప్యాచ్‌ను ధరించి ఉన్న ఫొటోలను కూడా పోస్ట్ చేశారు. ఈ ఫొటోలో ఆయన కంటి చుట్టు గాయాలైనట్లు తెలుస్తోంది. కొందరు ఆయన గాయం పట్ల ఫన్నీ మీమ్స్‌చేశారు. గాయం నయం కావాలని మీరు కోరుకుంటున్నందుకు ధన్యవాదాలు. నిజానికి గాయం కంటే ఐ ప్యాచ్ దారుణంగా కనిపిస్తోంది. మీమ్స్‌ను చూసి సంతోషిస్తున్నాను అని ఒలాఫ్ సాను కూలంగా స్పందించారు.

# అణు బెదరింపులు ఆమోదయోగ్యం కాదు

### ఉక్రెయిన్ యుద్ధంపై న్యూఢిల్లీ డిక్లరేషన్


**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** భారత్‌లో జరుగుతున్న జీ20 సదస్సులో తీర్మానం రూపొందించడంలో ప్రధాన అడ్డంకిగా నిలిచిన అంశం రష్యా, ఉక్రెయిన్ యుద్ధం. తాజాగా భారత్ దౌత్య బృందం ఈ అడ్డంకిని అధిగమించి డిక్లరేషన్‌కు మార్గం సుగమం చేసింది. అన్ని దేశాలు ఆమోదించే అంశాలను ప్రస్తావిస్తూ డిక్లరేషన్‌ను ఓకే చేయించారు. దాదాపు 37 పేజీలతో ఈ రూపొందించిన తీర్మానంలో రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని నాలుగు సార్లు ప్రస్తావించారు. ముఖ్యంగా అణు బెదిరింపులు ఏ మాత్రం ఆమోదయోగ్యం కావన్న అంశంపై అన్ని పక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. ఐక్యరాజ్యసమితి ఛార్టర్‌కు అనుగుణంగా ఏదైనా ప్రాదేశిక సమగ్ర, సార్వభౌమత్వానికి, రాజకీయ స్వేచ్ఛకు భంగం కలిగించకుండా ప్రాదేశిక దురాక్రమణలకు దూరంగా ఉండాలని పేర్కొంది. అణ్వాయుధాలను చూపి బెదిరించడాన్ని ఏ మాత్రం ఆమోదించమని వెల్లడించింది. ఉక్రెయిన్‌లో యుద్ధం కారణంగా ప్రజలపై అదనంగా వచ్చి పడిన ఆహార, ఇంధన సంక్షోభాలు, పంపిణీ వ్యవస్థల చిన్నాభిన్నం, ఆర్థిక అస్థిరత, ద్రవ్యోల్బణం వంటివి ఆయా దేశాల పాలనను కష్టతరం చేస్తున్నాయని తీర్మానం అభిప్రాయపడింది. రష్యన్ ఫెడరేషన్, ఉక్రెయిన్ నుంచి ధాన్యం, ఆహారపదార్థాలు, ఎరువులు, ఇతర ముడి పదార్థాలను ఎటువంటి అడ్డకులు లేకుండా సరఫరా చేయాలని పిలుపునిచ్చింది. అభివృద్ధిచెందుతున్న దేశాలు, ఆఫ్రికాలోని పేద దేశాల అవసరాలు తీర్చుకోవడానికి ఇది అవసరమని తెలిపింది. సంక్షోభాలకు శాంతియుత పరిష్కారాలు, దానికి తగిన యత్నాలు, దౌత్యం, చర్చలు చాలా ముఖ్యమైనవని ఈ డిక్లరేషన్ అభిప్రాయపడింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై యుద్ధం కారణంగా పడుతున్న దుష్పరిణామాలను పరిష్కరించేందుకు సమష్టిగా కృషి చేస్తామని వెల్లడించింది. ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు ఉపయోగపడే అన్ని సంబంధిత నిర్మాణాత్మక చర్యలను స్వాగతిస్తామని వెల్లడించింది.

# జాఫ్రానీ గుచ్చీ పులావ్, కుర్‌కురీ బెండీ

### విదేశీ అగ్రనేతలు దేశీయ రుచులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు9:** జీ20 శిఖరాగ్ర సదస్సులో ప్రపంచ అగ్రనేతలకు భారతీయ వంటకాలను రుచి చూపించనున్నారు. ఈ మేరకు భారత్ మండపం వద్ద వంటకాలను సిద్ధం చేశారు. ఈ రెండు రోజులపాటు ఈ విఐపి సదస్సుకు ఐటిసి హోటల్స్ ఆహారాన్ని అందిస్తున్నాయి. వివిధ దేశాల అగ్రనాయకులు బ్రేక్ ఫాస్ట్ మాత్రం వారికి కేటాయించిన విడిది హోటల్స్ అందిస్తాయని ప్రభుత్వ వర్గాలు ఓ ఆంగ్లపత్రికకు వెల్లడించాయి. లంచ్, స్నాక్స్, డిన్నర్, పానీయాలను మాత్రం భారత్ మండపంలో స్వీకరిస్తారు. అందుకోసమే ఐటిసి హోటల్స్ తమ పాకశాస్త్ర నిపుణులు మొత్తాన్ని అక్కడికే చేర్చింది. వసుధైక కుటుంబం థీమ్‌లో మెనూ సిద్ధం చేయడం కోసం వీరిని వినియోగిస్తోంది. భారత్‌లోని మసాలా, సుగంధ ద్రవ్యాల విశిష్టతను విదేశీ అతిథులకు తెలియజేసేలా మెనూను సిద్ధంచేశారు. తందూరీ ఆలూ, కుర్‌కురీ బెండీ, జాఫ్రానీ గుచ్చీ పులావ్, పన్నీర్ తిల్వాల వంటి శనివారం లంచ్‌లో అందిస్తున్నారు. డిన్నర్‌లో పెరుగు, చిరుధాన్యాలు, చట్నీతో కూడిన చాట్ ఏర్పాటు చేశారు. ఇక మెయిన్ కోర్స్‌లో పనసపండుతో చేసిన గెలెట్టె, గ్లేజ్‌డ్ ఫారెస్ట్ మష్రూమ్, చిరుధాన్యాల వంటకాలు, కేరళ రెడ్‌రైస్, వివిధ రకాల బ్రెడ్‌లతో పాటు ముంబయి పావ్ కూడా అందిస్తారు. ఇక అతిథులు ఎక్కువగా ఇష్టపడే డెజర్ట్‌లో యాలకులు, ఊదలతో చేసిన మధురిమ అనే పుడ్డింగ్, ఫిగ్ పీచ్ కంపోట్, ఆంబేమొహార్ క్రిస్పీస్, పాలు, గోధుమలతో చేసిన నట్స్ ఉంటాయి.

పానీయాల్లో కశ్మీరీ ఖావా, ఫిల్టర్ కాఫీ, డార్జిలింగ్ టీ, పాన్‌ఫ్లేవర్డ్ చాక్లెట్ ఏర్పాటు చేశారు.




చంద్రయాన్-2 ఆర్బిటర్ తీసిన చంద్రయాన్-3 ఫొటో

# జాబిల్లి ఫొటో మరొకటి వచ్చేసింది

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ప్రయోగం తర్వాత ఎప్పటికప్పుడు జాబిల్లి మీద పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. చంద్రయాన్-3లోని విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌ను శాస్త్రవేత్తలు స్లీపింగ్ మోడ్‌లోకి పంపించిన తర్వాత కూడా అక్కడ పరిశోధనలు ఆగలేదు. నాలుగేళ్ల క్రితం చంద్రునిపై ప్రయోగించిన చంద్రయాన్-2 ఉపగ్రహం సాఫ్ట్ ల్యాండింగ్ కాలేదు గాని అందులోని ఆర్బిటర్ ఇంకా పనిచేస్తూనే ఉంది. ప్రస్తుతం చంద్రయాన్-2 ఆర్బిటర్‌లోని డ్యూయల్ ఫ్రీక్వెన్సీ సింథటిక్ అపర్చూర్ రాడార్ (డిఎఫ్ఎస్ఎఆర్) తీసిన చంద్రయాన్-3 విక్రమ్ ల్యాండర్ ఫొటోను ఇస్రో శనివారం విడుదల చేసింది. ఈ నెల 6న ఈ ఫొటో తీసినట్లు ఇస్రో శాస్త్రవేత్తలకు సమాచారం అందింది. చంద్రయాన్-3 జాబిల్లి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ అయిన ప్రదేశంలో నక్షత్ర మండలం మాదిరి మెరుపులు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆ ప్రదేశాన్ని శివశక్తిగా నామకరణం చేసిన తర్వాత వరుసగా అందుతున్న ఫొటోలలో ఇది ఒకటి. ఇదిలావుంటే ఈ నెల 22న చంద్రుడిపై సూర్యుని వెలుగు రేఖలు ప్రసరిస్తే విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు మళ్లీ పనిచేస్తాయా, లేదా అన్న దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొని ఉంది.

# ప్రపంచంలోనే ఖరీదైన నాణెం..



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కాయిన్‌ను బ్రిటన్‌లో ఆవిష్కరించారు. దివంగత క్వీన్ ఎలిజబెత్-12 గౌరవార్థం ఈ నాణేన్ని రూపొందించారు. ఇది అన్ని కాలాలలో అత్యంత విలువైనదని భావిస్తున్నారు. దాదాపు 4కిలోల బంగారం, 6400కంటే ఎక్కువ వజ్రాలతో తయారు చేసిన ఈ నాణెం విలువ సుమారు 23 మిలియన్ డాలర్లు అంటే రూ.192కోట్లు అని ఒక నివేదిక వెల్లడించింది. లగ్జరీ లైఫ్ స్టైల్ బ్రాండ్ ఈస్ట్ ఇండియా కంపెనీ తయారు చేసిన ఈ నాణేన్ని క్వీన్ ఎలిజబెత్-2 మొదటి వర్ధంతి సందర్భంగా విడుదల చేశారు. కామన్వెల్త్ దేశాల్లోని హస్తకళాకారులు 16 నెలల పాటు శ్రమించి దీన్ని తయారు చేశారు. దీన్ని మరింత ఘనంగా రూపొందించాలనుకున్నా, వజ్రాల కొరత కారణంగా సాధ్యం కాలేదు. ఆ నివేదిక ప్రకారం, 9.6 అంగుళాల కంటే ఎక్కువ వ్యాసం కలిగిన ఈ నాణెం బాస్కెట్‌బాల్ పరిమాణంలో ఉంది. దీనిపై ప్రఖ్యాత పోర్ట్రెయిట్ కళాకారులు మేరీ గిల్లిక్, ఆర్నాల్డ్ మచిన్, రాఫెల్ మక్లౌఫ్, ఇయాన్ ర్యాంక్-బ్రాడ్లీలు దివంగత చక్రవర్తి చిత్రాలను తీర్చిదిద్దారు. దీని మధ్య భాగంలో అమర్చిన నాణెం 2 పౌండ్లపైగా బరువుంటుంది. చుట్టూ ఉన్న చిన్న నాణేలు ఒక్కొక్కటి ఒక ఔన్స్ బరువు కలిగి ఉంటాయి. నాణెం అంచుల్లో క్వీన్ సూక్తులను ముద్రిం చారు. 2021 జూన్‌లో సోథెబైస్ న్యూయార్క్‌లో 18.9 మిలియన్ డాలర్లు పలికిన అరుదైన 1933యూఎస్ 'డబుల్ ఈగిల్' నాణెమే ఇప్పటి వరకు వేలంలో విక్రయించిన అత్యంత ఖరీదైనది. ఇది గిన్నిస్ వరల్డ్ రికార్డులో నమోదైంది.

# జీ20 అతిథుల ముందు వాస్తవాలు దాచిపెడుతున్నారు: రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** భారత్ అధ్యక్షతన జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు ప్రారంభమైంది. ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో ప్రపంచ నేతలు సమావేశమయ్యారు. ఈ ప్రతిష్టాత్మక సదస్సు కోసం దేశ రాజధానిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సుందరీకరణ పనుల్లో భాగంగా ఢిల్లీలోని మురికివాడలను కూల్చివేసి, అక్కడి ప్రజలను తరలించినట్లు వార్తలు వచ్చాయి. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందిస్తూ కేంద్రంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రపంచనేతల ముందు వాస్తవాలను దాచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. జీ20 సదస్సు కోసం కొన్ని రోజులుగా ఢిల్లీలో విస్తృత ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే కోతులు, ఇతర జంతువులు వేదిక ప్రాంగణం వద్దకు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇక, సుందరీకరణ కోసం మురికవాడల్లోని ప్రజలను తొలగించి, అవి కనబడకుండా గ్రీన్ షీట్లతో కవర్ చేసినట్లు వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన కొన్ని దృశ్యాలు కాంగ్రెస్ సోషల్‌మీడియాలో పోస్ట్‌చేయడంతో ఇవి కాస్త వైరల్ అయ్యాయి. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందిస్తూ మన పేద ప్రజలను, జంతువులను కేంద్ర ప్రభుత్వం దాచిపెడుతోంది. జీ20 సదస్సు కోసం మనదేశానికి విచ్చేసిన అతిథుల నుంచి వాస్తవాలను దాచిపెట్టాల్సిన అవసరంలేదు అని ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఇదిలా ఉండగా జీ20 సదస్సుకు విచ్చేసిన అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ భారత ప్రధాని మోడీతో సమావేశమయ్యారు. అయితే వీరిద్దరి మధ్య జరిగిన భేటీలో ఢిల్లీలో మురికివాడల తొలగింపు అంశం చర్చకు వచ్చిందా? అని అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం ప్రతినిధి ఓ విలేకరి అడిగారు. ఇందుకు ఆ ప్రతినిధి బదులిస్తూ అమెరికా, భారత్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేయడమే మా ద్వైపాక్షిక సంబంధాల ముఖ్యఉద్దేశం. దీని గురించే ఇరు దేశాధినేతలు చర్చించుకున్నారు అని తెలిపారు.

# జీ20 సదస్సు, మోడీ నేమ్‌ప్లేట్‌పైనా 'భారత్'




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** జీ20 విందుకోసం రాష్ట్రపతి పంపిన ఆహ్వాన పత్రికల్లో 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ముద్రించడం రాజకీయ వివాదానికి తెరలేపిన విషయం తెలిసిందే. దీనిపై విపక్షాల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నా కేంద్ర మాత్రం దేశం పేరును భారత్‌గానే వ్యవహరించడాన్ని కొనసాగిస్తోంది. తాజాగా జీ20 శిఖరాగ్ర సదస్సులోనూ భారత్ పేరునే వినియోగించింది. భారత్ అధ్యక్షతన రెండు రోజుల జీ20 దేశాధినేత శిఖరాగ్ర సదస్సు శనివారం ప్రారంభమైంది. ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన భారత్ మండపంలో ప్రపంచ నేతలు చర్చలు చేపట్టారు. ఈ సదస్సును ప్రధాని మోడీ ప్రారంభిస్తూ ప్రపంచ నేతలనుద్దేశించి ప్రసంగించారు. అయితే ఈ సమావేశంలో మోడీ కూర్చున్న స్థానం వద్ద నేమ్‌ప్లేట్‌పై మనదేశం పేరును ఇండియాకు బదులు భారత్ అని పేర్కొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. అంతేకాదు, సదస్సును ప్రారంభిస్తూ ప్రధాని మోడీ కూడా భారత్ మీకు స్వాగతం పలుకుతోంది అని వ్యాఖ్యానించారు. అంతకు ముందు ప్రపంచ నేతల కోసం ముద్రించిన జీ20 ప్రత్యేక బుక్‌లెట్‌లోనూ భారత్ అని పేర్కొన్న విషయం తెలిసిందే. ఇప్పటికే భారత్ అంశంపై రాజకీయ వివాదం కొనసాగుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో దేశం పేరును ఆంగ్లంలోనూ భారత్‌గా స్థిరీకరించాలని కేంద్ర ప్రభు త్వం ప్రయత్నిస్తోందని ఊహాగానాలు మొదలయ్యాయి. త్వరలో జరగబోయే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో దీనిపై తీర్మానం తీసుకురానున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే దీనిపై కేంద్రం ఎలాంటి ప్రకటనా చేయలేదు.

# మొరాకోలో తీవ్ర భూకంపం..802 మంది మృతి



**రబాత్, సెప్టెంబరు 9:** ఆఫ్రికా దేశమైన మొరాకో ప్రకృతి విపత్తుతో వణికిపోయింది. తీవ్ర భూకంపం సంభవించింది. దాంతో 802మంది దుర్మరణం పాలయ్యారు. శుక్రవారం రాత్రి 11:11 గంటలకు (స్థానిక కాలమానం ప్రకారం) ఈ ఘటన చోటు చేసుకోగా, భూకంపం లేఃనిపై తీవ్రత 6.8గా నమోదైంది. ఈ విపత్తులో మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొరాకో ప్రభుత్వం ప్రాథమికంగా వెల్లడించిన నివేదిక ప్రకారం, ఈ భూకంపం ధాటికి 632 మంది మృతి చెందారు. అలాగే గాయపడిన వారి సంఖ్య 329కి చేరింది. ఇందులో దాదాపు మరో 50 మందికిపైగా పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. అల్ హౌజ్, మర్రాకేశ్, క్వార్జాజేట్, అజిలాల్ సహా పలు ప్రాంతాల్లో ఈ మరణాలు సంభవించాయి. మరో 153 మందికిపైగా గాయపడ్డారని ప్రభుత్వం వెల్లడించింది.' అకస్మాత్తుగా భూమి కంపించడంతో భవనాలు కదిలిపోవడం కనిపించింది. దాంతో ప్రజలు కేకలు వేసుకుంటూ మయటకు పరుగులు తీశారు. అప్పుడే సరిగ్గా విద్యుత్తు నిలిచిపోయింది. పది నిమిషాల పాటు అంధకారంలో మేం ఉండిపోయాం. ఏ నెట్‌వర్క్ పనిచేయలేదు' అని ప్రత్యక్ష సాక్షి ఒకరు మీడియాకు వెల్లడించారు. గాయపడిన వారితో సమీప ఆసుపత్రులు నిండిపోయాయి. శతాబ్దకాలంలో ఉత్తరాఫ్రికా ఈ స్థాయి భూకం పాన్ని చవిచూడలేదని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే (యుఎస్‌జిఎస్) వెల్లడించింది. మర్రాకేశ్‌కు నైరుతి దిశగా 71 కిలోమీటర్ల దూరంలో ఈ భూకంపం కేంద్రం ఉన్నట్లు తెలిపింది. ఈ విపత్తు సృష్టించిన విధ్వంసం దృశ్యాలు ఆన్‌లైన్‌లో వెలుగులోకి వచ్చాయి. మొరాకోలో భూకంపంపై ప్రధాని మోడీ స్పందించారు. ఈ భూకంపం వల్ల వందల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడంపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో మొరాకో ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు.

# కోణార్క్ చక్రం ముందు దేశాధినేతలకు మోడీ స్వాగతం!

### ఎందుకంత ప్రాధాన్యత?

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** చరిత్రకారులు తెలిపిన వివరాల ప్రకారం కోణార్క్ చక్రం13వ శతాబ్దంలో నిర్మితమయింది. దీనిని రాజు నరసింహదేవ్ 1 పాల నలో నిర్మించారు. కోణార్క్ సూర్యదేవాలయం ఎన్నో ప్రత్యేకతలను కలిగి ఉంది. ఈ సూర్యచక్రంలో 24 కమ్మీలు ఉంటాయి. ఈ చక్రమం భారతదేశ జాతీయ జెండాలో కూడా కనిపిస్తుంది. ఈ చక్రం భారతదేశ పురాతన విజ్ఞానం, అధునాతన నాగరికత, నిర్మాణ నైపుణ్యానికి చిహ్నంగా నిలుస్తుంది. కోణార్క్ చక్రం పురోగతిని, నిరంతర మార్పును సూచిస్తుందని చెబుతారు. భారత రూపాయి నోట్లపై కూడా ఈ కోణార్క్ చక్రాన్ని మనం చూడవచ్చు. ఒకప్పుడు 20 రూపాయల నోటుపై ఇది కనిపించింది. అలాగే ఆ పై10రూపాయల నోటుపై కూడా దీనిని ముద్రించారు. కోణార్క్ ఆలయంలోని ఈ చక్రాన్ని ఆధారంగా చేసుకుని సమయాన్ని లెక్కిస్తారని చెబుతారు. చక్రం పరిమాణం 9 అడుగుల 9అంగుళాలు ఉంటుంది. 12జతల చక్రాలు సంవ త్సరంలోని 12 నెలలను సూచిస్తాయనిఅంటారు. ఆలయంలోని 24 చక్రాలు రోజులోని 24 గంటలను సూచిస్తాయని చెబుతారు. కాగాఈ యేడాది వన్ ఎర్త్ థీమ్‌తో జీ20 సమ్మిట్ మొదటి సెషన్ ప్రారంభమైంది. జీ20 శిఖరాగ్ర సమావేశం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న కీలక సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో జరుగుతుంది.

# ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం, సభ్యదేశాలదే తుది నిర్ణయం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ప్రపంచంలో సిసలైన దేశం అంటూ ఏదైనా ఉందంటే అది భారతదేశమేనని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ వ్యాఖ్యానించారు. ఇండియాను విశ్వదేశంగా అభివర్ణించారు. జీ20 సదస్సులో పాల్గొనేందుకు ఆయన ఢిల్లీ చేరుకున్నారు. అంతర్జాతీయంగా బహుళపక్ష వ్యవస్థలో భారత అత్యంత ముఖ్యమైన భాగస్వామి. అయితే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఇచ్చే ప్రక్రియలో నా పాత్ర ఏమీ లేదు. సభ్యదేశాలదే తుదినిర్ణయం అని గుటెరస్ స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో, బహుపాక్షిక వ్యవస్థలో సంస్కరణలు తప్పనిసరి. అంతర్జాతీయ ఆర్థిక మౌలికస్వరూపం సైతం పాతదైపోయింది. ఇందులోనూ నిర్మాణాత్మకమైన సంస్కరణలు జరగాలి. అంతర్జాతీయ వ్యవస్థలు పారదర్శకంగా ఉండాలి. అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలను అవి తీర్చాలి. యుద్ధాలు, సంక్షోభాలతో కాలాన్ని వృధా చేసుకోకూడదు. ఓవైపు పేదరికం, ఆకలి, అసమానతలు పెరుగు తుంటే మరోవైపుసహానుభూతి, సంఘీభావం తెలిపే గుణం తగ్గిపోతున్నాయి. మంచికోసం అందరం కలిసికట్టుగా ముందడుగువేద్దాం అంటూ జీ20 దేశాలను గుటెరస్ కోరారు. ప్రపంచం కోరుకునే గణనీయమైన మార్పుల సాధనకు భారత జీ20 సారథ్యం సాయపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

# ప్రజాస్వామ్య దేశాల్లో ఎప్పుడూ ఇలా జరగలేదు: చిదంబరం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జి-20 సదస్సును పురస్కరించుకుని భారత్ మండపంలో ఏర్పాటు చేసిన విందుకు కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జునఖర్గేను ఆహ్వానించకపో వడం పై పార్టీశ్రేణులు భగ్గుమంటున్నాయి. ఈఅంశంపై కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరంఅసంతృప్తి వ్యక్తంచేశారు. శనివారం ఆయన ట్విట్టర్ వేదికగా మోడీ ప్రభుత్వంతీరునువిమర్శించారు. విందుకు ప్రతిపక్షనేతను ఆహ్వా నించక పోవడాన్ని ఆయన తప్పుబట్టారు. 'ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే జి-20సదస్సులో ఏర్పాటుచేసిన విం దుకు గుర్తింపుఉన్న ప్రతిపక్ష నాయకుడిని ఆహ్వానిం చకపోవడం బాధాకరం. ప్రజాస్వామ్యదేశాల్లో ఎక్కడా కూడా ఇలా జరిగి ఉండకపోవచ్చు. ఇలాంటి చర్య ప్రజాస్వామ్యంలేని దేశాల్లో మాత్రమే జరుగుతుంది. మన దేశంలో ప్రతిపక్షం ఉనికినికోల్పోయేదశకుచేరుకోలేదనే నేను భావిస్తున్నాను' అని ట్వీట్ చేశారు.

## నిరుద్యోగులను మోసగించి వేలకోట్ల దోచుకున్న చంద్రబాబును అరెస్ట్ చేస్తే తప్పేంటి..?

### పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు,సెప్టెంబర్9,ప్రభాతవార్త

స్కిల్ డెవలప్మెంట్ పేరుతో నిరుద్యోగ యువతను మోస గించి, ప్రజాధనాన్ని దోచుకున్న తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు నారా చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేస్తే తప్పేం టి అని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో రూ.371 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపలపై చంద్ర బాబునాయుడును పోలీస్ అరెస్ట్ చేసిన నేపథ్యంలో పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భాగ్యలక్ష్మి శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఎమ్మెల్యే మాట్లాడారు. 2014లో చంద్రబాబు నాయు డు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రెండు నెలల కాలంలోనే దేశంలోని అత్యంత భారీ కుంభ కోణానికి తెరలేపారని ఆమె అన్నారు.బోగస్ ఐటీ కంపెనీలు సృష్టించి ప్రజాధనాన్ని దోచుకొని విదేశాలకు పంపించేసారని దాన్ని తిరిగి మన దేశానికి రప్పించు కున్నారన్నారనీ ఎమ్మెల్యే ఆరోపించారు. ఈ కుంభకోణంలో రూ.3,356 కోట్లు ప్రజాధనాన్ని దోచుకున్న ట్లుగా స్కాం బయటపడిందన్నారు. ఆరోజు క్యాబినెట్లో ఐటీ శాఖ మంత్రిగా ఉన్న లోకేష్ ఒప్పందం ఒకలాగ చేసుకుని దాన్ని అమలు చేయడం అనేది మరో విధంగా చేశారని స్పష్టంగా కనిపిస్తుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్కు సంబంధించి సీమన్స్ కంపెనీతో జరిగిన ఒప్పందంలో ఆ కంపెనీ నుంచి రూపాయి చెల్లించకుండానే ప్రభుత్వ కాంట్రిబ్యూషన్ 10 శాతం కింద రూ.356 కోట్లు ఇచ్చిందన్నారు. రూ.356 కోట్లు కేటాయింపులకు సంబంధించి అప్పటి ఆర్థిక కార్యదర్శి కూడా చంద్రబాబు నాయుడు నోటిమాట ఆధారంగానే కేటాయింపులు చేశామని ఆ ఫైల్పై పెట్టిన నోటే దీనికి ప్రత్యక్ష సాక్ష్యమన్నారు. తెలుగు దేశం పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక చంద్రబాబునాయుడు పై అక్రమ కేసులు బలా యించారని చెబుతున్న ఆ పార్టీ నాయకులకు తాను ఒకటే తెలియజేసుకుంటున్నానని చట్టం తన పని చేసుకుంటూ పోతుందని, తప్పు చేస్తే కచ్చితంగా అరెస్టు చేయడం సరైన పద్ధతేనని పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సమర్థించుకున్నారు. 70 డొల్ల కంపెనీలను సృష్టించి ఆ పేరుతో రూ.371 కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడ్డ చంద్రబాబు నాయుడు పై జీ ఎస్టీ, ఇంటిలిజెన్స్, ఐటి, ఈడి, సెబి... ఇలా అన్ని ఏజెన్సీలు కూడా దర్యాప్తు చేసిన తర్వాతే స్కాం నిజమే అని తేలాకే చంద్రబాబును అరెస్టు చేశారనే విష యాన్ని పునరుద్ఘాటాయించారు. తప్పు జరిగినప్పుడు అరెస్ట్ చేస్తే టిడిపి నేతలు ఎందుకు గగ్గోలు పెడుతు న్నారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. తప్పు చేసిన వారిని ప్రభుత్వము, న్యాయశాఖ క్షమించకూడదని తాను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజాధనాన్ని దోచు కున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. దోచుకున్న డబ్బులను తిరిగి రికవరీ చేసేలా చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు సీదరి రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరి బాబు, వ్యవసాయ సలహా మండల చైర్మన్ మినుముల సరస్వతి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్య క్షులు గబ్బాడి చిట్టిబాబు, జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి మంగ్లన్న దొర, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు వనుగు బసవన్న దొర, సర్పంచ్లు వాంతాల సీతమ్మ, వంతల రాంబాబు, కుందేరి రామకృష్ణ, ఎంపీ టీసీలు సిహెచ్ చిట్టెమ్మ, ఎల్.రామకృష్ణ పాత్రుడు, కే.నరసింహమూర్తి, జి.విజయలక్ష్మి, వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరీ మంగ్లన్న దొర, పసుపుల సత్యనారాయణ, ఎల్ సత్యవతి, ఎం.కన్నాపాత్రుడు, కోడా సుశీల, వి.నరేష్, సోషల్ మీడియా కో-కన్వీనర్ అల్లాడ నాగేష్ పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా సమస్యల పరిష్కరించండి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డికి విన్నవించిన పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు,సెప్టెంబర్9,ప్రభాతవార్త



పాడేరు విచ్చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డిని పాడేరు శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షులు, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలు విన్నవించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇళ్ల పట్టాల మంజూరు చేశారు గాని, ప్రతిపక్షాల వేసిన కారణంగా వాటి నిర్మాణాల ముందుకు సాగడం లేదని ఆ సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. అదేవిధంగా మైదాన ప్రాంతాలకు, ఏజెన్సీ ప్రాం తాలకు గృహ నిర్మాణంలో ఉన్న ఇబ్బందులను తెలియజేస్తూ నిబంధనలను సడలించి గృహ నిర్మాణాలు లబ్ధిదారులకు అదనపు సహకారం అందించాలని కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన చాలాచోట్ల అంగన్వాడీలు శిథిలాలకు చేరుకున్నాయని, మరికొన్ని చోట్ల అద్దె భవనాల్లో నడుస్తున్నాయని వాటి స్థానంలో నూతన భవనాలను మంజూరు చేయాలని, మరమ్మతులకు గురైన వాటిని నిధులు మంజూరు చేయాలని కోరారు. కొన్నిచోట్ల పాఠశాల భవనాలు కూడా మరమ్మతులకు గురయ్యాని వాటికి కూడా నిధులు రిలీజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్ కుమార్, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా.తమర్భ నర్సింగ రావు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ చేసిన తీరును ఖండించిన సిపిఎం

పాడేరు,సెప్టెంబర్9,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రాబాబు నాయుడును గత అర్ధరాత్రి నంద్యాలలో ఆయన వసతిపై దాడిచేసి, జనాన్ని భయభ్రాంతులకు గురిచేసి, తెల్లవారు జామున అరెస్టు చేశారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతి పక్షనేత జిల్లాల పర్యటనలో భాగంగా నంద్యాలలో ఉన్నప్పుడు అరెస్టు చేసిన తీరు తీవ్ర అభ్యంతరకరం. ఈ అరెస్టును భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) అల్లూరి సీతారామ రాజు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స పేర్కొన్నారు. చంద్ర బాబును తక్షణమే విడిచిపెట్టాలి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో జరిగిన అవినీతి ఆరోపణపై నిష్పక్షపాతం గా, చట్టబద్ధంగా విచారణ జరపాలని సిపిఎం పార్టీ కోరుతున్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆందోళనకు దిగిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను రాష్ట్రవ్యాపితంగా గృహ నిర్బంధం చేయడం, ఎక్క డికక్కడ అరెస్టులు చేయడం, ఆ అరెస్టుల ద్వారా లోకేష్‌ను అనుమతించకపోవడం అప్రజాస్వామిక అప్రజాస్వామికం అన్నారు. తక్షణమే అరెస్టు చేసినవారిని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## జంపరంగి లలిత శంకర్ మాస్టారు పార్థివదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించిన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

పాడేరు,సెప్టెంబర్9,ప్రభాతవార్త



పెదబయలు మండలం గంపరాయి గ్రామంలో సీడిపుట్టు మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్గా పనిచేస్తున్న జంపరంగి లలిత శంకర్ మాస్టారు శుక్రవారం గుండెపోటుతో తరగతి గదిలోనే మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సమాచారం తెలుసుకొని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సీకరిలోని లలిత శంకర్ మాస్టర్ స్వగ్రామం చేరుకొని ఆయన మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాం జలి ఘటించారు. మాస్టారు కుటుంబాన్ని సంతాప సానుభూతి తెలియ జేస్తూ వారి కుటుంబానికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఓదార్చారు. ఉపాధ్యాయ వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసే లలిత శంకర్ మాస్టారు మరణం తీరని లోటని దుర దృష్టకరమని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షకులుగా పేరు పొందిన శంకర్ మాస్టర్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు.

## జిల్లాల అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తా

### అభివృద్ధి పనులపై సమీక్ష, సమస్యలు తెలుసుకోవడానికి వచ్చా -ఏజెన్సీలో సేవలందిస్తున్న అధికారులకు అభినందనలు: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి

పాడేరు,సెప్టెంబర్9,ప్రభాతవార్త



జిల్లాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్. జవహర్ రెడ్డి స్పష్టం చేశారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా, పార్వతీపురం మన్యం జిల్లా అధికారులతో కలెక్టరేట్ సమావేశ మం దిరంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్. జవహర్ రెడ్డి మాట్లాడుతూ రెండు జిల్లాలలో ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి వచ్చానని పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో జిల్లా కలెక్టర్గా సేవలందించానని రంపచోడవరం, భద్రాచలం పిఓగా సేవలందించడం వలన చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం, శ్రీకాకుళం జిల్లా సీతంపేట ప్రాంతాలపై అవగాహన ఉందన్నారు. మాతా శిశు మరణాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని చెప్పారు. రహదారులు, తాగునీటి సమస్యలు, విద్యా సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. పాడేరు ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉన్నప్పుడు కలెక్టర్ రావాలంటే చాల కష్టంగా ఉండేది, కొత్త జిల్లాలు ఏర్పాటు చేసాక జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎస్పీ స్థానికంగా అందుబాటులో ఉన్నారని చెప్పారు. పార్వతీపురం సీతంపేట ప్రాంతాలు కూడా అల్లూరి సీతారామ రాజు జిల్లాలో సేవలందించడం ఇబ్బంది కరంగా ఉంటుందన్నారు. పాడేరు డివిజన్లో పని చేస్తున్న అధికారులను అభినందించారు. తాగునీటి సదుపాయాలు, రహదారుల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తామన్నారు. హైరిస్కర్గర్భవతులను ప్రసవ సమయానికి తరలించాలని చెప్పారు. నెల రోజులు ముందుగా ఆసుపత్రులకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ రీ సర్వే, అటవీ హక్కుపత్రాలు పంపిణీ, గృహ నిర్మాణాలు, జల్ జీవన మిషన్లో చేపట్టిన తాగునీటి పథకాల నిర్మాణాలు, జనన్ ఏఎస్ సేవలు, వ్యవసాయ, ఉద్యాన వన శాఖలు, కాఫీ తోటలు పెంపకం, మనబడి నాడు నేడులో పాఠశాలలకు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు, వైద్య సేవలు, కీలక జననాల వ్యాధుల నివారణ చర్యలు, సికిల్సెల్ ఎనిమియా పరీక్షలు, రహదారుల నిర్మాణాలు ఎస్సిఎ (స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్) కింద మారుమూల గ్రామాలకు రోడ్ల నిర్మాణాలు, ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ జిల్లాలో ఆపరేషన్ పరివర్తన్ కింద గంజాయి నిర్మూలనకు చేపట్టి చర్యలను వివరించారు. గంజాయి సాగు స్థానంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలకు విత్తనాలు, ఉద్యానవన మొక్కలు పంపిణీ చేసామని చెప్పారు. ముందుగా అల్లూరి సీతా రామరాజు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సమావేశం అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో సి.ఎస్. మొక్కలు నాటారు. ఆతరువాత వైద్య కళాశాల నిర్మాణపు పనులు పరిశీలించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, పాడేరు ఐటిడిఏ పిఒ వి.అభిషేక్, రంప చోడవరం పిఒ సూరజ్ గనోరే, సీతంపేట పిఒ కల్పనా కుమారి, పార్వతీపురం పిఒ సి.విష్ణు చరణ్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్, అల్లూరి సీతా రామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికులకు క్రియాశీలక సభ్యత్వం వరం

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర



నర్సీపట్నం(నాతవరం), సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

జన సైనికులకు క్రియాశీలక సభ్యత్వం వరమని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్య చంద్ర అన్నారు. శనివారం నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామంలో జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా జనసైనికులకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ద్వారా భరోసా ఇస్తుందన్నారు. జనం కోసం మేమున్నాం అనే ధైర్యం. నింపుతూ ఎన్నో ప్రజా సమస్యలపై గళమెత్తి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అడుగుల్లో నడుస్తూ ఆశయాల ప్రయాణాన్ని సాగిస్తున్న తన సైన్యం ఎలాంటి ఆపత్కాలంలో ఇబ్బందులు పడకూడదని ఎంతో నిబద్ధతతో పార్టీ భావజాల వ్యాప్తికి, పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటూ పార్టీ కొరకు అనుక్షణం. శ్రమించే పార్టీ కార్యకర్తలను కుటుం బంగా భావించి వారి యోగ క్షేమాలు కాంక్షించి. జనసేనాని చేపట్టిన మహా సంకల్పం. ఈ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం అన్నారు. నిరంతరం పార్టీ కొరకు శ్రమించే కార్యకర్తలకు 5 లక్షల భీమా. సౌకర్యం అందించేలా ఈ కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు. నామమాత్రంగా కొద్దిపాటి రుసులను వారి వ్యక్తిగత బాధ్యతగా భావించి 500 చెల్లిస్తే ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే రూ.5లక్షల బీమా కుటుంబ సభ్యులకు అందించడం జరుగుతుందన్నారు. అలాగే ఏదైనా ప్రమాదం జరిగితే రూ.50వేలు ప్రమాద భీమాతో పాటు ప్రపంచంలో ఎక్కడైనా వైద్య సేవలు అందుకునే వెసులుబాటుతో పాటు ఆరోగ్య భీమా అందిస్తారన్నారు. జనసైనికులందరూ జనసేన పార్టీ సభ్యత్వ నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, మండల నాయకులు వేగి శెట్టి శ్రీను, మాకిరెడ్డి వెంకటరమణ, పోలుపర్తి రత్నం, నాతవరం మండలం ఎస్సీఎల్ సెల్ అధ్యక్షుడు పొన్నం పోతురాజు గారా అశోక్ నాయుడు అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని అరెస్ట్ చేయడంపై అయ్యన్నపాత్రుని హౌస్ అరెస్ట్ చేయడంపై స్పందించిన అయ్యన్న సతీమణి చింతకాయల పద్మావతి

నర్సీపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నర్సీపట్నంలోని మాజీ మంత్రి చింత కాయల అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి చంద్ర బాబునాయుడు అరెస్ట్ చేయడంపై, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుని హౌస్ అరెస్ట్ చేయడంపై స్పందించారు. ఏ తప్పు చేయని చంద్రబాబుని అర్ధరాత్రి అరెస్ట్ చేయడం దారుణం అన్నారు. అర్ధరాత్రి అరెస్ట్ చేయడానికి ఆయన ఏమైనా ఉగ్ర వాదా తీవ్ర వాదా ఏంటీ దారుణం అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌కి కౌంట్ డౌన్ ప్రారంభం అయ్యింది అని, ప్రజలలో చంద్రబాబుకి వస్తున్న స్పందన చూసి ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని అన్నారు. తన ఇంటి చుట్టూ పోలీసులు మోహరించారు. వెంటనే వారు అంతా అక్కడ నుండి తరలి వెళ్ళాలని, అలాగే తమ నాయకుడు చంద్రబాబు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో నిజాయితీపరులకు విలువ లేకుండా పోయిందని ప్రజల్లోని అంతా అన్యాయము ఆక్రమనలతతో ధైర్యం చేస్తున్నారని అన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ ధర్నా



కూనవరం, సెప్టెంబర్9, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా కూనవరంలో టిడిపి శ్రేణులు తీవ్ర నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు ధరించి రోడ్డుపై బైఠాయించారు. నిరసన తెలియజేస్తున్న మండల ముఖ్య నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మండల నాయకులు యడవల్లి భాస్కర్, మండల కార్యదర్శి ప్రకాశరావు, గడ్డిపాటి ప్రసాద్, పోడియం అప్పారావు, ఎచ్చురాజు, రంజిత్ కుమార్లను అదుపులోకి తీసుకోవడం జరిగింది. టిడిపి శ్రేణులు చంద్రబాబు అరెస్టును జగన్ ప్రభుత్వం చేసిన పనిని కక్ష్య సాధింపు చర్యగా విమర్శి స్తున్నారు. చంద్రబాబు అరెస్టును మండల జనసేన, సిపిఎం పార్టీలు సైతం ఖండిస్తున్నాయి. ఇది ముమ్మాటికి ప్రభుత్వ అప్రజాస్వామిక అనైతిక చర్యగా జనసేన, సిపిఎం పార్టీలు ఖండించారు.

## శంకర్ ఫౌండేషన్ డీజీఎం కె. బంగార్రాజుకు ప్రశంసల జల్లు

పీఎం పాలెం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో (నాయుడుతోట) డిప్యూటీ జనరల్ మేనేజర్ (పిఆర్ అండ్ లైసిన్)గా విధులు నిర్వహిస్తున్న కె.బంగార్రాజు అద్భుత పనితీరు కనబరిచినందుకు ఆసుపత్రి యాజ మాన్యం ప్రశంసలను కురిపించింది. ప్రతి నెల జరిగే ఉద్యోగుల సమావేశంలో ఆసుపత్రి జనరల్ మేనే జర్, కె.రాధాకృష్ణన్, డా.టి.రవీంద్ర, నస్రిన్, శిరీష, కృష్ణ, సీత, వేణుగోపాల్, కనకరాజులు బంగా ర్రాజును శాలువాతో సత్కరించి వారి నిబద్ధతతో కూడిన పని తీరు పట్ల ప్రశంసల జల్లు కురిపించారు. బంగార్రాజు పౌర సంబంధాలను పటిష్ట పరచడంలో లైనిన్ కార్యక్రమాలు నిర్వహించడంలో ఆసుపత్రికి మంచిపేరు ప్రఖ్యాతలు సంపాదించారని వారు కొనియాడారు.

## శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు

పీఎం పాలెం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

శిల్పారామం, విశాఖపట్నం నందు నిర్వహించు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా 10న ఆదివారం సాయంత్రం 6గం.కు వారాహి కూచిపూడి అకాడమీ విశాఖపట్నం వారిచే కూచిపూడి నృత్యాల ప్రదర్శించబడునని పరిపాలనాధికారి టి. విశ్వనాథ్ రెడ్డి తెలిపారు.

## మాజీ సీఎం నారా చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా ధర్నా... కార్యకర్తల అరెస్ట్

పీఎం పాలెం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అరెస్ట్‌ను ఖండిస్తూ టీడీపీ నాయకులు కార్యకర్తలు మధురవాడ హైవే ధర్నాలో పాల్గొంటే పిఎం పాలెం పోలీసులు మమ్మల్ని అరెస్ట్ చేసి పిఎం పాలెం స్టేషన్‌లో ఉంచారని నాగోతి సూర్యప్రకాష్ విశాఖ పార్లమెంట్ కార్యదర్శి, గారే గురునాథ్ విశాఖ తెలుగు యువత అధ్యక్షులు, పోలిశెట్టి నాగేశ్వరరావు 6వ వార్డు కార్యదర్శి, పోతిన నాయుడు టీడీపీ సీనియర్ నేత, నొడగల భవాని 7వ వార్డు మహిళ అధ్యక్షులు, జెపి రాజు ఐటిడిపి ప్రధాన కార్యదర్శి భీమిలి నియోజక వర్గం, దాడి వెంకటేశ్వరరావు 312 బూత్ ఇన్‌చార్జి, కొండపురాజు 5వవార్డు యువత అధ్యక్షులు తెలిపారు.

## విశాఖ జిల్లా బిజెపి ఇన్‌చార్జిగా పుట్టగంగయ్య నియామకం



మాడుగుల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

బిజెపి సీనియర్ నాయకుడు పుట్టా గంగయ్య విశాఖ జిల్లా బిజెపి ఇన్చార్జిగా నియా మకం అయ్యారు. ఇప్పటికే ఆయన ఆ పదవి కొనసాగుతున్నప్పటికీ బిజెపి నూతన రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి తిరిగి అన్ని జిల్లాలకు అధ్యక్షులను ఇన్చా ర్జిలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో గంగయ్య ను మరలా జిల్లా ఇన్చార్జిగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసినట్టు అయన శనివారం తెలిపారు. ఇం దుకు ఆయన పురందేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే అయన రెండుసార్లు ఉమ్మడి విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులుగా జోనల్ ఇన్చార్జిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, యువ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్య దర్శిగా కాకుండా పలు పదవులను కూడా చేపట్టారు. అలాగే అప్పట్లో ఎంపీ హరిబాబు ఎన్నికల ఇన్చార్జి గా కూడా వ్యవహరించి ఆయన విజయానికి తోడ్పడ్డారు. ఈయన సీనియార్టీని గుర్తించి పార్టీ విశాఖ జిల్లా ఇన్చార్జిగా నియమించినందుకు మాడుగుల నియోజకవర్గ బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## దేశం శ్రేణులు ముందస్తు అరెస్టు

మాడుగుల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



గుంటూరు నివాసం వద్ద చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శాంతియుత నిరసనలు తెలియజేయడం కోసం బయలుదేరితే మాడుగుల పోలీసు వారు హౌస్ అరెస్టు చేయటం అన్యాయమని మాడుగుల మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఉండూరు దేముడు విమర్శించారు. దేశం నేతల ప్రశ్న ఆందోళన జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలో భాగంగా ముఖ్యమైన తెలుగుదేశం క్యాడర్ను పోలీసు వారు ఎక్కడ ఎక్కడ హౌస్ అరెస్టు చేస్తున్నారు. దానిలో భాగంగానే శనివారం ఉదయం పొంగలి పాకలో దేవుడును అదుపు లోకి తీసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఇలాంటి దౌర్భాగ్యమైన టువంటి పాలన్నీ నిరసన చేసిన ప్రభుత్వాన్ని ఎత్తు చూపిన ఇలాంటి అరెస్టులు జరుగుతూనే ఉంటాయి ఇలాంటివి ప్రజా స్వామ్యంలో ఎంతో కాలం ప్రభుత్వాలు నిలబడలేవు. దీనికి వైఎస్సార్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఇందుకు ప్రతిఫలాలు భవిష్యత్తులో అనుభవించవలసి ఉంటాదన్నారు.

## మాడుగుల నియోజకవర్గం టిడిపి సీనియర్ నేత పైలా ప్రసాదరావు అరెస్ట్

### కే.కోటపాడులో ఉద్రిక్తత



మాడుగుల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

కె.కోటపాడు జంక్షన్‌లో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రోడ్డుపై బైఠాయించిన మాడుగుల నియోజకవర్గం టిడిపి సీని యర్ నేత పైలా ప్రసాదరావుతో సహా పలువురు టిడిపి నాయ కులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం జీపులో కశింకోట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఉద్రిక్తత నెలకొంది. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా పైలా ప్రసాదరావుతో సహా పలువురు నేతలు, కార్యకర్తలు కోటపాడు జంక్షన్‌లో ఉదయం నిరసనకు దిగారు. ఈ సందర్భంగా పైలా ప్రసాదరావు మాట్లాడుతూ తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టుతో రాష్ట్రంలో అప్రజాస్వామిక, నిరంకుశ పాలన పరాకాష్టకు చేరుకున్నదని విమర్శించారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు అరెస్టులను, తెదేపా నేతల గృహ నిర్భంధాన్ని తీవ్రంగా ఖండించారు. 45 ఏళ్ల సుదీర్ఘ కాలంగా తెలుగు ప్రజల సేవలో ఉన్న చంద్రబాబుపై కక్షపూరిత ధోరణితో కనీస ప్రాథమిక, మానవ హక్కులను విస్మరించి ముఖ్యమంత్రి జగన్ కనుసన్నలలో పోలీసులు వ్యవహరించారని అన్నారు. ఈ నిరసన కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేసి పైలాతో సహా పలువురు నేతలను కశింకోట పోలీసుస్టేషన్‌కు తరలించారు.

## అవినీతి క్యారాఫ్ చంద్రబాబు తెలివితేటలు : డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు



కె.కోటపాడు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

చంద్రబాబు నాయుడు తెలివితేటలు అన్నీ అవినీతి చేయడానికే ఉపయోగిం చడాని ఈ అరెస్ట్‌తో రుజువైందనీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడిముత్యాల నాయుడు మండి పడ్డారు. శనివారం అయన కెన్కోటపాడులో విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పూర్తిగా నిర్వీర్యం అయ్యారని తన బస్ యాత్ర, లోకేష్ యువగళం యాత్రల ద్వార రుజువైందన్నారు. తెదేపా నాయ కులనే జలగల పట్టి పిడించిన చంద్రబాబుకు ఈ అవినీతి లెక్కే కాదన్నారు. ప్రభుత్వ డబ్బు 371 కోట్లు అవినీతి జరిగిందనీ, కేబినెట్‌ను తప్పుదారిపట్టించి ఆ తర్వాత ఒప్పందంలో మరొకటిపెట్టి డబ్బులు కాజేశారని అభియోగాలు ఉన్నాయనీ అన్నారు.స్కిల్ డెవలప్‌మెంట్ పేరిట స్కాం జరిగిందని, జీఎస్టీ, ఇంటెలిజెన్స్, ఐటీ, ఈడీ, సెబీ ఇలా ఏజెన్సీలన్నీ కూడా దర్యాప్తుచేసిన స్కాం ఇది అన్నారు.దోచేసిన సొమ్మును విదేశాలకు, అక్కడనుంచి తిరిగి దేశంలోకి వచ్చిందనీ చంద్రబాబు జూన్ 2014లో అధికారం చేపట్టిన 2 నెలలకే ఈ స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం ఊపిరి పోసుకుందన్నారు. ప్రాజె క్టు మొత్తం ఖర్చు రూ.3,356 కోట్లని, ఇందులో ప్రభుత్వ వాటా 10శాతం అని, 90శాతం సీమెన్స్ పెట్టు కుంటుందని చెప్పారు. అంటే దాదాపుగా రూ.3 వేల కోట్ల రూపాయలు సీమెన్స్ ఇస్తుందని చెప్పారు. తమకు తాముగా తయారుచేసుకున్న అంచనా వ్యయాన్నే డీపీఆర్‌గా చూపిస్తూ స్కిల్‌డెవల్‌మెంట్ నుంచి నోట్ పెట్టించారు. ఇక ప్రభుత్వంలో సెక్రటరీ స్థాయి, ఆపైస్థాయి అన్నింటినీ ఓవర్‌రూల్ చేస్తూ కేబినెట్లోకి ఈనోట్‌ను తీసుకొచ్చారన్నారు. అదీ ఒక స్పెషల్ ఐటెంగా. కేబినెట్లోకి అలా రావడం, వెంటనే దానికి ఓకే చెప్పడం, తర్వాత జీవో విడుదల కావడం అన్నీ ఆగమేఘాలమీద జరిగిపోయాయన్నారు. ఈపద్ధతిలో కేబినెట్‌కు నోట్ పెట్టడం అన్నది నియమాలకు, నిబంధనలకు, రూల్స్‌కు పూర్తిగా విరుద్ధమ న్నారు. ఇక ఒప్పందం విషయానికొస్తే.. జీఓ ఒకలా ఉంటుంది, ఒప్పందం ఇంకోలా ఉంటుంది. జీవోలో ఉన్నది. ఒప్పందంలో లేనప్పుడు సంతకాలు చేశారనీ,సీమెన్స్ నుంచి రావాల్సిన గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా ఒక్కపైసాకూడా రాకుండానే 5 దఫాలుగా ప్రభుత్వం రూ.371 కోట్లు ఎలా విడుదలచేసిందనీ ప్రశ్నించారు. డబ్బు విడుదలపై ఆర్థికశాఖ అధికారులు కొర్రీలు పెడితే విడుదల చేయమని చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. ఈ విషయాన్ని స్వయంగా అప్పటి ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ తన నోట్‌ఫైల్‌లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే విడుదలచేయమని ఆదేశాలు ఇచ్చినట్టుగా రాశారు. సీఎం చెప్పారు కాబట్టి విడుదలచేయమని చీఫ్ సెక్రటరీ నేరుగా ఫైలుపై రాశారు. అన్నిటికంటే ముఖ్యంగా ప్రభుత్వం నుంచి విడుదలచేసిన ఈ డబ్బు పోయిందన్నారు.మన అధికారులేకాదు. సీమెన్స్ సంస్థకూడా ఇంటర్నల్ ఎంక్వయిరీ చేసి 164 సీఆర్పీసీ కింద ఏకంగా మెజిస్ట్రేట్ ముందు వాంగ్మూలం ఇచ్చార న్నారు. ప్రభుత్వం జారీచేసిన జీవోకు, ఎంఓయూకు ఎలాంటి సంబంధం లేదని వాళ్లు కోర్టుకు తెలిపార న్నారు. తమ కంపెనీలో పనిచేసే సుమన్‌బోస్ అనే వ్యక్తి మేనేజ్‌మెంట్‌నుగాని, లీగల్‌టీమ్‌కాని సంప్రదిం చలేదని సీమెన్స్ వాళ్లు ఏకంగా కోర్టుకు తెలియజేశారు. ఈడబ్బు 70కిపైగా షెల్ కంపెనీల ద్వారా చేతులు మారి మారి తిరిగి వచ్చిందన్నారు. వాస్తవంగా ఈ స్కిల్‌డెవలప్‌మెంట్ స్కాం గురించి ఒక వ్యక్తి రాష్ట్రంలో ఏసీబీకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ప్రభుత్వానికి ఒక విజిల్‌బ్లోయర్ ఈ రకంగా జూన్ 2018న ఒక హెచ్చరిక జారీచేశారు. విచారణ మొదలుపెట్టి దాన్ని ముందుకు కొనసాగనీయకుండా పక్కనపెట్టేశారన్నారు. ఇది ఎప్పుడైతే జరిగిందో వెంటనే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన నోట్‌ఫైల్స్‌ను మాయం చేసేశారన్నారు. స్కిల్ స్కాంలో ప్రధాన పాత్ర పోషించిన పీవీఎస్‌పీ/స్కిల్లర్, డిజైన్‌టెక్ ఈరెండు కంపెనీలు సర్వీస్ ట్యాక్స్ కట్టకుండా సెన్‌వాట్‌కోసం క్లెయిమ్ చేశాయన్నారు. ఇన్ని కోట్ల రూపాయల మేర క్లెయిం చేయడంతో జీఎస్టీ అధికారులకు అనుమానం వచ్చి ఆ కంపెనీ లావాదేవీలపై పూర్తి స్థాయిలో దృష్టిపెట్టారు. డబ్బులు హవాలా మార్గంలో తరలించినట్టు వెల్లడైంది. 2017లోనే ఇది బయట పడింది. అప్పుడు కూడా అప్పటి ప్రభుత్వం స్పందనలేదన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అర్ధ నగ్న ప్రదర్శన

మాడుగుల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కి నిరసనగా మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు మాడుగుల నియోజకవర్గం కె.కోటపాడులో గాంధీ బొమ్మ విగ్రహం నుంచి జంక్షన్ వరకు వినూత్న రీతిలో అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జంక్షన్లో ఆందోళన చేపట్టి ప్రభుత్వ విధానాలను దుయ్యపట్టారు. వైఎస్ జగన్ ప్రభుత్వం కక్ష పూరిత చర్యలకు ఉంటుందని మండిపడ్డారు.

## మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి కుమార్ అరెస్ట్



మాడుగుల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

జాతీయ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ శాంతియుత నిరసన ధర్నాకి సిద్ధ మవుతున్న మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పివిజి కుమార్‌ని శనివారం కే.కోటపాడు పోలీసులు అరెస్ట్ చేశారు. సందర్భంగా పివిజి మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను దుయ్యపడుతూ ఈ ప్రభుత్వానికి నూకలు చెల్లాయని త్వరలో ప్రజలు గట్టి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీకి చంద్రబాబు నాయుడుకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక తప్పుడు కేసులు బనాయిస్తున్నారంటూ విమర్శించారు. అరెస్ట్ చేసిన చంద్ర బాబును ఇతర నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టు ప్రజాస్వామ్యంలో చీకటి రోజు

### చోడవరం మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు అరెస్ట్

చోడవరం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి 14సం.లు ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను పాలించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యంలో చీకటి రోజుగా చోడవరం మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎంఎస్ రాజు అభివర్ణించారు. శనివారం తెల్లవారుజామున చంద్రబాబును అరెస్టు చేసిన సందర్భంగా ముందస్తు చర్యల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే రాజును కూడా చోడవరం స్వగృహంలో సిఐ బి.శ్రీనివాసరావు అరెస్ట్ చేసి కె.కోటపాడు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు చంద్రబాబు నాయుడు మచ్చలేని నాయకుడని అలాంటి వ్యక్తిపై అబాండాలు వేసి అక్రమ కేసులు బనాయించడం అవివేకం అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లండన్ వెళ్లి పథకం ప్రకారం చంద్రబాబునాయుడునీ అరెస్టు చేయించారని తిరిగి తనకేం తెలియదని చెప్పడం విచారకరమన్నారు. అసలు చంద్రబాబు నాయుడుని ఎందుకు అరెస్ట్ చేశారు. ఏ కారణం చేత అరెస్ట్ చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ చంద్రబాబు నాయుడు లోకేష్ పాదయాత్రలకు సభలకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక, వాటికి ఆటంకం కలిగించేందుకు తట్టుకోలేక ఈ చర్యలకు పూనుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం లా బయటికి వస్తారని వైసీపీ వారి ఎత్తిగడలు చెల్లవని చెప్పారు. వైసిపి వారు ఎన్ని అడ్డంకులు కలిగిస్తే తమకు అంత ఆదరణ లభిస్తుందని ఆయన అన్నారు. చోడవరం నియోజవర్గం ఎప్పుడు చంద్రబాబు నాయుడుకి అండగా ఉంటాదని ఎలాంటి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వం వీకెండ్ ప్రభుత్వమని జెసిబి ప్రభుత్వం అని వ్యాఖ్యానించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాష్ట్రంలో త్వరలో తమ ప్రభుత్వం రాబోతుందని అప్పుడు జగన్ చేస్తున్న దుశ్చర్యలకు సమాధానం చెప్పుకోక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికే వివిధ కేసుల్లో జైలుకెళ్లి వచ్చిన జగన్, మల్ల జైలుకు వెళ్ళే అవకాశాలు కనిపిస్తున్నాయని, అందుకే ఒకసారి లండన్ టూర్‌కి వెళ్లారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్ గానీ వైసీపీ నాయకులు కానీ ఇలాంటి చౌకబారు కార్యక్రమాలకు పాల్పడవద్దని హెచ్చరించారు. చోడవరంలో అరెస్ట్ చేసి కే.కోటపాడు స్టేషన్‌కు మాజీ ఎమ్మెల్యే రాజును తరలించి నిర్బంధించారన్న విషయం తెలుసుకున్న చోడవరం నియోజవర్గ పార్టీ కార్యకర్త నాయకులు పెద్ద ఎత్తున కోటపాడు వెళ్లి ఆయనకు సంఘీభావం తెలిపారు. ఆయనతోపాటు తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు, సీనియర్ నాయకులు వెంకట అప్పారావు, జి.పెద అచ్చిబాబు, అనకాపల్లి లోక్సభ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలక మల్లి బాబును అరెస్టు చేశారు. అలాగే న్యాయవాది లక్ష్మీనారాయణ, కొల్లి శ్రీనివాసరావు, బొడ్డేడ నాగ గంగాధర్, బాలి బోయిన దేవుళ్ళు, విస్సు, కుల్లన్న, కొట్టాపు చిన్న, పట్నాల సంతోష్, రొంగలి రమణ, సోము నాయుడు, అధిక సంఖ్యలో కార్యకర్తలు సంఘీభావం తెలిపారు.

## మాజీ సీఎం చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టు ఖండిస్తున్న తెదేపా కార్యకర్తలు

మాధవధార, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్య క్షులు నారా చంద్రబాబు నాయుడుని, ఉత్తర నియోజక వర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుని అక్రమ అరె స్టు ఖండిస్తూ ఉత్తర నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ చిక్కాల విజయబాబు, సనపల కీర్తి, కార్తీక్ కుట్ట, ముక్క కిషోర, కోయిలాడ వెంకటేష్, బొడ్డేటి మోహన్ తదితరులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## సీతమ్‌లో డ్రోన్ టెక్నాలజీ ఇన్నోవేషన్ సెంటర్‌కు ప్రతిపాదన

మాధవధార, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



సీతమ్‌లో డ్రోన్ టెక్నాలజీ ఇన్నోవేషన్ సెంటర్ స్థాపనకు ఇన్నోవేషన్ సెంటర్ ఫర్ డ్రోన్ టెక్నాలజీస్‌తో పరస్పర అవగాహన ఒప్పందం కొరకు చర్చలు జరిగాయి. వ్యవసాయ రంగంలోను, రవాణా సౌకర్యాలు లేని చోట రవాణా కొరకు, సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్ లోను, రక్షణ శాఖ, ఆరోగ్య రంగము, రైల్వే మొదలైన రంగాలలో ఎంతో ఉపయుక్తమని, సీతమ్‌లో డ్రోన్ టెక్నాలజీ ఇన్నోవేషన్ సెంటర్ స్థాపన ద్వారా సీతమ్ విద్యార్థులకు డ్రోన్ టెక్నాలజీపై శిక్షణ ఇవ్వడంతో పాటు ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టులు, ప్రాంగణ నియామకాలకు కూడా అవకాశాలు కల్పిస్తామని ఇన్నోవేషన్ సెంటర్ ఫర్ డ్రోన్ టెక్నాలజీస్ సిఇఓ వెంకట సతీష్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో వైస్ ప్రెసిడెంట్ డా.ఓఆర్ఎం రావు, కళాశాల డైరెక్టర్ డా.ఎం.శశిభూషణ రావు, ప్రిన్సిపల్ డా.డి.వి. రామమూర్తి, విభాగాధిపతులు పాల్గొన్నారు. అనంతరం ఐసిడిటి ప్రతినిధులను సత్కరించారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
ఆదివారం, 10 సెప్టెంబర్, 2023





## అవినీతికి క్యారఫ్ చంద్రబాబు తెలివి తేటలు

డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు



11లో

# స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో రూ.371కోట్లు కొల్లగొట్టిన చంద్రబాబు

## పూర్తి ఆధారాలతోనే చంద్రబాబు అరెస్టు



జగదాంబ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో లేని ప్రాజెక్ట్‌ను ఉన్నట్టుగా సృష్టించి మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రూ.371 కోట్లు కొల్లగొట్టాడని ఎంపి విజయసాయిరెడ్డి అన్నారు.షోషల్ మీడియా వేదికగా శనివారం ఈ అంశంపై స్పందించారు. స్కిల్ డెవలప్మెంట్‌లో సీమన్స్ సంస్థ పేరు వాడుకుని లేని ప్రాజెక్టును ఉన్నట్టుగా సృష్టించి పథకం ప్రకారం చంద్రబాబు రూ.371 కోట్లు కొల్లగొట్టారని విజయసాయి రెడ్డి అన్నారు. కాస్త ఆలస్యం అయితే అయి ఉండొచ్చు కాని, అరెస్ట్ మాత్రం పూర్తి ఆధారాలతో జరిగిందని అన్నారు. చంద్రబాబుకి ఇది ఆరంభం మాత్రమేనని తెల్సుకోవాలని అన్నారు. చంద్రబాబు అండ్ కో జీవితాంతం జైల్‌లోనే ఉండాల్సినన్ని నేరాలతో కూడిన స్కాంలు చేసారన్నారు. చెరుకూరి రామయ్య అలియాస్ రామోజీకి కూడా చట్టం వర్తిస్తుందని, ఇన్నాళ్ళూ తప్పించుకోగలిగినా, ఇప్పుడు శిక్షా సమయం ఆసన్నమయ్యిందని ఎంపి విజయసాయిరెడ్డి అన్నారు.

## డిఆర్ఎం కార్యాలయంలో విజిలెన్స్ వర్క్‌షాప్



జగదాంబ, సెప్టెంబర్ 9,ప్రభాతవార్త

ప్రివెంటివ్ విజిలెన్స్ అనే అంశంపై డిఆర్ఎం కార్యాలయం కంట్రోల్ ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం ఉదయం జరిగింది.ఈ సందర్భంగా ప్రివెంటివ్ విజిలెన్స్ అంశంపై ఈస్ట్‌కోస్ట్ రైల్వే డిప్యూటి విజిలెన్స్ అధికారి పిపి.సిన్హా ప్రసంగించారు. ఈ వర్క్‌షాప్‌కు వాల్తేరు డివిజన్ మిగతా 11లో

# మంచి విద్య మెరుగైన భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుంది

జీవితకాలం అభ్యాసకులుగా మారాల్సిన అవసరం ఉంది -జ్ఞానం అంతఃదృష్టికి కలిగి ఉంటూ నైతికత జోడించాలి :రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్‌నజీర్ -అల్లూరి ఇంద్రకుమార్, కాలకలూరి ఇనాక్‌లకు గౌరవ డాక్టరేట్‌లు ప్రధానం -కన్నులపండుగలా ఏయూ స్నాతకోత్సవం నిర్వహణ



11లో





# ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అరెస్ట్

భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు





విశాఖపట్నం, సెప్టెంబర్ 9,ప్రభాతవార్త

మాజీ మంత్రివర్యులు, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావును శనివారం ఉదయం అరెస్టు చేసి ఎండాడ దిశా పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్కడకు శ్రీగంటాశ్రీనివాసరావును పరామర్శించడానికి భారీగా నాయకులకు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావడంతో రద్దీ అవడంతో పోలీసులు అక్కడ నుండి మధురవాడ ఎసిబి ఆఫీస్‌కు తరలించారు. మధురవాడ ఎసిబి పోలీస్‌స్టేషన్‌కు కూడా భీమిలి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావును మిగతా 11లో

## పేదింట్లో ఉచిత ఆరోగ్య ప్రదాత

# జగనన్న అంటున్న అవంతి



విశాఖపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం శొంట్యాం లో 2కోట్ల 40రూ నిధులతో నూతన నిరి్మంచబోయే ప్రాధమిక ఆరోగ్య కేంద్రం అవంతి చేతులు మీదుగా శంకుస్ధాపన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా యంయల్‌ఏ అవంతి శ్రీనివాసరావుమిగతా 11లో

## అర్చకులకు ఆలయాల్లో

# వారసత్వపు హక్కు

రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ ఎస్ సత్యనారాయణ




11లో

# బాబు అక్రమాల డొంక కదిలింది...సూత్రధారి పాపం పండింది....

విశాఖపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ఇయర్స్ ఇండస్ట్రీ...రాజకీయాల్లో ఎంతో అనుభవిగ్యుడనని, అవినీతికి ఆమడ దూరం లో ఉంటానని చెప్పుకుని తిరుగుతున్న టిడిపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాపం పండింది. ఆయన అవినీతి డొంక కదలింది. ఇక ఆయన శేష జీవితం జైలు పాలేనని రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ జ్యోశ్యం చెప్పారు. శనివారం సర్క్యూట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు స్కిల్డ్ క్రిమినల్, ఆన్ స్కిల్డ్ పొలిటీషియన్ అని అక్షరాల రుజువయింది. కోట్ల రూపాయల కుంభకోణాలకు పాల్పడిన చంద్రబాబు ని అరెస్టు చేస్తే అది తప్పు అంటూ కొంతమంది కొన్ని మీడియా సంస్ధలు ఎందుకు గుండెలు బాదుకుంటున్నాయో అర్ధం కావడం లేదన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి పొందిన సిమెన్స్ సంస్ధ పేరు వాడుకొని ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి ఆర్ధిక శాఖ అధికారులపై ఒత్తిడి తెచ్చి 371కోట్ల రూపాయల ప్రజాధానాన్ని తన షెల్ కంపెనీలకు తరలింఇచుకున్న చంద్రబాబు నాయుడుని అరెస్టు చేస్తే అది తప్ప అంటూ కొంతమంది కొన్ని మీడియా సంస్ధలు ఎందుకు గుండెలు బాదుకుంటున్నాయో ఆర్ధం కావడం లేదని అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి పొందిన సిమెన్స్ సంస్ధ పేరు వాడుకొని ప్రభుత్వాన్ని తప్పుతొవ పట్టించి ఆర్ధిక శాఖ అధికారులపై ఒత్తిడి తెచ్చి 371కోట్ల మిగతా 11లో



అందుకే అన్ని ఆధారాలతో చంద్రబాబుని అరెస్టు చేశారు -నేరం చేసిన వాడిని అరెస్టు చేయడం తప్పా? : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్

## ప్రతి ఒక్కరూ సేవ గుణాన్ని అలవర్చుకోవాలి

పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి



11లో

## చంద్రబాబునాయుడు అల్లర్లు సృష్టించి ప్రభుత్వంపై

# చెడ్డపేరు తెచ్చేందుకు కుట్ర

గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



11లో

## ఎపి చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ

# నూతన కార్యవర్గం-2023-25




జగదాంబ, సెప్టెంబర్ 9,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండ స్ట్రీ ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం విజయవాడ హోటల్ ఫార్ట్యూన్ మురల్ పార్క్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎజిఎం ఎగ్జిక్యూటివ్ కమిటి 2023-2025కి అధ్యక్షుడిగా పొట్లూరి భాస్కరరావు, ఎగ్జిక్యూటివ్ వైస్‌ప్రెసిడెంట్‌గా ఎల్.రఘు రామిరెడ్డి, జనరల్ సెక్రటరీగా బి.రాజశేఖర్, కోశాధికారిగా మిగతా 11లో

## స్కిల్‌స్కాం ప్రవాహంలో చంద్రబాబులాంటి

# నిప్పు ఆరిపోవడం బాధాకరం

జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అనూరాధ



11లో

## అంధుల క్రికెట్ ప్రపంచ కప్‌లో ఆల్ రౌండ్ ప్రతిభతో భారత్ విజేతగా నిలిచి

# ప్రపంచకప్ సాధించిన రవనికి ఘన స్వాగతం



11లో

# చంద్రబాబు వెంటనే రాజీనామా చేయాలి

ప్రభుత్వ సొమ్మును సెల్ కంపెనీలకు మళ్లించిన చంద్రబాబు - పక్కా ఆధారాలతోనే సిఐడి పోలీసులు అరెస్టు చేశారు -మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



11లో

## చంద్రబాబు అరెస్టును నిరశిస్తూ 'బంద్'

### పోలీసుల అదుపులో జిసిసి మాజీ చైర్మన్ సహా టిడిపి నేతలు



కొయ్యూరు, సెప్టెంబర్9, ప్రభాతవార్త

మాజీముఖ్యమంత్రి, టిడిపి జాతీయఅధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు అరెస్టుకు నిరశనగా శనివారం మండలకేంద్రంతోపాటు, పలుగ్రామాల్లో బంద్ వాతావరణం నెలకొంది. ఆర్టీసిబస్సులతో సహా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వ్యాపారసంస్థలు మూతపడ్డాయి. చంద్రబాబు అరెస్టును నిరశిస్తూ టిడిపివర్గీయులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా నిరోధించేందుకు ముందుజాగ్రత్తగా పోలీసులు జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్‌తో సహా మండలటిడిపినేతలు గొలిసింగిసత్యనారాయణ, కొర్రురామమూర్తి, తోటదొరబాబు, కొర్రుపుల్లయ్య, వరహాలబాబు తదితరులను కొయ్యూరు పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. ఈ సందర్భంగా టిడిపినేతలు నిరశన వ్యక్తంచేసారు. చంద్రబాబు అరెస్టు ఓ పిరికిబంద చర్యనీ, అరెస్టువెనక కక్ష దాగిఉందని, ఇక వైసిపి ప్రభుత్వానికి నూకలు చెల్లినట్టేనని జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ ఆవేదన వ్యక్తంచేసారు. చంద్రబాబు అక్రమఅరెస్టు వెనక వైసిపిప్రభుత్వ కుట్రకోణం దాగిఉందని మండలటిడిపినేతలు గొలిసింగిసత్యనారాయణ, తోటదొరబాబు, కొర్రురామమూర్తి, వరహాలబాబు, శివరామరాజు, శ్యామలవరలక్ష్మి తదితరు ఆరోపించారు. వలసంపేట నుండి శరభన్నపాలెం వరకు ఎటువంటి వాహనాలు తిరక్కుండా టిడిపినేతలు లోతాభీమరాజు, డి.నారాయణమూర్తి, దారజోగేంద్ర, సాంబమూర్తి తదితరులు అడ్డుకున్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా కొయ్యూరుసిఐ స్వామినాయుడు నేతృత్వంలో ఎస్ఐ రాజారావు తమసిబ్బందితో పలుకేంద్రాల్లో బందోబస్తు నిర్వహించారు.

## అల్లంత దూరాన..వైస్ఎంపిపి 'అప్పన'

### అధికారిక కార్యక్రమాలకు 'దుమ్మా'వెనక ఆంతర్యమేమిటో?



కొయ్యూరు, సెప్టెంబర్9, ప్రభాతవార్త

ఇటీవల అధికార వైసిపికి చెందిన వైస్ఎంపిపి అప్పనవెంకటరమణ పలుపార్టీ,అధికారిక కార్యక్రమాలకు దుమ్మా కొట్టడంపై పలుఅనుమానాలకు తావిస్తోంది. మండలంలో అధికార వైసిపికి ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, మండలవైసిపి అధ్యక్షుడు జల్లిబాబులు ఎంత కీలకమో, వైస్ఎంపిపి అప్పనవెంకటరమణ కూడా అంతే కీలకం. పార్టీ అధికారంలోనికి వచ్చిన తొలినాళ్లలో పలుప్రభుత్వ,పార్టీ కార్యక్రమాలను వైస్ఎంపిపి స్వగ్రామమైన ఆడాకులలోనే ఎక్కువగా నిర్వహించేవారు. పాడేరుఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మిని అత్యధికదఫాలు ఆడాకుల రప్పించడంలో వైస్ఎంపిపి అప్పనవెంకటరమణ కృషి ఎంతోఉంది. మండలంలో వైసిపికిగల అతితక్కువమంది కీలకనేతల్లో వైస్ఎంపిపి అప్పన కూడా ఒకరు అనే పేరును ఆయన సంపాదించారు. అంత ఛరిష్మాగల వైస్ఎంపిపి అప్పనవెంకటరమణ ఇటీవల కొన్ని పార్టీ, అలాగే ప్రభుత్వకార్యక్రమాలకు దుమ్మా కొడుతున్నారు. ఎంతోప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిమ్మలగొంది రోడ్డునిర్మాణపనుల ప్రారంభ కార్యక్రమానికి సైతం శుక్రవారం వైస్ఎంపిపి అప్పన వెంకటరమణ గైర్హాజరయ్యారు. దీనికి కారణం అంతుచిక్కక పార్టీశ్రేణులే అయోమయానికి గురవుతున్నారు. పార్టీలో తనకు ప్రాధాన్యత తగ్గుతుందని భావించి వైస్ఎంపిపి అలక బూనారా?లేక వ్యక్తిగత కారణాలు ఏమైనా ఉన్నాయా?అంటూ రాజకీయ అభిలాషులు చర్చించుకుంటున్నారు.

## చంద్రబాబునాయుడు అరెస్టు విధానం చట్టవిరుద్ధం

### సిఆర్‌పిసి నిబంధనలు పాటించలేదు : డిబిపి జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణస్వరూప్



పాయకరావుపేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

గత టిడిపి మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో మాత్రమే కాదని ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలోకూడా ప్రజాధనాన్ని దోచుకున్నారని దళిత బహుజనపార్టీ జాతీయఅధ్యక్షులు వడ్లమూరికృష్ణస్వరూప్ ఆరోపించారు. శనివారం ఈసందర్భంగా కృష్ణస్వరూప్ తెలియచేస్తూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టువిధానంలో సిఐడిపోలీసులు, సిఆర్‌పిసి నిభందనలు పాటించలేదన్నారు. ప్రస్తుతం ఏపీలో వైఎస్సార్సీపి రెడ్డిరాజ్యం,టిడిపి కమ్మపార్టీల మధ్య రాజకీయ ఆధిపత్యం నడుస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు జగన్‌సర్కార్ పెట్టిన కేసులకు ప్రతిపక్షమైన చంద్రబాబునాయుడు సమాధానం చెప్పుకోవాలన్నారు. ఈకేసుల్లో చట్టం తనపని తాను చేసుకుపోతుందని చంద్రబాబు అరెస్టుపట్ల దళితబహుజనపార్టీ మద్దతు ఇవ్వదని అలాగే అరెస్టునుఖండించదన్నారు. కానీ అరెస్టుచేసే విధానం చట్టవిరుద్ధంగా తెలిపారు. సిఆర్‌పిసి నిభందనలకు వ్యతిరేకంగా ఉన్నట్లు బహుజనపార్టీ జాతీయఅధ్యక్షులు వడ్లమూరి కృష్ణస్వరూప్ ఈసందర్భంగా తెలియచేసారు.

## చంద్రబాబునాయుడు అరెస్టుపై టిడిపి సస్పెండ్ నేతలు ఫైర్



పాయకరావుపేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టుపై టిడిపి సస్పెండ్ నాయకులైన మాజీఉమ్మడిజిల్లాల టిడిపి ఉపాధ్యక్షులు గొర్రెలరాజబాబు, మాజీపట్టణశాఖ అధ్యక్షులు మజ్జూరి నారాయణరావులు ఫైర్ అయ్యారు. శనివారం వారు టిడిపినాయకులతో కలిసి నల్లబాడ్జీలు ధరించి మౌనం పాటించారు. అనంతరం వారు విలేఖరులతో మాట్లాడుతూ 40ఏళ్ళ రాజకీయచరిత్రకలిగిన 14ఏళ్ళు సిఎం చేసిన చంద్రబాబునాయుడిని బోగస్ కేసులు పెట్టి వైసిపి ప్రభుత్వం అరెస్టు చేసిందని అన్నారు. కేవలం చంద్రబాబునాయుడు మీద కక్షసాధింపుచర్యల్లో భాగంగానే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చంద్రబాబునాయుడిని అర్ధరాత్రి పథకం ప్రకారం అరెస్టు ప్రక్రియ చేయించారన్నారు. రాజకీయచరిత్రలో మనరాష్ట్రంలో ఏనాడు లేనివిధంగా ఈసారి మన రాష్ట్రంలో ఇలాంటి ఈఅరెస్టుల సాంప్రదాయం కొనసాగడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి సాంప్రదాయం తమిళనాడు రాష్ట్రంలో ఉండేదని ఆసాంప్రదాయాన్ని జగన్ ఇక్కడ కొనసాగించడం మనరాష్ట్ర దౌర్భాగ్యం అన్నారు. స్కిల్‌డెవలప్మెంటులో చంద్రబాబునాయుడు అవినీతికి పాల్పడినట్లు రాష్ట్రప్రభుత్వం ఆయనపై లేనిపోని ఆరోపణలు చేసి తప్పుడు సాక్షాలతో అరెస్టు చేసి రాష్ట్రఅభివృద్ధిని కుంటుపరుస్తుందన్నారు. మాజీమంత్రి గంటాశ్రీనివాస రావునుకూడా అన్యాయంగా అరెస్టు చేసారన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటినుంచిఅరాచకపాలన చేస్తుందని ప్రజావేదిక కూల్చివేయడం ద్వారా వైసిపి అరాచకపాలన ప్రారంభించి ఇప్పటికీ అదేవిధంగా పాలన కొనసాగిస్తుందని దుయ్యబట్టారు. పెదరామభద్రపురం టిడిపినాయకులు నడిగట్లశ్రీను మాట్లాడుతూ చంద్రబాబునాయుడుఅక్రమఅరెస్టుపై టిడిపినేతలు ఉరుకునే ప్రసక్తేలేదని తక్షణమే చంద్రబాబునాయుడ్నివిడుదలచేయకపోతే రాష్ట్రం నలుమూలల ముట్టడించి టిడిపి సత్తాఏంటో చూపిస్తామనిహెచ్చరించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న పైనపేర్కొన్న నాయకులతో పాటుగా టిడిపినాయకులు గొల్లపల్లినాగు, భజంత్రీలశివ, తలారిరాజా, ముత్తిజగదీష్, చొక్కాశ్రీను, సఖిలేటినాగేశ్వరరావులను పోలీసులు గృహనిర్బంధం చేసారు.

## ద్విచక్రవాహనంపై తీసుకొస్తున్న200మద్యం బాటిళ్ళు పట్టివేత



పాయకరావుపేటరూరల్, సెప్టెంబర్ 9

ప్రభాతవార్త పాయకరావుపేట వైజంక్షన్‌వద్ద శనివారం ద్విచక్రవాహనంపై మద్యం బాటిళ్ళు తీసుకువస్తుండగా ఎస్సైరమేష్ మద్యంసీసాలతో పాటుగా ఒకవ్యక్తిని అదుపులోనికి తీసుకున్నారు. సిబ్బందితో వాహనాలు తనిఖీచేస్తున్న ఎస్సైరమేష్‌కు అందిన సమాచారంమేరకు తునివైపునుండి పాయకరావుపేటకు ద్విచక్రవాహనంపై వస్తున్న ఒకవ్యక్తిని వైజంక్షన్‌వద్ద పట్టుకుని అతనివద్దగల బ్యాక్ తనిఖీచేసారు. అందులో 180ఎంఎల్ 102బ్రాంది సీసాలతోపాటుగా 500ఎంఎల్ 20బీరుబాటిళ్ళను స్వాధీనంచేసుకున్నారు. నక్కపల్లి మండలం పెదతీనార్లకు చెందిన అమ్మోరయ్యను అదుపులోనికి తీసుకుని దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సైరమేష్ తెలియచేసారు.

## చంద్రబాబు అరెస్ట్‌పై టీడీపీ రాస్తారోకో

### 26 మంది టీడీపీ నాయకులపై కేసు నమోదు



కశింకోట, సెప్టెంబరు 9, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నంధ్యాలలో అక్రమంగా చొరబడి అరెస్ట్‌చేయడంపై కశింకోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు కశింకోట జాతీయ రహదారిపై నిరసనగా రాస్తారోకో ,బైటాయింపు నిర్వహించారు. ఈ సంధర్భంగా వీరు మాట్లాడుతూ చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్ చేసారని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు.దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి టీడీపీ నాయకుల ఆందోళనా కార్యక్రమాన్ని భగ్నం చేసి టీడీపీ నాయకులను,కార్యకర్తలను అరెస్ట్ చేసి 26 మందిపై కేసు నమోదు చేసారు.అనకాపల్లి రూరల్ పోలీసు స్టేషన్‌లో అరెస్ట్ చేసిన వారిని కూడా కశింకోటల పోలీసు స్టేషన్‌కు తరలించారు.అరెస్ట్ అయిన వారిలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి,కోట్ని బాలాజి,కశింకోట మండల పార్టీ అధ్యక్షుడు కాయల మురళి,మాడుగుల నియోజకవర్గం నాయకులు పైలా ప్రసాదరావు,రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు,మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపి కృష్ణ,తెలుగురైతు ప్రధానకార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి,సిదిరెడ్డి శ్రీనివాసరావు,పచ్చికూర రాము,పెంటకోట రాము,కాండ్రేగుల సతీష్,షేక్ బాబురు,సిదిరెడ్డి సూర్యనారాయణ,వేగి రామరాజు,బత్తిన వీరభద్రరావు, తాకాశి కృష్ణ,పంచదార్ల సూరిబాబు,ఆడారి నర్సింగరావు,పంచదార్ల వెంకటరమణ,పెంటకోట సత్యనారాయణ,రెడ్డి త్రినాధ్,దోకుల నూకరాజు,ఒమ్మి సత్యనారాయణ,కంచల సూర్యజగన్నాథ్ తదితరులు అరెస్ట్ చేసి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేసినట్లు కశింకోట ఎస్సై ఎ.ఆదినారాయణరెడ్డి తెలిపారు.

## చట్టం ఎవరికీ చుట్టంకాదు... అవినీతిచేస్తే అరెస్టు చేయరా?

### తప్పుచేయకపోతే చంద్రబాబు కోర్టు ద్వారా నిర్దోషిగా బయటకు రావచ్చు వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు



పాయకరావుపేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

చట్టం దృష్టిలో అందరూ సమానమేనని చట్టం ఎవరికీ చుట్టంకాదని మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవినీతిచేయకపోతే నిర్ధోషిగా బయటకు రావాలని విశాఖ అనకాపల్లి ఉమ్మడిజిల్లాల వ్యవసాయసలహామండలిచైర్మన్ చిక్కాలరామారావు అన్నారు. శనివారం సాయంత్రం ఆయన స్థానిక జిల్లాపరిషత్ అతిథిగృహం వద్ద విలేఖరులతో మాట్లాడుతూచంద్రబాబు నాయుడు ప్రభుత్వహయాంలో స్కిల్‌ఢెవలప్మెంటు స్కాం జరిగిందనిఇందులో ప్రభుత్వధనం రూ371కోట్లు చంద్రబాబునాయుడు దారిమళ్ళించారని ఆరోపించారు.371కోట్లరుపాయలు అవినీతి జరిగిన విషయం జీఎస్టీ ఇంటిలిజెన్సీ ఐటి, ఈడి, తదితరఏజెన్సీలన్నీ దర్యాప్తుచేసి స్కాం నిజమని నిర్ధారించారని అన్నారు. చంద్రబాబునాయుడుఅధికారం చేపట్టిన 2014లో రెండునెలలకే ఆస్కిల్‌ఢెవలప్మెంటు స్కాం ఊపిరిపోసారన్నారు.చంద్రబాబునాయుడు అవినీతిచేసాడనే నిర్ధారణకు వచ్చిన తర్వాత పోలీసులు ఆయననుఅరెస్టు చేసారని ఈఅరెస్టుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఎలాంటి సంభందంలేదని రామారావు అన్నారు. తెలుగుదేశం పార్టీనాయకులు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపైలేనిపోని ఆరోపణలు చేసి రాజకీయలబ్ధిపొందాలని చూస్తున్నారని అన్నారు. నిజంగాముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎలాంటి అవినీతి చేయకపోతే తెల్లనికాగితంలా బైటకు రావాలని అన్నారు. అనకాపల్లిజిల్లా ప్రచారవింగ్ అధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబామాట్లాడుతూ మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక అవినీతికేసులు ఉన్నప్పటికీవ్యవస్థలను మేనేజ్‌చేసి అరెస్టులనుంచి తప్పించుకున్నారని రోజులన్నీ ఒకలాగ ఉండవనిఈసారి చేసిన అవినీతిలో అరెస్టునుండి తప్పించుకోలేకపోయారని అన్నారు. నిజంగా అవినీతి చేయకపోతే కడిగిన ముత్యంలా బైటకు రావచ్చునని అన్నారు. మండలపార్టీఅధ్యక్షులు ధనిశెట్టిబాబూరావు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఇప్పటికే కోర్టులలో స్టేలు తెచ్చుకునితానుచేసిన అవినీతిని కప్పిపుచ్చుకున్నారని ఈసారైనా నిజాయితీగా కోర్టులో ఎలాంటి స్టేలుతెచ్చుకోకుండా అవినీతిపై విచారించే అధికారులకు సహకరించాలని అన్నారు. ఈకార్యక్రమంలోవైసిపినాయకులు ఇసరపుతాతారావు, కాదారామకృష్ణ, రాజేష్‌ఖన్నా, దోమాడసుందరరావు, కొప్పిశెట్టిమోహన్,సుందరీలత, కేశనకుర్తిసత్తిబాబు, పక్కుర్తిలోవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాకవరపాలెంలో తీవ్రస్థాయిలో టిడిపి శ్రేణులు అందోళన- పలువురు అరెస్టు



మాకవరపాలెం సెప్టెంబరు9 ప్రభాతవార్త

మాజీముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరస్టుకు నిరసనకు మాకవరపాలెం ప్రధాన రహదారిలో టిడిపి శ్రేణులు పెద్దఎత్తున నిరసన బందు చేపట్టారు. ఈమేరకు శనివారం ఉదయం నుంచే మండలంలో అంధోళన కార్యక్రమం చేపట్టారు.స్థానిక ఎస్సై రామకృష్ణారావు అధ్వర్యంలో ముందస్తుగా మండలటిడిపి నాయకులు అర్.వై.పాత్రుడు అల్లురామునాయుడు రుత్తలనందకిషోర్ బుచ్చిరాంప్రసాద్ తదితరులను అదుపులో తీసుకొని స్టేషన్‌కు తీసుకువచ్చి అనంతరం రోలుగుంట స్టేషన్‌కు తరలించారు. తెలుగుదేశంపార్టీ నాయకులను అదుపు తీసుకోవడంతో అంధోళన అంతగా ఉండదని భావించిన పోలీసులకు మండల తెలుగుయుత అధ్వర్యంలో ఒక్కసారిగా అంధోళ ఉదృతం చేసారు. మండల తెలుగుయువత అధ్యక్షులు పాసెపు సురేష్ అధ్వర్యంలో మాకవరపాలెం మండలం కేంద్రానికి పెద్దఎత్తున యువకులు కార్యకర్తలు తరలిరావండతో పోలీసులకు గుదిబండగా మారింది. మెయిన్‌రోడ్ అర్.టి.సి కాంప్లెక్ సమీపంలో రోడ్డుకు అడ్డగా అంధోళనకారు బైటాయించి ప్రభుత్వానికి వ్యక్తిరేకంగా నినాధాలు చేసారు. మాకవరపాలెం వాణిజ్యదుఖాణాలు మధ్యాహ్నం వరకూ బందు పాటించారు. ఉదయం 7గంటల నుంచి 11గంటలవరకూ రోడుల్లో టిడిపి శ్రేణులు అంధోళ కొనసాగించారు. ప్రధాన రహదారిలో వచ్చిపోయే వాహనాలు సైతం అంధోళన కారులు గంటల కొలది నిలిపివేసారు. పోలీసులు అంధోళ విరమింపజేయడంతో నానాహైరానా పడవలసి వచ్చింది. ఒక దశలో పోలీసులకు టిడిపి కార్యకర్తల మధ్య వాగ్వాధం జరిగినా అంధోళ కొనసాగించారు.అంధోళన కారులను అదుపులో తీసుకునేందుకు ఎఆర్‌పార్టీ సిబ్బంది కేడిపేట ఎస్సై వారి సిబ్బందితో ఒక్కసారిగా అంధోళకారులను చెదర గొట్టి మండల టిడిపి కార్యదర్శి వబ్బలిరెడ్డి గోవింద మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము మరి కొంతమందిని అపుదులో తీసుకొని కొత్తకోట స్టేషన్‌కు తరలించారు. ఎస్సై రామకృష్ణారావు అధ్వర్యంలో మాకవరపాలెం సాయింత్రం వరకూ ప్రధాన రహదారిలో పూర్తి సహారా నిర్విహించి తదుపరి ఎటువంటి నిరసన కార్యక్రమాలు జరగకుండా చర్యలు చేపట్టారు.

## ప్రభుత్వ డబ్బు రూ.371కోట్ల అవినీతి జరిగింది

### క్యాబినేట్‌ను తప్పదారి పట్టించి డబ్బులు కాజేశారు



చోడవరం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త

మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై స్కిల్ డెవలప్మెంట్ స్కాంకు సంబంధించి చోడవరం వైసీపీ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ లో చేసిన అవినీతి కి సంబంధించి ముఖ్యమైన అంశాలను వెల్లడించారు. ప్రభుత్వ ధనం రూ.371కోట్లు అవినీతి జరిగిందని క్యాబినేట్‌ను తప్పుదారి పట్టించి ఆ తర్వాత ఒప్పందంలో మరొకటిపెట్టి డబ్బులు కాజేయడం జరిగిందన్నారు. ఈ స్కిల్ డెవలప్మెంట్ పేరిటి జరిగిన స్కాంలో జీఎస్టీ ఇంటెలిజెన్స్ ఐటీ, ఈడీ సెబీ ఏజెన్సీలన్నీ కూడా దర్యాప్తు సాగించారన్నారు. దోచేసిన సొమ్మును విదేశాలకు అక్కడ నుంచి తిరిగి దేశంలోకి వచ్చిందని వివరించారు. ప్రాజెక్ట మొత్తం ఖర్చు రూ.3356కోట్లు. ఇందులో ప్రభుత్వ వాటా 10శాతం, 90శాతం సీమెన్స్ పెట్టుకుటుందని చెప్పారు. అంటే దాదాపుగా రూ.3వేల కోట్లు సీమెన్స్ ఇస్తుందని చెప్పారు. తమకు తాముగా తయారు చేసుకున్న అంచనా వ్యవయాన్నే డీసీఆర్‌గా చూపిస్తూ స్కిల్ డెవలప్మెంట్ నుంచి నోట్ పెట్టించారు. ఇక ప్రభుత్వంలో సెక్రటరీ స్థాయి ఆ పై స్థాయి అన్నింటిని ఓవర్‌రూల్ చేస్తూ క్యాబినేట్‌లోకి ఈ నోట్‌ను తీసుకువచ్చారు. అది ఒక స్పెషల్ ఐటెంగా క్యాబినేట్‌కి అలా రావడం, వెంటనే దానికి ఓకే చెప్పడం తర్వాత జీవో విడుదల కావడం అన్ని ఆగమేఘాలమీద జరిగిపోయాయి. ఈ పద్ధతిలో క్యాబినెట్‌కు నోట్ పెట్టడం అన్నది నియామలకు నిబంధనలకు రూల్స్‌కు పూర్తిగా విరుద్ధమన్నారు. ఇక ఒప్పందం విషయానికొస్తే జీవో ఒకలా వుంటుంది. ఒప్పందం ఇంకోలా వుండటుంది. జీవోలో వున్నది ఒప్పందంలో లేనప్పుడు సంతకాలు చేశారు. సీమెన్స్ నుంచి రావాల్సిన గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా ఒక్కపైసా కూడా రాకుండానే అయిదు దఫాలుగా ప్రభుత్వం రూ.371కోట్లు ఎలా విడుదల చేసింది. డబ్బు విడుదలపై ఆర్థికశాఖ అధికారులు కొర్రీలు పెడితే విడుదల చేయమని చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. ఈ విషయాన్ని స్వయంగా అప్పటి ఫైనాన్స్ ప్రిన్సిపాల్ సెక్రకటరీ తన నోట్‌ఫైల్‌లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే విడుదల చేయమని ఆదేశాలు ఇచ్చినట్టుగా రాశారు. సీఎం చెప్పారు కావున విడుదల చేయమని చీఫ్ సెక్రటరీ నేరుగా ఫైలుపై రాశారు. అన్నిటికంటే ముఖ్యంగా ప్రభుత్వం నుంచి విడుదల చేసిన ఈ డబ్బు పోయింది. మన అధికారులే కావు సీమెన్స్ సంస్థ కూడా ఇంటర్నెట్ ఎంక్వయిరీ చేసి 164సీఆర్‌పీసీ కింద ఏకంగా మేజిస్ట్రేట్ ముందు వాంగ్మూలం ఇచ్చారు. ప్రభుత్వం జారీ చేసిన జీవోకు ఎంవోయూకు ఎలాంటి సంబంధం లేదని వాళ్లు కూడా కోర్టుకు తెలిపారు. తమ కంపెనీలో పనిచేసే సుమన్ బోస్ అనే వ్యక్తి మేనేజ్మెంట్‌ను గాని లీగల్ టీమ్ కాని సంప్రదించలేదని సీమెన్స్ వాళ్లు ఏకంగా కోర్టుకు తెలియజేశారు. ఈ డబ్బు 70కి పైగా కంపెనీల ద్వారా చేతుల మారి మారి తిరిగి వచ్చింది. వాస్తవంగా ఈ స్కిల్ డెవలప్మెంట్ స్కాం గురించి ఒక వ్యక్తి రాష్ట్రంలో ఏసీబికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ప్రభుత్వానికి ఒక విజిల్ బ్లోయర్ ఈ రకంగా జూన్ 2018న ఒక హెచ్చరిక జారీచేశారు. విచారణ మొదలు పెట్టి దాన్ని ముందుకు కొనసాగనీయకుండా పక్కన పెట్టేశారు. ఇది ఎప్పుడైతే జరిగిందో వెంటనే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన నోట్‌ఫైల్‌ను మాయం చేసేశారు. స్కిల్ స్కాంలో ప్రధాన పాత్ర పోషించిన పీవీఎస్‌పీ స్కిల్లర్ డిఐజన్‌టెక్ ఈ రెండు కంపెనీలు సర్వీస్ ట్యాక్స్ కట్టకుండా సెన్‌నాట్ కోసం క్లయిమ్ చేశాయి. ఇన్ని కోట్ల రూపాయల మేర క్లయిం చేయడంతో జీఎస్టీ అధికారులకు అనుమానం వచ్చి ఆ కంపెనీ లావాదేవీలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టారు. డబ్బులు హవాలా మార్గంలో తరలించినట్టు వెళ్లడైంది. 2017లోనే ఇది బయట పడింది.అప్పుడు కూడా అప్పటి ప్రభుత్వం స్పందించలేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, పీఏసీఎస్ చైర్మన్ దన్నిన వెంకటరావు, టెలికం డైరెక్టర్ వేచలపు ప్రకాష్, చోడవరం వర్కింగ్ ప్రెసిడెంట్ ఒరుగంటి నెహ్రూ, చందురాంబాబు, జ్యోతుల రమేష్, పందిరి శ్రీను, హిస్టరీ అకాడమీ డైరెక్టర్ జగ్గారావు, బాబురావు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా 98వార్డులో తెలుగు తమ్ముళ్ళు ర్యాలీ



సింహచలం సెప్టెంబరు 9,పభాతవార్త –

మాజీ ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు నిరసనగా 98వార్డు లో కార్పోరేటర్ పిసిని. వరహనరసింహం ఆధ్యర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ పి.వి. మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్టు ను తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రాధమిక ఆధారాలు ఇవ్వకుండా ఎలా అరెస్ట్ చేస్తారు. రాష్ట్రంలో శాంతిభద్రత లేకుండా చేస్తున్నారని ,రాష్ట్రంలో రాక్షసపాలన నడుస్తుంది అని మురియు అరెస్టు పై నిరసన తెలిపితే హౌస్ అరెస్ట్ చేస్తారా .ఇదా రాజ్యాంగం ,మొదటి నుండి చంద్రబాబు పై కక్ష సాధింపుగా జగన్ పాలన సాగుతుందని కార్పోరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 98వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పంచదార్ల. శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు పట్నాల ధర్మరాజు, సిరిపురపు సురేష్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి లండ.శ్రీనివాస్, భీమిలి నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రౌతు.రాంబాబు,తెలుగు యువత అధ్యక్షుడు గుసిడి అవినాష్, బిసి సెల్ అద్యక్షుడు గంధ్రెడి వెంకటరమణ, ఎస్.సి.సెల్ .అధ్యక్షుడు నిమ్మకాయల నూకరాజు, పెడాడ సింహచలం, శిడగం. రాము, బంటుబిల్లి. రవికిషోర్ ,తదితరలు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు అన్యాయమంటూ టిడిపి శ్రేణులు నిరసన



రాజవొమ్మంగి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడును అరెస్టు చేయడం అన్యాయమంటూ శనివారం రాజవొమ్మంగిలో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆద్వర్యంలో టిడిపి శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని చేసారు. ఈసందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల టిడిపి గెలిచి అధికారంలోకి వస్తుందనే భయంతోనే చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసారని ఆరోపించారు. ప్రపంచ మేదావిలో ఒకడైన చంద్రబాబు రాష్ట్రంలో 14సం. ముఖ్యమంత్రిగా పనిచేసారని, 15 సం. ప్రతిపక్ష నేతగా పనిచేసినట్లు పెద్దిరాజు అన్నారు. మచ్చలేని చంద్రుడుగా చంద్రబాబు వస్తారని పెద్దిరాజు తెలిపారు. ఈకార్యక్రమంలో రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, ముప్పన సావిత్రి, లోతా లక్ష్మణరావు, మాకాడ బుల్లమ్మ, జెట్టి మధు, మాతిరెడ్డి సోమినాయుడు, గట్టు మాణిక్యం, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

### ముందస్తుగా పోలీసులు బందోబస్తు విధులు

చంద్రబాబు నాయుడు అరెస్టు నేపద్యంలో రాజవొమ్మంగి సిఐ షేక్ బాజీలాల్ ఆద్వర్యంలో రాజవొమ్మంగి ఎస్‌హెచ్‌ఓ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు పర్యవేక్షణలో రాజవొమ్మంగి, జెడ్డంగి ప్రధాన కూడళ్ళు వద్ద శాంతిభద్రతల సమస్య రాకుండా ముందస్తుగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. ఏలేశ్వరం ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు సర్వీసులను నిలుపుదల చేసారు. ప్రయాణికులు ఇబ్బందులు పడి ప్రవేటు వాహనాలల్లో రాకపోకలను సాగించారు.

## ఇంటి వద్దకే పోషకాహార దినుసులు అందిస్తున్న ప్రభుత్వం



### చెరుకుంపాలెం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు

రాజవొమ్మంగి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం అంగన్‌వాడీ కేంద్రం వద్ద శనివారం అంగన్వడీ వర్కరు వై.వరలక్ష్మి అద్యక్షతన పౌష్ఠికాహార మాసోత్సవ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈప్రభుత్వంలో మాతా, శిశు సంక్షేమంలో భాగంగా గర్భవతులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాలకు పోషకాహారానికి రాకుండా ఇంటివద్ధకే పోషక విలువలు గల కిట్లు, గ్రుడ్లు, పాలు, బియ్యంను అందించడం జరుగుతుందన్నారు. గర్భవతులు, బాలింతలు పోషక విలువలు ఉన్న మునగ ఆకు, తోటకూర, గోంగూర, బచ్చలి కూర, పాలకూరతో కూడిన వంటకాలను ఆహారంగా తీసుకోవాలన్నారు. ప్రసవానికి ముందుగా గర్భిణీలను ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాలనే విషయంపై మరింత అవగాహన కల్పించాలని నాగేశ్వరరావు అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నాగేశ్వరరావు, ఏడు అంగన్వడీ కేంద్రాల వర్కర్లు కె.సూర్యకుమారి, పి.చిన్నతల్లి, బి.సునీత, వై.వరలక్ష్మి, పి.లక్ష్మి, డి.రత్నకుమారి, సిహెచ్.బుల్లమ్మ, చెరుకుంపాలెం విఓఏ కోటం రత్నకుమారి, చిన్నారులు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు..

## చంద్రబాబునాయుడు అరెస్టు అప్రజాస్వామికం

### సిపియం రంపచోడవరం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు లోతా రామారావు



రాజవొమ్మంగి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని సిపియం రంపచోడవరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోతా రామారావు శనివారం ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ అనైతిక చర్య అని అన్నారు. శాంతియుత ఆందోళనలు చేసిన కొంతమంది టిడిపి నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టులు చేశారని కొంతమంది నాయకులను గృహనిర్భందంలో ఉంచారని వారి తక్షణమే విడుదల చేయాలని రామారావు అన్నారు. ప్రభుత్వం కక్షపూరిత చర్యలు మానుకోవాలని రామారావు తెలిపారు.

## ఐఎన్‌టియుసి నాయకులు మంత్రి రాజశేఖర్‌ను పరామర్శించిన జనసేన కార్పోరేటర్ దల్లి గొవిందరెడ్డి



గాజువాక,సెప్టెంబర్09,ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో గాయపడి నగరంలోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న స్టీల్ ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్‌ను జీవీయంసీ 65వ వార్డు జనసేన కార్పోరేటర్ దల్లిగొవిందరెడ్డి పరామర్శించారు.రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన యునియన్ నాయకులు మంత్రి రాజశేఖర్ గత కొద్ది రోజులుగా నగరంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ నెపద్యంలో ఆయనను ప్రముఖులు పరామర్శిస్తున్నారు. శనివారం మంత్రి రాజశేఖర్‌ను 65వ వార్డు జనసేన కార్పోరేటర్ దల్లి గొవిందరెడ్డి కలిసి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదం జరగడం దురదృష్టకరమని,త్వరగా కోలుకొని కార్మిక వర్గానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో బివిజి యూనియన్ నాయకులు డి.వి.రమణ తదితరులు ఉన్నారు.

## చంద్రబాబునాయుడు అరెస్టు రాజ్యాంగ విరుద్ధం



గాజువాక,సెప్టెంబర్09,ప్రభాతవార్త

స్కిల్ డవలప్‌మెంట్ స్కాంలో నిందుతుడు అంటూ తెదేపా జాతీయ అధ్యక్షుడు, ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అక్రమంగా శుక్రవారం అర్ధరాత్రి అరెస్టు చేయడం రాజ్యాంగ విరుద్ధమని గాజువాక తెదేపా శ్రేణులు వైకాపా ప్రభుత్వంపై నిప్పులు చెరగారు. శనివారం అరెస్టును వ్యతిరేకిస్తు గాజువాక తెదేపా ఆద్వర్యంలో గాజువాక కూడలిలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో వైకాపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ నినాదాలు చేసారు. కనీసం ఎఫ్ఐఆర్‌లోగాని, చర్జ్‌సీటులో గాని చంద్రబాబునాయుడు పేరులేకపోయిన అన్యాయంగా ఒక విజన్ ఉన్న చంద్రబాబునాయుడును అరెస్టు చేయడం దారుణమని అన్నారు. ఇది కేవలం కక్షపూరిత చర్యలని మండిపడ్డారు. ఇటువంటి చర్యలతో తెదేపాకు ఎటువంటి నష్టం ఉండదని దీనిని ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికలలో వైకాపాకు తగిన బుద్ధి ప్రజలు చెబుతారని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు బలగ బాలునాయుడు, చావా ఆంజినేయులు, కర్రికృష్ణ, వడ్లమూడి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తూ.. తనిఖీచేస్తూ.. విడిచిపెడుతూ..

### డౌనూరులో ముమ్మరంగా పోలీసుల వాహన తనిఖీలు



కొయ్యూరు, సెప్టెంబర్9, ప్రభాతవార్త

అనుమానిత వాహనాలు ఆపుతూ, అనుమానిత వ్యక్తులను క్షుణ్ణంగా తీస్తూ, వాహనాల రికార్డులను పరిశీలిస్తూ ఆపై వారిని విడిచిపెడుతూ..ఇలా శనివారం మండలంలోని డౌనూరు చెక్‌పోస్టువద్ద పోలీసులు ముమ్మరంగా వాహనతనిఖీలు నిర్వహించారు. కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు నేతృత్వంలో మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసుసిబ్బంది, అలాగే ఎపిఎస్పీపార్టీ నిర్వహించిన ఈ వాహనతనిఖీల్లో పలువురి వాహనాల రికార్డులను పరిశీలించారు. అలాగే పలువురు అనుమానిత వ్యక్తులను ప్రశ్నించి విడిచిపెట్టారు. ఈ సంధర్భంగా కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు, మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ మాట్లాడుతూ-ప్రతీఒక్కరూ తమ వాహనాల రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలన్నారు. అనుమానితవ్యక్తులు, అనుమానిత వాహనాలతో గ్రామాల్లో సంచరిస్తే తమకు సమాచారమివ్వాలని కోరారు.

## ఆర్థోపెడిక్ ఉచిత మెగా వైద్యశిబిరానికి అనూహ్య స్పందన



రాజవొమ్మంగి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం ఏలేశ్వరం శ్రీకృష్ణ ఎముకల హాస్పటల్ వారి ఆద్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి అనూహ్యస్పందన వచ్చింది. మండలంలో నలుమూలలు నుండి 300 మంది ఎముకలు వ్యాధులతో బాధపడుతున్నవారికి డా.ఎన్.ఉమామహేష్, డా.పి.డి.యం. యల్.నాయుడు లు వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. తమ ఆసుపత్రి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఈప్రాంత గిరిజనులకు ఉచితంగా సేవలను చేయడం పట్ల డా.ఉమామహేష్ ఆనందం వ్యక్తం చేసారు. ఎముకలు అరిగిపోవడం, కాల్షియం సమస్యలు, మోకాళ్ళునొప్పులు వంటి సమస్యలు ఎక్కువగా వచ్చాయన్నారు. ఈకార్యక్రమంలో డా,ఎన్.ఉమామహేష్, డా.పి.డి.యం. యల్.నాయుడు, పార్మాసిస్టలు శివాని, జయ, ల్యాబ్‌టెక్నీషియన్ మల్లేశ్వరరావు, అసిస్టెంట్లు గణేష్, గిరి పాల్గొన్నారు.

## నేడు స్వాతంత్ర సమరయోధుడు చంద్రయ్యదొర విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లు

రాజవొమ్మంగి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామంలో 10 తేదీ ఆదివారం మూడు గంటలకు స్వాతంత్ర్య సమరయోధుడు ద్వారబందాల చంద్రయ్యదొర విగ్రహ ఆవిష్కరణకు యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, ట్రైబుల్ వెల్ఫేర్ ఏఇ యాళ్ళ వీరభద్రరావు పర్యవేక్షణలో ఏర్పాట్లు వేగవంతంగా చేస్తున్నారు. సమావేశాన్ని ఏర్పాటు చేయమని పిఓ ఆదేశించారని యంపిడిఓ అన్నారు. ఈకార్యక్రమానికి జిల్లా కలెక్టర్, పిఓ, అరకు యంపి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు ఆదివాసీ నాయకులు, అల్లూరి యువజన సంఘవారు హాజరవుతున్నారని యంపిడిఓ తెలిపారు.

## సైకాలజీలో శ్రీనుబాబు ప్రతిభ




**-మాస్టర్ ఆఫ్ సైన్స్‌లో పట్టా ప్రధానం**

విశాఖపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ఆంధ్రయూనివర్సిటీ స్నాతకోత్సవం శనివారం ఇక్కడ కట్టమంచి రామలింగారెడ్డి కాన్వికేషన్ హాల్లో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 2018 2020 సంవత్సరానికిగాను ఎంఎస్ సి సైకాలజీ విభాగంలో పురుషులు కేటగిరీలో అత్యధిక మార్కులు పొందిన గంట్ల శ్రీనుబాబు మాస్టర్ ఆఫ్ సైన్స్ డిగ్రీ ని ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పివిజిడి ప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా ప్రధానము చేశారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్ రెక్టార్ సమత తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ మహిళల కేటగిరిలో రాపాక సుష్మ అత్యధిక మార్కులు సాధించగా పురుషులకు కేటగిరీలో తనకు అత్యంత మార్కులు లభించడం సంతోషం కలిగించింది అన్నారు. స్నాతకోత్సవములో పట్టా తీసుకోవడం గర్వకారణంగా ఉందన్నారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు చేసిన అవినీతిని ఎండగట్టిన కె కె రాజు

విశాఖపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



గత ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రిగా ఉన్న తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడ కేబినెట్ ను తప్పుదారి పట్టించి అవినీతికి పాల్పడ్డాడని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆరోపించారు. ఈ మేరకు శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ చంద్రబాబు జూన్ 2014లో అధికారం చేపట్టిన 2నెలలకే ఈ స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంకు ఊపిరి పోసారని అన్నారు. ప్రాజెక్టు మొత్తం ఖర్చు రూ. 3,356కోట్లని ఇందులో ప్రభుత్వ వాటా 10వాతం అని 90శాతం సీమెన్స్ పెట్టుకుంటుందని చెప్పారు. అంటే దాదాపుగా రూ. 3వేల కోట్ల రూపాయలు సీమెన్స్ ఇస్తుందని చెప్పారు. తమకు తాముగా తయారుచేసుకున్న అంచనా వ్యయాన్నే డీపీఆర్‌గా చూపిస్తూ స్కిల్ డెవల్‌మెంట్ నుంచి నోట్ పెట్టించారు ఇక ప్రభుత్వంలో సెక్రటరీ స్థాయి ఆపైస్థాయి అన్నింటినీ ఓవర్‌రూల్ చేస్తూ కేబినెట్లో కి ఈనోట్‌ను తీసుకొచ్చారు. అదీ ఒక స్పెషల్ ఐటెంగా కేబినెట్లో కి అలా రావడం వెంటనే దానికి ఒకే చెప్పడం తర్వాత జీవో విడుదల కావడం ...అన్నీఆగమేఘాల మీద జరిగిపోయాయని ఆరోపించారు. ఈ విషయమై 2014నుంచి 2019 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు చేసిన ఐటీ రికార్డులలో చూపించకుండా చేసిన అవినీతి గురించి గత నెల ఆగస్టు 4వ తేదీన ఐటీ శాఖ ఒకప్రొసీజర్ ప్రకారం షోకాజు నోటీసులు జారీ చేయడం జరిగిందని ఈస్కామ్ లో సుమారు 118కోట్ల 98లక్షలు పైబడి అవినీతి జరిగినట్లు అందులో వివరించడం జరిగిందని అన్నారు. ఇది కూడా ఒక ఆర్థిక సంవత్సరంలో మాత్రమేనని అదీ రెండు కంపెనీలతో జరిగిన అవినీతి మాత్రమేనని ఇలా ఆయన ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలమంతా ఇంకా ఎంత అవినీతి జరిగి ఉంటుందో ప్రజలు అర్థం చేసుకోవచ్చని ఆయన విమర్శించారు. ఇంత జరుగుతున్న 40సంవత్సరాలు రాజకీయ జీవితం అని చెప్పుకునే చంద్రబాబు కనీసం అవినీతి గురించి ప్రస్తావించకుండా ఇది ఈ ప్రభుత్వ కుట్రని ఆరోపించడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు.

## మంచి ఆరోగ్య అందించడమే జేసీఐ లక్ష్యం



విశాఖపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

నగర ప్రజలందరికీ మంచి ఆరోగ్యాన్ని అందించాలని ఉద్దేశ్యంతనే జేసీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిభిరాలు నిర్వహిస్తున్నట్లు జెసిఐ విశాఖవ్యాలీ సంస్థ అధ్యక్షులు అమరేష్ అన్నారు. శనివారం నగరంలో ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా మెగా వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జేసిఐ వీక్ సెలబ్రేషన్ లోభాగంగా తొలిరోజు ఆరోగ్యపరమైన అంశాలపై వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో జేసిఐ సెక్రటరీ ఇంద్రజ పూర్వ అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ వారం రోజుల పాటు పలు రంగాల్లో కార్యమాలు నిర్వహిస్తున్నామని చెట్లు పంపకం యోగ తదితర కార్యక్రమాలపై విద్యార్థులకు సైతం అవగాహన కల్పిస్తామన్నారు.ఆఖరిరోజు పలు రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఘన సనా ్మన కార ్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు దేశవ్యాప ంగా వారం రోజులు పాటు జేసీఏ సంస్థల ఆధ్వర్యంలో ఈసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈకార్యక్రమంలో డెంటల్ డాక్టర్ విఠల్‌కుమార్, డాక్టర్ మురళికృష్ణ జేసి సురేష్, జేసీ సింధూర తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచశాంతిపై విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

జగదాంబ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



ప్రపంచ శాంతి దినోత్సవాన్ని పురసరించుకుని యువత ప్రపంచ శాంతి అంశంపై విశాఖ స్మార్ట్ సిటీ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.చెల్లూరు జడ్పీహెచ్ స్కూల్, ఎంపియుపి స్కూల్, ఎపిపిపిబి స్కూల్ పాఠశాలల నుండి 11 సంవత్సరాల నుండి 14 సంవత్సరాలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారిలో దాగి ఉన్న ప్రతిభా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. విశాఖస్మార్ట్ సిటీ అధ్యక్షులు ఎం.త్రినాధరావు,కార్యదర్శి వల్లికుమారి, కోశాధికారి ఐఎస్ఎన్ రాజు సారథ్యంవహించారు. లయన్ దిలీప్, లయన్ శంకర్, లయన్ అన్నపూర్ణ,లయన్ రామచంద్రరావులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి లయన్స్ ఇంటర్‌నేషనల్ పిపిసి ఎంఎస్ఎన్ మూర్తి అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా పలు స్కూళ్ళ ప్రధాన ఉపాధ్యాయులు సుజాత, రాము, అప్పారావులను ఘనంగా సన్మానించారు.

## అలరించిన సినీ సంగీత విభావరి



జగదాంబ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ప్రఖ్యాత తబల విద్వాంసులు స్వర్గీయ ఆకుల కనకారావు స్మారకార్థం స్వరకిరణాలు సంగీత సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని ద్వారకానగర్ పౌరగ్రంధాలయం కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సినీ సంగీత విభావరి కార్యక్రమం ఆద్యంతం అందరిని అలరించింది. ముందుగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సంస్థ గాయనీ గాయకులు పలు చిత్రాల్లోని మధుర గీతాలను మధురంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో సకల కళాకారుల సంక్షేమ సంఘం నాయకులు కొణతాలరాజు, మెలోడి సిహెచ్‌వి సత్యనారాయణ, సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్‌మూర్తి, భయ్యాశ్రీనివాస్,పల్లా వెంకటేష్‌మాష్టారు,చెన్నా తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర తెలుగుమహిళ అధికార ప్రతినిధి డా.ఈతలపాక అరెస్టు

జగదాంబ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడి అరెస్టు కారణంగా ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు తీసుకున్న ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా టిడిపి రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాతను తెల్లవారుజామున 6 గంటలకు కంచరపాలెం పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.

## నేతాజినగర్‌లో వినాయకుని ఉడుపు రాట




ఆరిలోవ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు చినగదిలి నేతాజినగర్ లలితా దేవి ఆలయంవద్ద మహావీర్ యూత్ ఆధ్వర్యంలో గణపతి ఉత్సవాలకు శనివారం ఉడుపురాట కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 19 నుండి 30 వరకు జరిగే గణపతి ఉత్సవాలకు భారీ ఎత్తున నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ ఆర్గనైజర్ పోతిన భరత్ కుమార్ తెలిపరారు. ఈ కార్యక్రమంలో రాయిన వెంకటప్పారావు, బుద్దాల తేజ, ఆగూరు రాజశేఖర్, గణేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధలకు జెసిఐ చేయూత

ఆరిలోవ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



స్థానిక 10వ వార్డు ఇందిరానగర్‌లో ఉన్న ఆనంద మార్గ అనాధ గృహానికి జెసిఐ వైజాగ్ పారామౌంట్ శనివారం పిల్లల ఆరోగ్యంపై శిక్షణ ఇచ్చి, వాటర్ ఫిల్టర్‌ను బహుకరించారు. జెసి డాక్టర్ విజయ్‌కుమార్ పిల్లలకు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన మెలకువలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జెసిఐ వైజాగ్ ప్రారామైంట్ అధ్యక్షుడు జెసి కాకర్ల శ్రీధర్, జెసి డాక్టర్ విజయకుమార్, కార్యదర్శి జెసి గిరిజ పాల్గొన్నారు. ఆనంద మార్గ సంస్థ సభ్యులు ఆచార్య సౌమ్యానంద అవధూత, ఆర్ఏ పాత్రో జెసిఐకి కృతజ్ఞతలు తెలిపారు.

## టిడిపి నాయకులు టూటౌన్‌కు తరలింపు



జగదాంబ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుని నంద్యాల పార్లమెంట్ ఆర్‌కె ఫంక్షన్ హాల్ వద్ద శుక్రవారం అర్ధరాత్రి పోలీసులు హైడ్రామా మధ్యన స్కిల్ డెవలప్‌మెంట్ తప్పుడు కేసు పెట్టి 37వ ముద్దాయిగా చేర్చి అరెస్టు వారెంట్ తెచ్చి అరెస్ట్ చేసిన ఈ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు శాంతియుతంగా నిరసన తెలపాలని, దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండిబాబ్జి ఆదేశాల మేరకు విశాఖ తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్‌చక్రవర్తి దంపతులమైన మేము కార్యకర్తలను కలుసుకోవడానికి డాబాగార్డెన్స్, సాయిబాబావీధిలో ఉన్న అపార్ట్‌మెంట్‌లో బయల్దేరుతుండగా టూటౌన్ లా అండ్ ఆర్డర్ పోలీసులు మా ఇంటి వద్ద మా భార్యాభర్తలను అరెస్టు చేసి టూటౌన్ ష్టేషన్‌కు తీసుకెళ్ళారని చక్రవర్తి తెలిపారు.

## వివేకానంద సంస్థలో ఉట్టుకొట్టే ఉత్సవం

**-ముఖ్య అతిథి వైఎస్సార్సీపి అధ్యక్షుడు కోలాగురువులు**

జగదాంబ, సెప్టెంబర్ 9,ప్రభాతవార్త



శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు వివేకానందసంస్థలో 4వరోజు వేడుకల్లో భాగంగా ఉదయం 9 గంటలకు 18 రకాల పువ్వులతో పూజలు,సాయంత్రం ఉట్టు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్ర కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా వైఎస్సార్సీపి జిల్లా అధ్యక్షులు కోలాగురువులు విచ్చేసి శ్రీకృష్ణభగవాన్‌ని దర్శించుకున్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాలుపంచుకుని సేవలందించిన సభ ్యలకు కోలాగురువులుచేతుల మీదుగా బహుమతిప్రదానం చేసారు. ఈ కార్య క్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, సంస్థ సభ్యులు,ట్యూషన్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఆరిలోవలో ఆందోళన టీడీపీ శ్రేణులు అరెస్టు



ఆరిలోవ, సెప్టెంబర్ 9, భ్రాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టు నేపథ్యంలో శనివారం ఆరిలోవ, పెదగదిలి జంక్షన్‌లో టీడీపీ శ్రేణులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. చంద్రబాబుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణనుచూసి ఓర్వలేక జగన్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టులు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ డౌన్ డౌన్ అంటూ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలుచేసి నిరసనలు ప్రదర్శించి రోడ్డుపై బైటాయించారు. దీంతో ఆరిలోవ సీఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో ఆందోళన కారులను అదుపులోకి తీసుకొని పోలీసు సిబ్బంది అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో ఉద్రికత నెలకొంది. ఈ నిరసన కార్యక్రమంలోతెదేపా శ్రేణులు ఒమ్మి అప్పలరాజు, బుడుమూరి గోవింద్, మద్దిల రాజశేఖర్, పాత్రికొండ ధర్మరావు, గాడి సత్యం, ఒమ్మి పోలరావు, మజ్జి రమణి, తురకపూడి బాలస్వామి, బాదరు బాలరాజు తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అరెస్టు జగన్‌రెడ్డి కుట్ర

**-బుద్ధ నాగజగదీష్**

అనకాపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగజగదీష్ వైసీపీ ప్రభుత్వం పై ఘాటుగా విమర్శలు చేశారు. నీతికి నిజాయితీకి ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో నిలువుటద్దంగా నిలుస్తూ 14సంవత్సరాల ముఖ్యమంత్రిగా మరో 14సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు ఏపీ అభివృద్ధికి నిరంతరం శ్రమించి రాష్ట్రాన్ని అభివృద్ధికి నంతరం శ్రమించి రాష్ట్రాన్ని అబివృద్ధిలో పరుగులు పెట్టించారని లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఉపాది అవకాశాలు కల్పించిన ఇటువంటి దర్శినికుడునీ అన్యాయంగా అరెస్టు చేయడం జగన్‌రెడ్డి కక్షపూరితంగా కుట్రలో భాగమేనని ఇది ముమ్మాటికి రాజకీయ కుట్రలో భాగమేనని నాగజగదీష్ అన్నారు.

## 85వ వార్డు అధ్యక్షుడు కర్రి దసేంద్ర హౌస్ అరెస్టు

అగనంపూడి , సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు ని కక్ష సాధింపులు చర్యలలో భాగంగా తెల్లవారు జామున రాష్ట్ర పోలీసులు సిఐడి అధికారులు చేస్తున్న సందర్భంగా 85వవార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి దశేంద్ర ని దువ్వాడ పోలీసులు మందస్తుగా అరెస్టు చేయడం జరిగింది. ఈసందర్భంగా వార్డు అధ్యక్షులు దశేంద్ర మాట్లాడుతూ 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిని ప్రధాన ప్రతిపక్షనాయుకుడు అయినటువంటి చంద్రబాబు నిఅరెస్టు చేసి రాష్ట్రంలో అల్లర్లు సృష్టించాలని అధికార పార్టీ ప్రయత్నింస్తుందని వెంటనే చంద్రబాబు నాయుడు ని విడుదల చేయాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు.

## మరోసారిగా విశాఖ బిజెపీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా మేడపాటికి ఎంపీ జీవీఎల్ అభినందనలు



విశాఖపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

బీజేపీ పార్టీ విశాఖ జిల్లా శాఖ నూతన అధ్యక్షుడిగా మరోసారి నియమితులైన మేడపాటి రవీంద్రారెడ్డిని శనివారం బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు బిజేపి జిల్లా కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. పార్టీపట్ల క్రమశిక్షణ అంకితభావం పార్టీలో అందిరిని కలుపుకుపోయే తత్వమున్న మేడపాటి రవీంద్రరెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఇంతకు ముందు తన బాద్యతలను సమర్ధవంతంగా నిర్వహించినందు వల్లే మరోసారి జిల్లా అధ్యక్షుడిగా అవకాశం వచ్చిందనీ ఉత్తరాంధ్ర జిల్లాల్లో రెండోసారి జిల్లా అధ్యక్షునిగా నియమితులైన వారు మేడపాటి రవీంద్రరెడ్డి ఒక్కరేనని ఇది ఆయన ప్రత్యేకతను తెలియజేస్తుందని ఎంపీ జీవీఎల్ అన్నారు. ఆయన సారధ్యంలో పార్టీ మరింత అభివృద్ధి చెందుతుంది అని జీవీఎల్ వ్యాఖ్యానించారు.

## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అరెస్ట్ చేయడం సిగ్గుచేటు



అగనంపూడి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని ఆర్ధరాత్రి సిఐడి పోలీసులు అరెస్టు చేయడం మహాదారుణం ఎటువంటి ముందస్తు సయాచారం లేకుండా ఎఫ్ఐఆర్‌లో పేర్లు లేకుండా 70సంవత్సరాల వ్యక్తిని 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిని ఎటువంటి ఆధారంచూపించకుండా అరెస్టు చేశారంటే ఇక సామాన్య ప్రజల పట్ల పోలీసులు ఎలా వ్యవహరిస్తారో దీనిని బట్టి వ్యవహరిస్తారో దీనిని బట్టి అర్థమవుతుంది. ఇది పూర్తిగా రాజకీయ కుట్ర అని అర్థమవుతుంది దీనిని పూర్తిగా టీడీపీ నాయకులు కార్యకర ్తలు ముక్తకంఠంతో ఖండిస్తున్నాము. తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను ముందసు ్త హౌస్ అరెస్ ్ట చేయడం తగదని నిరసన తెలియజేశారు. రాజ్యాంగం కల్పించిన హకుక దానిని కూడా చేయకుండా పోలీసులు అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధం కావున నాయకులను కార్యకర్తలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము టీడీపీ కార్యకర్తలు సిబిఎన వెంటే ఉంటారని తెలియజేస్తూ అగనంపూడి లో నిరసనగా రాస్తారోకో చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో వార్డు ఇంచార్జి గంతగోరు అప్పారావు, 79వ వార్డు సెక్రటరీ బొబ్బరి సూర్యనారాయణ, టిఎన్‌టి యుసి ప్రధాన కార ్యదర్శి కె నాగార్జున రావు, టీడీపీ సీనియర్ నాయకులు కరణం సత్యారావు, గొల్లవిల్లి వెంకటరావు దంతులూరు సుబ్బరాజు, బండారు చందు రమేష్, కత్తి తిలక్ పల్లె నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు వెంటనే రాజీనామా చేయాలి

**ప్రభుత్వ సొమ్మును షెల్ కంపెనీలకు మళ్లించిన చంద్రబాబు -పక్కా ఆధారాలతోనే సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు : నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి**

ఆరిలోవ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



ప్రభుత్వ నిధుల్ని షెల్ కంపెనీలకు మళ్లించి మోసాలకు పాల్పడిన మాజీముఖ్యమంత్రి చ ంద్రబాబు నాయుడు తక్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామాచేయాలని నగర మేయర్ గొలగాని హారివెంకటకుమారి డిమాండ్ చేశారు. చంద్రబాబును సీఐడీ పోలీసులు అరెస్టు చేసిన నేపధ్యంలో శనివారం పెదగదిలి మేయర్ క్యాంపు కార్యలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ. 371 కోట్ల ఖజనా సొమ్మును దారి మళ్లించిన చంద్రబాబు అప్పటి కేబినెట్‌ను కూడా దారి తప్పించి స్కిల్ డెవలెప్‌మెంట్ పేరిట మోసాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఎన్నో ధర్యాప్తు సంస్థలు ఈ కుంభకోణంపై విచారణ చేపట్టాయని, దోచేసిన సొమ్మును తొలుత విదేశాలకు ఆ తర్వాత స్వదేశానికి తీసుకొచ్చారని ఆమె ఆగ్రహంవ్యక్తం చేశారు. 2014లో అధికారం చేపట్టిన రెండు నెలలకే చ ంద్రబాబు ఈ అవినీతికి తెరతీశారని, రూ. 3, 356 కోట్లతో ప్రాజెక్టు అంటూ ప్రభుత్వ వాటాగా 10శాతం, 90 శాతం సీమెన్స్ సంస్థ పెట్టుకుందని, సుమారు రూ. 3వేల కోట్లు సీమెన్స్ ఇస్తుందని నమ్మబలికారన్నారు. అందర్నీ తప్పుదోవపట్టిస్తూ , ఆపై కేబినెట్‌కు నోట్ పట్టడం నిబంధనలుకు విరుద్ధమన్నారు. జీవోలో ఉన్నది, ఒప్పందంలో లేకుండాసంతకాలు చేసేశారని, సీమెన్స్ నుంచి ఒక్క రూపాయి కూడా రాకుండానే ఐదు దపాలుగా చంద్రబాబు రూ.371కోట్లు చెల్లించేసిందని ఆరోపించారు. మూడు సార్లు ముఖ్యమంత్రినని, 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తిననీచెప్పకొంటున్న చంద్రబాబు ఇలాంటి మోసాలకు పాల్పడడం దారణమని మేయర్ మండిపడ్డారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాసరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఇండియన్ బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం

విశాఖపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



ఇండియన్ బా ్యంక్ తమ 49వ నూతన శాఖను ఎండాడవద్ద ప్రారంభించారు ముఖ్య అతిధిగా విచ్చేసిన డైరెక్టర్ హిందుస్థాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ వి రాంబాబు నూతన శాఖను ప్రారంభించారు. ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ రావు బ్యాంక్ సిబ్బంది తోపాటు విలువైన ఖాతాదారులు హాజరైనారు. ఎస్ వి రాంబాబుమాట్లాడుతూ హిందుస్థాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ , ఇండియన్ బ్యాంక్ అనుబందం గురించి వివరించారు. హిందుస్థాన్ షిప్ యార్డు లిమిటెడ్ నకు ఇండియన్ బ్యాంకు అందిస్తున్న బ్యాంకింగ్ సేవల పట్ల తమ సంతృప్తికరమైన అనుభవాలను సభికులతో ఆయన పంచుకున్నారు. ఈసందర్భంగా జోనల్ మేనేజర్ వెంకటరమణరావు మాట్లాడుతూ ఇండియన్ బ్యాంకు అందిస్తున్న ఉత్పత్తులు, సేవలు వివరించారు. అలాగే విశాఖ జోన్ నిర్వహించిన మొత్తం వ్యాపారం రూ. 9600కోట్లు దాటినట్లు ప్రకటించారు ఇండియన్ బ్యాంక్ మొత్తం వ్యపారం రూ. 11.00లక్షల కోట్లు అధిగమించినట్లు విశాఖ జోన్ బ్యాంకింగ్ అన్ని ప్రామాణికతలలో నెంబర్-1స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. ఖాతాదారులు కొరకు మొబైల్ యాప్ నెట్ బ్యాంకింగ్ ద్వారా లభిస్తున్న వివిధ రుణాలు డిఇటలైజేషన్ దిశగా బ్యాంక్ తాజా చర్యలు తెలియజేశారు. ఇంకనూ వివిద ఆన్‌లైన్ మోసాలు గురించి ఖాతాదారులను హెచ్చరించారు. మై ఆధార్ యాప్ ఉపయోగించి బయోమెట్రిక్ లాక్ చేయటం ద్వారా ఆన్‌లైన్ మోసాలు నివారించుకోవలసినదిగా సూచించారు. 2023-24ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఇండియన్ బ్యాంక్ విశాఖ జోన్ ఎంఎస్ఎంఈ లకు 50.00 కోట్లు పైబడిన వృద్ది వ్యవసాయబంగారు రుణాలకు రూ. 82.00కోట్లు పైబడిన వృద్ధి మరింత ఎస్‌హెచ్‌జిలు కొరకు సుమారు రూ. 30.00కోట్లు వృద్ధిని నమోదు చేసినదని ఆయన వివరించారు. చివరగా ఎండాడ శాఖ బ్రాంచి మేనేజర్ సిహెచ్ సతీస్ ధన్యవాదాలు తెలియజేశారు.

## తెదేపా నేతలు అరెస్టు ......విడుదల...

గాజువాక,సెప్టెంబర్09,ప్రభాతవార్త,



స్కిల్ డవలప్మెంట్ స్కాంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టైన నేపద్యంలో గాజువాకలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ముందుస్తు జాగ్రత్తలో భాగంగా నియోజకవర్గం పరిదిలోని కొంతమంది ముఖ్య తెదేపా నేతలను గాజువాక, దువ్వాడ, న్యూపోర్టు, స్టీల్‌ప్లాంట్ పోలీష్టేషన్ సిబ్బంది అరెస్టు చేసారు. శనివారం ఉదయం నుంచే అదుపులోనికి తీసుకోవడతో పాటు కొంతమంది ముఖ్యనేతలను గృహనిర్భందం చేసారు. తెదేపానేతలు గోమాడవాసు, సర్వసిద్ది అనంత్‌లక్ష్మి, పూర్ణచంద్రరావు, బలగబాలునాయుడు,కర్రికృష్ణ, చావా ఆంజినేయులు, విజయకుమార్,రట్టివాసులను గాజువాక పోలీష్టేషన్‌కు తరలించగా, న్యూపోర్టు పోలీసుల అదుపులో గాజువాక తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీను, కార్పోరేటర్ గంధం శ్రీనివాసరావు, తెలుగుయువత నాయకులు మొల్లి పెంటిరాజులు, కొవిరి కృష్ణ, స్టీల్‌ప్లాంట్ పోలీసుల అదుపులో విల్లారమ్మోహన్‌రావు,దువ్వాడ పోలీసుల అదుపులో కార్పోరేటర్ బొండా జగన్ మరికొంతమంది ఉన్నట్లు పోలీసులు తెలిపారు. 74వ వార్డు కార్పోరేటర్ పులి లక్ష్మిబాయి తెదేపా నేత పులి రమణారెడ్డితో పాటు మరికొంతమందిని గృహనిర్భంధం చేసినట్లు పోలీసులు తెలిపారు. అధికారుల ఆదేశాల మేరకు అరెస్టు చేసామని అనంతరం షరతులతో విడుదల చేస్తున్నట్లు గాజువాక స్టేషన్ సి.ఐ. ఎల్.బాస్కరావు, న్యూపోర్టు సి.ఐ. రాము, స్టీల్‌ప్లాంట్ సి.ఐ శ్రీనివాసరావు, దువ్వాడ సి.ఐ లు తెలిపారు. ఇదిఇలా ఉండగా తమను అన్యాయంగా కాలకృత్యాలు కూడా తీసుకోకుండా తెల్లవారుజామునుంచే పోలీసులు అదుపులోకి తీసుకోవడం దారుణమని మండిపడ్డారు. అధికార మదంతో, రాజ్యాంగ వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అడుగులకు మడుగులు వత్తుతూ చట్టాలను తుంగలో తొక్కిన సి.ఐ.డి పోలీసులకు భవిష్యత్‌లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అరెస్టై విడుదల అయిన తెదేపా నేతలు అన్నారు.

## రేపు 'జగనన్న ఆరోగ్యసురక్ష' పై ప్రత్యేక సమావేశం



**కొయ్యూరు ఎంపిడిఒ లాలంసీతయ్య వెల్లడి**

కొయ్యూరు, సెప్టెంబర్9, ప్రభాతవార్త

ఈనెల11న సోమవారం ఉదయం 11 గంటలకు మండలపరిషత్ కార్యాలయంలో 'జగనన్న ఆరోగ్యసురక్ష' కార్యక్రమంపై ప్రత్యేకసమావేశం నిర్వహించనున్నట్లు కొయ్యూరు ఎంపిడిఒ లాలంసీతయ్య శనివారం ఒకప్రకటనలో తెలిపారు. అతిముఖ్యమైన ఈ సమావేశానికి మండలంలోని యు,చీడిపాలెం, డౌనూరు, కంఠారం, రాజేంద్రపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఎఎన్ఎంలు, పంచాయితీకార్యదర్శులు విధిగా హాజరుకావాలని ఎంపిడిఒ లాలంసీతయ్య కోరారు.

## పేట టిడిపి నాయకులు అరెస్టు

పాయకరావుపేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టు నేపధ్యంలో టిడిపిశ్రేణులు ఆందోళ చేయకుండా ఉండేందుకుగాను ముందుజాగ్రత్తగా పోలీసులు పలువురు టిడిపినాయకులను అరెస్టులు చేసారు. అరెస్టు అయినవారిలో పాయకరావుపేట మండలపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, జిల్లాఎస్సీసెల్‌కన్వీనర్ పల్లావిలియంకేరి, గుల్లానాగరాజు,బొందుకాశీవిశ్వనాథం, పెదిరెడ్డిపండు, గిరిధర్ తదితర పలువురు టిడిపినాయకులను పోలీసులు అరెస్టుచేసారు. మరికొంతమందిని గృహనిర్భందం చేసారు.

## నేర రహిత సమాజమే లక్ష్యం

**-మల్కాపురం సి.ఐ. దేవుడుబాబు**



ములగాడ,సెప్టెంబర్09,ప్రభాతవార్త

పౌర జీవనానికి ఎటువంటి అటంకం లేకుండా నేర రహిత సమాజమే లక్ష్యంగా పోలీస్ విధులు నిర్వహిస్తున్నామని మల్కాపురుం పోలీష్టేషన్ లా అండ్ ఆర్డర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.దేవుడుబాబు స్పష్టం చేసారు. శనివారం మల్కాపురం పోలీస్టేషన్ పరిధిలో కోరమండల్ బస్ స్టాప్, శ్రీహరిపురం, మల్కాపురం, సింధియా తదితర ప్రదేశాలలో ఉన్న అటో స్టాండ్‌ల వద్ద నేరాల నియంత్రణపై ఆటో డ్రైవర్లకు సి.ఐ. జి.దేవుడుబాబు అవగాహన కల్పించారు. ఈ సంధర్బంగా సి.ఐ.జిడిబాబు మాట్లాడుతూ ప్రజలు, ఆటో డ్రైవర్లు సహకరించి స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలు నేర రహిత సమాజంగా తీర్చి దిద్దడానికి సహాయ, సహకారాలు అందించాలని కోరారు. స్టేషన్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అలాగే పెడదారి పడుతున్న యువతపై గట్టి నిఘా పెట్టినట్లు తెలిపారు. అసాంఘిక శక్తులు ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అరెస్టుతో పార్టీ శ్రేణులు ఆందోళన

### మండల నాయకులు అరెస్టులు... గృహ నిర్బంధనలు



గొలుగొండ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుతో మండల టిడిపి నాయకులు ఆందోళన చేపట్టారు. అరెస్టుకు ముందే మండల పార్టీ అధ్యక్షుడు అడిగెళ్ల అప్పల నాయుడును గొలుగొండ పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఉదయం 5 గంటలకే అప్పలనాయుడు ఇంటికి పోలీసులు చేరుకొని అరెస్టు చేస్తున్నట్లు చెప్పారు. చోద్యం సర్పంచ్ ఆదపురెడ్డి గోపాల కృష్ణ, మండల టిడిపి యూత్ ఉపాధ్య క్షుడు గెడ్డం ఆనంద్‌ను ఇంటి వద్ద హౌస్ అరెస్ట్ చేశారు. లింగం దొరపాలెం మాజీ సర్పంచ్ గెడ్డం సత్యనారాయణను, కొంగ సింగి సర్పంచ్ భర్త ఎలమంచిలి వరహాలు బాబును కృష్ణా దేవి పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో మండలంలో పార్టీ నాయకులు జోగంపేట జంక్షన్ అంబేద్కర్ కూడలి వద్ద మాజీ సర్పంచ్ సుర్ల బాబ్జి ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళనకు దిగారు. మానవహారం ఏర్పాటు చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు మచ్చలేని నాయకుడిగా ప్రజా సంక్షేమం కోసమే పాటుపడ్డారని అటువంటి నాయకుడిని నేడు అక్రమంగా అరెస్టు చేసి పై ప్రభుత్వ దొంగబుద్ధిని చూపించిందన్నారు. అలాగే గొలుగొండ స్టేషన్లో అప్పలనాయుడు మాట్లా డుతూ పరామర్శించడానికి వచ్చిన నాయకులతో కలిసి మాట్లాడుతూ పార్టీ అన్న ఎన్టీఆర్ స్థాపించిన నాటి నుండి నేటి వరకు కూడా ప్రజా పోరాటంలోనే ముందుకు సాగిందని అన్నారు. అలాగే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఏదో ఒక ఆఖరి అక్రమ కేసు మోపి ముఖ్య నాయకులను అరెస్టు చేసి అవమానపాల అవడం, కోర్టు నుండి చివాట్లు తినడం ఈ ప్రభుత్వానికి అలవాటేనన్నారు.

## గురువుల శిక్షణ తల్లిదండ్రుల ప్రోత్సాహమే విజయానికి కారణం

హుకుంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



కృషి పట్టుదలతో పాటు గురువుల శిక్షణ తల్లిదండ్రుల ప్రోత్సాహమే ఇంతటి పేరు వచ్చిందని వలస నాయిని రమణి అన్నారు. హుకుంపేట మండలం మెరుగచింత పంచాయితీ రంగి సింగ్‌పాడులో సన్మాన కార్యక్రమానికి పాల్గొనడానికి వెళుతూ మండల కేంద్రమైన హుకుంపేట మోద కొండమ్మ అమ్మవారిని దర్శించు కొన్నారు. అనంతరం రంగసింగి పాడులో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఆమెకు దుస్సాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలోమన గిరిజన బిడ్డ క్రీడాలలో చక్కటి ప్రతిభ కనబరిచి పేరు ప్రఖ్యాతలు రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. మన పిల్లలకు క్రీడలపైమక్కువ పెంచి ప్రోత్సహిస్తే మరింతమంది క్రీడాకారులను తయారు చేయగలుగుతామన్నారు. క్రీడాకారులుగా ఎదిగే శక్తి సామర్థ్యాలు మన పిల్లల్లో ఉన్నప్పటికీ సరైనటువంటి క్రీడ మైదానాలు వారికి శిక్షణ ఇచ్చే సిబ్బంది లేక గిరిజన ప్రాంతం మంచి క్రీడాకారులను క్రికెట్ పోటీలలో పాల్గొని గిరిజన ప్రాంతానికి వన్నెతెచ్చిన రమణిని చూసి అధికారులు ఇకమీదనైనా విద్యార్థులకు ఉత్తమ శిక్షణలు అందించి మంచి క్రీడాకారులను అందించాలని కోరారు. అనంతరం క్రీడాకారిణి వలసనైని రమణి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన అంతర్జాతీయ అందుల క్రికెట్ పోటీలలో పాల్గొనడం జరిగిందని ఆమె అన్నారు. ఇంతటి ఆదరణ కలిగిన మన్య ప్రాంతంలో పుట్టడం నా పూర్వజన్మ సుకృత మన్నారు. గిరిజన ప్రాంతంలో యువ క్రీడాకారులకు నైపుణ్యతకు కొదవలేదని అధికారులు పూర్తిస్థాయి లో శిక్షణ ఇప్పించగలిగితే మరింతమంది క్రీడాకారులు తయారవుతారని ఆమె తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో నైపుణ్యం కలిగిన క్రీడాకారులకు కొదవలేదని అయితే నైపుణ్యం నమ్ముకున్న క్రీడాకారుల ను పక్కనపెట్టి ధన బలం రాజకీయ బలంతో ఉత్తమ క్రీడాకారులకు మొండి చేయి చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి ఘన స్వాగతం పలుకుతున్న గిరిజన ప్రాంత స్వచ్ఛంద సంస్థల వారికి, వివిధ సంఘాల వారికి,ప్రజా ప్రతినిధులకు నా బంధువులకు కృతజ్ఞతలు తెలుపుతున్నా న్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థి దశ నుండె ఉత్తమ క్రీడాకారులను తయారు చేయడానికి అధికారులు చర్యలు చేపడితే ఉత్తమఫలితాలు ఆశించవచ్చునని ఆమె అన్నారు. వైస్ ఎంపీపీ సూదిపల్లి కొండలరావు, నైని సత్తిబాబు, అనంతగిరి జెడ్పిటిసి దీసరి గంగరాజు, హుకుంపేట సర్పంచ్ వెంకటాపూర్ణిమ పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టులకు నిరసనగా హుకుంపేటలో ర్యాలీ చేస్తున్న తెలుగుదేశం నాయకులు



హుకుంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ప్రజా దరణ చూసి, ఎన్నికలలో ఎదుర్కొనలేక తప్పుడు ఆరో పణలతో కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని తెలుగుదేశం మండల అధ్యక్షుడు కొర్రా తులసిరావు ఆరోపించారు. మండల కేంద్రంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం అధినేత నారా చంద్ర బాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మచ్చలేని ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు నిర్వహించి ప్రజల సేవ కోసమే ఈ జీవితం అంటూ నిస్వార్థమైనటు వంటి సేవలు అందిస్తున్న చంద్రబాబు నాయుడుని తప్పుడు కేసులు పెట్టి ఈ వైసీపీ ప్రభుత్వము తమ కోరికలను నెరవేర్చుకుంటుందన్నారు. ఎప్పటికీ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు చూస్తూ ఊరుకోరని మీరు చేస్తున్న ఆకృత్యాలను తప్పక మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. నాయ కుడిని విడుదల చేసెంత వరకు తమ ఆందోళన కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. తెలుగుదేశం మండల కార్యదర్శి సూర్యకాంతం, నాయకులు కామేష్, జ్ఞాన ప్రకాష్, కొండలరావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం చంద్రబాబు నాయుడు అరెస్ట్ అప్రజాస్వామికం

### సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ



విఆర్ పురం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు అరెస్టు అప్రజా స్వామికమని, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ ఆరోపించారు. శనివారం సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పూనెం సత్యనారాయణ, చంద్రబాబు అరెస్టు విషయమై విలేఖరులతో మాట్లాడారు. చంద్రబాబును పోలీసులు అరెస్టు చేసిన తీరును ఆయన తప్పు పట్టారు. బాబు అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ కక్ష సాధింపు చర్యేనన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టులను నిరసిస్తూ ఆందోళనలకు దిగిన తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు అరెస్టులు చేశారని, మరి కొంతమందిని గృహ నిర్బంధంలో ఉంచారని వారిని తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ప్రజా సమస్యలను, పరిష్కరించే దిశగా పనిచేయాలని, ప్రశ్నించే గొంతుకలను అరెస్టుల పేరిట అణచివేయటం కాదని, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు అన్నారు.

## చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తు, టిడిపి నేతల ఆందోళన

### నాయకులు, కార్యాకర్తల ముందస్తు అరెస్టులు



వి.ఆర్.పురం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిర సిస్తూ ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యా కర్తలు శనివారం రేఖపల్లి ఎన్.టి.ఆర్ సెంటర్‌లో పెద్ద ఎత్తున ఆందోళన చేసి, నిరసన తెలిపారు. ఈ సంద ర్భంగా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఉన్నత స్థాయి ఆదేశాల మేరకు పోలీసులు టిడిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యాకర్తలను అరెస్టులు చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యాకర్తలను ఉద్దేశించి, స్థానిక జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, మాజీ జడ్.పి.టి.సి ముత్యాల రామారావులు మాట్లాడారు. తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడి అరెస్టు అప్రజాస్వామికమన్నారు. చంద్రబాబు సభలకు వస్తున్న ప్రజాధరణ చూసి, వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతోనే, జగన్ సర్కార్ చంద్రబాబును అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేపించిందని వారు ఆరోపించారు. అరెస్టులకు తాము భయపడేది లేదని, ప్రజల మద్దతు పూర్తిగా తమ అధినేత చంద్రబాబు వైపే ఉందని వారు అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచెప్తారన్నారు. జీడిగుప్ప ఎంపిటిసి వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి, టిడిపి మండల అద్యక్ష, కార్యాదర్శులు ఆచంట శ్రీను, బురకా కన్నారావు, బీరకా సూర్యప్రకాష్ రావు, బొర్రా నరేష్, పెందుర్తి సుదర్శన్, ముత్యాల చంద్రశేఖర్ రావు, బురకా సారయ్య, మల్లికార్జున్ రావు పాల్గొన్నారు.

## చంద్రబాబు అవినీతి పరుడు- అందుకే అరెస్టు చేశారు

### అరకు నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు

అరకులోయ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



చట్టం ముందు అందరూ సమానమే నని, తప్పు చేశారు కాబట్టే చంద్ర బాబు నాయుడుని అరెస్ట్ చేశారని, అధికారంలో ఉన్నప్పుడు వ్యవస్థల్ని మేనేజ్ చేసుకున్నారని, అరకు లోయ నియోజకవర్గం వైసీపీ సీని యర్ నాయకులు పాంగి చిన్నా రావు, కొర్రా కాసులమ్మ ఆరోపించారు. శనివారం విలేకరులతో వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవినీతిపరుడని అందుకే అరెస్టు చేసినట్లు తెలిపారు. న్యాయ వ్యవస్థ స్టే చేసుకుని ఇంతకాలం నెట్టుకొచ్చారని, అలాంటి అవినీతి పరుడు ఈ దేశంలో లేడని గతంలో కేసీఆర్ చెప్పడాన్ని గుర్తు తెచ్చుకోవాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అన్ని సాక్ష్యాధారాలు ఉన్నాయి కాబట్టే, నేడు చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేయడం జరిగిందని, అవినీతి జరిగిందని ఈడీ కూడా చెప్పినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. సమర్డి భాస్కరరావు, గుడివాడ ప్రకాశ్‌రావు, పల్టాసింగి విజయ్ కుమార్, రేగం రమేష్, పండొయి అశోక్ కుమార్, పట్టాసి కొండలరావు, పొట్టంగి రాంప్రసాద్, వెంకట్, సుబ్రయ్య, గురునాయుడు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా టిడిపి ఆందోళన

### రోడ్డుపై బైఠాయింపు.. టిడిపి శ్రేణులు అరెస్ట్

అరకులోయ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



తప్పుడు కేసులు బనాయించి, ఎందుకు అరెస్ట్ చేస్తున్నారో తెలియజేయకుండానే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుని సిఐడి పోలీసులు అరెస్ట్ అరెస్ట్ చేశారని పేర్కొంటూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు అరకులోయలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. దీనిలో భాగంగా టిడిపి నాయకులు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాగా చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రోడ్డు పై బఠాటాయించిన పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబుతో పాటు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు విజయలక్ష్మి, నీరజ కుమారి, బూర్జ లక్ష్మీ, పాడి చందు, ఇచ్చావతి, బొరిబొరి లక్ష్మి, దామోదర్, సోమరాజు, లక్ష్మణరావు, ప్రసాద్, రాము తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఈరోజు చీకటి రోజుగా అభివర్ణించారు. విధ్వంస పాలనకు నిలువెత్తు సాక్ష్యం చంద్రబాబు అరెస్టేనని దాసుబాబు పేర్కొన్నారు. ఎందుకు అరెస్ట్ చేస్తున్నారో తెలియజేయకుండా దుర్మార్గంగా చంద్రబాబు ను అరెస్ట్ చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి నుంచి నంద్యాలలో చంద్రబాబు క్యాంప్ వద్ద భారీ ఎత్తున పోలీసుల మోహరించి రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ టీడీపీ శ్రేణులను గృహ నిర్బంధాలు చేసి ఇంత దుర్మార్గంగా అరెస్టు చేయడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎప్పుడూ చూడలేదన్నారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన ఓ మహా నాయకుడిని ఎందుకు అరెస్ట్ చేస్తున్నారో తెలియజేయకుండా ఇలాంటి దుర్మార్గపు పనికి దిగడం భారతదేశ చరిత్రలో ఇదే తొలిసారి అన్నారు. ప్రతిపక్షం లేకుండా చేయడమే జగన్మోహన్ రెడ్డి ప్రధాన లక్ష్యమని అందుకే ఎవరు గొంతు ఎత్తితే వారిని అరెస్టులు చేస్తున్నారని ఆయన విమర్శించారు. చంద్రబాబు ఉదయించే చంద్రుడని అరిచేత్తో అడ్డం పెట్టి ఆపాలనుకోవడం సాధ్యం కాదని, ఆ నిజాన్ని జగన్మోహన్ రెడ్డి తెలుసుకోవాలని సర్పంచ్ దాసుబాబు పేర్కొన్నారు.

## అక్రమ అరెస్టుతో చంద్రబాబుకు ప్రజాదరణ పెరిగింది



### మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అరెస్ట్

అరకులోయ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

చంద్రబాబు నాయుడు అరెస్ట్ నేపథ్యంలో శనివారం పోలీసులు తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇంచార్జి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్‌ను అరకులోయలో ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని, రాష్ట్ర ప్రజలకోసం అహర్నిశలు కష్టపడే నాయకుడిని ఏ తప్పు లేకుండా అరెస్ట్ చేయడం వైసీపీ ప్రభుత్వనికి మంచిదికాదన్నారు. దీనిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారాని, అక్రమ అరెస్టు వల్ల చంద్రబాబుకు ప్రజాదరణ పెరిగిందని అన్నారు. ఏపీలో కాబోయే సీఎం చంద్రబాబే నని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ మంత్రి వెంట మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, మాజీ ఎంపీపీ పొద్దు అమ్మన్న, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ కిల్లో సాయిరాం, అరకు అసెంబ్లీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దన్నయిక రమేష్, గన్నెల వైస్ సర్పంచ్ చిన్న పార్లమెంట్ మహిళా కార్యదర్శి వంతల ద్రౌపతి, మహిళ అధ్యక్షురాలు కళావతి టీడీపీ యువ నాయకులు సివేరి సురేష్, కిల్లో శ్యామ్, పిట్ట గుండన్న, అసెంబ్లీ లీగల్ సెల్ అధ్యక్షుడు రత్నం రాజు, సునీల్ కుమార్, అప్పలరాజు తదితులున్నారు.

## చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెదేపా కార్యకర్తల అరెస్ట్

యలమంచిలి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్య మంత్రి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా యలమంచిలి పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న తెలుగుదేశం కార్యకర్తలు నాయకులను ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో భాగంగా యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు అచ్చుతాపురంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యలమంచిలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావును యలమంచిలి పార్టీ కార్యాలయంలో అదుపులోకి తీసుకుని సొంత గ్రామమైన రాంబిల్లి మండలం దిమిలి గ్రామంలో ఇంటి వద్ద గృహ నిర్బంధం చేశారు పట్టణంలోని తెలుగుదేశం నాయకులను కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎటువంటి ఆవాంఛనీయ సంఘటన జరగకుండా ఆర్టీసీ బస్సులను డిపోలకే పరిమితం చేశారు ఎటువంటి సమాచారం లేకుండా ఆర్టీసీ బస్సులను నిలిపివేయడంతో బస్టాండ్లో ప్రయాణికులు నానా అవస్థలు పడ్డారు. యలమంచిలి పట్టణంలో రూరల్ ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్ ఆధ్వర్యంలో రూరల్ ఎస్సై సన్నీ బాబు టౌన్ ఎస్ఐ పాపి నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

## ఆటో ఢీకొనడంతో విరిగిన రైల్వే గేటు



యలమంచిలి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

యలమంచిలి అనకాపల్లి నుండి యలమంచిలి పట్టణంలోకి వచ్చే మార్గంలో కొకరాపల్లి జంక్షన్ వద్ద రైల్వే గేటు ఆటో ఢీకొనడంతో గేటు విరిగిపోయింది. శనివారం సాయంత్రం గేటు వేసేస్తారు అన్న కంగారులో ఆటో గేటు లోపలికి వెళ్లడంతో ఆటో పైనున్న మంచం గేటుకు తగలడంతో రైల్వే గేటు విరిగి పోయింది. దీంతో ట్రాఫిక్ డ్రైవర్ అంత రాయం ఏర్పడింది. గేటు మార్చి రైల్వే గేటు ఏర్పాటు చేసే వరకు ఈ మార్గాన్ని నిలిపివేస్తున్నట్లు సమాచారం.

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు అప్రజా స్వామీకం

### శాంతియుతంగా నిరసన తెలుపుతున్న క్యాడర్‌నీ అరెస్టులు గృహనిర్బంధం చేయడం అన్యాయం

చింతూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత తెలుగుదేశం పార్టీ జాతీయ అధినేత నారా చంద్రబాబు నాయుడిని పోలీసులు అక్రమ అరెస్టు చేయటం అన్యాయమని చింతూరు మండల కమిటీ శనివారం తీవ్రంగా ఖండించింది. అధికారులు ఎటువంటి ముందస్తు నోటీస్‌లు ఇవ్వకుండా అరెస్ట్ చేయడం అన్యాయమని అదే విధంగా మండల నాయకులను ఎటువంటి నిరసన కార్యక్రమాలు చేయనివ్వకుండా పోలీసులు ముందస్తుగా గృహనిర్బంధాలు, అరెస్టులు చేయటం చాలా బాధాకరమన్నారు. రాజ్యాంగంలో నిరసన తెలుపుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని వారు గుర్తు చేశారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపులు పాల్పడే ముఖ్యమంత్రి ఉండడం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేయడం తీవ్ర అన్యాయం అన్నారు. తక్షణమే చంద్రబాబు నాయుడిని విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి మాజీ అధ్యక్షులు ఓ.రామారావు చౌదరి పొదిలి రామారావు ఎండి రియాజ్ శీలం తమ్మయ్య సాల్మన్ రాజు కట్టా శంకర్, సురేష్ చౌదరి ఓ.నరసింహారావు ముత్యాల శ్రీరామ్ అనిగి చంద్రయ్య తుర్రం ముత్తయ్య కుంజబాలు పీసం దూలయ్య వాస శ్రీరామ్ మూర్తి రవ్వ సునీత వినోద్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవుని ధర్మప్రచారంలో సాముహిక వ్రతాలు

మోతుగూడెం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెం గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు దేవాదాయశాఖ మత్యులు కొట్టు సత్యనారా యణ దేవాదాయ శాఖ కమిషనర్ అన్నవరం దేవ స్థానం కార్యనిర్వహణాధికారి చంద్ర శేఖర ఆజాద్ వారి ఆదేశాల మేరకు సామూహిక ఉచిత వ్రతములు ధర్మ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ డిఎల్‌వి రమేష్ బాబు కేవివిఎస్ మూర్తి కిషోర్ బాబు పర్యవేక్షకులు నరసింహమూర్తి పవన్ కుమార్ అర్చకులు దేవస్థాన వ్రతపురోహి తులు పాల్గొని ఉన్నారు. మోతుగూడెం శ్రీ కోదండరామాలయం ఆలయ ప్రాంగణంలో సత్యదేవునికి ఉచిత వ్రతకార్యక్రమాల నిర్వహించగా 127 మంది మహిళలు భక్తులు గిరిజనులు భక్తిశ్రద్ధలతో స్వామి వారికి సామూహికంగా ఉచితంగా వ్రతములు కార్యకలాపాలను నిర్వహించారు. స్థానికులు జెన్కో అధికా రులు ఎస్ఈ వెంకటేశ్వరరావు డిఈ బాలకృష్ణ డిఈటి వరప్రసాదు ఉద్యోగులు కొట్టు శ్రీనువాసరావు భగవాన్ స్థానికులు నల్ల శ్రీను విశ్వనాధం తదితరులు సహాయ సహకారాలు అందించారు.

## నేడు మన్యం బంద్

పాడేరు,సెప్టెంబర్9,ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి,టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా ఈనెల 10వ తేదీన (ఆదివారం)మన్యం బంద్ కు తెలుగుదేశం పార్టీ పాడేరు ఇంచార్జి గిడ్డి ఈశ్వరి పిలుపు నిచ్చారు. బంద్ విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు,పార్టీ విభాగాలు విదిగా బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని గిడ్డి ఈశ్వరి పిలుపు నిచ్చారు.అలాగే అంబెద్కర్ జంక్షన్‌లో సమూలన దీక్షకు పార్టీ శ్రేణులు హాజరు కావాలని ఆమె సూచించారు.



## వెంకన్న ఆలయానికి భక్తుల తాకిడి....

నక్కపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ప్రసిద్ధ వైష్ణవ పుణ్యక్షేత్రం ఉత్తరాంధ్ర జిల్లాల భక్తుల కొంగు బంగారం అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయం శనివారం భక్తుల గోవింద నామస్మరణలతో మారుమ్రోగింది. నిజ శ్రావణమాసం బహుళ దశమి శనివారం కావడంతో తూర్పుగోదావరి, ఉమ్మడి విశాఖ జిల్లాలో విజయనగరం ప్రాంతాల నుండి అనేకమంది భక్తులు స్వామివారి దర్శనం చేసుకున్నారు. శనివారం తెల్లవారుజామున 5గం.కు ఆలయ అర్చకులు సంకర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు ప్రత్యేక అభిషేకము నివేదనలు తీర్థ గోష్టి నిర్వహించారు. అనంతరం దేవస్థానం సిబ్బంది భక్తులందరకూ సర్వదర్శనం ఏర్పాట్లు చేశారు. కొండ దిగిన గల ఆలయంలో నిత్య కార్యక్రమంలో పూర్తి చేసిన తర్వాత భక్తులందరికీ దర్శన సౌకర్యం కల్పించారు. అనంతరం సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు దాతలు సహాయంతో నిర్వహిస్తున్న ఉచిత అన్నదానంలో భాగంగా సుమారు వెయ్యి మందికి అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు అర్చకులు పీసపాటి వేంకట శేషాచార్యులు, భాగవతం గోపాలాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసులు, దేవస్థానం సిబ్బంది గురవయ్య, కొర్లాపు మహేష్, గ్రామానికి చెందిన రేజేటి సింగరాచార్యులు, పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

### స్వామి వారిని దర్శించుకున్న సహస్రావధాని కోట లక్ష్మీ వేంకట నరసింహం దంపతులు

ప్రముఖ సహస్రావధాని పండితులు కోట వెంకట లక్ష్మీనరసింహం దంపతులు శుక్రవారం రాత్రి ఉపమాక వెంకన్న దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం సిబ్బంది అర్చకులు సాదర స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీరి దంపతులకు దేవస్థానం ప్రధా అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి నరసింహం మాట్లాడుతూ పురాతనమైన వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని దర్శించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని చెప్పారు. చాలాకాలం నుండి స్వామివారి దర్శనమునకు రావాలని ప్రయత్నించడం జరుగిందని కానీ స్వామివారి అనుగ్రహం ఈనాడు కలిగిందని ఆయన చెప్పారు. వీరి వెంట ప్రముఖ పండితురాలు కవి గొట్టుముక్కల గాయత్రి దేవి నక్కపల్లికి చెందిన డివి రామారావు దంపతులు, శ్రీపాద ప్రణవ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జాతీయ నేత చంద్రబాబు అరెస్ట్‌పైన భగ్గుమన్న టిడిపి శ్రేణులు... పల్లెల్లో నిరసనలు...





నక్కపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుతో పాటు పలువురు పార్టీ నేతలను అక్రమ అరెస్టు చేయడం పట్ల టిడిపి శ్రేణులు ఒక్కసారిగా భగ్గుమన్నారు. ఈ నేపథ్యంలో విషయం తెలిసిన వెంటనే వారు ఉన్న గ్రామాల్లో పెద్ద ఎత్తున అరసన ఖండిస్తూ నిరసన తెలియజేశారు. మండలంలోని గుడిచర్లలో టిడిపి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన రమణ, వేంపాడు సెక్టర్ పరిధిలో అయినంపూడి అప్పలరాజు, గింజల లక్ష్మణరావు, కొంద్రకాసులు, కుంచే మధు, పల్లా రాంబాబు, నక్కపల్లిలో పట్టణ అధ్యక్షుడు అద్దూరు లోవ రాజు, పెద్దిరెడ్డి రమేష్, గోల గాన రామకృష్ణ, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, మేగడ సత్యనారాయణమూర్తి, కొప్పిశెట్టి వీరబాబు, టైలర్ అప్పన్నలతోపాటు టిడిపి శ్రేణులు ఎన్టీఆర్ విగ్రహం వద్ద శాంతియుతంగా ఆందోళన చేపట్టారు. రాజయ్యపేట గ్రామంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శాంతియుతంగా కార్యక్రమం నిర్వహించారు.

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్.జవహర్ రెడ్డిని కలిసిన రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్

పాడేరు,సెప్టెంబర్9,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు చిన్నికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వంజంగి త్రినాధనాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సిఎస్‌కు పూలబొకేను అందజేశారు.రెవెన్యూ శాఖ సమస్యలను అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు డా.జవహర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబెద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కొప్పిశెట్టి వెంకటేష్ అరెస్ట్..ఇంటి వద్ద నిరసన...

నక్కపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నేపథ్యంలో టిడిపి నాయకులు ఆందోళనకు దిగుతారని ముందస్తు చర్యలో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. శనివారం ఉదయం వెంకటేష్ ఇంటికి పోలీసులు వెళ్తున్నారని తెలియడంతో పార్టీ కార్యకర్తలు ఇంటి వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. అరెస్టులతో భయభ్రాంతులకు గురి చేయలేరని మా నాయకుడికి ఏమైనా జరిగితే ఊరుకునేది లేదంటూ నినాదాలు చేశారు. సీఐ అప్పన్న ఆధ్వర్యంలో ఎస్సై శిరీష వెంకటేశును అదుపులోకి తీసుకొని స్టేషన్ తరలించారు. అక్కడి నుంచి నర్సీపట్నం ,కోటవురట్ల ప్రాంతాలకు తరలించారు. వెంకటేష్ లను అదుపులోకి తీసుకోవడంతో కార్యకర్తలు ఆయనతోపాటు ఆయన తీసుకెళ్లే స్టేషన్లకు వద్దకు చేరుకున్నారు. ఇదిలా ఉండగా ఎస్ రాయవరం మండలం పార్టీ నాయకులు వెంకటరాజు, అమలకంట అబద్ధం ,గుర్రం రామకృష్ణ లతోపాటు పోలీస్ స్టేషన్ లకు తరలించారు. శనివారం రాత్రి పూచికత్తులపై విడుదల చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అద్దూరి లోవరాజు, పెద్దిరెడ్డి రమేష్ అల్లాడు రాము గొనగల రామకృష్ణ, అల్లాడ తాతారావు, సన్యాసిరావు మేగడ సత్యనారాయణమూర్తి కర్రి వెంకట సత్యనారాయణ, టైలర్ అప్పన్న, కొప్పిశెట్టి వీరబాబు, చిన్న, రమణ, పచ్చిపులుసు నాగేశ్వరరావు, కోసూరు శీను, తదితరులు ఆందోళన చేపట్టారు. వీరందరూ బయటికి రాకుండా వెంకటేష్ ఇంటి వద్ద హౌస్ చేశారు.

## చట్టం ఎవరికి చుట్టం కాదు... వైకాపా రాష్ట్ర నేత వీసం

నక్కపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ప్రభుత్వ నిధుల్ని షెల్ కంపెనీలకు మళ్లించి మోసాలకు పాల్పడిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కో చట్టం మరొకరికి చట్టం ఉండదని అందరికీ సమానమేనని పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. నక్కపల్లి పార్టీ కార్యాలయం వద్ద శనివారం సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తక్షణమే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబును సీఐడీ పోలీసులు శనివారం అన్ని ఆధారాలతో అరెస్టు చేశారని రూ.371కోట్ల ఖజానా సొమ్మును దారి మళ్లించిన చంద్రబాబు అప్పటి కేబినెట్‌ను కూడా దారి తప్పించి స్కిల్ డెవలప్‌మెంట్ పేరిట మోసాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఎన్నో దర్యాప్తు సంస్థలు ఈ కుంభకోణంపై విచారణ చేపట్టాయని, దోచేసిన సొమ్మును తొలుత విదేశాలకు ఆ తర్వాత స్వదేశానికి తీసుకొచ్చారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014లో అధికారం చేపట్టిన రెండు నెలలకే చంద్రబాబు ఈ అవినీతికి తెరతీశారని అన్నారు, ఈ స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఏవన్ గా చంద్రబాబు ఉన్నారని అందుకే సిఐడి సంస్థ అదుపులోకి తీసుకుందని అన్నారు. అక్రమంగా ఆనాడు జగన్మోహన్ రెడ్డిని అరెస్ట్ చేశారు. అని ఆనాడు చంద్రబాబు చట్టం తన పని చేసుకుంటారని చెప్పారని, ఈనాడు ఆపనే తన విషయంలో చేశారని ఎద్దేవా చేశారు అందరికీ చట్టం ఒకటేనని అది చంద్రబాబు గ్రహించాలని సూచించారు. మా నాయకుడు సంస్కారం నేర్పారని ఆ విధంగా ముందుకు పోతున్నామని ఈ అరెస్టు విషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గాని జగన్మోహన్ రెడ్డి కి ఎటువంటి సంబంధం లేదని రామకృష్ణ అన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యురాలు గోసలకాసులమ్మ, పిఏసిఎస్ అధ్యక్షులు ఐనంపూడి బంగారు రాజు, పొడగట్ల పాపారావు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఎంపీటీసీ సభ్యులు గంట తిరుపతిరావు, ఉప సర్పంచ్ రాజు వైకాపా నాయకులు ఎల్లేటి సత్యనారాయణ, అల్లాడ కొండబాబు, గొడుగుల బంగార్రాజు, ముద్ద శ్రీనివాసరావు ,కొలనాటి నానాజీ సకురు రమణ, వెదుళ్ళ వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## పాడేరు టిడిపి నాయకులు గృహ నిర్భంధం.. అరెస్ట్‌లు

పాడేరు,సెప్టెంబర్9,ప్రభాతవార్త

మాజీముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును సి ఐ డి అధికారులు ఆరెస్ట్ నేపథ్యంలో పాడేరు జిల్లా కేంద్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులను ముందస్తుగా పోలీసులు గృహ నిర్బంధించారు.అలాగే చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.అలాగే పాడేరు మండలం కిండంగి స్వగ్రామం తన నివాసంలో ఉన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, రాష్ట్ర టిడీపీ మహిళా కార్యదర్శి బొర్రా విజయరాణిలను శనివారం ఉదయం నుంచి గృహనిర్బంధంలో పోలీసులు ఉంచారు.అలాగే నాగరాజు నివాసం వద్ద ఉన్న తెలుగు దేశం పార్టీ నాయకులు విశ్వనాథం, ఉల్లి రామారావు,వనుగు దేముడు,మర్ల మని,కృష్ణంరాజు లను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు.శనివారం రాత్రి ఏడు గంట లైనా పోలీసులు వారి నివాసం నుంచి పోలీసులు వెళ్లకుండా నిర్బంధించారు. అలాగే నిరసన కార్యక్రమం చేపట్టడానికి వెళుతున్న మాజీ ఎమ్మెల్యే,గిడ్డి ఈశ్వరి నీ.టిడిపి నాయకులను కార్యకర్తలను పోలీసులు ఆరెస్ట్ చేసి స్టేషన్ తరలించారు.వీరిలో దేశం పార్టీ నాయకులు రొబ్బి రాము,డి.వెంకట రమణ(బుజ్జీ), గంగపుజారి శివకుమార్, జ్యోతి కిరణ్,కుమారి,అలాగే టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గబ్బంగి సింహాచలం తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకుని 12 మందిని అరెస్ట్ చేశామని ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు.రాత్రి ఏడుగంటల వరకు స్టేషన్‌లో ఉంచారు.గృహనిర్బంధంలో ఉన్న వారిని ఇల్లు కదలకుండా పోలీసులు నిర్బంధించారు.

### డిపోలకే పరిమితం అయిన పాడేరు ఆర్టీసి బస్సులు

చంద్రబాబు నాయుడు అరెస్ట్ తో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పాడేరు ఆర్టీసి డిపో బస్సు సర్వీసులను యాజమాన్యం రద్దు చేసింది.దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ఉద్యోగులు, ఉపాధ్యాయులు బస్సులు అందుబాటులో లేక ప్రైవేటు జీవులను,ఆటోలను ఆశ్రయించి విధుల్లోకి వెళ్లారు.పాడేరు డిపో బస్సు సర్వీసులు రద్దు చేయడంతో పాడేరు ఆర్టీసి కాంప్లెక్స్ నిర్మానుష్యంగా మారింది.పాడేరు డిపోలో 12 బస్సు సర్వీసులు రద్దు చేశామని ఆదివారం యదావిధిగా బస్సులు నడప నున్నామనీ డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. ఇదిలా ఉండగా పాడేరు లో టిడిపి నాయకులు పాంగి పాండురంగ స్వామి ని గృహనిర్బండంలో పోలీసులు ఉంచారు.ఉదయనుంచి సాయంత్రం వరకు నిర్బంధంలో ఉన్నారు. తెలుగు యువత ఆర్గనైజేషన్ సెక్రటరీ కర్జ అచ్చిబాబు, పెదబయలు మండలం మహిళా అధ్యక్షురాలు కిముడు మహేశ్వరి, కన్వీనర్ గడుతుల మురళి, కొమ్మ తిరుపతి, నాని తదితరులు పాల్గొన్నారు.

## డిఆర్ఎం కార్యాలయంలో విజిలెన్స్ వర్క్‌షాప్

7వ పేజీ తరువాయి..

విశాఖపట్నం సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ రంజన్ మొహంతి సభాధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎదుర్కొంటున్న సమస్యలను తగ్గించుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని పలు చిట్కాలను, సలహాలను ఇచ్చారు. టెండర్లు, వేలంపాటలు, కాంట్రాక్ట్స్‌ను క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. అవి ఎటువంటి విమర్శలకు తావివ్వరాదన్నారు. అనంతరం అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ (పర్సనల్), ఎ.రామారావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పలు విషయాలను తెలియచేసారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అధికారులతో చర్చించి వారికున్న విజిలెన్స్‌పై అనుమానాలను నివృత్తిచేసారు. ఈ వర్క్‌షాప్‌ద్వారా విజిలెన్స్ అంతా ట్రాన్స్‌పెరెన్సీ, లెక్క చెప్పేవిధంగా ఉండాలన్నారు. ఈ సెమినార్‌లో సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ పిజె శర్మ, డివిజనల్ కమర్షియల్ మేనేజర్ అవతపల్లి అవినాషశర్మ, డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ సౌరభ్ ప్రకాష్, అసిస్టెంట్స్ కమర్షియల్ మేనేజర్ సంతోష్‌కుమార్ ట్రాఫిక్ కమర్షియల్, పర్సనల్ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సిబ్బందితో అధికారులు పలు విషయాలను ఆసక్తికరంగా, ఉత్సాహంగా చర్చించారు.

## మంచి విద్య మెరుగైన భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుంది

విశాఖపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

మంచి విద్య మెరుగైన భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుందని రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ అన్నారు. శనివారం మధ్యాహ్నం ఏయూ కట్టమంచి రామలింగా రెడ్డి స్నాతకోత్సవ మందిరం వేదికగా ఏయూ 87నుంచి 90 వరకు సంయుక్త స్నాతకోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ముఖ్య అతిథిగా జిఎం రావుకి వర్సిటీ డాక్టర్ ఆఫ్ సైన్స్‌ని ప్రధానం చేశారు. అనంతరం డాక్టర్ ఆఫ్ లిటరేచర్ ఆచార్య కొలకలూరి ఇనాక్‌కి డాక్టరాఫ్ సైన్స్ ని అల్లూరి ఇంద్రకుమార్‌లకు ప్రధాన చేశారు. అనంతరం విశ్వవిద్యాలయం ఛాన్సలర్ గా ఎస్ అబ్దుల్ నజీర్ స్నాతకోత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జ్ఞానం అంతఃదృష్టి కలిగి ఉండటంతో పాటు దానిని నైతికతను జోడిస్తేనే దాని విలువ ద్విగుణీకృతం అవుతుందన్నారు. ఈసందర్భంగా ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ చెప్పిన మాటను ఉదహరిస్తూ జీవితకాల అభ్యాసకులుగా నిలవాలని మీకు ఉండే అత్యంత విలువైన సంపద మీ మనస్సు దీనిలో దేనిని నింపుతున్నామనేది ప్రధాన అని అన్నారు. నేటి మీ ప్రయత్నం రేపటి ఫలితాలను ప్రభావితం చేస్తుందనే విషయం గుర్తుంచుకోవాలని సూచించారు. వ్యక్తులు తమ ప్రగతితో పాటు సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. విశ్వవిద్యాలయం అన్ని వర్గాల విద్యార్థులను స్వాగతించి స్థానం కల్పిస్తుందన్నారు. అట్టడుగు దిగువ మధ్యతరగతి వారి మార్పుకు విద్య చోదక శక్తిగా నిలుస్తుందన్నారు. స్నాతకోత్సవంలో 690మందికి డాక్టరేట్‌లు 600మదికి మెడల్స్ అందుకున్నారు. ఈసందర్భంగా వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ నూతన విద్య విధానం 2020కి అనుగుణంగాపరిశ్రమల అవసరాలను అనుగుణంగా ప్రపంచంతో అనుసంధానం చేస్తూ సామాజిక బాధ్యతతో మానవ వనరుల అభివృద్ధి దిశగా చేస్తున్న కృషి ని వివరించారు. అనంతరం గవర్నర్ చేతుల మీదుగా ఏయూలో మూడు హాస్టల్ భవనాలు ఎం విశ్వేస్వరయ్య హాస్టల్ భారత్ ది జి 20ప్రెసిడెన్సీ హాస్టల్ శతాబ్ది క్లాసిక హాజ్టల్‌ను ప్రారంభించారు. ఈ స్నాతకోత్సవం వేడుకల్లో మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్య రంగానికి వేలకోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నారన్నారు. విలువైన మానవ వనరులను సృష్టించడం లక్ష్యంగా విద్యకు అత్యధిక ప్రోత్సాహం కల్పిస్తున్నారని చెప్పారు. ప్రాథమిక స్థాయి నుంచి విద్యను బలోపేతం చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో సెంచూరియన్ యూనివర్సిటీ ఆచార్య జిఎస్ఎస్ రాజు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్ రెక్టర్ కె సమత, మాజీ వైస్ ఛాన్సలర్లు, ఐఏఎస్ అధికారులు న్యాయమూర్తులు వివిధ శాఖల అధికారులు ఏయూ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సేవ గుణాన్ని అలవర్చుకోవాలి

విశాఖపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ సేవ గుణాన్ని అలవర్చుకోవాలి అని పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపీఎంఎష ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. శనివారం కోరమండల్ జంక్షన్ వద్ద గల ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఇండస్ట్రియల్ ఏరియా 7వ వార్డులకు సంబంధించి స్వర్గీయులైన ఆడారి తులసిరావు చారిటబుల్ ట్రస్ట్ (ఏటీఆర్ ట్రస్ట్) ని ప్రజల కొరకు ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అంతిమయాత్ర వాహనాన్ని ఆడారి ఆదేశాల మేరకు ఇండస్ట్రీ ఏరియా వార్డులకు చెందిన కార్పొరేటర్లు పార్టీ అధ్యక్షులు నాయకులు అందరూ కలిసి ప్రజలకు ఉపయోగపడే మరుపురాని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ఏటీఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ప్రజా ఉపయోగకరమైన సేవా కార్యమాలను వినియోగించుకోవాలని వీరు కోరారు. ఈకార్యక్రమంలో 63వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, ట్రేడ్ యూనియన్ నాయకులు కలిదిండి బద్రీనాథ్ 63వ వార్డు ఇంచార్జి అధ్యక్షులు సోమాధుల సురేష్, జేసీఎస్ కన్వీనర్ పిల్ల కన్నబాబు 60వ వార్డు నాయకులు నరేష్, హరిస్ అంగ రాంప్రసాద్, మల్లధనలత పొడవు రాజు59వ వార్డు అధ్యక్షులు రేవల్ల సత్యనారాయణ, 58,59 వార్డు కన్వీనర్‌లు, యూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు అక్రమాల డొంక కదిలింది...సూత్రధారి పాపం పండింది....

7వ పేజీ తరువాయి..

రూపాయల ప్రజాధనాన్ని తన సెల్ కంపెనీలకు తరలించుకున్న చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయక తీసుకెళ్లి సినిమా థియోటర్లో సినిమాలు చూపిస్తారా? అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు ఫోర్టరీ కరప్షన్ చీటింగ్ వంటి నేరాలకు పాల్పడినట్లు ప్రాథమిక సాక్ష్యాధారాలు లభించడం వల్లే ఆయనపై పది నుంచి 12కేసులు పెట్టారని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. పోలీసుల అరెస్టు చేసినప్పుడు తానేమి తప్పు చేయలేదని చెప్పలేదే తేలు కుట్టిన దొంగలాగా వ్యవహరించాడని ఆయన అన్నారు. చంద్రబాబునాయుడు తన క్రిమినల్ స్కిల్స్ ఉపయోగించి ప్రజాధనాన్ని ఏ విధంగా దోచుకున్నాడో అసెంబ్లీ సాక్షిగా తాము చాలా కాలం కిందటే వివరించామని అమర్నాథ్ చెప్పారు. న్యూరో లాటరీ పేరుతోసాధారణ ప్రజలను మోసం చేస్తున్న విధంగా చంద్రబాబు నాయుడు 371కోట్ల రూపాయలను దేచేశాడని అమర్నాథ్ అన్నారు. 2014లో ఆయన అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే ఈ కుంభకోణానికి తెర తీసి 2015 ఫిబ్రవరిలోనే 371 కోట్ల రూపాయలు తనసెల్ కంపెనీలకు బదలాయించుకున్నారని అమర్నాథ్ వివరించారు. ఈ కుంబకోణం పాత్రధారులను ఇప్పటికే ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేశారని అనంతరం వారు సేకరించిన వివరాలు ఆధారంగా పాత్రధారి చంద్రబాబు నాయుడును అరెస్టు చేశారని అమర్నాథ్ తెలియజేశారు. చంద్రబాబునాయుడు పై కక్ష సాదించాలన్న ఉద్దేశం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి లేదని ఆయన తప్పు చేశాడు కాబట్టేత అరెస్టు చేయాల్సి వచ్చిందని అమర్నాథ్ స్పష్టం చేశారు 118కోట్ల మరొక స్కామ్ లో చంద్రబాబు నాయుడు పీఏ శ్రీనివాస్ తదితరులు వాంగ్మూలాలను ఆధారంగా చేసుకుని ఇన్కమ్ టాక్స్ అధికారులు 46పేజీల ఛార్జిషీట్ తయారు చేసి చంద్రబాబుపై చర్యలు తీసుకుంటున్నారని అమర్నాథ్ అంటూ బాబు స్కాం భాగవతం పూర్తిగా తెలియక, ఆయన అనుచరలు ఆయనకు వత్తాసు పలికే ఎల్లో మీడియా ప్రభుత్వాన్ని తప్పుపట్టడం సరికాదని అన్నారు. దర్యాప్తు సంస్థలు ఈ కేసులను ముందుకు తీసుకెళుతున్న నేపథ్యంలో వారికి భాగంగా ఇచ్చిన వారిని చంద్రబాబు ఎందుకు దేశం దాటించాడని అమర్నాథ్ ప్రశ్నించారు. ఈ కేసులలో చంద్రబాబు కు 10సంవత్సరాలు జైలు సీట్లు తప్పదని అమర్నాథ్ చెప్పారు. గతంలో ఓటుకు నోటు కేసులో అడ్డంగా జరిగిపోయిన చంద్రబాబు ఇక్కడికి పారిపోయి వచ్చాడని ఇప్పుడు ఆర్థిక నేరాల కేసులలో ఇరుక్కుపోయాడని ఆయన అన్నారు. ఆర్థిక నేరాలకు కుంభకోణాలకు పాల్పడిన చంద్రబాబునాయుడు అరెస్ట్ చేయటం అన్యాయం అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి అనడాన్ని చూస్తే ఆమె లా ను పక్కన పెట్టి బ్రదర్ కోసం పని చేస్తున్నాట్టు కనిపిస్తోందని మంత్రి అమర్నాథ్ ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ సిపిఐ సిపిఎం నేతలు సెల్ఫ్ పర్టిఫైడ్ మేధావులు ఎల్లో మీడియా బాబు చేసిన నేరాలపై సమాధానం చెప్పకుండా ప్రభుత్వాన్ని తప్పు పట్టడం విమర్శించడం వరకు సమంజసమని అన్నారు. పాత్రధారుల ఎంతమంది ఉన్నా సూత్రధారి దోచుకున్న డబ్బు తిరిగి ప్రభుత్వానికి చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని అమర్నాథ్ వెల్లడించారు దయచేసి ఈ వ్యవహారాన్ని ఎవరు రాజకీయ కోణంలో చూడద్దని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు.

## చంద్రబాబునాయుడు అల్లర్లు సృష్టించి ప్రభుత్వంపై ..

విశాఖపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు అల్లర్లు సృష్టించి ప్రభుత్వంపై చెడ్డపేరు తెచ్చేందుకు కుట్ర అని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. శనివారం గాజువాక టిఎస్ఆర్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. సుపరిపాలన అందిస్తున్న వైఎస్సార్సీపీ ప్రభుత్వపై ముఖ్యమంత్రి పై నిందలు వేస్తున్న చంద్రబాబు పవన్ కళ్యాణ్‌లు అని ఆరోపించారు. చంద్రబాబునాయుడు అవినీతికి పెట్టింది పేరు...స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో అవినీతి చేసి దొరికిపోయాడు అందుకే అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన చంద్రబాబు దొరలికిపోయి...హైదరాబాద్ నుంచి పారిపోయి వచ్చాడు. అరెస్ట్ అయిన చంద్రబాబు అల్లర్లు సృష్టించేందుకు కుట్ర చేస్తున్నాడు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబు అవినీతిని గమనిస్తున్నారు. మామకు వెన్నుపోటు పొడిచి సీఎం పీఠాన్ని లాక్కున్నాడు. ప్రజలకు మోసం చేశారు. ఇటువంటి అవినీతిపరుడుకి పవన్ కళ్యాణ్ సహకారిస్తున్నాడు..సమావేశంలో గాజువాక ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, మార్టుపూడి పరదేశి కేబుల్ మూర్తి, దర్మాల శ్రీను, బొడ్డ గోవింద , పల్లా చినతల్లి, యువ శ్రీ రోజారాణిపాల్గొన్నారు.

## పేదింట్లో ఉచిత ఆరోగ్య ప్రదాత...

7వ పేజీ తరువాయి..

జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తండ్రి దివంగత రాజన్న ఆరోగ్య సృష్టి కర్త అయితే ప్రతీ పేదవాడికి ఉచిత వైద్యం అందించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మాణం చేపట్టడంతో పాటు గ్రామ గ్రామాన వార్డు వార్డులా ప్రవేశపెట్టి ఫ్యామిలి ఫిజిషియన్ విధానం సృష్టికర్త జగనన్న అని మనిషి ప్రాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సరికొత్త ఉచిత వైద్యం అందిస్తూ ఇది ఆరోగ్య విధానానికి నాంది పలకడం అని జగనన్న విప్లవాత్మక ఉచిత ఉరోగ్య సేవలు ఇది ఆరంభం మాత్రమేనని దీని ముఖ్య ఉద్దేశం గ్రామాలలో లేవలేని రోగులువద్దకు వైద్యులు వెళ్లివైద్య పరీక్షలు అందజేయడంతో పాటు ఆరోగ్య సూచనలు అందిస్తారని డబ్బులేక కార్పొరేట్ హాస్పిటల్ వైద్యం చేయించుకోలేని పేదలకు ఇది సంజీవిని లాంటిది సాధారణంగా ఫ్యామిలి డాక్టర అనే మాట సిటీల్లో బాగా ధనవంతులు ఇంట్లో మాకు మా ఫ్యామిలి డాక్టర ఉన్నాడు అనే మాట వినిపించేది అలాంటి పదమే జగనన్న ఆలోచనతో ప్రారంభించిన కుటుంబ ఫ్యామిలీ డాక్టర్ విధానం ఇక ప్రతీ పేదవాడికి ఇంట్లో వినిపిస్తూన్నాయి. ఇదే మండలం లో ఎలాంటి సమస్యలు ఉన్నా నాయకులు అధికారులు నా దృష్టికి తీసుకురావాలని ప్రజలకు మంచి చేయడంలో అధికారులు ఎలాంటి ఆలసత్వం ప్రదర్శించినా నేను సహించబోనని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ వైద్య అధికారులు, మండల నాయకులు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు ఆయా ఆయ పదవుల్లో ఉన్నవారు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అరెస్ట్

7వ పేజీ తరువాయి..

పరామర్శించడానికి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో పోలీసులు హౌస్ అరెస్ట్ చూపించి ఎమ్మెల్యే ఇంటివద్దకు తరలించారు. ఈనేపథ్యంలో గంటా అరెస్ట్ తో వైజాగ్ జిల్లా వ్యాప్తంగా నిలిచిపోయిన ఆర్టీసీ సేవలు ఎటువంటి వ్యవహారలు జరగకుండా ముందస్తుగా ఆర్టీసీ బస్సులను ఆపేశారు. విశాఖ ద్వారకానగర్ బస్ స్టేషన్ లో ప్రయాణీకులను కిందకు దించేసి బస్సులను డిపోలకు తరలించారు. టికెట్లు తీసుకున్నా ప్రయాణీకులకు డబ్బులు వాపస్ ఇచ్చారు.

## అర్చకులకు ఆలయాల్లో...

విశాఖపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

అర్చకులకు ఆలయాల్లో వారసత్వపు హక్కును కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకొందని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ ఎస్ సత్యనారాయణ చెప్పారు. శనివారం దేవాదాయ శాఖ ఉపకమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉత్తరాంధ్ర జిల్లాల అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్చకులు పూర్తి వివరాలను 38, 43రిజిస్టర్లు నమోదు చేయాలని చెప్పారు. అర్చకులకు వంశపారంపర్య హక్కు కల్పించినందున ఆయా రిజిస్టర్లలో పూర్వపరాలను నమోదు చేయాలని తెలియజేశారు. 5లక్ష రూపాయల లోపుఆదాయం ఉన్న ఆలయాల నిర్వహణకు సంబంధించిన దరఖాస్తులు కమిషనర్ కు పంపాలని చెప్పారు టీటీడీ దేవస్థానం శ్రీవాణి స్కీం కింద బీసీ ఎస్సీ ఎస్టీ కాలనీలో నిర్మిస్తున్న ఆలయాల పనులను పూర్తి చేయాలని చెప్పారు. ప్రతీ ఆలయానికి 10లక్షల రూపాయలు వరకు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. కామన్ గుడ్ ఫండ్ కింద చేపడుతున్న అభివృద్ధి పనులు విషయమై జాప్యం ఉండరాదని వివరించారు ఆలయాలు సత్రముల ఆస్తుల లీజుకు సంబంధించి నిబంధనలను పాటించాలని 11ఏళ్ల లీజుకు ఇస్తే ఖచ్చితంగా పేపర్ నోటిఫికేషన్ ఇవ్వాలని వెల్లడించారు ఆలయాలు సత్రా ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని ధూపదీప నైవైద్యం స్కీమును పక్కగా అమలు చేయాలని తెలియజేశారు. దేవాలయాల ఔనత్యం కాపాడాలని సౌకర్యాలు పెంపుదల పారదర్శకమైన పాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదాయం పెంపుతులతో పాటు భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని సత్యనారాయణ చెప్పారు. ఈ సమావేశంలో దేవాదాయ ధర్మదాయ శాఖ ప్రాంతీయ కమిషనర్ సుజాత సహాయ కమిషనర్లు, కె శిరిషా, చంద్రశేఖర్, అన్నపూర్ణ, డి వి వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎపి చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ...

7వ పేజీ తరువాయి..

ఎస్.అక్కయ్యనాయుడు ఎన్నికయ్యారు. ఏలూరు సెంట్రల్ జోన్ వైస్‌ప్రెసిడెంట్‌గా అంబికాప్రసాద్, విశాఖపట్నం జోన్ వైస్‌ప్రెసిడెంట్‌గా కెవిఎస్ వర్మ, కర్నూలు రాయలసీమ వైస్‌ప్రెసిడెంట్‌గా ఐ.విజయ్ కుమార్‌రెడ్డి, నంద్యాల ఇసి మెంబర్‌గా రామలింగారెడ్డి, హనుమాన్ జంక్షన్ ఇసి మెంబర్‌గా ఎ.సుబ్రహ్మణ్యం, విజయవాడ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా గుర్జీత్‌సింగ్‌షాహ్నీ, విజయవాడ ఇసి మెంబర్‌గా ఆర్‌విస్వామి, విశాఖపట్నం ఇసిమెంబర్‌లుగా సుధీర్ ములగాడ, కెఆర్‌బి ప్రకాష్, డాక్టర్ కుమార్‌రాజాలు ఎన్నికయ్యారు.

### జోనల్‌కమిటి 2023-2025 మెంబర్లుగా

రీజియన్ సెంట్రల్ సిటి ఒంగోలు చైర్మన్‌గా సిద్ధా సుధీర్, సెంట్రల్ జగ్గంపేట వైస్‌చైర్మన్‌గాబి.బెనర్జీ, నెల్లూరు సెంట్రల్ మరో వైస్‌చైర్మన్‌గా వి.సతీష్‌బాబు, రాయలసీమ తిరుపతి చైర్మన్‌గా కెవి చౌదరి, రాయలసీమ, అనంతపూర్ సిటి వైస్‌చైర్మన్‌గా తల్లంకి నాగేంద్రకుమార్, తిరుపతి రాయలసీమ వైస్‌చైర్మన్‌గా కొల్లురఘురామిరెడ్డి, విశాఖపట్నం రీజియన్ కాకినాడ సిటి చైర్మన్‌గా చిత్తూరిశ్రీనాథ్, విశాఖపట్నం రీజియన్, సిటి వైస్‌చైర్మన్‌గా శోభన్ ప్రకాష్, విశాఖపట్నం రీజియన్, సిటి వైస్‌చైర్‌పర్సన్ ఎ.లీలారాణిలు జోనల్‌కమిటి ఆఫీస్ బేరర్స్‌గా ఎన్నికయ్యారు.

## స్కిల్‌స్కాం ప్రవాహంలో చంద్రబాబులాంటి...

జగదాంబ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

తను నిప్పు నిప్పు అని ముక్త కంఠంతో చెప్పుకునే చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం అరెస్ట్‌లో ఎలాంటి రాజకీయ కక్షలు లేవని, నిజం అనేది నిలకడ మీద తెలుస్తుందని అనకాపల్లి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అనూరాధ జిల్లా పరిషత్ చైర్మన్ బంగ్లాలో మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు ప్రజల సొమ్మును పంచుకున్న నిజాలు సిబిఐ బయటపెట్టడంతో నిప్పునని చెప్పుకున్న చంద్రబాబు ఎందుకు భయపడుతున్నాడో అందరికి అర్థమయ్యిందని, తన పాపం పండిందని చంద్రబాబు నిర్ధారణకు వచ్చేసాడని ఆమె ఎద్దేవా చేసారు. ఆమె వెంట జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర, చీడికాడ మండల జెడ్పీటిసి లాలం శారద జానకి తదితరులు పాల్గొన్నారు.

### అంధుల క్రికెట్ ప్రపంచ కప్‌లో ఆల్ రౌండ్ ప్రతిభతో భారత్ విజేతగా నిలచి

## ప్రపంచకప్ సాధించిన రవని ఘన స్వాగతం

### జాతీయ జెండాలతో ద్వీచక్ర వాహనాలతో భారీ ర్యాలీ

### -దారి పొడవునా హారతులు పట్టి పూలదండలు ఘన స్వాగతం

పాడేరు, సెప్టెంబర్9ప్రభాతవార్త

ప్రభుత్వం అంధుల క్రికెట్ ప్రపంచ కప్‌లో వలసనైని రవని ఆల్ రౌండ్ ప్రతిభతో భారత్ విజేతగా నిలచి ప్రపంచకప్ సాధించిందిటువంటి సహాయం అందించనప్పటికి గుండె నిబ్బరంతో, కృషి పట్టుదలతో క్రీడల్లో రాణించి ప్రపంచ కప్పులో భారతదేశాన్ని విజేతగా నిలిపింది ఆదివాసీ ముద్దు బిడ్డ రవని. అంధుల ప్రపంచ క్రికెట్లో భారత్ విజయంలో కీలక పాత్ర పోషించిన ఆదివాసీ ముద్దు బిడ్డ వలసనైని రవనికి అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఘన స్వాగతం పలికారు. ఇటీవల ఇంగ్లండ్‌లో జరిగిన అంధుల క్రికెట్ ప్రపంచ కప్‌లో వలసనైని రవని ఆల్ రౌండ్ ప్రతిభతో భారత్ విజేతగా నిలచి ప్రపంచకప్ సాధించింది. ఈ నేపథ్యంలో ప్రపంచ కప్ విజయంలో కీలక పాత్ర పోషించిన అల్లూరి జిల్లా, హుకుంపేట మండలం, మెరకచింత పంచాయతీ రంగసింగిపాడు గ్రామానికి చెందిన ఆదివాసీ ముద్దు బిడ్డ వలసనైని రవనికి పాడేరులో ఘన స్వాగతం పలికారు. వంతాడపల్లి చెక్ గేటు నుండి అంధుల క్రికెట్ ఆల్ రౌండర్ వలసనైని రవనికి ఘన స్వాగతం పలికి, పాడేరు పురవీధుల్లో ర్యాలీగా అంబేద్కర్ విగ్రహానికి చేరుకొని పూలమాలలు వేశారు. రవని కుటుంబ నేపథ్యంలోనికి వెళితే ప్రతి ఒక్కరి మనసున్న చలించక తప్పదు అని చెప్పవచ్చు. రంగసింగిపాడు గ్రామానికి చెందిన గోపాలకృష్ణ, చిట్టమ్మ దంపతుల కుమార్తె రవని. గోపాలకృష్ణ దంపతులకు ఐదుగురు సంతానం, వ్యవసాయమే కుటుంబానికి జీవనాధారం. సంతానంలో నలుగురు బాలికలు, ఒక బాలుడు, వీరిలో ముగ్గురు అంధులు కావడంతో కుటుంబాన్ని నెట్టుకురావడం తల్లిదండ్రులకు కత్తిమీద సాములా మారింది. ఈ నేపథ్యంలో రెండవ సంతానం అయ్యిన రవని చిన్ననాటి నుండి క్రీడల పట్ల మక్కువతో అంధుల క్రీడల్లో రాణించి షాట్ ఫుట్, డిస్కస్ త్రో, లాంగ్ జంప్, పరుగు పందెంలో బంగారు పతకాలు సాధించింది. బేబీ మేడం సహాయ సహకారాలు, ప్రోత్సాహంతో అంధుల క్రికెట్లో రాణించి ప్రపంచమే గర్వించదగ్గ ఆణిముత్యంగా నిలచింది మన ఆంధ్రా ఊటీ ఆదివాసీ బిడ్డ రవని. హైదరాబాద్ అంధుల నేత్రా విద్యాలయంలో రవని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతోంది. క్రీడాకారిణి పాడేరులో ఘన స్వాగతం పలికిన వారిలో శీదరి రామ్మూర్తి, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముఖి శేషాద్రి, బోయపల్లి సింహాచలం, సర్పంచ్‌లు మఠం శాంతికుమారి, దుసురు పద్మకుమారి, సమిడ పూర్ణిమ, సీదరి రాంబాబు, రెగం రమేష్, కొప్పుల లక్ష్మయ్య, దుసురు వెంకటరావు, ఎం పిటిసిలు నైని రజని, నాయిని సత్తిబాబు, వైస్ఎంపిపి సుడిపల్లి కొండలరావు, వలస బైని కొండలరావు, మాజీ ఎంపిపి మంగలన్న దొర, మాసాడి శోభన్‌బాబు, పీడి సోమెలి సింహచలం, మాసాడ ఈశ్వరరావు, ఎంపీటిసి సొంబే బాలకృష్ణ, వలస నాయిని లక్ష్మణరావు, సర్పంచ్ పూజారి సుబ్బారావు, అనీల్ కుమార్, బుచ్చేశ్వరారావు, పట్టెబోయిని నాయుడు, కుందరి రామకృష్ణ, సర్పంచ్ లోహిత్, అనంతగిరి జెడ్పీటీసీ గంగరాజు, బిజెపి జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, లకే భాస్కర్, ఆనంద్ అధిక సంఖ్యలో క్రీడాకారులు, గిరి జనులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యపు డ్రైవింగులో ఇద్దరుపై కేసు నమోదు



రాజవొమ్మంగి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ జెడ్డంగి పోలీస్‌స్టేషన్ ఎదురుగా 8తేదీన ఎస్ఐ టి.రఘునాధరావు ఆద్వర్యంలో వాహన తనిఖీలను నిర్వహించారు. ఈతనిఖీల్లో వాహనాలను నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసుకుంటూ వస్తున్న ఇరువురుని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కోర్టులో హాజరుపర్చుతామని అన్నారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి, హోంగార్డు అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా కొవ్వొత్తులతో ర్యాలీ

రాజవొమ్మంగి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం కేంద్రంలో టిడిపి జాతీయ అద్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమంగా అరెస్టు చేసారని, విడుదల చేయాలంటూ శనివారం రాత్రి మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆద్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీని చేసారు. 10 తేదీ ఆదివారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో నిరాహారదీక్ష జరుగుతుందని కావున పార్టీ శ్రేణులు పాల్గొనాలని పెద్దిరాజు, కేశవ్ పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో గొల్లపూడి పెద్దిరాజు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, నల్లా సత్తిబాబు, జెట్టి మధు, పార్టీ శ్రేణులు పాల్గన్నారు.

## అల్లర్లు సృష్టించి జగన్ ప్రభుత్వంపై చెడ్డ పేరు తెచ్చేందుకు చంద్రబాబునాయుడు కుట్ర



గాజువాక, సెప్టెంబర్09, ప్రభాతవార్త,

ప్రజారంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై అల్లర్లు సృష్టించి, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు మాజీ ముఖ్యమంతి నారా చంద్రబాబు నాయుడు కుట్ర పన్నుతున్నారని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మండిపడ్డారు. శనివారం టి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సుపరిపాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై చంద్రబాబునాయుడు, ప్యాకేజి స్టార్ పవన్ కళ్యాణ్ లు నిందలు వేయడం తగదని హెచ్చరించారు. స్కిల్ డవలప్మెంట్ కార్పొరేషన్‌లో అవినీతి చేసి చంద్రబాబు నాయుడు అడ్డంగా దొరికి పోయాడని అందుకే అరెస్టు అయ్యాడని అన్నారు. గతంలో ఓటుకు నోటు కేసులో కూడా దొరికిపోయి హైదరాబాదు నుంచి పారిపోయివచ్చాడని అన్నారు. అరెస్టును కప్పిపుచ్చుకోవడానికి అల్లర్లు సృష్టించేందుకు కుట్రపన్నుతున్నట్లు ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబునాయుడు అవినీతిని గమనిస్తున్నారని అన్నారు. మామకు వెన్నుపోటుపొడిచి చంద్రబాబునాయుడు సి.యం. అయ్యాడన్నది ప్రజలందరికి తెలిసిందే అని అన్నారు. ఇటువంటి అవినీతిపరుడికి పవన్ కళ్యాణ్ సహకరించడం సిగ్గుసేటని అన్నారు. ప్రతి పక్షాలు ఎన్ని కుతంత్రాలు చేసిన 2024 ఎన్నికలలో కూడా జగన్మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, నాయకులు ఎం.పరదేశి, కేటులు మూర్తి, దర్మాల శ్రీను, బొడ్డగోవింద, పల్లా చినతల్లి, యువశ్రీ, రోజారాణి కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి చంద్రబాబు అరెస్టు ప్రజాస్వామ్యానికి సంకెళ్లు

గాజువాక, సెప్టెంబర్09, ప్రభాతవార్త,



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును స్కిల్ డవలప్మెంట్ స్కాంలో నిందుతుడు అంటూ అర్ధరాత్రి అరెస్టు చేయడం అన్యాయం అని ఇది ప్రజాస్వామ్యానికి సంకెళ్లు అని విశాఖ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి కసిపిల్లి శ్రీనివాసరావు వైకాపా ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. గాజువాక తెదేపా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన మిడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై కేసు నెంబర్ 29/2021 ప్రివెన్సన్ ఆఫ్ కరెప్సన్ యాక్ట్ నాన్ బైయిల్‌బుల్ వారెంటు కింద కేసు నమోదు చేసారని, కానీ ఎఫ్ఐఆర్ లో గాని, చార్జ్‌సీటులో గాని పేరు లేదని అలాంటప్పుడు అరెస్టు ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఇది కేవలం చంద్రబాబు నాయుడు పై కక్షపూరిత చర్య అని మండిపడ్డారు. రానున్న ఎన్నికలలో తప్పక వైకాపా ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించకోకతప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలతో తెదేపా నాయకులు పెద్దాడ సోమినాయుడు, కొల్లి శివ నాగేశ్వరరావు, టేకేటి అప్పారావు, పెదపూడి అప్పలస్వామి, టికేటి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేట పిహెచ్‌సిలో వాసవీక్లబ్ సేవాకార్యక్రమాలు

### మంచాలు కుర్చీలు, బల్లలు పంపిణీ

పాయకరావుపేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ పిహెచ్‌సిలో శనివారం వాసవీక్లబ్ పలు సేవాకార్యక్రమాలు చేపట్టి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఇక్కడ పిహెచ్‌సిలో రోగులు అలాగే సిబ్బంది సౌకర్యార్ధం కుర్చీలు, మంచం, సిమెంట్‌బెంచీ అందచేసారు. ఈసంధర్భంగా జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి విద్యాసాగర్ మాట్లాడుతూ వాసవీక్లబ్ పిహెచ్‌సికి సామగ్రీ అందచేయడం అభినందనీయమని అన్నారు. ప్రతినెలా 9వతేదీన గర్భిణీమహిళలకు పౌష్టికాహారం అందించే క్రమంలో ఈనెలకు వాసవీక్లబ్ 60మంది గర్భిణీలకు ఈతరహా ఆహారం అందించడం జరిగిందని వీరి సేవలకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు తెలిపారు. వాసవీక్లబ్ చైర్మన్ సిహెచ్‌సురేష్ మాట్లాడుతూ గర్భిణీమహిళలకు పౌష్టికాహారం అందించడం అలాగే సిబ్బందికి దాత తాటికొండనరసింహమూర్తి జ్ఞాపకార్ధం మంచం రోగులు కుర్చునేందుకు అనుకూలంగా సిమెంటు బెంచీలు సంస్థప్రతినిదులు సమక్షంలో అందచేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో వాసవీక్లబ్ సెక్రటరీ ఎరాజా, ట్రెజరర్ ఆర్‌ప్రకాష్, కట్టమూరినూకరాజు, దాసరిరాజ్‌కుమార్, పిహెచ్‌సి ఇవో వెంకటరమణ, సిహెచ్‌ఎన్ శాంతిరత్నం, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పిఓ ఆదేశాలతో ఎపిఆర్ కళాశాలలో త్రాగునీటి పథకాన్ని డిఇ పరిశీలన

రాజవొమ్మంగి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఉన్న ఎపి గిరిజన సంక్షేమ బాలికల కళాశాలలో నీటి సమస్యపై ప్రిన్సిపాల్ సలోమి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరేకి తెలిపారు. పిఓ ఆదేశాలతో 8తేదీన రూరల్ వాటర్ సప్లయిస్ డిఇఇ శ్రీనివాస్ కళాశాల ఆవరణలో ఉన్న త్రాగునీటి పథకాన్ని పరిశీలించారు. శ్రీనివాస్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ కళాశాల వెనుక 700 మీటర్లు దూరంలో ఉన్న పొలంలో 20 సం. క్రితం బోరు, మోటార్, పైపులైను ద్వారా నీరు సరఫరా అయ్యేదన్నారు. ఇప్పుడు అది పాడయి పోయిందన్నారు. ఆప్రాంతంలో కొత్త మోటార్, పైపులైను, విద్యుత్ ఏర్పాటు చేయాలన్నారు. ఈవివరాలను పిఓవారికి నివేదికను ఇస్తామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సలోమిని ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా కళాశాల ఆవరణలో త్రాగునీటి పథకం ఉందన్నారు. గురుకుల సెక్రటరీకి, ఐటిడిఏ పిఓ వారికి నీటి సమస్యను తెలిపామన్నారు. పిఓ సమస్య పరిష్కరిస్తామని అన్నారని ఆమె తెలిపారు. 250 మంది విద్యార్థినులు కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్నట్లు వెల్లడించారు.

## జెడ్డంగి జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో కల్వర్టు సమస్య ప్రాంతాన్ని సబ్‌కలెక్టర్ పరిశీలన



రాజవొమ్మంగి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో జరుగుతున్న 516 ఈ జాతీయ రహదారికి ఇరుప్రక్కల డ్రెయన్ల నిర్మాణ పనులతో బాటు కల్వర్టుల వలన వచ్చే సమస్యల పిర్యాదు నేపద్యంలో 8తేదీన రంపచోడవరం సబ్‌కలెక్టర్ శుభం బన్సల్ పరిశీలన చేసారు. జెడ్డంగి గ్రామంలో లక్కోజు దుర్గబాబు ఇంటి ప్రక్కనుండి పాత డ్రెయన్ల నుండి హైవే డ్రెయిన్ల నీరు వెళ్ళడం వలన ఎస్టీ కాలనీకి చెందిన గిరిజనులు అనారోగ్యాలు బారినపడతామని జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, గిరిజన సంఘ నేత తెడ్ల రాంబాబు, గిరిజనులు సబ్‌కలెక్టర్‌కు పిర్యాదు చేయడం జరిగింది. మొత్తం నీరంతా మాప్రాంతానికి రావడం వలన ఇబ్బందులు అంటూ ఏడూళ్ళమ్మ గుడి ప్రాంత వాసులు తహాశీల్ధారుకు పిర్యాదు చేసారు. ఎస్టీ కాలనీ సమీప కల్వర్టు సమస్య ప్రాంతాన్ని సబ్‌కలెక్టర్ పరిశీలించారు. బ్రిటిష్ కాలంలో నిర్మించిన కల్వర్టులు ఉన్న ప్రాంతాల ప్రకారం వృధా నీరు వెళ్ళడానికి ఏర్పాటు చేస్తే ఎవ్వరికీ ఇబ్బంది లేదని ఏడూళ్ళమ్మ గుడి ప్రాంతవాసులు సబ్‌కలెక్టర్‌కు తెలిపారు.



ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా కల్వర్టులను ఏర్పాటు చేయాలని కాంట్రాక్టరుకు సబ్‌కలెక్టర్ సూచించారు. సర్పంచ్ ఆమోదాన్ని కూడా పరిగణిలోకి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్ధారు అల్లి సత్యనారాయణ, మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ. జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, ఆదివాసీ నేత తెడ్ల రాంబాబు, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, విఆర్వో సీతారపు నానాజీ, దబ్బకోట కాసులమ్మ, మోడిద వెంకటేశ్వర్లు, అంకం రవికుమార్, శింగిరెడ్డి రవి, కురుముళ్ళ చిట్టిబాబు, అడపా వెంకటరమణ, గిరిజనులు, ప్రజలు పాల్గొన్నారు. అడిషినల్ ఎస్.ఐ. రాజు, కానిస్టేబుల్ శివరామకృష్ణ బందోబస్తు విధులను నిర్వహించారు.

# చంద్రబాబు నాయుడు అరెస్టుతో పార్టీ శ్రేణులు ఆందోళన

## మండల నాయకులు అరెస్టులు... గృహ నిర్బంధనలు



గొలుగొండ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుతో మండల టిడిపి నాయకులు ఆందోళన చేపట్టారు. అరెస్టుకు ముందే మండల పార్టీ అధ్యక్షుడు అడిగేళ్ల అప్పల నాయుడును గొలుగొండ పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఉదయం 5 గంటలకే అప్పలనాయుడు ఇంటికి పోలీసులు చేరుకొని అరెస్టు చేస్తున్నట్లు చెప్పారు. చోద్యం సర్పంచ్ ఆదపురెడ్డి గోపాల కృష్ణ, మండల టిడిపి యూత్ ఉపాధ్యక్షుడు గెద్దం ఆనంద్‌ను ఇంటి వద్ద హౌస్ అరెస్ట్ చేశారు. లింగం దొరపాలెం మాజీ సర్పంచ్ గెద్దం సత్యనారాయణను, కొంగ సింగి సర్పంచ్ భర్త ఎలమంచిలి వరహాలు బాబును కృష్ణా దేవి పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో మండలంలో పార్టీ నాయకులు జోగంపేట జంక్షన్ అంబేద్కర్ కూడలి వద్ద మాజీ సర్పంచ్ సుర్ల బాబ్జి ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళనకు దిగారు. మానవహారం ఏర్పాటు చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు మచ్చలేని నాయకుడిగా ప్రజా సంక్షేమం కోసమే పాటుపడ్డారని అటువంటి నాయకుడిని నేడు అక్రమంగా అరెస్టు చేసి పై ప్రభుత్వ దొంగబుద్ధిని చూపించిందన్నారు. అలాగే గొలుగొండ స్టేషన్లో అప్పలనాయుడు మాట్లాడుతూ పరామర్శించడానికి వచ్చిన నాయకులతో కలిసి మాట్లాడుతూ పార్టీ అన్న ఎన్టీఆర్ స్థాపించిన నాటి నుండి నేటి వరకు కూడా ప్రజా పోరాటంలోనే ముందుకు సాగిందని అన్నారు. అలాగే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఏదో ఒక ఆఖరి అక్రమ కేసు మోపి ముఖ్య నాయకులను అరెస్టు చేసి అవమానపాల అవడం, కోర్టు నుండి చివాట్లు తినడం ఈ ప్రభుత్వానికి అలవాటేనన్నారు.

# గురువుల శిక్షణ తల్లిదండ్రుల ప్రోత్సాహమే విజయానికి కారణం

హుకుంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



కృషి పట్టుదలతో పాటు గురువుల శిక్షణ తల్లిదండ్రుల ప్రోత్సాహమే ఇంతటి పేరు వచ్చిందని వలస నాయిని రమణి అన్నారు. హుకుంపేట మండలం మెరుగచింత పంచాయితీ రంగి సింగ్‌పాడులో సన్మాన కార్యక్రమానికి పాల్గొనడానికి వెళుతూ మండల కేంద్రమైన హుకుంపేట మోద కొండమ్మ అమ్మవారిని దర్శించు కొన్నారు. అనంతరం రంగసింగి పాడులో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఆమెకు దుస్సాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలోమన గిరిజన బిడ్డ క్రీడాలలో చక్కటి ప్రతిభ కనబరిచి పేరు ప్రఖ్యాతలు రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. మన పిల్లలకు క్రీడలపైమక్కువ పెంచి ప్రోత్సహిస్తే మరింతమంది క్రీడాకారులను తయారు చేయగలుగుతామన్నారు. క్రీడాకారులుగా ఎదిగే శక్తి సామర్థ్యాలు మన పిల్లల్లో ఉన్నప్పటికీ సరైనటువంటి క్రీడ మైదానాలు వారికి శిక్షణ ఇచ్చే సిబ్బంది లేక గిరిజన ప్రాంతం మంచి క్రీడాకారులను క్రికెట్ పోటీలలో పాల్గొని గిరిజన ప్రాంతానికి వన్నెతెచ్చిన రమణిని చూసి అధికారులు ఇకమీదనైనా విద్యార్థులకు ఉత్తమ శిక్షణలు అందించి మంచి క్రీడాకారులను అందించాలని కోరారు. అనంతరం క్రీడాకారిణి వలసనైని రమణి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన అంతర్జాతీయ అందుల క్రికెట్ పోటీలలో పాల్గొనడం జరిగిందని ఆమె అన్నారు. ఇంతటి ఆదరణ కలిగిన మన్య ప్రాంతంలో పుట్టడం నా పూర్వజన్మ సుకృతమన్నారు. గిరిజన ప్రాంతంలో యువ క్రీడాకారులకు నైపుణ్యతకు కొదవలేదని అధికారులు పూర్తిస్థాయిలో శిక్షణ ఇప్పించగలిగితే మరింతమంది క్రీడాకారులు తయారవుతారని ఆమె తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో నైపుణ్యం కలిగిన క్రీడాకారులకు కొదవలేదని అయితే నైపుణ్యం నమ్ముకున్న క్రీడాకారులను పక్కనపెట్టి ధన బలం రాజకీయ బలంతో ఉత్తమ క్రీడాకారులకు మొండి చేయి చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి ఘన స్వాగతం పలుకుతున్న గిరిజన ప్రాంత స్వచ్ఛంద సంస్థల వారికి, వివిధ సంఘాల వారికి,ప్రజా ప్రతినిధులకు నా బంధువులకు కృతజ్ఞతలు తెలుపుతున్నా న్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థి దశ నుండే ఉత్తమ క్రీడాకారులను తయారు చేయడానికి అధికారులు చర్యలు చేపడితే ఉత్తమఫలితాలు ఆశించవచ్చునని ఆమె అన్నారు. వైస్ ఎంపీపీ సూదిపల్లి కొండలరావు, నైని సత్తిబాబు, అనంతగిరి జెడ్పిటిసి దీసరి గంగరాజు, హుకుంపేట సర్పంచ్ వెంకటాపూర్ణిమ పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టులకు నిరసనగా హుకుంపేటలో ర్యాలీ చేస్తున్న తెలుగుదేశం నాయకులు



హుకుంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ప్రజా దరణ చూసి, ఎన్నికలలో ఎదుర్కొనలేక తప్పుడు ఆరో పణలతో కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని తెలుగుదేశం మండల అధ్యక్షుడు కొర్రా తులసిరావు ఆరోపించారు. మండల కేంద్రంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మచ్చలేని ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు నిర్వహించి ప్రజల సేవ కోసమే ఈ జీవితం అంటూ నిస్వార్థమైనటువంటి సేవలు అందిస్తున్న చంద్రబాబు నాయుడుని తప్పుడు కేసులు పెట్టి ఈ వైసీపీ ప్రభుత్వము తమ కోరికలను నెరవేర్చుకుంటుందన్నారు. ఎప్పటికీ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు చూస్తూ ఊరుకోరని మీరు చేస్తున్న అకృత్యాలను తప్పక మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. నాయ కుడిని విడుదల చేసేంత వరకు తమ ఆందోళన కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. తెలుగుదేశం మండల కార్యదర్శి సూర్యకాంతం, నాయకులు కామేష్, జ్ఞాన ప్రకాష్, కొండలరావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సిఎం చంద్రబాబు నాయుడు అరెస్ట్ అప్రజాస్వామికం

## సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ



విఆర్ పురం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు అరెస్టు అప్రజా స్వామికమని, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ ఆరోపించారు. శనివారం సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పూనెం సత్యనారాయణ, చంద్రబాబు అరెస్టు విషయమై విలేఖరులతో మాట్లాడారు. చంద్రబాబును పోలీసులు అరెస్టు చేసిన తీరును ఆయన తప్పు పట్టారు. బాబు అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ కక్ష సాదింపు చర్యేనన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టులను నిరసిస్తూ ఆందోళనలకు దిగిన తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు అరెస్టులు చేశారని, మరి కొంతమందిని గృహ నిర్బంధంలో ఉంచారని వారిని తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ప్రజా సమశ్యలను, పరిష్కరించే దిశగా పనిచేయాలని, ప్రశ్నించే గొంతుకలను అరెస్టుల పేరిట అణచివేయటం కాదని, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు అన్నారు.

# చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తు, టిడిపి నేతల ఆందోళన

## నాయకులు, కార్యాకర్తల ముందస్తు అరెస్టులు



వి.ఆర్.పురం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిర సిస్తూ ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యా కర్తలు శనివారం రేఖపల్లి ఎన్.టి.ఆర్ సెంటర్‌లో పెద్ద ఎత్తున ఆందోళన చేసి, నిరసన తెలిపారు. ఈ సంద ర్భంగా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఉన్నత స్థాయి ఆదేశాల మేరకు పోలీసులు టిడిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యాకర్తలను అరెస్టులు చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యాకర్తలను ఉద్దేశించి, స్దానిక జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, మాజీ జడ్.పి.టి.సి ముత్యాల రామారావులు మాట్లాడారు. తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడి అరెస్టు అప్రజాస్వామికమన్నారు. చంద్రబాబు సభలకు వస్తున్న ప్రజాధరణ చూసి, వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతోనే, జగన్ సర్కార్ చంద్రబాబును అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేపించిందని వారు ఆరోపించారు. అరెస్టులకు తాము భయపడేది లేదని, ప్రజల మద్దతు పూర్తిగా తమ అధినేత చంద్రబాబు వైపే ఉందని వారు అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచెప్తారన్నారు. జీడిగుప్ప ఎంపిటిసి వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి, టిడిపి మండల అధ్యక్ష, కార్యాదర్శులు ఆచంట శ్రీను, బురకా కన్నారావు, బీరకా సూర్యప్రకాష్ రావు, బొర్రా నరేష్, పెందుర్తి సుదర్శన్, ముత్యాల చంద్రశేఖర్ రావు, బురకా సారయ్య, మల్లికార్జున్ రావు పాల్గొన్నారు.

# చంద్రబాబు అవినీతి పరుడు- అందుకే అరెస్టు చేశారు

## అరకు నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు

అరకులోయ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



చట్టం ముందు అందరూ సమానమే నని, తప్పు చేశారు కాబట్టే చంద్ర బాబు నాయుడుని అరెస్ట్ చేశారని, అధికారంలో ఉన్నప్పుడు వ్యవస్థల్ని మేనేజ్ చేసుకున్నారని, అరకు లోయ నియోజకవర్గం వైసీపీ సీని యర్ నాయకులు పాంగి చిన్నా రావు, కొర్రా కాసులమ్మ ఆరోపించారు. శనివారం విలేకరులతో వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవినీతిపరుడని అందుకే అరెస్టు చేసినట్లు తెలిపారు. న్యాయ వ్యవస్థ స్టే చేసుకుని ఇంతకాలం నెట్టుకొచ్చారని, అలాంటి అవినీతి పరుడు ఈ దేశంలో లేడని గతంలో కేసీఆర్ చెప్పడాన్ని గుర్తు తెచ్చుకోవాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అన్ని సాక్ష్యాధారాలు ఉన్నాయి కాబట్టే, నేడు చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేయడం జరిగిందని, అవినీతి జరిగిందని ఈడీ కూడా చెప్పినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. సమర్ది భాస్కరరావు, గుడివాడ ప్రకాశరావు, పల్టాసింగి విజయ్ కుమార్, రేగం రమేష్, పండొాయి అశోక్ కుమార్, పట్టాసి కొండలరావు, పొట్టంగి రాంప్రసాద్, వెంకట్, సుక్రయ్య, గురునాయుడు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా టిడిపి ఆందోళన

## రోడ్డుపై బైఠాయింపు.. టిడిపి శ్రేణులు అరెస్ట్

అరకులోయ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



తప్పుడు కేసులు బనాయించి, ఎందుకు అరెస్ట్ చేస్తున్నారో తెలియజేయకుండానే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుని సిఐడి పోలీసులు అరెస్ట్ అరెస్ట్ చేశారని పేర్కొంటూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు అరకులోయలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. దీనిలో భాగంగా టిడిపి నాయకులు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాగా చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రోడ్డు పై బఠాటాయించిన పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబుతో పాటు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు విజయలక్ష్మి, నీరజ కుమారి, బూర్జ లక్ష్మీ, పాడి చందు, ఇచ్ఛావతి, బొరిబొరి లక్ష్మి, దామోదర్, సోమరాజు, లక్ష్మణరావు, ప్రసాద్, రాము తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఈరోజు చీకటి రోజుగా అభివర్ణించారు. విధ్వంస పాలనకు నిలువెత్తు సాక్ష్యం చంద్రబాబు అరెస్టేనని దాసుబాబు పేర్కొన్నారు. ఎందుకు అరెస్ట్ చేస్తున్నారో తెలియజేయకుండా దుర్మార్గంగా చంద్రబాబు ను అరెస్ట్ చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి నుంచి నంద్యాలలో చంద్రబాబు క్యాంప్ వద్ద భారీ ఎత్తున పోలీసుల మోహరించి రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ టీడీపీ శ్రేణులను గృహ నిర్బంధాలు చేసి ఇంత దుర్మార్గంగా అరెస్టు చేయడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎప్పుడూ చూడలేదన్నారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన ఓ మహా నాయకుడిని ఎందుకు అరెస్ట్ చేస్తున్నారో తెలియజేయకుండా ఇలాంటి దుర్మార్గపు పనికి దిగడం భారతదేశ చరిత్రలో ఇదే తొలిసారి అన్నారు. ప్రతిపక్షం లేకుండా చేయడమే జగన్మోహన్ రెడ్డి ప్రధాన లక్ష్యమని అందుకే ఎవరు గొంతు ఎత్తితే వారిని అరెస్టులు చేస్తున్నారని ఆయన విమర్శించారు. చంద్రబాబు ఉదయించే చంద్రుడని అరిచేత్తో అడ్డం పెట్టి ఆపాలనుకోవడం సాధ్యం కాదని, ఆ నిజాన్ని జగన్మోహన్ రెడ్డి తెలుసుకోవాలని సర్పంచ్ దాసుబాబు పేర్కొన్నారు.

# అక్రమ అరెస్టుతో చంద్రబాబుకు ప్రజాదరణ పెరిగింది

## మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అరెస్ట్



అరకులోయ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

చంద్రబాబు నాయుడు అరెస్ట్ నేపథ్యంలో శనివారం పోలీసులు తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇంచార్జి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్‌ను అరకులోయలో ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని, రాష్ట్ర ప్రజలకోసం అహర్నిశలు కష్టపడే నాయకుడిని ఏ తప్పు లేకుండా అరెస్ట్ చేయడం వైసీపీ ప్రభుత్వనికి మంచిదికాదన్నారు. దీనిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారాని, అక్రమ అరెస్టు వల్ల చంద్రబాబుకు ప్రజాదరణ పెరిగిందని అన్నారు. ఏపీలో కాబోయే సీఎం చంద్రబాబే నని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ మంత్రి వెంట మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, మాజీ ఎంపీపీ పొద్దు అమ్మన్న, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ కిల్లో సాయిరాం, అరకు అసెంబ్లీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దన్నయిక రమేష్, గన్నెల వైస్ సర్పంచ్ చిన్న పార్లమెంట్ మహిళా కార్యదర్శి వంతల ద్రౌపతి, మహిళ అధ్యక్షురాలు కళావతి టీడీపీ యువ నాయకులు సివేరి సురేష్, కిల్లో శ్యామ్, పిట్ట గుండన్న, అసెంబ్లీ లీగల్ సెల్ అధ్యక్షుడు రత్నం రాజు, సునీల్ కుమార్, అప్పలరాజు తదితులున్నారు.

# చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెదేపా కార్యకర్తల అరెస్ట్

యలమంచిలి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్య మంత్రి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా యలమంచిలి పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న తెలుగుదేశం కార్యకర్తలు నాయకులను ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో భాగంగా యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు అచ్చుతాపురంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యలమంచిలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావును యలమంచిలి పార్టీ కార్యాలయంలో అదుపులోకి తీసుకుని సొంత గ్రామమైన రాంబిల్లి మండలం దిమిలి గ్రామంలో ఇంటి వద్ద గృహ నిర్బంధం చేశారు పట్టణంలోని తెలుగుదేశం నాయకులను కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఆర్టీసీ బస్సులను డిపోలకే పరిమితం చేశారు ఎటువంటి సమాచారం లేకుండా ఆర్టీసీ బస్సులను నిలిపివేయడంతో బస్టాండ్లో ప్రయాణికులు నానా అవస్థలు పడ్డారు. యలమంచిలి పట్టణంలో రూరల్ ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్ ఆధ్వర్యంలో రూరల్ ఎస్సై సన్నీ బాబు టౌన్ ఎస్ఐ పాపి నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

# ఆటో ఢీకొనడంతో విరిగిన రైల్వే గేటు



యలమంచిలి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

యలమంచిలి అనకాపల్లి నుండి యలమంచిలి పట్టణంలోకి వచ్చే మార్గంలో కొకరాపల్లి జంక్షన్ వద్ద రైల్వే గేటు ఆటో ఢీకొనడంతో గేటు విరిగిపోయింది. శనివారం సాయంత్రం గేటు వేసేస్తారు అన్న కంగారులో ఆటో గేటు లోపలికి వెళ్లడంతో ఆటో పైనున్న మంచం గేటుకు తగలడంతో రైల్వే గేటు విరిగి పోయింది. దీంతో ట్రాఫిక్ డ్రైవర్ అంత రాయం ఏర్పడింది. గేటు మార్చి రైల్వే గేటు ఏర్పాటు చేసే వరకు ఈ మార్గాన్ని నిలిపివేస్తున్నట్లు సమాచారం.

# చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు అప్రజా స్వామికం

## శాంతియుతంగా నిరసన తెలుపుతున్న క్యాడర్‌నీ అరెస్టులు గృహనిర్బంధం చేయడం అన్యాయం

చింతూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత తెలుగుదేశం పార్టీ జాతీయ అధినేత నారా చంద్రబాబు నాయుడిని పోలీసులు అక్రమ అరెస్టు చేయటం అన్యాయమని చింతూరు మండల కమిటీ శనివారం తీవ్రంగా ఖండించింది. అధికారులు ఎటువంటి ముందస్తు నోటీస్‌లు ఇవ్వకుండా అరెస్ట్ చేయడం అన్యాయమని అదే విధంగా మండల నాయకులను ఎటువంటి నిరసన కార్యక్రమాలు చేయనివ్వకుండా పోలీసులు ముందస్తుగా గృహనిర్బంధాలు, అరెస్టులు చేయటం చాలా బాధాకరమన్నారు. రాజ్యాంగంలో నిరసన తెలుపుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని వారు గుర్తు చేశారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపులు పాల్పడే ముఖ్యమంత్రి ఉండడం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేయడం తీవ్ర అన్యాయం అన్నారు. తక్షణమే చంద్రబాబు నాయుడిని విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి మాజీ అధ్యక్షులు ఓ.రామారావు చౌదరి పొదిలి రామారావు ఎండి రియాజ్ శీలం తమ్మయ్య సాల్మన్ రాజు కట్టా శంకర్, సురేష్ చౌదరి ఓ.నరసింహారావు ముత్యాల శ్రీరామ్ అనిగి చంద్రయ్య తుర్రం ముత్తయ్య కుంజబాలు పీసం దూలయ్య వాస శ్రీరామ్ మూర్తి రవ్వ సునీత వినోద్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని ధర్మప్రచారంలో సాముహిక వ్రతాలు

మోతుగూడెం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెం గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు దేవాదాయశాఖ మత్యులు కొట్టు సత్యనారా యణ దేవాదాయ శాఖ కమిషనర్ అన్నవరం దేవ స్థానం కార్యనిర్వహణాధికారి చంద్ర శేఖర ఆజాద్ వారి ఆదేశాల మేరకు సామూహిక ఉచిత వ్రతములు ధర్మ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ డిఎల్‌వి రమేష్ బాబు కేవివిఎస్ మూర్తి కిషోర్ బాబు పర్యవేక్షకులు నరసింహమూర్తి పవన్ కుమార్ అర్చకులు దేవస్థాన వ్రతపురోహి తులు పాల్గొని ఉన్నారు. మోతుగూడెం శ్రీ కోదండరామాలయం ఆలయ ప్రాంగణంలో సత్యదేవునికి ఉచిత వ్రతకార్యక్రమాల నిర్వహించగా 127 మంది మహిళలు భక్తులు గిరిజనులు భక్తిశ్రద్ధలతో స్వామి వారికి సామూహికంగా ఉచితంగా వ్రతములు కార్యకలాపాలను నిర్వహించారు. స్థానికులు జెన్కో అధికా రులు ఎస్ఈ వెంకటేశ్వరరావు డిఈ బాలకృష్ణ డిఈటి వరప్రసాదు ఉద్యోగులు కొట్టు శ్రీనువాసరావు భగవాన్ స్థానికులు నల్ల శ్రీను విశ్వనాథం తదితరులు సహాయ సహకారాలు అందించారు.

# నేడు మన్యం బంద్

పాడేరు,సెప్టెంబర్9,ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి,టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా ఈనెల 10వ తేదీన (ఆదివారం)మన్యం బంద్ కు తెలుగుదేశం పార్టీ పాడేరు ఇంచార్జి గిడ్డి ఈశ్వరి పిలుపు నిచ్చారు. బంద్ విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు,పార్టీ విభాగాలు విడిగా బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని గిడ్డి ఈశ్వరి పిలుపు నిచ్చారు.అలాగే అంబెద్కర్ జంక్షన్‌లో సమూలన దీక్షకు పార్టీ శ్రేణులు హాజరు కావాలని ఆమె సూచించారు.



# వెంకన్న ఆలయానికి భక్తుల తాకిడి....

నక్కపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ప్రసిద్ధ వైష్ణవ పుణ్యక్షేత్రం ఉత్తరాంధ్ర జిల్లాల భక్తుల కొంగు బంగారం అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయం శనివారం భక్తుల గోవింద నామస్మరణలతో మారుమ్రోగింది. నిజ శ్రావణమాసం బహుళ దశమి శనివారం కావడంతో తూర్పుగోదావరి, ఉమ్మడి విశాఖ జిల్లాలో విజయనగరం ప్రాంతాల నుండి అనేకమంది భక్తులు స్వామివారి దర్శనం చేసుకున్నారు. శనివారం తెల్లవారుజామున 5గం.కు ఆలయ అర్చకులు సంకర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు ప్రత్యేక అభిషేకము నివేదనలు తీర్థ గోష్టి నిర్వహించారు. అనంతరం దేవస్థానం సిబ్బంది భక్తులందరకూ సర్వదర్శనం ఏర్పాట్లు చేశారు. కొండ దిగిన గల ఆలయంలో నిత్య కార్యక్రమంలో పూర్తి చేసిన తర్వాత భక్తులందరికీ దర్శన సౌకర్యం కల్పించారు. అనంతరం సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు దాతలు సహాయంతో నిర్వహిస్తున్న ఉచిత అన్నదానంలో భాగంగా సుమారు వెయ్యి మందికి అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు అర్చకులు పీసపాటి వేంకట శేషాచార్యులు, భాగవతం గోపాలాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసులు, దేవస్థానం సిబ్బంది గురవయ్య, కొర్లాపు మహేష్, గ్రామానికి చెందిన రేజేటి సింగరాచార్యులు, పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న సహస్రావధాని కోట లక్ష్మీ వేంకట నరసింహం దంపతులు

ప్రముఖ సహస్రావధాని పండితులు కోట వెంకట లక్ష్మీనరసింహం దంపతులు శుక్రవారం రాత్రి ఉపమాక వెంకన్న దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం సిబ్బంది అర్చకులు సాదర స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీరి దంపతులకు దేవస్థానం ప్రధా అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి నరసింహం మాట్లాడుతూ పురాతనమైన వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని దర్శించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని చెప్పారు. చాలాకాలం నుండి స్వామివారి దర్శనమునకు రావాలని ప్రయత్నించడం జరుగిందని కానీ స్వామివారి అనుగ్రహం ఈనాడు కలిగిందని ఆయన చెప్పారు. వీరి వెంట ప్రముఖ పండితురాలు కవి గొట్టుముక్కల గాయత్రి దేవి నక్కపల్లికి చెందిన డివి రామారావు దంపతులు, శ్రీపాద ప్రణవ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి జాతీయ నేత చంద్రబాబు అరెస్ట్‌పైన భగ్గుమన్న టిడిపి శ్రేణులు... పల్లెల్లో నిరసనలు...





నక్కపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుతో పాటు పలువురు పార్టీ నేతలను అక్రమ అరెస్టు చేయడం పట్ల టిడిపి శ్రేణులు ఒక్కసారిగా భగ్గుమన్నారు. ఈ నేపథ్యంలో విషయం తెలిసిన వెంటనే వారు ఉన్న గ్రామాల్లో పెద్ద ఎత్తున అరసన ఖండిస్తూ నిరసన తెలియజేశారు. మండలంలోని గుడిచర్లలో టిడిపి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన రమణ, వేంపాడు సెక్టర్ పరిధిలో అయినంపూడి అప్పలరాజు, గింజల లక్ష్మణరావు, కొండ్రకాసులు, కుంచే మధు, పల్లా రాంబాబు, నక్కపల్లిలో పట్టణ అధ్యక్షుడు అద్దూరు లోవ రాజు, పెద్దిరెడ్డి రమేష్, గోలగాన రామకృష్ణ, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, మేగడ సత్యనారాయణమూర్తి, కొప్పిశెట్టి వీరబాబు, టైలర్ అప్పన్నలతోపాటు టిడిపి శ్రేణులు ఎన్టీఆర్ విగ్రహం వద్ద శాంతియుతంగా ఆందోళన చేపట్టారు. రాజయ్యపేట గ్రామంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శాంతియుతంగా కార్యక్రమం నిర్వహించారు.

# రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్.జవహర్ రెడ్డిని కలిసిన రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్

పాడేరు,సెప్టెంబర్9,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు చిన్నికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వంజంగి త్రినాధనాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సిఎస్‌కు పూలబొకేను అందజేశారు.రెవెన్యూ శాఖ సమస్యలను అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు డా.జవహర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబెద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కొప్పిశెట్టి వెంకటేష్ అరెస్ట్..ఇంటి వద్ద నిరసన...

నక్కపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నేపథ్యంలో టిడిపి నాయకులు ఆందోళనకు దిగుతారని ముందస్తు చర్యలో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. శనివారం ఉదయం వెంకటేష్ ఇంటికి పోలీసులు వెళ్తున్నారని తెలియడంతో పార్టీ కార్యకర్తలు ఇంటి వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. అరెస్టులతో భయభ్రాంతులకు గురి చేయలేరని మా నాయకుడికి ఏమైనా జరిగితే ఊరుకునేది లేదంటూ నినాదాలు చేశారు. సీఐ అప్పన్న ఆధ్వర్యంలో ఎస్సై శిరీష వెంకటేశును అదుపులోకి తీసుకొని స్టేషన్ తరలించారు. అక్కడి నుంచి నర్సీపట్నం ,కోటవురట్ల ప్రాంతాలకు తరలించారు. వెంకటేష్ లను అదుపులోకి తీసుకోవడంతో కార్యకర్తలు ఆయనతోపాటు ఆయన తీసుకెళ్లే స్టేషన్లకు వద్దకు చేరుకున్నారు. ఇదిలా ఉండగా ఎస్ రాయవరం మండలం పార్టీ నాయకులు వెంకటరాజు, అమలకంట అబద్ధం ,గుర్రం రామకృష్ణలతోపాటు పోలీస్ స్టేషన్ లకు తరలించారు. శనివారం రాత్రి పూచికత్తులపై విడుదల చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అద్దూరి లోవరాజు, పెద్దిరెడ్డి రమేష్ అల్లాడు రాము గొనగల రామకృష్ణ, అల్లాడ తాతారావు, సన్యాసిరావు మేగడ సత్యనారాయణమూర్తి కర్రి వెంకట సత్యనారాయణ, టైలర్ అప్పన్న, కొప్పిశెట్టి వీరబాబు, చిన్న, రమణ, పచ్చిపులుసు నాగేశ్వరరావు, కోసూరు శీను, తదితరులు ఆందోళన చేపట్టారు. వీరందరూ బయటికి రాకుండా వెంకటేష్ ఇంటి వద్ద హౌస్ చేశారు.

# చట్టం ఎవరికి చుట్టం కాదు... వైకాపా రాష్ట్ర నేత వీసం

నక్కపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ప్రభుత్వ నిధుల్ని షెల్ కంపెనీలకు మళ్లించి మోసాలకు పాల్పడిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కో చట్టం మరొకరికి చట్టం ఉండదని అందరికీ సమానమేనని పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. నక్కపల్లి పార్టీ కార్యాలయం వద్ద శనివారం సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తక్షణమే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబును సీఐడీ పోలీసులు శనివారం అన్ని ఆధారాలతో అరెస్టు చేశారని రూ.371కోట్ల ఖజానా సొమ్మును దారి మళ్లించిన చంద్రబాబు అప్పటి కేబినెట్‌ను కూడా దారి తప్పించి స్కిల్ డెవలెప్‌మెంట్ పేరిట మోసాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఎన్నో దర్యాప్తు సంస్థలు ఈ కుంభకోణంపై విచారణ చేపట్టాయని, దోచేసిన సొమ్మును తొలుత విదేశాలకు ఆ తర్వాత స్వదేశానికి తీసుకొచ్చారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014లో అధికారం చేపట్టిన రెండు నెలలకే చంద్రబాబు ఈ అవినీతికి తెరతీశారని అన్నారు, ఈ స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఏవన్ గా చంద్రబాబు ఉన్నారని అందుకే సిఐడి సంస్థ అదుపులోకి తీసుకుందని అన్నారు. అక్రమంగా ఆనాడు జగన్మోహన్ రెడ్డిని అరెస్ట్ చేశారు. అని ఆనాడు చంద్రబాబు చట్టం తన పని చేసుకుంటారని చెప్పారని, ఈనాడు ఆపనే తన విషయంలో చేశారని ఎద్దేవా చేశారు అందరికీ చట్టం ఒకటేనని అది చంద్రబాబు గ్రహించాలని సూచించారు. మా నాయకుడు సంస్కారం నేర్పారని ఆ విధంగా ముందుకు పోతున్నామని ఈ అరెస్టు విషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గాని జగన్మోహన్ రెడ్డి కి ఎటువంటి సంబంధం లేదని రామకృష్ణ అన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యురాలు గోసలకాసులమ్మ, పిఎసిఎస్ అధ్యక్షులు ఐనంపూడి బంగారు రాజు, పొడగట్ల పాపారావు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఎంపీటీసీ సభ్యులు గంట తిరుపతిరావు, ఉప సర్పంచ్ రాజు వైకాపా నాయకులు ఎల్లేటి సత్యనారాయణ, అల్లాడ కొండబాబు, గొడుగుల బంగార్రాజు, ముద్ద శ్రీనివాసరావు ,కొలనాటి నానాజీ సకురు రమణ, వెదుళ్ళ వెంకటరమణ తదితరులు ఉన్నారు.

# పాడేరు టిడిపి నాయకులు గృహ నిర్భంధం.. అరెస్ట్‌లు

పాడేరు,సెప్టెంబర్9,ప్రభాతవార్త

మాజీముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును సి ఐ డి అధికారులు ఆరెస్ట్ నేపథ్యంలో పాడేరు జిల్లా కేంద్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులను ముందస్తుగా పోలీసులు గృహ నిర్బంధించారు.అలాగే చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.అలాగే పాడేరు మండలం కిండంగి స్వగ్రామం తన నివాసంలో ఉన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, రాష్ట్ర టిడీపీ మహిళా కార్యదర్శి బొర్రా విజయరాణిలను శనివారం ఉదయం నుంచి గృహనిర్బంధంలో పోలీసులు ఉంచారు.అలాగే నాగరాజు నివాసం వద్ద ఉన్న తెలుగు దేశం పార్టీ నాయకులు విశ్వనాథం, ఉల్లి రామారావు,వనుగు దేముడు,మర్ల మని,కృష్ణంరాజు లను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు.శనివారం రాత్రి ఏడు గంట లైనా పోలీసులు వారి నివాసం నుంచి పోలీసులు వెళ్లకుండా నిర్బంధించారు. అలాగే నిరసన కార్యక్రమం చేపట్టడానికి వెళుతున్న మాజీ ఎమ్మెల్యే,గిడ్డి ఈశ్వరి నీ.టిడిపి నాయకులను కార్యకర్తలను పోలీసులు ఆరెస్ట్ చేసి స్టేషన్ తరలించారు.వీరిలో దేశం పార్టీ నాయకులు రొబ్బి రాము,డి.వెంకట రమణ(బుజ్జీ), గంగపుజారి శివకుమార్, జ్యోతి కిరణ్,కుమారి,అలాగే టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గబ్బంగి సింహాచలం తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకుని 12 మందిని అరెస్ట్ చేశామని ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు.రాత్రి ఏడుగంటల వరకు స్టేషన్‌లో ఉంచారు.గృహనిర్బంధంలో ఉన్న వారిని ఇల్లు కదలకుండా పోలీసులు నిర్బంధించారు.

## డిపోలకే పరిమితం అయిన పాడేరు ఆర్టీసి బస్సులు

చంద్రబాబు నాయుడు అరెస్ట్ తో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పాడేరు ఆర్టీసి డిపో బస్సు సర్వీసులను యాజమాన్యం రద్దు చేసింది.దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ఉద్యోగులు, ఉపాధ్యాయులు బస్సులు అందుబాటులో లేక ప్రైవేటు జీపులను,ఆటోలను ఆశ్రయించి విధుల్లోకి వెళ్లారు.పాడేరు డిపో బస్సు సర్వీసులు రద్దు చేయడంతో పాడేరు ఆర్టీసి కాంప్లెక్స్ నిర్మానుష్యంగా మారింది.పాడేరు డిపోలో 12 బస్సు సర్వీసులు రద్దు చేశామని ఆదివారం యదావిధిగా బస్సులు నడప నున్నామనీ డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. ఇదిలా ఉండగా పాడేరు లో టిడిపి నాయకులు పాంగి పాండురంగ స్వామి ని గృహనిర్బండంలో పోలీసులు ఉంచారు.ఉదయనుంచి సాయంత్రం వరకు నిర్బంధంలో ఉన్నారు. తెలుగు యువత ఆర్గనైజేషన్ సెక్రటరీ కర్జ అచ్చిబాబు, పెదబయలు మండలం మహిళా అధ్యక్షురాలు కిముడు మహేశ్వరి, కన్వీనర్ గడుతుల మురళి, కొమ్మ తిరుపతి, నాని తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి మహతిలో కృష్ణదేవరాయ జాతీయ సంగీత నృత్యోత్సవాలు ఆరంభం



**తిరుపతి,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** కళలను ప్రోత్స హించి ,కళాకారులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆకాంక్షతో రాయలసీమ రంగస్థలి కళాసంస్థ ఆధ్వర్యంలో కృష్ణదేవరాయ వార్షిక 33వ జాతీయ సంగీతసాహిత్యనృత్యోత్సవాలు శనివారం ఆరంభమయ్యాయి. ఉదయం పలువురు కళాకారులు, రాయలసీమరంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, కెఎన్ రాజ, ఎస్‌వి వెంకటేశం, సుబ్రమణ్యంరెడ్డి, అక్కివపల్లి మునికృష్ణయ్యయాదవ్, కేశవరెడ్డి,చంద్రబాబు పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి జాతీయ నృత్యోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మహతి ఆడిటోరియంలో మూడురోజులు జరిగే నృత్యోత్సవాల్లో హాజరైన చిన్నారుల కళాకారులు తమతమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన కళాకారులు పాల్గొని తమతమ ప్రావీణ్యంతో నైపుణ్యతను ప్రదర్శించనున్నారు. రాత్రి 10గంటల వరకు జరిగిన ఈ నృత్యోత్సవాల్లో ఉత్తమ ప్రతిభకనపరిచిన కళాకారులకు సర్టిఫికెట్లు, నగదు బహుమానం, జ్ఞాపికలు అందజేస్తారు.



# లోకేష్ పాదయాత్రకు బ్రేక్

## - అడ్డుకున్న పోలీసులు

## - రోడ్డుపై బైఠాయించిన లోకేష్

**కోనసీమ బ్యూరో, అమలాపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టుతో నారా లోకేష్ యువగళం పాదయాత్రకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో బ్రేక్ పడింది. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుక్రవారం రాత్రి రాజోలు మండలంలోని పొదలాడ శుభం గ్రాండ్ ఫంక్షన్ హాల్లో బస చేశారు. శనివారం ఉదయం అక్కడి నుండి తాటిపాక సెంటర్ మీదుగా మామిడికుదురు మండలంలో రావాల్సి ఉంది. అయితే ఉదయం 6గంటలకు స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును పోలీసులు అరెస్టు చేశారన్న వార్త విన్న వెంటనే తన తండ్రి చంద్రబాబు వద్దకు బయలు దేరుతున్న సమయంలో పోలీసులు లోకేష్‌ను అడ్డుకున్నారు. దీంతో ఆయన తన బస్సు వద్దే అక్కడ రోడ్డు మీద కుర్చుని పోలీసుల తీరుపై నిరసన తెలిపారు. జాతీయ జెండాను చేతిలో పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. విషయం తెల్సుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సుమారు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో లోకేష్ విజయవాడ వెళ్లడానికి అంగీకరించడంతో వాతావరణం సద్దుమణిగింది. అలాగే చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా టిడిపి శ్రేణులు నిరసనకు దిగారు. రాజోలు ఇంచార్జి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావుని అరెస్టు చేసిన పోలీసులు నగరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ముమ్మిడివరంలో మాజీ ఎమ్మెల్యే బుచ్చిబాబుని హౌస్ అరెస్టు చేశారు. అయితే అలాగే అమలాపురం, కొత్తపేటలలో పోలీసుల నిబంధనలు కాదని మాజీ ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, అయితాబత్తుల ఆనందరావులు ఆందోళనలు చేపట్టారు.

# శనీశ్వరునికి విశేషాభిషేకాలు



**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, మరో వైపు దర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూదర్శనాలు కల్పించారు.సుమారు 25వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా. కాగా స్వామి దర్శనం తరువాత అభయ వెంకటేశ్వరునికి నిర్వాహాకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వ రుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడాజరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగాషోఢషాభిషేకాలు నిర్వహించారు.

# చంద్రబాబు అరెస్టుతో అట్టుడికిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా

## - నియోజకవర్గ టిడిపి నేతలు గృహ నిర్బంధం

## - మండల, నియోజకవర్గ కేంద్రాల్లో నిరసనలు

## - అడుగడుగునా పోలీసులు మోహరింపు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసేందుకు సిఐడి పోలీసులు, అధికారులు మోహరించారనే వార్తలు రావడంతో ఒక్కసారిగా టిడిపి నేతలు , కార్యకర్తలు అప్రమత్తమయ్యారు. అప్పటికే అధికారుల ఆదేశాలతో నియోజకవర్గ, మండల స్థాయి టిడిపి నేతల ఇంటికి చేరుకున్న పోలీసులు వారిని గృహ నిర్బంధం చేశారు. చంద్రబాబు అరెస్టు ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగానే పరిగణించాలని, ఎఫ్ఐఆర్‌లో పేరు లేకున్నా రాష్ట్రంలో 40 సంవత్సరాలుగా రాజకీయ జీవితంలో అంటు 14 సంవత్సరాలు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తిని కారణాలు చూపకుండా అరెస్టు చేయడం సిగ్గుచేటని పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు నేపథ్యంలో కాకినాడలో వనమాడి కొండబాబు , పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు, తునిలో యనమల రామకృష్ణుడు, ప్రత్తిపాడులో వరుపుల సత్యప్రభ, జగ్గంపేటలో జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్‌కుమార్, పెద్దాపురంలో నిమ్మకాయల చినరాజప్పల ఆధ్వర్యంలో, నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన చేపట్టారు. పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. పక్కా ప్రణాళికతో చంద్రబాబు అరెస్టుకు జగన్‌రెడ్డి ప్లాన్ చేయడం అత్యంత దుర్మార్గమని, శుక్రవారం అర్ధరాత్రి నుండే పోలీసులు హైరానా చేసి చంద్రబాబు బస చేసిన కేర్వాన్ చుట్టుముట్టడం, ఎన్ఎస్‌జి ప్రొటెక్షన్‌లో ఉన్న వ్యక్తిని అర్ధరాత్రి అరెస్టు చేయడం సమంజసం కాదని, ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా చార్జ్‌షీట్ లేకున్నా అరెస్టు చేయడం అరెస్టు వివరాలు రిమాండ్ రిపోర్టులో చూసుకోమని సిఐడి అధికారులు తెలపడం నిజంగా అప్రజాస్వామికమేనని, ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే జగన్‌రెడ్డి ఈ రకమైన కుట్రలు పన్నుతుందని, అరెస్టుకు కారణాలు చెప్పాలని పలుమార్లు కోరినా సిఐడి డిఐజి రఘురామరెడ్డి వినకుండా అరెస్టు చేయడానికి సిద్ధపడటం, చివరకు అరెస్టు చేయడం జగన్‌రెడ్డి పిచ్చి పరాకాష్టకు చేరిందన్నారు. సామాన్య వ్యక్తిని సైతం అరెస్టు చేసే ముందుక అరెస్టుకు కారణాలు తెలుపుతారని, పోలీసులు నీళ్ళు నములుతూ కేసు వివరాలు రిమాండ్ రిపోర్టులో చూసుకోవాలని చెప్పడం సిగ్గుచేటని, తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని లక్ష కోట్లు సంపాదించిన జగన్ రెడ్డి, అధికారం కోసం సొంత బాబాయిని చంపిన జగన్మోహనరెడ్డి అవినాష్ రెడ్డిలు దర్జాగా తిరిగితే, తెలుగు రాష్ట్రాల అభివృద్ధి ప్రదాత అయిన చంద్రబాబు నాయుడును అక్రమ కారణాలతో అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టుతో ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు మోహరించారు. ప్రధానంగా బస్సులు కాంప్లెక్స్‌లకే పరిమితమయ్యాయి. సాయంత్రం కొవ్వొత్తులతో నిరసనలు చేపట్టారు. చంద్రబాబు అరెస్టుతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో టిడిపి నేతలు, చంద్రబాబు తనయుడు నారా లోకేష్‌ల నిరసనలతో అట్టుడికింది.

# నియోజకవర్గ ప్రజల కోసం మంచి నిర్ణయం తీసుకుంటా

## అభిమానుల సమక్షంలోనే ప్రకటన చేస్తా

## తెలంగాణా ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ లోని మల్కాజ్‌గిరి ప్రాంత ప్రజలకోసం త్వరలోనే మంచి నిర్ణయం తీసుకుంటానని, తాను ఏ పార్టీలో ఉన్నా ప్రజల బాగోగులు కోసం పనిచేసే వాడినని నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఇటీవల తన స్నేహితుడి కుమారుడు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నానని, అక్కడ తన అభిమానులు, మీడియా ప్రతినిధులతో కలిసి ముచ్చటించానన్నారు. అంతేగానీ ఇప్పటి వరకు రాజకీయంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. తిరుమలకొండపైరాజకీయాలు మాట్లాడుదలచుకోలేదని, త్వరలోనే మల్కాజ్‌గిరిలోనే అభిమానులతో కలిసి ఒక నిర్ణయం తీసుకుని ప్రకటిస్తానన్నారు. దేవదేవుడు ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరూ బాగుండాలని, తన నియోజక వర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. శనివారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు అందుకున్నారు.



# అందరికీ మంచి జరగాలి

## - సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ మిశ్రా

**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని ప్రార్థించినట్లు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర తెలిపారు. శనివారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన విఐపి బ్రేక్‌దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభం మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని దేవదేవుడిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శేషవస్త్రం బహుకరించారు.

# అయోధ్యకాండ అఖండపారాయణం

## -139 శ్లోకాలు పఠించిన పండితులు



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ తిరుమలలోని నాదనీరాజనం వేదికపై శనివారం చేపట్టిన అయోధ్యకాండ అఖండపారాయణం భక్తిభావాన్ని పంచింది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు 3వ విడత అయోధ్యకాండ అఖండపారాయణంలో వేదపండితులు, భక్తులు 139శ్లోకాలను పారాయణం చేశారు.యోగవాసిష్టం-ధన్వంతరి మహామంత్రం 25శ్లోకాలు పఠించారు.

# చంద్రబాబును పదినిముషాలైన జైల్లో పెట్టాలని కుట్ర : బాలకృష్ణ



గన్నవరం విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడుతున్న బాలకృష్ణ

**గన్నవరం(కృష్ణా), సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని కనీసం పదినిముషాలైనా జైల్లో పెట్టాలనే దుర్బుద్ధితో సంబందంలేని కేసులో అక్రమ అరెస్ట్ చేసారని సినీనటులు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అరోపించారు. నలభై ఏళ్ళ రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడు చంద్రబాబునాయుడు అని అటువంటి వ్యక్తిని అక్రమంగా అరెస్ట్ చేయటం దారుణమన్నారు. చంద్రబాబును శనివారం ఉదయం సిఐడి పోలీసులు అరెస్ట్ చేసి విజయవాడ తరలించిన నేపథ్యంలో ఆయనను పరామర్శించేందుకు కుమార్తె బ్రాహ్మణితో కలిసి హైదరాబాద్ నుండి ప్రత్యేక విమానంలో శనివారం సాయంత్రం 7.30గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈసందర్భంగా విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడుతూ 16నెలలు జైల్లో ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి ఎదో కేసులో ప్రతిపక్షనాయకులు అందర్నీ జైలు పాలు చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఎప్పుడో జరిగిన విషయంలో సిఐడి పోలీసులు కేసులు నమోదు చేసి అందులో నిందితులను అరెస్ట్‌చేసారని ప్రస్తుతం కోర్టులో కేసు నడుస్తుండగా ఇప్పుడు అకస్మాత్తుగా చంద్రబాబు పేరును ఇరికించాలని చూస్తున్నారని ఆరోపించారు. స్కిల్‌డెవలప్‌మెంట్ ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది నిరుద్యోగయువతీయువకులకు ఉపాధిని కల్పించారని గుర్తుచేసారు. మూడురాజధానులు అంటూ నాలుగేళ్ళు కాలయాపన చేసారని, నవరత్నాల పేరిట రూ.80వేలకోట్లు అప్పులు చేసారని వాటిని ఎలాతీరుస్తారని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో గుంటలు తప్ప అభివృద్ధి ఎక్కడ ఉందని సూటిగా ప్రశ్నించారు. వనరుల అభివృద్ధి తెలియని సియం ప్రతిపక్షాలపై వేధింపులే ధ్యేయంగా పనిచేస్తున్నారని జగన్‌పై నిప్పులు చెరిగారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను అందరూ ఖండిస్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం రోడ్డుమార్గాన విజయవాడ తరలి వెళ్ళారు.

**పవన్ అంటే ఎందుకంత భయం : నాదెండ్ల మనోహార్**

జనసేన అధినేత పవన్ పేరుచెబితేనే అధికారపార్టీ నాయకులకు భయం పట్టుకుందని అని జనసేన నాయకులు నాదెండ్ల మనోహార్ ఎద్దేవా చేసారు. శనివారం పవన్‌కళ్యాణ్‌కు స్వాగతం పలికేందుకు గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన అయన హైదరాబాద్ విమానాశ్రయంలోనే పవన్‌ను అపేసారన్న విషయం తెలుసుకుని వెనుదిరిగారు. ఈసందర్భంగా విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకపాలన పరాకాష్టకు చేరిందన్నారు. చంద్రబాబు అరెస్ట్‌ను తమ పార్టీ తరుపున ఖండించారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న వారిపై పోలీసు కేసులతో వేధించటం పరిపాటిగా మారిందని ఆరోపించారు. చంద్రబాబు అరెస్ట్‌ను ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు.

**ప్రత్యేక విమానంలో గన్నవరం చేరుకున్న సిద్దార్ధలూద్రా :**

చంద్రబాబునాయుడు ను సిఐడి పోలీసులు అరెస్ట్ చేసిన నేపథ్యంలో ఆయనకు బెయిల్ పిటీషన్‌పై కోర్టులో వాదనలు వినిపించేందుకు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్ధలూద్రా రంగప్రవేశం చేసారు. ఈమేరకు శనివారం న్యూఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరిన ఆయన సాయంత్రం 3.30 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఇక్కడి నుండి రోడ్డు మార్గాన విజయవాడ తరలి వెళ్ళారు.

# బెంగళూరు ఫ్రీడం పార్కులో టిడిపి ఫోరం ఆందోళన

**అమరావతి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ బెంగళూరులోని ఫ్రీడం పార్కులో ఆందోళనలుచేపట్టారు..



బెంగళూరు తెదేపా ఫోరం ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలకు చెందినప్రజలు ఆందోళన కార్యక్రమంలోపాల్గొన్నారు.. బెంగళూరులో నివసించే ఐటి ఉద్యోగులతో పాటు, వివిద రంగాల్లో స్థిరపడిన వారు స్వచ్చందంగా ఆందోళనలోపాల్గొన్నారు.. చంద్రబాబును విడుదల చేయని పక్షంలో ఆదివారం మత్తికేరేలో పది గంటల పాటు నిరసన నిరాహార దీక్షలు చేయనున్నట్లు సోంపల్లి శ్రీకాంత్ తెలిపారు.. కార్యక్రమంలో పవన్ మోటుపల్లి, కోకా కేశవ్, నవీన్, బాలాజీ, యోగేష్, రాజు, పాండు, రాజు తదితరులు ఉన్నారు.

# నా బాధను విన్పించడానికే దుర్గమ్మ వద్దకు వచ్చా : నారా భువనేశ్వరి

## - నా భర్తకు ప్రజలు అండగా నిలవాలి

**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** బెజవాడ కనకదుర్గమ్మను విపక్షనేత చంద్రబాబు సతీమణి శనివారం విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు.తన వివాహ వార్షికోత్సవం,చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో ఆమె అమ్మవారిని దర్శించుకుని,పూజలు జరిపారు.ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.బాధ కలిగితే తల్లిదండ్రులకు చెప్పుకుంటామన్నారు.అయితే తనకు వారు లేనందున నేరుగా దుర్గమ్మకే బాధను చెప్పుకున్నానన్నారు. తన భర్త ప్రజల కోసం పనిచేస్తున్నారన్నారు. ఆయనపై



కక్షసాధింపు చర్యలు బాధను కలిగిస్తున్నాయన్నారు.తన భర్త చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసారని,ఆయన ప్రజల కోసం పోరాడుతున్నందునే ఆయనపై కక్ష సాధింపు జరుగుతుందన్నారు.ఆయన పోరాటం విజయవంతం కావాలని దుర్గమ్మను కోరుకున్నానన్నారు.అమ్మవారి కరుణాకటాక్షాలు తనభర్తకు లభిస్తాయన్నారు.తన భర్త ప్రజల మనిషి అన్నారు. ప్రజల కోసం ఆయన చేస్తున్న పోరాటానికి ప్రజలంతా మద్దతు ఇవ్వాలన్నారు,భువనేశ్వరితో పాటు దుర్గమ్మను దర్శించుకున్న ఆమె సోదరుడు నందమూరి రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ నిజాయితీపరుడైన తమ బావగారిని అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు.ప్రజలకు అండగా నిలుస్తున్న చంద్రబాబుపై అక్రమ కేసులు ఏమిటన్నారు.అవినీతి పరుడైన సీఎం జగన్ విదేశాల్లో తిరుగుతున్నాడన్నారు. నిజానికి ఈ రోజు చంద్రబాబు,భువనేశ్వరిల వివాహ వార్షికోత్సవం.ఈ సందర్భంగా చంద్రబాబుగారితో కలిసి అమ్మవారిని దర్శించుకోవాలనుకున్నారు., ఈ కార్యక్రమం రేపు జరుగవలసి ఉంది., అయితే తన భర్తను అక్రమంగా అరెస్ట్ చేసినందున తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని భువనేశ్వరి నేటి మధ్యాహ్నం కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు,ఈ రోజు సాయంత్రం చంద్రబాబును ఏసీబి కోర్టుకు హాజరు పరిచే అవకాశం ఉంది. చంద్రబాబు నేపథ్యంలో ఆయన కుమారుడు నారా లోకేష్ తన యువగళం పాదయాత్రను తాత్కాలికంగా రద్దు చేసుకున్నారు.తన తండ్రి అరెస్ట్‌ను ఆయన తీవ్రంగా ఖండించారు.పాదయాత్రను రద్దు చేసుకుని ఆయన విజయవాడకు బయలు దేరారు.తన తండ్రిపై అక్రమ కేసులు పెట్టారన్నారు.ఎటువంటి నోటీసులు లేకుండా అరెస్ట్ చేసారన్నారు.

# చంద్రబాబు అరెస్టుతో భగ్గుమన్న టిడిపి శ్రేణులు

## - జగ్గయ్యపేటలో 56 మంది అరెస్టు

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** స్కిల్ డెవలప్‌మెంట్ పథకంలో భారీ కుంభకోణం జరిగిందనే నేరంపై మాజీ సిఎం, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును పోలీసులు అరెస్ట్ చేయటంపట్ల శనివారం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆగ్రహావేశాలు వ్యక్తంచేస్తూ భగ్గుమన్నాయి. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట, వత్సవాయి, చిల్లకల్లు, పెనుగంచిప్రోలు ప్రాంతాల్లో మొత్తం ఐదు కేసులను పోలీసులు నమోదుచేశారు. ముందస్తు జాగ్రత్తగా 56 మందిని అరెస్ట్‌చేశారు. జగ్గయ్యపేట శివారులోని విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65)పై టైర్లు, కట్టెలు తగలబెడుతూ టిడిపి కార్యకర్తలు నిరసన వ్యక్తంచేయటంతో కొంతసేపు హైవేపై ట్రాఫిక్ స్తంబించింది. శనివారం ఉదయం మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్‌ను ఆయన ఇంటి వద్ద తొలుత నిర్బంధించి అనంతరం సర్కిల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ను అరెస్ట చేసేందుకు వచ్చిన పోలీసులకు పార్టీ కార్యకర్తలు సహకరించలేదు. దీంతో రాజగోపాల్‌ను పోలీస్ వాహనం ఎక్కించి తీసుకెళ్ళేందుకు పోలీసులు కసరత్తు చేయాల్సి వచ్చింది. జగ్గయ్యపేట పట్టణంలో 16 మంది, చిల్లకల్లులో 12 మంది, పెనుగంచిప్రోలులో 12 మంది, వత్సవాయిలో 16 మందిని మొత్తం 56 మందిని అదుపులోకి తీసుకున్నట్లు సిఐ జానకిరామ్ తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పోలీసులు కలిసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ నియంతృత్వ ధోరణి అవలంబిస్తున్నారని మాజీమంత్రి రఘురామ్, మాజీఎంఎల్‌ఏ రాజగోపాల్ ప్రభుత్వ పాలకులపై ధ్వజమెత్తారు. డిజైన్ టెక్ సంస్థ ఒప్పందం ప్రకారం అన్ని వస్తువులు టెక్నాలజీ సాఫ్టవేర్‌తో సహా ఇవ్వగా 2020లో మీ ప్రభుత్వ హయాంలో డిజైన్ టెక్ సంస్థకు అభినందన పత్రం ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. డిజైన్ టెక్ సంస్థ అకౌంట్లు ఫ్రీజ్‌చేసి నిధులను స్తంబింపజేసినప్పుడు కోర్టు చివాట్లుపెట్టి డబ్బు నేరానికి సంబంధించినది కాదని ఆదేశాలు ఇచ్చిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 2.13 లక్షల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి 72 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వగా దీన్ని కుంభకోణం అని ఏవిధంగా అంటారని స్వయంగా హైకోర్టు చెప్పలేదా అని నిశితంగా విమర్శించారు. కోర్టు నుండి అనుమతి లేకుండా ఏవిధంగా అరెస్ట్‌చేస్తారని, ఎఫ్ఐఆర్ నమోదుచేసిన 18 నెలల తర్వాత విచారణ అధికారులు లేకుండా డిఐజి స్థాయి అధికారి ఎలా అరెస్ట్ చేశారని నిగ్గదీశారు.

# చంద్రబాబు అరెస్ట్‌తో భగ్గుమన్న కుప్పం



.కుప్పం పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించిన తెలుగుదేశం శ్రేణులు

**కుప్పం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును సిఐడి బృందం అరెస్ట్ చేయడం పట్ల కుప్పం నియోజకవర్గం భగ్గుమంది. కుప్పం, రామకుప్పం, గుడుపల్లె, శాంతిపురం మండలాల్లో దేశం శ్రేణులు పెద్ద ఎత్తున నిరసనలు తెలిపాయి. ఉదయం నుంచే పలువురు దేశం నేతలను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. కొంతమందిని స్టేషన్‌కు తరలించారు. ఈనేపథ్యంలో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ అధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఏకంగా పోలీస్‌స్టేషన్ ముందరే ధర్నా చేపట్టారు. చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో ఆర్టీసీ బస్సులు కదల్లేదు. కుప్పం పట్టణంలోని దుకాణాలు మూతపడ్డాయి. మరో పక్క దేశం శ్రేణులు రహదారుల్లో టైర్లకు నిప్పంటించారు. కుప్పం -కృష్ణగిరి జాతీయ రహదారిలో వెండుగంపల్లి వద్ద భారీ చెట్టును రోడ్డుకు అడ్డంగా పడేశారు. మున్సిపల్ పరిధి డికెపల్లి, మల్లానూరు ప్రాంతాల్లో సైతం దేశం శ్రేణులు రోడ్లపై బైఠాయించి నిరసన తెలిపాయి. సిఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. చంద్రబాబు అరెస్ట్‌పై ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ మీడియాతో మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం సమాధికి చంద్రబాబు అరెస్ట్‌తో పునాది వేసుకున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు పేరు ఎఫ్ఐఆర్‌లో లేకపోయినా సిఐడి బృందాలు అరెస్ట్ చేయడం దారుణమన్నారు. చంద్రబాబు అరెస్ట్‌తో సిఎం జగన్మోహన్‌రెడ్డి పతనం ప్రారంభమైందన్నారు. తమ అధినేతను వదిలిపెట్టకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం డా॥ అంబేద్కర్ విగ్రహం వద్ద దేశం శ్రేణులు నిరసన తెలిపాయి. రహదారిపై బైఠాయించిన ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబులను పోలీసులు బలవంతంగా అదుపులో తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

# చంద్రబాబు అరెస్టుతో జగన్‌ను వీరుడంటున్నారు

## ఆయన అరెస్టు చట్టబద్ధం - టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి

**తిరుపతి,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** అవినీతి చేయడంతోనే చంద్రబాబును సిఐడి అరెస్టుచేసిందని, కళంకిత జీవితం ఉన్న ఆయన ఎన్నేళ్లు రాజకీయాల్లో ఉన్నామని కాదని, ఎంత నిజాయితీగా ఉన్నామన్నది ముఖ్యమని తిరుపతి ఎమ్మెల్యే, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. తప్పు చేసినందుకు చంద్రబాబుకు పడిన శిక్ష అని అభివర్ణించారు సిఐడి చర్యలను అభినందిస్తున్నానని, అవినీతి పరుడిని సమర్ధించే వారంతా చట్టం ముందు దోషులేనని అన్నారు. చంద్రబాబు అరెస్టు అనంతరం శనివారం రాత్రి తిరుపతిలోని ఆయన నివాసంలో కరుణాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.చంద్రబాబు అవినీతి ఇంకా ఉందని, ఇంతకంటే పెద్దతప్పులు, నేరాలు చంద్రబాబు చేశాడన్నారు.తన బాధను అందరి బాధలా మార్చాలని చూస్తున్నాడని ,ఆయన అరెస్టు చట్టబద్ధమని, న్యాయమైన చర్యఅని పేర్కొన్నారు. పెగాసస్ కుంభకోణంలో చంద్రబాబును మరింత విచారణ జరపాల్సి ఉందని భూమన డిమాండ్ చేశారు. పవన్‌కల్యాన్ అవినీతిని సమర్థిస్తున్నాడని పేర్కొన్నారు. దుర్మార్గం పక్షాన నిలబడి చంద్రబాబు అక్రమ అరెస్టుఅంటున్నారని ఎద్దేవాచేశారు. చంద్రబాబుకు వెన్నుపోటు, పన్నుపోటుమాత్రమే తెలుసునన్నారు. ఆయనరాజకీయ జీవితమంతా కుట్రలతోనే సాగిందన్నారు. ధర్నాలు నిరసనలు చేస్తే ప్రయోజనం లేదన్నారు. చంద్రబాబు అరెస్టును ప్రజలు స్వాగతిస్తున్నారని, రాష్ట్రంలో ఒక్క మగాడు వచ్చాడు అని ఎగిరి గంతులు వేస్తున్నారాన్నారు.


శిక్షణ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

# 100 రోజులు సోనియా మాల వేయండి

## సిడబ్ల్యుసి సమావేశాలు తెలంగాణకు దక్కిన గౌరవం

### టిపిసిసి చీఫ్‌గా జన్మ ధన్యమైంది: రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణలో త్వరలో జరిగే ఎన్నికల కోసం 100 రోజులు పార్టీ కోసం, రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కేటాయించండని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు టిపిసిసి అధ్యక్షుడు ఎ. రేవం త్‌రెడ్డి పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలని అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో టిపిసిసి ఆధ్వర్యంలో జిల్లా, మండల, బ్లాక్ అధ్యక్షులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలు జరగడం ఈ గడ్డకు దక్కిన గౌరవమని చెప్పారు. దీంతో పీసీసీ అధ్యక్షుడిగా తన జన్మధన్యం అయిందన్నారు. కాంగ్రెస్‌ను ఎదుర్కొనేందుకు బిజెపి, బిఆర్ఎస్ కలిసి కుట్రలు చేస్తున్నాయని అన్నారు. 90లక్షల ఓట్లు తెచ్చుకుంటే రాష్ట్రంలో 90 సీట్లు గెలుచుకోవడం పెద్దకష్టమేమికాదన్నారు. 100 రోజులు కాంగ్రెస్ పార్టీ కోసం, రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కేటాయించాలని కోరారు. అయ్యప్ప, శివ మాలధారణలా కాంగ్రెస్ దీక్ష తీసుకుని సోనియమ్మ మాల వేసుకుని కష్టపడాలని సూచించారు. కెసిఆర్ లక్ష కోట్లు దోచుకున్నారని, రజాకర్లు కూడా ఇంత దోపిడీ, విధ్వంసానికి పాల్పడలేదని చెప్పారు. మొదట పెరేడ్‌గ్రౌండ్స్‌లో డిఫెన్స్ ఎస్టేట్ ఆఫీసర్ మొదట అనుమతి ఇచ్చారని, ఆ తర్వాత కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కుట్ర చేసి టూరిజం సభ ఏర్పాటు చేస్తున్నామని, అక్కడ అనుమతులు ఇవ్వలేదని, తుక్కుగూడలో సభ పెడుతుంటే ఆ భూమి ఎండోమెంట్స్ భూమి అంటూ అనుమతులు నిరాకరించారని మండిపడ్డారు. వక్ఫ్‌భూమిలో నాంపల్లి విజయనగర్ కాలనీలో ఎంఐఎంకు అనుమతి ఇచ్చారని, మరి తుక్కుగూడలో కాంగ్రెస్ సభకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సిడబ్ల్యుసి సమావేశాలు పెట్టకుండా తెలంగాణకు అవకాశం ఇచ్చారని, రాష్ట్రానికి జాతీయ నాయకత్వం ఎంతటి ప్రాధాన్యతను ఇస్తుందో దీని వల్లఅర్థం చేసుకోవచ్చని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో 43లక్షల డిజిటల్ మెంబర్‌షిప్ చేసుకున్నామన్నారు. 90లక్షల ఓట్లు తెచ్చుకుంటే 90అసెంబ్లీ సీట్లు ఖాయంగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే మాట్లాడూ రోజురోజు తెలంగాణ రాష్ట్రంలో బలం పెరుగుతోందని, గెలుపును ఆపే ప్రసక్తేలేదని అన్నారు. సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క, ఏఐసిసి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ జాతీయ కోఆర్డినేటర్ కొప్పుల రాజు, ఏఐసిసి పరిశీలకురాలు దీపాదాస్ మున్షి, రోహిత్, మన్సూర్, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌గౌడ్, నగేశ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దోస్త్ స్పెషల్‌డ్రైవ్ ఫేజ్‌లో 15,490 మందికి సీట్ల కేటాయింపు

## 10 నుంచి 15 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి

### ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2023 స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో 15,490 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 10 నుంచి 15 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్ సీట్ల కేటాయింపును శనివారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో 16,409 మంది ఆప్షన్లు ఇవ్వగా.. వారిలో 15,490 మందికి సీట్ల కేటాయింపు చేశారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 919 మందికి సీట్ల కేటాయింపు చేయలేదు. మొదటి ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 13,181 మందికి.. ద్వితీయ ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 2309 మందికి సీట్ల కేటాయింపు చేసినట్టు వారు తెలిపారు. సీట్ల కేటాయింపులో సీటు పొందిన వారు ఫీజు చెల్లించి ఈ నెల 10 నుంచి 15 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి సీటు రిజర్వు చేసుకోవాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. సీటు పొందిన వారు ఈ నెల 11 నుంచి 15 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. కాలేజీల్లో చేరకపోతే సీటు రద్దు అవుతుందని అధికారులు స్పష్టం చేశారు.

# రేపటి నుంచి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు : కూనంనేని

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ ఈ నెల 11 నుంచి 17 వరకు రాష్ట్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించనున్నట్టు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. సెప్టెంబర్ 17న తెలంగాణ సాయుధ పోరాట ముగింపు వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్టు తెలిపారు. తాను సెప్టెంబర్ 11న ఖమ్మంలోని నల్లమల గిరిప్రసాద్ విగ్రహం వద్ద జరిగే ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటున్నట్టు తెలిపారు. 11 నుంచి 17 వరకు నిర్వహించే సాయుధ పోరాట వారోత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వివిధ జిల్లాల్లో పాల్గొంటారని తెలిపారు.


చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరిస్తున్న చెన్నయ్య, శ్రీధర్‌రావు, జంగా శ్రీనివాస్ తదితరులు

# ఎస్సీవర్గీకరణను అడ్డుకుని తీరుతాం

## 18నుంచి 22వరకు జంతర్‌మంతర్ వద్ద నిరసనలు

### మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 9,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ చేస్తూ ఊరుకునేది లేదని దేశవ్యాప్తంగా ఉన్న మాలలను ఐక్యంగా చేసి పెద్దఎత్తున ఉద్యమి స్తామని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య తెలిపారు. ఈ మేరకు శనివారం బంజారాహిల్స్‌లోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హలో మాల-చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ ఎస్సీ వ్యతిరేకంగా ఈ నెల 18నుంచి 22వరకు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన కార్యక్రమాలు, ధర్నాలను చేపట్టనున్నటు తెలిపారు. నాలుగురోజులపాటు జరిగే నిరసన కార్యక్రమాలకు మాల మేధావులు, న్యాయవాదులు, కళాకారులు, ఉద్యోగులు, విద్యార్థులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మన్నె శ్రీధర్‌రావు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగి ఆనంద్‌రావు, గ్రేటర్ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోకుల కళ్యాణ్, నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు రాకేష్, బంజారాహిల్స్ డివిజన్ అధ్యక్షులు జెట్టి గిరి, రాజేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పాలన సౌలభ్యానికే పునర్వ్యవస్థీకరణ

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**హైదరాబాద్ (ఉప్పల్), సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం వచ్చాకే సిఎం కెసిఆర్ నేతృత్వంలో పంచాయతీరాజ్ శాఖను ప్రక్షాళన చేశామని పంచాయతీరాజ్‌శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ విభాగం పునర్ వ్యవస్థీకరణలో భాగంగా ఉప్పల్‌లో ఏర్పాటు చేసిన పిఆర్ డివిజన్ కార్యాలయాలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 87 కొత్త కార్యాలయాలను ఏర్పాటు చేసి సిఇ, సర్కిల్, డివిజన్, సబ్‌డివిజన్ కార్యాలయాలలో సంబంధిత అధికారులు బాధ్యతలు తీసుకున్నారని తెలిపారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు 12 కొత్త సర్కిల్, 11 డివిజన్లు, 60 కొత్త సబ్ డివిజన్లు మరో నాలుగురోజుల్లో అందు బాటులోకి వస్తున్నాయని తెలి పారు. సిఇ కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటుచేసి సర్కిల్ కార్యాలయాలు మంచిర్యాల, సిద్దిపేట, భువనగిరి, వికారాబాద్, పెద్దపల్లి, మహ బూబ్‌నగర్, వనపర్తి, సూర్య పేట, నిర్మల్, హైదరాబాద్, వరంగల్, మహబూబాబాద్‌లలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అదే విధంగా డివిజన్ కార్యా లయాలు గజ్వేల్, తాండూర్, ఇబ్రహీంపట్నం, హన్మకొండ, భూపాలపల్లి, దేవరకొండ, కోదాడ, కరీంనగర్, మేడ్చల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో ప్రారంభం కాబోతు న్నాయని తెలిపారు. కొత్త కార్యాలయా కోసం కింది స్థాయి అధికారులకు పదోన్నతి కల్పించామని, దీంతో ఎఇ స్థాయితోపాటు జూనియర్ అసిస్టెంట్ పోస్టులు 740 ఖాళీలు ఏర్పడినట్లు తెలిపారు. త్వరలోనే వీటిని భర్తీ చేస్తామని ఆయన ప్రకటించారు. ఉప్పల్‌లో ఉన్న మూడెకరాల స్థలంలో కొత్త భవనం నిర్మించి ఇక్కడే అన్ని కార్యాలయాలు ఉండేవిధంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్ఇ సురేష్‌చంద్రారెడ్డిని సీటులో కూర్చోబెట్టి అభినందించారు. కార్యక్రమంలో పంచాయితీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎ.జి. సంజీవరావు, చీఫ్ ఇంజనీర్ సీతారాములు, సూపరిండెంట్ ఇంజినీర్ ఎం.సురేష్ చంద్రారెడ్డి, ఎగ్జి క్యూటివ్ ఇంజినీర్ మోహన్ రావు, డిప్యూటీ ఇంజి నీర్ డి.గంగాధర్, అరుంధతి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


ఉప్పల్‌లో పంచాయతీరాజ్ ఎస్ఇ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తదితరులు

# పీపుల్స్‌మార్చ్ ప్రతిఅడుగు ప్రజావ్యతిరేక పాలనపై తిరుగుబాటు

## బిఆర్ఎస్, బిజెపిని ప్రజాక్షేత్రంలో ఎండగట్టిన భట్టి

## పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర పుస్తకం ఆవిష్కరించిన మాణిక్‌రావ్‌ఠాక్రే


శనివారం హైదరాబాద్‌లో సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క పాదయాత్ర డైరీ ఆవిష్కరించిన ఏఐసిసి జనరల్ సెక్రటరీ మాణిక్‌రావుఠాక్రే తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క పీపుల్స్‌మార్చ్‌లో వేసిన ప్రతి అడుగు బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పాలనపై తిరుగుబాటు అని రానున్న ఎన్నికల్లో ప్రజలను కదలించి ఆ రెండు పార్టీలకు గుణపాఠం నేర్పడానికి ఆయన పాదయాత్ర ఒక ముఖ్య కారణం అవుతుందని ఏఐసిసి జనరల్ సెక్రటరీ మాణిక్‌రావుఠాక్రే అన్నారు. శనివారం ఇందిరాభవన్‌లో సిఎల్‌పి నాయకులు బట్టి విక్రమార్క పాదయాత్ర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పుస్తకావిష్కరణ చేసిన అనంతరం ఠాక్రే మాట్లాడుతూ మండుటెండలను కూడా లెక్క చేయకుండా 110 రోజులు ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేశారని అన్నారు. భట్టీ చేసినది చాలా సహాసోపేతమైన యాత్ర అని తెలం గాణలో ఇంతకుముందు ఏ నాయకుడు ఇలా నడవలేదని ఆయన అన్నారు. భట్టీ వేసిన ప్రతి అడుగు కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహద పడుతుందని ఆయన చెప్పారు. ఎస్సీ, ఎస్టీ ఒబిసి పేదలతోపాటు అన్నివర్గాల ప్రజలను కలిసి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. సిఎల్‌పి నేత భట్టీ విక్రమార్క మాట్లాడుతూ తన పాదయాత్రకు పీపుల్స్‌మార్చ్‌గా నామకరణం చేసింది ప్రజాయుద్ధనౌక గద్దర్ అని గుర్తుచేసుకున్నారు. పీపుల్స్‌మార్చ్ ప్రజావ్యతిరేక విధానాలు అవలం బిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైన గడిల పాలనపైన తిరగబడి ప్రజలు నడుస్తున్న లాంగ్‌మార్చ్ యాత్రగా మారిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 2023-24లో అఖండ మెజార్టీ విజయం సాధించడం ఖాయమని అన్నారు.

పీపుల్స్ మార్చ్‌కు ఏఐసిసి ఇన్‌చార్జి మాణక్‌రావ్‌ఠాక్రే, ఏఐసిసి కార్యదర్శి రోహిత్‌చౌదరి, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, మాజీ పిసిసి వి.హనుమంతరావు, పొన్నాల లక్ష్మయ్య, ఉత్తమ్‌కుమారరెడ్డి అత్యధిక సహాయ సహకారాలు అందించారని ఆయన చెప్పారు. ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మాట్లాడుతూ భట్టి పాదయాత్ర 1300 కిమీ సాగిందని ఆయన వేసిన ప్రతి అడుగు ప్రజలను కాంగ్రెస్ అనుకూలంగా సమాయత్తం చేయడానికి వీలైందని అన్నారు. మాజీ పిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ సిఎల్‌పి నేత భట్టి పట్టువదలని విక్రమార్కుడు అని పాదయాత్రతో నిరూపిం చుకున్నారని ఆయన పాదయాత్ర వల్ల బిజెపి బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడే మార్గం ఏర్పాటైందని అన్నారు. కాళోజి నారాయణ జయంతి రోజున భట్టి పుస్తకాన్ని ఆవిష్కరించడం చారిత్రాత్మకంగా ఆయన పాదయాత్ర మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారెడ్డి, బలరామ్ నాయక్, సిరిసిల్ల రాజయ్య, చల్లనరసింహారెడ్డి, రోహిన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఎన్ఎస్ గేటు వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

# చంద్రబాబు అరెస్టుపై ఆగ్రహించిన తెలుగు తమ్ముళ్లు

## టిడిపి నేతల అరెస్టు, పోలీస్‌స్టేషన్లకు తరలింపు

**అనంతపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో** టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుని శనివారం తెల్లవారు జామున నంద్యాలలో సిఐడి పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో తెలుగు తమ్ముళ్లు ఆగ్రహావేశాలకు గురై నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. పలు చోట్ల రహదారుల దిగ్బంధనం, దిష్టిబొమ్మ దగ్ధం లాంటి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. పోలీసులు ముందస్తుగా మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర టీడీపీనేతలను ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం, గృహ నిర్బంధాలు చేయడం లాంటి సంఘటనలతో నిరసన కార్యక్రమాలను పోలీస్ యంత్రాంగం కట్టడి చేశారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పివికెకె కాలేజీలో గృహ నిర్బంధంలో ఉంటూ పోలీసుల కళ్లుగప్పి గోడ దూకి వాహనాల్లో వెళ్లి బుక్కపట్నంలో నిరసన కార్యక్రమానికి దిగారు. అక్కడ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. మాజీమంత్రి పరిటాల సునీత స్వగ్రామమైన వెంకటాపురం నుంచి బయల్దేరి వచ్చి జాతీయ రహదారిపై టీడీపీ నేతలతో కలిసి నిరసన కార్యక్రమాలకు దిగారు. పోలీసులు మాజీ మంత్రి పరిటాల సునీతను అరెస్టు చేసి ధర్మవరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌ను అనంతపురంలోని అరవింద్‌నగర్‌లో తమ నివాసం వద్ద ఉండగా పోలీసులు అరెస్టు చేసి త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరిని, ఇతర నాయకులను పోలీసులు అరెస్టు చేసి 4 టౌన్‌కు తరలించారు. అనంతపురం అర్బన్ బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీ, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ ఆదినారాయణ తదితరులను అనంతపురంలోని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. హిందూపురంలో టీడీపీ నాయకులు చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. గుత్తిలో టిడిపి సీనియర్‌నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి ఇతర నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ విధంగా గుంతకల్లు, కళ్యాణదుర్గం, ఉరవకొండ, రాయదుర్గం, కదిరి, పుట్టపర్తి, ధర్మవరం, పెనుకొండ తదితర ప్రాంతాల్లో టీడీపీ నేతలు నిరసన కార్యక్రమాలకు దిగారు. పోలీసులు నేతలను అరెస్టు చేయడం, లేదా గృహ నిర్బంధం లాంటి సంఘటనలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా నేతలు మాట్లాడుతూ.. తమ నేతచంద్రబాబు నాయుడుని సిఐడి పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని, రాజకీయంగా చంద్రబాబునాయుడుని ఎదుర్కొనలేక ఈ దారుణానికి పాల్పడ్డారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబునాయుడుపై కక్షసాధింపు చర్యలకు దిగిన వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సీఎం జగన్ విదేశాల్లో దాకు ఉకని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్ట్ చేయిస్తున్నాడని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుపై ఆమె తీవ్రంగా స్పందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా నేతలందరూ రోడ్డెక్కారు. పరిటాల సునీత కూడా వెంకటాపురం నుంచి ఎన్ఎస్ గేటు వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. టీడీపీ శ్రేణులు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. సునీతను ఆందోళన విరమించాలంటూ విజ్ఞప్తి చేశారు. అయితే తాము శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్నామటూ సునీత తెలిపారు. ఈ క్రమంలోపోలీసులు, టీడీపీ నేతల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. పోలీసులు బలవంతంగా సునీతను అరెస్టు చేసి ధర్మవరం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

# ఉద్యమాలే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ

- మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- వైభవంగా కాళోజీ 109వ జయంత్యుత్సవాలు, తెలంగాణ భాషా దినోత్సవం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** కర్ణాటకలో పుట్టినా తెలంగాణ గడ్డపై ఎదిగి కడదాకా జీవితాన్ని సాగించిన కాళోజీ నారాయణరావు తెలం గాణకు ద్రోహంచేస్తే పొలిమేరదాకా తరిమికొడ తామని, మనవాడే ద్రోహంచేస్తే ఇక్కడే పాతరేస్తామని గద్దించేగళంతో ఉద్యమాలే ఊపిరిగా జీవించి ప్రజాకవి అని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖ మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత కాళోజీ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడమే కాక తెలంగాణ రాష్ట్ర భాషా దినోత్సవంగా జరుపుకొంటున్నామని, ప్రతీయేటా సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో విశేష కృషిచేసిన ప్రముఖులను గుర్తించి కాళోజీ అవార్డుతో ఘనంగా సత్కరించుకోవడం జరుగుతుందని వివరించారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు 109వ జయం తి, తెలంగాణ రాష్ట్ర భాషా దినోత్సవం వేడుకలు రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. వి.శ్రీనివాస్‌గౌడ్ విశిష్ట అతిథి రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీ శాఖలమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, గౌరవ అతిథులు తెలంగాణ శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, జూలూరి గౌరీశంకర్, గెల్లు శ్రీనివాస్‌యాదవ్, దీపికారెడ్డి, డా. అయాచితం శ్రీధర్, మంత్రి శ్రీదేవి తదితరులతో కలిసి కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించి ప్రముఖకవి జయరాజ్‌ను ఘనంగా సత్కరించి కాళోజీ నారాయణ రావు అవార్డును, లక్షా వెయ్యి నూటపదహారు రూపా యల చెక్కును అందజేసి సాహిత్యరంగానికి అందించిన సేవలను కొనియాడారు. ముందుగా డా. మామిడి హరికృష్ణ స్వాగతోపన్యాసం చేయగా అనంతరం తలసాని శ్రీనివాసయాదవ్ కాళోజీ నారాయణరావు స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజాకవిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా తన జీవితాన్ని తెలంగాణ ప్రజలకే అంకితం చేశారని, 1992లో భారతదేశ అత్యున్నత పద్మవిభూషణ్ పురస్కారాన్ని పొందారని తెలిపారు. భౌతికంగా లేకపోయినా మరణించిన తర్వాత కూడా సదా ప్రజల మనస్సులో కలకాలం జీవించి ఉండేవారిలో కాళోజీ ఒకరని కొనియాడారు. ఆయన అవార్డును అందుకున్న జయరాజ్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.


కాళోజీ పురస్కారంతో జయరాజ్‌ను సత్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ప్రకాష్, ప్రభుత్వ సలహాదారు రమణాచారి, దేశపతి, మామిడి హరికృష్ణ, దీపికారెడ్డి, జూలూరి తదితరులు

# గణేశ నిమజ్జనంపై ఎలా ముందుకు వెళదాం?

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** ట్యాంక్‌బండ్‌లో గణేశ నిమజ్జనంపై ఈ ఏడాది కూడా ఇబ్బందులు తప్పేలా లేవు. గత ఏడాది చివరి వరకు ఉత్కంఠ నెల కొనడం, చివరకు ఆంక్షలతో హైకోర్టు ఒక్క ఏడాది కోసం అనుమతులు ఇవ్వడం తెలిసిందే. ఈ ఏడాది ఇదే విషయమై శుక్రవారం హైకోర్టులో జరిగిన విచారణపై ధర్మా సనం గత ఏడాది వున్న నిబంధనలే వర్తిస్తాయని పిఒపి విగ్రహాల నిమజ్జనానికి అనుమతి లేదని స్పష్టం చేయడంతో ఈ అంశంపై వివాదం రాజుకునే వీలుంది. కాగా దీనిపై ఎలా వ్యవహరించాలనే దానిపై పోలీసు, బల్దియా అధికారులు ఇప్పటి నుంచే మల్లగుల్లాలు పడుతున్నారు. మరోవైపు ఈ విషయంలో సర్కారు ముందుగానే మేల్కొని భారీ విగ్రహాలకు బదులు ఐదు నుంచి పది అడుగులలోపు వుండే మట్టి విగ్రహాలనే ఏర్పాటయ్యేలా చూసి వుంటే ఇప్పుడు సమస్యలు వుండేవి కాదని పర్యావరణవేత్తలు అంటున్నారు.

గణేశ విగ్రహాల నిమజ్జనంపై మరోసారి సర్కారీ విభాగాల అధికారులకు టెన్షన్ తప్పేలా లేదు. ట్యాంక్‌బండ్‌లో వినాయక విగ్రహాల నిమజ్జనం విషయంలో కొంత కాలంగా వివాదాలు తలెత్తడం, దీనిపై పర్యావరణవేత్తలు హైకోర్టులో పిటిషన్లు వేయడం, దీనికి ప్రతిగా సర్కారు కోర్టును ఆశ్రయించి అనమతులు పొందడం తెలిసిందే. అయితే ఇదంతా గత ఏడాదికి ముందువరకు సాఫీగా సాగినా 2021, 2022లో హైకోర్టు ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం విషయంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు కఠిన ఆంక్షలతో ఒక్క ఏడాదికి మాత్రమే అనుమతులు ఇవ్వడం విదితమే. వాస్తవానికి ట్యాంక్‌బండ్‌లో గణేష్ విగ్రహాల నిమజ్జనంపై వివాదం ఈ నాటిది కాదు. రెండు దశాబ్దాలుగా వివాదం కొనసాగుతోంది. ఒకప్పటితో పోలిస్తే ప్రస్తుతం ట్యాంక్‌బండ్‌కు నిమజ్జనం కోసం వస్తున్న భారీ విగ్రహాల సంఖ్య వేలల్లో వుంటోంది. ఒకప్పుడు వీటి సంఖ్య మహా అయితే వెయ్యి నుంచి రెండు వేల వరకు మాత్రమే వుండేవి. కానీ నేడు వీటి సంఖ్య 20 వేల వరకు వుంటోంది. ఇదే సమయంలో మధ్య తరహా విగ్రహాలు మరో 30 వేల వరకు వుంటున్నాయి. దీనికి తోడుగా చిన్నా చితక విగ్రహాలు మరో 50 వేలకు పైగానే వుంటున్నాయి. ఈ లెక్కన ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం అవుతున్న విగ్రహాల సంఖ్య లక్షకు పైగానే వుంటున్నాయని చెప్పాలి. ట్యాంక్‌బండ్‌కు నిమజ్జనం కోసం వచ్చే విగ్రహాలు శివారు ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాల నుంచి కూడా వస్తుండడం గమనార్హం. శివార్లలో ప్రతిష్టిస్తున్న భారీ విగ్రహాలను ట్యాంక్‌బండ్‌కు తేకుండానే సమీపంలోని మీర్ ఆలం చెరువుతో పాటు ఇతర చె రువుల్లో నిమజ్జనం చేసే వీలున్నా అనేకానేక కారణాల వల్ల వీటిని ట్యాంక్‌బండ్‌కు తీసుకువస్తున్నారు. దీంతో నిమజ్జనం రోజున ట్యాంక్‌బండ్ వద్ద తిరునాళ్ల జాతరను తలపించే విధంగా సందడి వుంటోంది. హైదరాబాద్, సికింద్రాబాద్‌ను ఒకటిచేసే అప్పర్ ట్యాంక్‌బండ్, లోయర్ ట్యాంక్‌బండ్ రహదారులను ఆ రోజున పూర్తిగా మూసి వేస్తుండడంతో సాధారణ ప్రజలు నానా ఇక్కట్లకు గురవుతున్నారు. ఇదే సమయంలో ఆయా ప్రాంతాల ప్రజలు పోటీపడి మరీ భారీ గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేస్తుం డడం రాను రాను ఎక్కువవుతోంది. ఈ విగ్రహాలను ఆయా ప్రాంతాల వారు ట్యాంక్‌బండ్‌లోనే నిమజ్జనం చేసేందుకు ఇష్టపడుతుండడం విశేషం. ఇలా జరగడానికి అనే క కారణాలు వున్నా ఎక్కడి విగ్రహాలను ఆయా ప్రాంతాలలోని చెరువులు కుంటలలోనే నిమజ్జనం చేసేలా అక్కడి ప్రజలను నాయకులు, పోలీసులు ఒప్పించలేక పోతు న్నారు. ఈ కారణాల వల్ల ట్యాంక్‌బండ్‌పై తాకిడి ప్రతీ ఏడాది పెరుగుతూనే వుంది. దీని కారణంగా ట్యాంక్‌బండ్ కలుషిత మవుతోందని పర్యావరణవేత్తలు అంటున్నారు. వాస్తవానికి ఒక్క గణేష్ విగ్రహాల కారణంగానే ట్యాంక్‌బండ్ కలుషితం అవడం లేదని అందరికి తెలిసిందే. శివార్లలోని పారిశ్రామికవాడల్లోగల పరిశ్రమల నుంచి వె లువడుతున్న కలుషిత జలాలు, పారిశ్రామిక వ్యర్థాలు నేరుగా ట్యాంక్‌బండ్‌లో కలుస్తున్నా దీనిని నివారించడంలో సర్కారు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేక పోవడం అతిపెద్ద వెలితిగా చెప్పాలి. ట్యాంక్‌బండ్‌లోకి వచ్చే కలుషిత జలాలను శుద్ధి చేసేందుకు ఎన్టీఆర్ మార్గ్‌లో ట్రీట్‌మెంట్ ప్లాంట్ వుండగా నెక్లెస్ రోడ్, సంజీవయ్య పార్క్ వద్ద పారిశ్రామిక వ్యర్థాలు, డ్రైనేజీ నీరు నేరుగా కలుస్తుండడం బహిరంగ రహస్యమే. ఈ కలుషిత జలాలను శుద్ధి చేసేందుకు ప్లాంట్ నిర్మించాలని చాలా కాల ంగా అనుకుంటున్నా ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. ఇలా ట్యాంక్‌బండ్ జలాలు కలుషితం కావడానికి అనేక కారణాలు వున్నా వినాయక విగ్రహాల వల్లే ఇదం తా జరుగుతుందని కొందరు చెబుతుండడాన్ని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి తప్పుపడుతోంది. ఈ విషయాన్ని సర్కారు హైకోర్టుకు మరోసారి విన్నవించి ఈ ఏడాది కూడా నిమజ్జనం సాఫీగా సాగేలా చూడాలని సమితి నిర్వాహకులు కోరుతున్నారు. ఈ యేడాది గణేశ ఉత్సవాలు ఈ నెల 18న మొదలుకానుండగా 28న నిమజ్జనం జరగనుంది. చాలాచోట్ల మండపాల ఏర్పాట్లు, విగ్రహాల తరలింపు కూడా మొదలయ్యాయి. ఈ క్రమంలో నిమజ్జనం విషయంలో గత యేడాది వున్నట్లుగానే ఆంక్షలు వుంటాయని హైకోర్టు వెల్లడించగా, వీటిని ఎవరైనా ఉల్లంఘించినట్లు ఆధారాలు చూపితే చర్యలు తీసుకుంటామని కూడా ధర్మాసనం పేర్కొంది. ట్యాంక్‌బండ్ వద్ద సర్కారీ విభాగాలు ఎలాంటి ఏర్పాట్లు చేయరాదని నిర్ణయించాయని సమాచారం. దీనిపై చివరి నిమిషంలో ఏమైనా జరిగితే అప్పుడు ఆలోచించాలని అధికారులు యోచిస్తున్నట్లు తెలిసింది.

> పిఒపి విగ్రహాల నిమజ్జనంపై హైకోర్టు ఆంక్షలు
> తదుపరి చర్యలపై పోలీసు, బల్దియా అధికారుల మల్లగుల్లాలు

### మధ్యేమార్గమే మేలంటున్న పర్యావరణవేత్తలు

కాగా ట్యాంక్‌బండ్‌లో వినాయక విగ్రహాల నిమజ్జనంపై హైకోర్టు ఆంక్షల నేపథ్యంలో సర్కారు మధ్యేమార్గం అనుసరించడం సబబని పర్యావరణ వేత్తలు అంటున్నారు. ఈసారి కూడా ఎలాగూ భారీవిగ్రహాలు ప్రతిష్టించనున్నందున హైకోర్టును ఒప్పించి ప్రత్యేక అనుమతులు పొంది నిమజ్జనం సాఫీగా సాగేలా చూడాలని వారు సర్కారును కోరుతున్నారు. అయితే వచ్చే యేడాది నుంచి కచ్చితంగా విగ్రహాల ఏర్పాటులో ఆంక్షలు విధించాలని, విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ లేకుండా చూడాలని, విగ్రహాల ఎత్తును తగ్గించేలా చూడాలని, ఎక్కడి విగ్రహాలు అక్కడే నిమజ్జనం అయ్యేలా చూడాలని పర్యావరణ వేత్తలు కోరుతున్నారు. ట్యాంక్‌బండ్‌కు విగ్రహాల రాకను పూర్తిగా తగ్గించాలని, ఇక్కడకు వచ్చే విగ్రహాలు మట్టివే వుండేలా ఆంక్షలు విధించాలని వారు కోరారు. ఇదే సమయంలో ట్యాంక్‌బండ్‌లో వస్తున్న కలుషిత జలాలను పూర్తిగా నివారించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# కూలికెళ్తూనే కెమిస్ట్రీలో పిహెచ్‌డి..

**ఆకలి కష్టపడటాన్ని అలవాటు చేస్తుంది. ఆలోచన బతకడాన్ని నేర్పిస్తుంది. లక్ష్యం జీవితాన్ని విజయ పథాన నడిపిస్తుంది. ఇందుకు నిలువెత్తు నిదర్శనం ఆమె.. దినసరి కూలీగా ఎండనకా, వాననకా చెమటోడ్చింది. చదువుపై ఉన్న ఆసక్తితో ఆహోరాత్రాలూ శ్రమించింది. ఉన్నతంగా నిలబడాలన్న తపనతో.. రసాయన శాస్త్రంలో పిహెచ్‌డి సాధించింది. ఇదంతా ఏదో సినిమా కథ కాదు.. సాకే భారతి జీవితం.**

అది అనంతపురం జిల్లా శింగనమల మండలం నాగులగుడ్డం అనే ఓ మారుమూల పల్లె. ఆ ఊరు చివర ఓ చిన్న రేకుల షెడ్డు ముందు పెద్ద ఎత్తున జనాలు. అందరి ముఖాల్లోనూ ఆశ్చర్యం. మరింత సంతోసం. ఎందుకా అని ఆరాతీస్తే నిత్యం తమతో పాటు కూలి పనులకొచ్చే భారతి డాక్టర్ అయ్యిందని సంబరపడిపోతున్నారు కొందరు. కోచింగ్‌లూ, అదనపు తరగతులు సాయం లేకుండా రసాయన శాస్త్రాన్ని ఔపోసన ఎలా పట్టిందని ఆశ్చర్యపోతున్నారు మరికొందరు. ఈ భావోద్వేగాలన్నీ శుభాకాంక్షలుగా వెల్లువెత్తిన క్రమంలోనూ ఆ చదువుల తల్లి భారతిలో అదే నిలకడ.

**రెండో సందర్భం:..** అది అనతపురం నగరంలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం. పిహెచ్‌డి పట్టా అందుకునవడానికి వేదిక మీదకు భర్త, కూతురుతో కలిసి వచ్చింది భారతి. పారగాన్ చెప్పులూ, ఓ సాద చీర కట్టుకొచ్చిన ఆమె ఆహార్యాన్ని చూసి వేదికమీది పెద్దలూ, అతిథుల ముఖాల్లోనూ ఒకటే ఆశ్చర్యం. పేదరికం లక్ష్యసాధనకు అడ్డంకి కాదని రుజువు చేస్తూ నడిచొస్తున్న ఆ చదువుల సరస్వతిని చూసి అబ్బుర పడిపోయారు. అయినా సరే, ఆమెలో ఇసుమంతైనా గర్వం కనిపించలేదు.

చిన్నప్పటి నుంచీ బాగా చదువుకోవాలనుకునేది భారతి. పదో తరగతి వరకూ శింగనమల ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్ పామిడి జూనియర్ కాలేజీలో పూర్తి చేసింది. తల్లిదండ్రులకు


భర్త, కుమార్తెతో సాకే భారతి

ముగ్గురాడపిల్లలు. వారిలో ఈమే పెద్దది. వీరందరి బాధ్యతల భారం, కుటుంబ ఆర్థిక స్థితి బాగోలేక మేనమామ శివప్రసాద్‌తో తనికి పెళ్లి చేశారు. భవిషత్తు గురించి ఎన్ని కలలున్నా.. ఆవిషయం భర్తకు చెప్పలేకపోయింది. అతడే ఆమె కోరికను అర్థం చేసుకున్నాడు. పై చదువులు చదివేందుకు ప్రోత్సాహం అందించాడు. భారతి కూడా తమ జీవితాలను బాగు చేసుకోవడానికి ఇదో అవకాశం అనుకుంది. భర్త ఆర్థిక పరిస్థితీ అంతంత మాత్రమే. అందుకే కొన్ని రోజులు కాలేజీకి వెళ్లూ, మరికొన్ని దినాలు కూలీపనులు చేస్తూనే అనంతపురం ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ, పిజి పూర్తి చేసింది. అప్పటికే తనకో కూతురు గాయత్రి. ఆ బిడ్డ ఆలనా పాలనా చూసుకుంటూనే చదువూ, పనులూ సమన్వయం చేసుకునేది. రోజూ రాత్రి పద్దుపోయే వరకూ, మళ్లీ కోడి కూయక ముందే లేచి పుస్తకాలతో కుస్తీ పట్టేది. కాలేజీకి వెళ్లాలంటే ఊరి నుంచి కనీసం 28కిలో మీటర్లు ప్రయాణించాలి. రవాణా, ఖర్చులు భరించలేని పరిస్థితి. అందుకే. ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని గార్లదిన్నె వరకూ నడిచి వెళ్లి అక్కడ బస్సెక్కేది. ఇన్ని కష్టాల మధ్యా భారతి డిగ్రీ, పిజి మంచి మార్కులతో పూర్తి చేసింది. అది చూసి భర్త, టీచర్లూ పిహెచ్‌డి దిశగా ఆలోచించమన్నారు. ప్రయత్నిస్తే ప్రొఫెసర్ డా. ఎంసిఎస్ దగ్గర బైనరీ మిక్చర్స్ అంశంపై పరిశోధనకు అవకాశం లభించింది. ఇందుకోసం వచ్చే ఉపకార వేతనం భారతికి కొంత సాయపడింది. అయినా తను కూలి పనులు మానలేదు. డాక్టరేట్ చేస్తే వర్సిటీ స్థాయిలో ఉద్యోగం అందుకోవచ్చు. అది మా జీవితాల్ని బాగు చేస్తుంది. నేను నేర్చుకున్న జ్ఞానాన్ని మరెంతో మందికి పంచొచ్చు. నేను సాధిస్తే అది మరెంతో మందికి ప్రేరణ కూడా కల్పిస్తుంది. ఇవన్నీ నన్ను నడిపించాయనే భారతి జీవిత పయనం స్ఫూర్తిదాయకం కదూ ! ❑



# మర్దనతో మరిన్ని లాభాలు..

**గోరువెచ్చని నూనెతో మాడుకు నెమ్మదిగా మర్దన చేసుకుంటుంటే ఎంత హాయిగా ఉంటుందో కదూ!**
ఈ విధంగా మర్దన చేసుకోవడం వల్ల కేవలం మాడుకు రక్తప్రసరణ సక్రమంగా జరగడమే కాకుండా జుట్టు ఎదుగుదల కూడా బాగుంటుంది. ఈ క్రమంలో మర్దన చేసుకోవడం వల్ల కలిగే ఇతర లాభాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకోవడం కూడా తప్పనిసరి. లేదంటే జుట్టు ఎదగడం కాదు కదా.. ఉన్న జుట్టు కూడా వూడిపోతుంది. అందుకే ఆ విలువైన సమాచారం తెలుసుకుందాం..

**కుదుళ్లకు పోషణ అందిస్తూ.**
**మాడుకు మర్దన** చేసేటప్పుడు ఉపయోగించే నూనె జుట్టుకు పోషణనందించే జోజోబా లేదా బాదం వంటిదైతే మంచిది. దీనివల్ల కుదుళ్లకు రక్తప్రసరణ సాఫీగా జరగడమే కాకుండా కురులకు పోషణ కూడా లభిస్తుంది. ఇలా తరచూ మర్దన చేయడం వల్ల జుట్టు ఎదుగుదల బాగుంటుంది.

**కురులు మెరిసేలా..** నూనెతో తరచూ మర్దన చేసుకోవడం వల్ల కురులు మిలమిలా మెరుస్తాయి. అలాగే ఒత్తుగా కూడా కనిపిస్తాయి. చివుర్లు చిట్లడం వంటి సమస్యలను సైతం దూరంగా ఉంచడంలోనూ మసాజ్ ఉపయోగపడుతుంది.

**చుండ్రు రానీయకుండా..** తరచూ మర్దన చేసుకోవడం ద్వారా తలలో చుండ్రు చేరకుండా జాగ్రత్తపడచ్చు. శిరోజాలు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా ప్రకాశవంతంగా మెరుస్తుంటాయి.

**ముఖం ప్రకాశవంతంగా...** ఏంటీ? తలకు మర్దన చేస్తే ముఖం ఎందుకు ప్రకాశవంతంగా కనిపిస్తుందాని ఆశ్చర్యపోతున్నారా? మాడుకు మృదువుగా మర్దన చేయడం వల్ల ఒత్తిడి తగ్గ రక్తప్రసరణ సక్రమంగా ఉంటుందని చెప్పుకున్నాం కదా! అలాగే తలకు మర్దన చేయడం వల్ల ముఖానికి కూడా రక్తప్రసరణ సవ్యంగా జరిగి మోము కాంతివంతంగా మారుతుంది.

**ఈ జాగ్రత్తలు ..**
- మర్దన చేసే క్రమంలో ఎక్కువ మొత్తంలో నూనె ఉపయోగించి, ఆ తర్వాత సరిగా శుభ్రం చేసుకోకపోతే తల జిడ్డుగా మారడమే కాదు. కేశ సంబంధిత సమస్యలను కూడా కొనితెచ్చుకున్నట్లు అవుతుంది.
- మర్దన చేసే క్రమంలో స్ట్రోక్స్ సరిగా ఇవ్వకపోతే తలనొప్పి వచ్చే అవకాశం ఉంటుంది.
- చేతివేళ్లతో మర్దన చేసుకుంటాం కాబట్టి వాటికి గోళ్ల లేకుండా జాగ్రత్తపడాలి. లేదంటే అవి మాడుకు గీసుకుపోయే అవకాశం ఉంటుంది.

తలకు మర్దన చేసుకున్న తర్వాత ముఖానికి కూడా కాస్త మృదువుగా మసాజ్ చేసుకుంటే మరిన్ని సత్ఫలితాలు పొందవచ్చు. ❑

# సులువుగా మెరిసిపోండి !



**పండగలు, వ్రతాలేవైనా మనకు మాత్రం పనులు ఉదయాన్నే మొదలవుతాయి. శ్రావణ మాసమంటే మనమూ లక్ష్మీదేవిలా పట్టుచీరలతో సిద్ధమవుతాం. అలసిన ముఖంతో ఏం అందంగా కనిపిస్తాం? ఈ సహజ చిట్కాలు పాటించండి. పేరంటం వేళకి కళకళలాడిపోవచ్చు.**

- టేబుల్ స్పూను కొబ్బరి నూనెకు పావు చెంచా చక్కెర కలిపి ముఖానికి పట్టించండి. కొద్దిసేపు మృదువుగా రుద్ది అయిదు నిమిషాలయ్యాక కడిగేస్తే సరి. మృతకణాలు తొలగి ముఖం మెరుస్తుంది.
- ముఖం కళ తప్పిందా? పచ్చి పాలల్లో దూదిని ముంచి ముఖాన్ని తుడవండి.ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో కడిగితే సరి. చర్మరంధ్రాల్లో పేరుకున్న మురికి పోవడమే కాదు. కావాల్సిన తేమ అంది. ముఖం నిగనిగలాడుతుంది.
- ముఖాన్ని శుభ్రం చేసుకొని, కాస్త తడిగా ఉన్నప్పుడే తేనెను పట్టించాలి. ఆపై కొద్దికొద్దిగా తడిచేసుకుంటూ ముఖాన్ని మృదువుగా రుద్దితే సరి. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు అలసిన చర్మాన్ని పునరుత్తేజం చేస్తుంది. బాగా పండిన బొప్పాయి ముక్కను కాస్త చిదిమి. దానిపై అరస్పూను తేనె వేసి ముఖమంతా రుద్దిలి. అయిదు నిమిషాలయ్యాక కడిగిన మెరిసే చర్మం మీ సొంతమవుతుంది.
- మేకప్‌తో ఎంత మాయ చేసినా అలసిన కళ్ల అందాన్ని తగ్గించేస్తాయి కదూ! మెత్తటి వస్త్రంలో ఐసు ముక్కను ఉంచి, కళ్లపై మృదువుగా అద్దాలి. చల్లని నీటిలో ముంచిన దూదిని కళ్లపై అయిదు నిమిషాలపాటు ఉంచినా మంచిదే ఆపై దోసిలిలో కొన్ని నీళ్లను పట్టి కళ్లను కొన్ని సెకన్లపాటు తెరచి ఉంచాలి. నిద్రలేమి కారణంగా కళ్లపై పడే ఒత్తిడి తగ్గుతుంది. కళ్ల ఉబ్బడం వంటివీ తగ్గి తిరిగి ఆరోగ్యంగా కనిపిస్తాయి. ❑

# అప్పటికప్పుడు చేసుకునే పచ్చళ్లు

**అప్పటికప్పుడు చేసుకునే ఇతర తాత్కాలిక పచ్చళ్ల తయారి తెలుసుకుందాం. అవి కూడా ఎప్పుడూ చేసుకునే టొమాటోలూ.. నిమ్మకాయలతో అనుకునేరు. కాస్త కొత్తగా క్యారెట్, క్యాలీఫ్లవర్, బీట్‌రూట్ వటి వాటతో చేసి చూద్దాం.**

## బీట్ రూట్ తో..



**కావల్సినవి:** బీట్‌రూట్-ఒకటి, ఉప్పు-తగినంత, కారం-అరకప్పు, ఆవపిండి-పావుకప్పు, నిమ్మరసం-ఆరుచెంచాలు, పసుపూ, నూనె-కప్పు, ఆవాలు-అరచెంచా, ఎండుమిర్చి-రెండు.

**తయారీ :** బీట్‌రూట్‌ని చిన్న ముక్కలుగా తరిగి అందులో నిమ్మరసం కలిపి పక్కనపెట్టుకోవాలి. ఇప్పుడు బాణలలో నూనె వేడిచేసి ఆవాలూ, ఎండుమిర్చీ వేయించి పొయ్యి కట్టేయాలి. అందులోనే తగినంత ఉప్పు, కారం, ఆవపిండీ వేసి నిమిషం అయ్యాక ఈ తాలింపునంతా బీట్‌రూట్ ముక్కలకు కలిపితే చాలు.

## క్యాబేజీతో..



**కావాల్సినవి :** క్యాబేజీ-చిన్న ముక్క, ఉప్పు-తగినంత, కారం-నాలుగు చెంచాలు, వెనిగర్-రెండు చెంచాలు, ఆవపిండి-మూడు చెంచాలు, ఆవాలు-అరచెంచా, ఎండుమిర్చీ-నాలుగు, వెల్లుల్లి రెబ్బలు-రెండు, పల్లీనూనె-కప్పు.

**తయారీ :** క్యాబేజీని సన్నగా తరిగి వెనిగర్ కలిపి పెట్టుకోవాలి. ఒక గిన్నెలో ఉప్పు, కారం, నూనె, ఆవ పిండి కలపాలి. ఇందులో వెల్లుల్లి తరుగు వేయాలి. వెనిగర్‌లో క్యాబేజీ పూరిన తర్వాత ఇందులో కలపాలి. దీనిపై ఆవాలూ, ఎండుమిర్చితో తాలింపు వేస్తే ఆ వేడికి క్యాబేజీబాగా మగ్గి మంచి రుచి వస్తుంది. ఇష్టమైన వారు పల్లిలు కూడా వేసుకోవచ్చు.

## దొండకాయతో..



**కావల్సినవి :** దొండకాయలు-ఎనిమిది, ఉప్పు-రెండు చెంచాలు, కారం-నాలుగు చెంచాలు, ఆవపిండి-రెండు చెంచాలు, పల్లీనూనె-పావుకప్పు, నిమ్మరసం-నాలుగు చెంచాలు, పసుపు-పావుచెంచా, ఆవాలు-అరచెంచా, ఎండు మిర్చి-రెండు, మెంతిపిండి-పావుచెంచా.

**తయారీ :** దొండకాయల్ని చిన్నముక్కలుగా తరిగి పసుపూ, నిమ్మరసం పట్టించి పక్కన పెట్టుకోవాలి. ఓ గిన్నెలో తగినంత ఉప్పు, కారం, ఆవపిండి, మెంతుపిండి ముప్పావువంతు నూనె వేసి అన్నింటినీ బాగా కలిపి పెట్టుకోవాలి. ఇందులో దొండకాయ ముక్కలు వేసి బాగా కలపాలి ఇప్పుడు మిగిలిన నూనెను వేడిచేసి ఆవాలూ, ఎండుమిర్చి వేయించి పచ్చడిపై వెయ్యాలి. ఇష్టమైన వాళ్లు ఆ తాలింపులో వెల్లుల్లీ వేసుకోవచ్చు.

## కూరగాయలతో..



**కావల్సినవి :** క్యారెట్, క్యాప్సికం, ఉల్లిపాయ-ఒకోకటి చొప్పున, క్యాబేజీ తరుగు-రెండు పెద్ద చెంచాలు, పచ్చిమిర్చి-ఐదు, వెల్లుల్లి తరుగు-పెద్ద చెంచా, ఆవనూనె-పావుకప్పు, ఉప్పు-తగినంత, ఆవపిండి-రెండు చెంచాలు, ఎండుమిర్చి మూడు-నిమ్మకాయ - ఒకట ఆవాలు -చెంచా.

**తయారీ :** క్యారెట్, క్యాప్సికం, ఉల్లిపాయని సన్నగా తరిగి ఈ ముక్కలకు క్యాబేజీ కూడా కలపాలి. వీటిపై ఆవపిండీ, తగినంత ఉప్పు మరోసారి కలపాలి తరవాత నిలువుగా తరిగిన పచ్చిమర్చి ముక్కలు వేయాలి. ఇప్పుడు బాణలిలో నూనె వేడిచేసి ఆవాలూ ఎండుమిర్చి వెలుల్లి ముక్కలు వేయించి. ఈ కూరముక్కలకు చివరగా నిమ్మరసం కలిపితే చాలు. ఇందులో పచ్చిమిర్చి వేస్తాం కాబట్టి కారం అవసరం లేదు.


## క్యాలీఫ్లవర్‌తో...



**కావల్సినవి :** క్యాలీఫ్లవర్ పువ్వులు-కప్పు, ఉప్పు-తగినంత, కారం-నాలుగు చెంచాలు, ఆవపిండి-చెంచా, నిమ్మరసం- రెండు చెంచాలు, నువ్వుల నూనె- అరగ్లాసు, మెంతిపిండి-చెంచా, ఇంగువ, పసుపు-చిటికెడు చొప్పున.

**తయారీ :** ఒక పాత్రలో క్యాలీఫ్లవర్ పువ్వులు తప్ప మిగిలిన పదార్థాలన్నీ తీసుకుని అన్నింటినీ బాగా కలపాలి. తరవాత కడిగి తడి పూర్తిగా ఆరిన క్యాలీఫ్లవర్ పువ్వులు వేయాలి. ఇందులో ఇంగువ ఉంటుంది కాట్టి.. అదనంగా తాలింపు వేయాల్సి అవసరం లేదు. ❑

### లి చిట్కా



నిమ్మ పండ్లు ఎక్కువ రోజులు నిల్వ ఉండాలంటే. అవి ఉంచిన కవర్లో తొడిమ తీసిన పచ్చిమిర్చి ఒకటి వేసి ఫ్రిడ్జ్‌లో పెట్టండి. ❑

# యేసు సర్వాధికారి

'నేను బ్రదుకు దినములన్నియు కృపాక్షేమములే నా వెంట వచ్చును. చిరకాలము యెహోవా మందిరములో నేను నివాసము చేసెదను' (23:6). ఇది దావీదు మహారాజు అనుభవం. నిజమే మనం జీవిస్తున్నాం అంటే అది దేవుడి కృపాక్షేమంతోనే. మన గొంతులో ఊపిరి ఉందంటే అనుదినం, అనుక్షణం దేవాదిదేవుడు మనల్ని జ్ఞాపకం చేసుకుంటున్నాడు. 'ఇశ్రాయేలును కాపాడువాడు కునుకడు నిద్రపోడు. యెహోవాయే నిన్ను కాపాడువాడు' (కీర్తన 121:4). 'నీకు అపాయమేమియు రాదు ఏ తెగులును నీ గుడారమును సమీపించదు' (కీర్తన 91:10). ఇలా మనల్ని కాపాడేందుకు దేవుడు అనేక వాగ్దానాలను బైబిల్‌లో పొందుపరిచాడు. దేవుడి వాక్యం చదివి, దాన్ని విశ్వసించడమే కాదు, ఆయన ప్రేమను నిత్యం అనుభవించే అనుభూతి కలిగి ఉండడమే గొప్ప ధన్యత. దేవుడు సృష్టికర్త, ఆయన గొప్పదేవుడు, ఆయన సర్వాంతరామి, సర్వశక్తిమంతుడు, సార్వభౌమాధికారం గలవాడు, అద్వితీయసత్తదేవుడు, సమస్త సృష్టి ఆయన ఆజ్ఞానుసారంగా నడుచుకుంటాయి. ఆయన గొప్ప దేవుడని అనుకోవడం కాదు, ఏదో మాటలతో చెప్పడం కాదు. ఆయన అసలు మనకు ఏమై ఉన్నాడు. మనం ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా ఆయన గొప్ప దేవాదిదేవుడు. 'రక్షకుడు'. నిజంగా యేసుక్రీస్తు మనకు రక్షకుడేనా? ఆయన రక్షణను రుచిచూడాలి. విశ్వాసంతో 'మారుమనసు' లేదా 'నూతన జీవితం' కలిగి ఉండాలి. అప్పుడే యేసుక్రీస్తు ఎంత గొప్ప కాపరో అర్థం చేసుకోగలం. మనల్ని ఎంతగా కనిపెట్టుకుని, కాపాడుతున్నాడో గ్రహించగలం. అందుకే దావీదు 'యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలిసికొనుడి' (కీర్తన 34:8) చెప్పాడు. గుడ్డిగా తనను విశ్వసించమని దేవుడు చెప్పడు. తన ప్రేమను, ఆశ్చర్యకార్యాలను అనుభవపూర్వకంగా తెలుసుకుని, తనవైపు తిరగమని చెబుతున్నాడు. దేవుడిని విశ్వసించిన తర్వాత లోకంతో రాజీపడి జీవించడం కాదుకానీ, ప్రత్యేకమైన జీవనవిధానాన్ని మనం కలిగి ఉండాలి. దేవుడి మందిరంపై ఆసక్తి కలిగి ఉండాలి, ఆయన సేవ పట్ల భారం ఉండాలి. మనకోసం ప్రాణం పెట్టిన దేవుడికి మనం ఏది చేసినా అది తక్కువే. ఏది చేసినా అది గొప్ప ధన్యతగా భావించాలి. అప్పుడే మనం అన్నివిషయాల్లోనూ దేవుడిని మహిమపరచగలం.



అంతర్వాణి

-పి.వాణిపుష్ప

# మనసు తేలికపరచుకోండి !

పంచుకోండి.. ఆలోచనైనా, బాధైనా మనలో చాలా మందికి లోపలే దాచుకోవడం అలవాటు. చెబితే ఏమనుకుంటారో, హేళన చేస్తారేమోననే భయం. కానీ మాట్లాడండి. చిన్నచూపు చూస్తారనిపిస్తే జనరల్ అంశంగా అయినా చర్చించండి.

**పెయింటింగ్ ..** అయ్యో నాకు రాదే! అనుకోకండి. పోటీలకేం వెళ్లడం లేదు. సరదాకి ప్రయత్నిస్తున్నారంతే తోచిందల్లా గీయండి ఇది మనసును అనవసర విషయాలవైపు వెళ్లకుండా ఆపుతుంది. మనసునూ ప్రశాంతంగా ఉంచడం మీరే గమనిస్తారు.

**ధ్యానం, సంగీతం..** వీటి గొప్పదనం ప్రయత్నిస్తేనే తెలుస్తుంది. తరచూ చేస్తోంటే మనసు తేలికవుతుంది. నచ్చిన సంగీతం వినొచ్చు. శాస్త్రీ యమే కావాల్సిన పని లేదు. అయితే విషాద గీతా లను మాత్రం వినొద్దు. హుషారైన, మనసును తేలికపరిచే సాహిత్యాలను ఎంచుకోవచ్చు. కాలూ కదిపితే ఇంకా మంచిది.

**స్వీయ శ్రద్ధ...** అందంగా కనిపించడమూ ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. ఇక్కడ ఉద్దేశం మేకప్ వేసుకోమని కాదు. స్కిన్ కేర్, డ్రెసింగ్ మీద దృష్టి పెట్టండి చిన్న చిన్న వ్యాయామాలు చేయండి. నడక, చిన్నచిన్న స్ట్రెచెస్ సరిపోతాయి.

**గార్డెనింగ్.. మానసికమే కాదు..** శారీరక సమస్యలకూ ఇది మంచి పరిష్కారం. తేలిగ్గా పెంచగలిగే మొక్కల్ని తెచ్చిపెట్టుకోండి. వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోండి. తేడా మీకే తెలుస్తుంది. ❑

# సూపర్‌ఫోర్‌కోసం పాక్ ఇండియా రెడీ



## నేడు కొలంబోలో భారత్,పాక్‌జట్ల మధ్య మ్యాచ్

**కొలంబో:** పాకిస్థాన్‌తో మరోసారి తలపడేందుకు భారత జట్టు రెడీ అవుతోంది.కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలోజరిగే సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో ఈరెండుదేశాలు పోటాపోటీగా తలపడనున్నాయి. గ్రూప్‌దశ మ్యాచ్‌లోచేసినట్లే పక్కాప్లాన్‌తో కోహ్లీని బుట్టలోవేసుకోవాలనిపాక్ టీమ్‌ప్లాన్‌చేస్తోంది. గొప్ప బ్యాటర్ అయినా కొత్త బంతిని ఎదుర్కొనడంలో తడబడతాడని కోహ్లీకూడా అంతేనని సాధ్యమైనంతగా క్రీజులోకి తీసుకురావాలని పాక్‌ప్లాన్‌చేస్తోంది. పవర్‌ప్లేలోనే ఆతడు ఔట్ అయ్యాడు. బంతి కొంచెం పాతది అయినా కూడా క్రీజులో కోహ్లీ నిదానంగా ఆడి రాణిస్తాడు. పేసర్లతోపాటు లెగ్‌స్పిన్నర్లను ఎదుర్కొనడంలో కోహ్లీ దిట్ట. ముఖ్యంగా వన్డేల్లోకుడిచేతి వాటం లెగ్‌బ్రేక్, ఎడమచేతివాటం చైనామన్ బైలర్లపై కోహ్లీ మంచి స్ట్రైకింగ్ ఉంది. కోహ్లీని ఇబ్బంది పెట్టాలని భావిస్తే పాక్‌జట్టు షాదాబ్‌ఖాన్‌ను దూరంగా ఉంచాల్సిందేనని చెపుతున్నారు. మొదటి మ్యాచ్‌కు వర్షం ఆటంకం కలిగించడంతో డెక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో ఓవర్లను కుదించి మొదటిపోరు నిర్వహించారు. ఆ మ్యాచ్‌లో భారత్ విజేతగా నిలిచింది. ఇపుడు రెండో మ్యాచ్‌లో ఎలాగైనా భారత్‌ను ఓడించాలన్న కసితో పాక్‌జట్టు ఉంది. ఇందు కోసమే తమ ప్రాక్టీస్‌ను కూడా మరింత పదునుపెడు తున్నారు. షాహీన్ అఫ్రిదితోపాటు మరికొందరుపేసర్లను రంగంలోకి దించుతున్నారు. లీగ్‌దశలో ఇరుజట్లమధ్యజరిగిన మ్యాచ్‌వర్షం కారణంగా రద్దుకావడంతో ఈసారి మ్యాచ్‌కు సైతం వర్షం ఆటంకం కలిగిస్తే రిజర్వుడేను ప్రకటించారు. మరుసటిరోజు ఆమ్యాచ్‌ను ఎక్కడ వదిలేసారో ఆ ఓవర్, ఆ పరుగుల సంఖ్యనుంచే మ్యాచ్‌నుప్రారంభించేందుకు ఇసాయి క్రికెట్‌కౌన్సిల్ నిర్ణయాన్ని ప్రకటించింది. దీనితో ఇపుడు సూపర్‌ఫోర్ మ్యాచ్‌పై భారత్‌పాక్ క్రికెట్‌ఫ్యాన్స్‌లో అత్యంత ఉత్కంఠ నెలకొంది.



## రెండుజట్లకోసం రిజర్వుడే అవమానం

### మాజీ పేసర్ వెంకటేశ్‌ప్రసాద్

**న్యూఢిల్లీ:** ఆసియాకప్‌లోభాగంగా ఈనెల 10వ తేదీ కొలంబో వేదికగా జరిగే భారత్ పాక్ మధ్య సూపర్‌ఫోర్‌మ్యాచ్‌కు రిజర్వుడే ఉన్నట్లు ఆసియా క్రికెట్‌కౌన్సిల్ వెల్లడించిన సంగతి తెలిసిందే. పదవ తేదీ మ్యాచ్ ఆడుతుండగా వర్షం అంత రాయం కలిగించి ఆటను నిలిపివేస్తే ఎన్ని ఓవర్లవద్దమ్యాచ్ ఆగిపోయిందో ఆమరుసటిరోజు అక్కడినుంచే మ్యాచ్ తిరిగి ప్రారంభం అవుతుందని ఆసియా క్రికెట్‌కౌన్సిల్ స్పష్టంచేసింది. అయితే సూపర్‌ఫోర్‌లో మరే మ్యాచ్‌కు రిజర్వుడే లేదని స్పష్టంచేసింది.

ఈ నిర్ణయంపై భారత మాజీ ఫాస్ట్‌బౌలర్ వెంకటేశ్‌ప్రసాద్ విమర్శించాడు.

నిర్వాహకులు కేవలం రెండుజట్లకోసం ప్రత్యేక నిబంధనలు రూపొందించి ఇతర జట్లను అవమానించారన్నాడు. ఇలా చేయడం అనైతికం సిగ్గుచేటు అని ఇలాంది దురుద్దేశ్యకరమైన ప్రణాళికలు విజయవంతం కావని వెంకటేశ్‌ప్రసాద్ ట్వీట్‌చేసాడు.

భారత్ పాక్ మ్యాచ్‌కు రిజర్వుడే కేటాయించడంపై శ్రీలంక బంగ్లాదేశ్ క్రికెట్‌బోర్డులు కూడా సంప్రదించాయి. తమతో సంప్రదింపులు జరిపి మేం అంగీకరించిన తర్వాతమాత్రమే ఎసిసి ఈనిర్ణయం తీసుకున్నదని తెలిపాయి.





## నెట్‌బౌలర్లుకావాలని నెదర్లాండ్స్ జట్టు ఆహ్వానం

**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్ నేపథ్యంలో భారత బౌలర్లకు భారీ డిమాండ్ వచ్చింది. భారత్‌లోజరిగే ఈమెగా టోర్నీకి సాధనకోసం భారత బౌలర్లకోసం పలు జట్లు ఆసక్తిచూపిస్తున్నాయి. మెగాటోర్నీల సాధనకోసం ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ లాంటి మేటిజట్లు ఆయా దేశాలకు చెందిన బౌలర్లను నెట్‌ప్రాక్టీస్‌కోసం ఉపయోగించుకోవడం ట్రెండ్‌గా మారింది. ఈక్రమంలోనే నెదర్లాండ్స్ జట్టు ఏకంగా నెట్‌ప్రాక్టీస్‌కోసం భారత బౌలర్లు కావాలని ప్రకటననే ఇచ్చింది. నెదర్లాండ్స్ జట్టు ఇప్పటికే తమ జట్టును ప్రకటించింది. సన్నాహకాలు మరింత మెరుగ్గా ఉండేందుకు భారత నెట్‌బౌలర్లతోనే ప్రాక్టీస్‌చేయాలన్న నిర్ణయానికివచ్చింది. 18 ఏళ్ల నిండినా భారత పౌరులు మంచి అనుభవం ఉన్నవారు కావాలని దరఖాస్తుతోపాటు ఒక ఓవర్ బౌలింగ్‌చేసిన విడియో అప్‌లోడ్‌చేయాలనిసూచించింది. అవి ఒరిజినల్ విడియోల ఉండాలని, కట్‌చేసి ఎడిట్‌చేసిన విడియోలను గుర్తించమని చెప్పింది. ఈనెల 17నాటికి విడియోలు పంపించాలన్నారు. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్‌చేయగల పేసర్ల 80 కిలోమీటర్ల వేగంతో బంతిని విసిరే స్పిననర్లకున రపాధాన్యం ఉంటుందని నెదర్లాండ్స్ క్రికెట్‌బోర్డు ట్వీట్‌చేసింది. కర్ణాటకలోని ఆలూరులో ఈనెల 20నుంచి 2ఇవరకూ నెదర్లాండ్స్ జట్టు ఐదురోజుల శిక్షణ శిబిరం నిర్వహిస్తోంది. నెదార్లండ్స్ దేశవాళీ ఆడే క్రికెట్లు తక్కువ కావడంతో నెట్‌బౌలర్లను తెచ్చుకోలేదు.

## సొంతగడ్డపై భారత్‌ను ఓడించడం అసాధ్యమే

### పాక్‌మాజీ పేసర్ షోయబ్ అక్తర్



**కరాచి:** భారత్ వేదికగా వచ్చేనెల ఐదునుంచి ప్రారంభం అవుతున్న వన్డేప్రపంచకప్‌పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. టోర్నీ టైటిల్‌ఫేవరేట్లలో పాకిస్థాన్‌కూడా ఒకటని పాక్ మాజీ పేసర్ షోయబ్‌అక్తర్ అనానడు. అయితే పాక్‌జట్టులో స్పిన్ విభాగం బలహీనంగా ఉందని, స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌లేని లోటు స్పష్టంగా కనిపిస్తోందన్నాడు. టీమిండియాను భారత్‌లో ఓడించడం అసాధ్యమన్నాడు. పాకిస్థాన్ స్పిన్‌విభాగం బలహీనంగా ఉంది. షాదాబ్‌ఖాన్ మంచి బౌలరే కాని, జట్టులోస్పిన్ బౌలింగ్‌చేసే ఆల్‌రౌండర్‌లేడు. రానున్న వన్డే ప్రపంచకప్‌లో టైటిల్‌ఫేవరేట్లలో పాక్ ఒకటి. ఆసియాకప్‌లోకూడా పాకిస్థాన్ ఫేవరేటే. నిజాయితీగా చెప్పాలంటే భారత్‌ను భారత్‌లో ఓడించడం దాదాపు అసాధ్యమనే చెప్పాలని, అలాగే భారత్‌లో పాకిస్థాన్‌ను ఓడించడంకూడా దాదాపు అంతేనని ఎందుకంటే రెండుజట్లలో మంచి పేస్ బౌలర్లు ఉన్నారు. టీమిండియా స్పిన్ విభాగంకూడా బలంగా ఉంది. రెండుజట్లు ఆత్మవిశ్వాసంతో ఉన్నాయని అన్నాడు. పాకిస్థాన్ బ్యాటింగ్ గతంలో బలహీనంగా ఉండేదని, ఇపుడు జట్టు బలమైన బ్యాటింగ్ లైనప్‌తో ఉందని వారిని ఔట్‌చేయడం తేలిక కాదనిషోయబ్ ఒక క్రీడా ఛానల్‌తోమాట్లాడుతూ చెప్పాడు. వన్డే ప్రపంచకప్‌లో భారత్ పాకిస్థాన్ జట్లు వచ్చేనెల 14వ తేదీ తలపడుతున్నాయి.

## వన్డే సెంచరీల్లో వార్నర్ రికార్డు



**బ్లోంఫోంటెయిన్(ఆఫ్రికా):** ఆస్ట్రేలియాస్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌తన బ్యాట్‌ను మరోసారిఝుళిపించాడు. బోమ్‌ఫోంటెయిన్ వేదికగా దక్షిణాఫ్రికాతో రెండో వన్డేలో వార్నర్ అద్భుత సెంచరీచేసాడు. ఈమ్యాచ్‌లో ఓవరాల్‌గా 93 బంతులు ఎదుర్కొని 12 ఫోర్లు, మూడు సిక్స్‌ల సాయంతో 106 పరుగులుచేసాడు. వార్నర్‌కు ఇది 20వ వన్డేసెంచరీ. ఓవరాల్‌గా వార్నర్‌కు ఇది 46వ అంతర్జాతీయ సెంచరీకావడం విశేషం. ఈమ్యాచ్‌లో సెంచరీచేసిన వార్నర్ అరుదైన ఘనత సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లోఓపెనర్‌గా అత్యధికసెంచరీలుచేసిన ఆటగాడిగా వార్నర్ రికార్డులకెక్కాడు. ఇప్పటివరకూ ఓపెనర్‌గా 46 సెంచరీలు వార్నర్ నమోదుచేసాడు. ఈ క్రమంలో భారత క్రికెట్ దిగ్గజం సచిన్‌టెండూల్కర్ 45 రికార్డును వార్నర్ బ్రేక్‌చేసాడు. ఓపెనర్‌గా ఆరువేల పరుగుల మైలురాయిని వార్నర్ అందుకున్నాడు. అతితక్కువ ఇన్నింగ్స్‌లో ఈ ఫీట్ అందుకున్న నాలుగో ఓపెనర్‌గా వార్నర్ నిలిచాడు. వార్నర్ 140 ఇన్నింగ్స్‌లో ఈ మైలురాయి చేరాడు. ఈ జాబితాలో టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ అగ్రస్థానంలో ఉన్నాడు.

## సంజూశాంసన్‌ను అవమానించిన బిసిసిఐ

### ఆసియాకప్‌నుంచి గెంటేసిందని ఫ్యాన్స్ ఫైర్



**న్యూఢిల్లీ:** సీనియర్‌క్రికెటర్ సంజూశాంసన్‌ను బిసిసిఐ ఘోరంగా అవమానించిందన్న విమర్శలు వెల్లువెతాయి. ఆసియాకప్‌లో సంజూసామ్సన్ బ్యాకప్ ప్లేయర్‌గా వచ్చాడు. కెఎల్‌రాహుల్ ఫిట్‌నెస్ సాధించి జ.ట్టుతో చేరడంతో సంజూను బిసిసిఐ ఇంటికి పంపింది. సంజూశాంసన్‌ను ఇలా ఉన్న పళంగా ఇంటికి పంపించడంపై ఆతడి ఫాన్స్ ఆగ్రహంతో ఉన్నారు. బిసిసిఐపై ఘాటు విమర్శలుచేస్తున్నారు. కెఎల్‌రాహుల్, సూర్యకుమార్‌యాదవ్‌లకంటే కూడా సంజూ ఎంతో బెటర్ అనిఅయినా ఆతడి కెరీర్‌తో ఆడుకుంటున్నారంటూ నెట్టింట పోస్టులు వెల్లువెత్తించారు. 13 వన్డేల్లో 390 పరుగులుచేసాడు. సగటు 55.71గా ఉంది. మూడు అర్థసెంచరీలున్నాయి. అదే సమయంలో సూర్యకుమార్‌యాదవ్ 26 వన్డేల్లో 511పరుగులుచేసాడు. సగటు కేవలం 24.33గా ఉంది. అయినా కూడా ఆసియాకప్‌తోపాటు వన్డేప్రపంచకప్‌కు ఎంపికచేసారు. ఎలాంటి ఫామ్‌చూపించని కెఎల్‌రాహుల్‌ను ఆసియాకప్, వన్డేప్రపంచకప్‌లకు ఎంపికచేసారు. ప్రస్తుతం రాహుల్‌ఫిట్‌నెస్ సమస్యలతోకూడా ఇబ్బందిపడుతున్నాడు. అయినా రాహుల్‌ను సూర్యకుమార్‌లను ప్రపంచకప్‌కు ఎంపికచేసిన బిసిసిఐ సంజూశాంసన్‌ను మాత్రం ఉన్నట్లుండి ఇండియాకు పంపించిందని ఆగ్రహావేశాలువ్యక్తంచేస్తున్నారు.

## భయపెడుతున్న ద్రవ్యోల్బణం..!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** దేశంలో పెరుగుతోన్న ద్రవ్యోల్బణం ఆందోళన కలిగిస్తోంది. ఆగస్టులో ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినప్పటికీ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అనుకున్నదాని కంటే ఎక్కువగానే ఉంది. ఆర్‌బిఐ ద్రవ్యోల్బణాన్ని 2 నుంచి 6శాతం మధ్య ఉంచాలని టార్గెట్ పెట్టుకుంది. సెప్టెంబరు 4-7తేదీల్లో 45 మంది ఆర్థికవేత్తల రాయిటర్స్ పోల్ అంచనా ప్రకారం వినియోగదారుల ధరల సూచిక ఆగస్టులో 7.00శాతం పెరిగింది. ఇది జులైలో 7.44 శాతంగా ఉంది. అంచనాలు 6.50 శాతం నుంచి 7.65శాతం మధ్య ఉన్నాయి. దాదాపు మూడింట రెండువంతుల ప్రతివాదులు ద్రవ్యోల్బణం 7.00శాతం లేదా అంతకంటే ఎక్కువ ఉండవచ్చని అంచనా వేశారు. భారతదేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం లేదా సిపిఐ జులైలో 15 నెలల గరిష్టస్థాయికి చేరుకుంది. ఆగస్టు నెల ద్రవ్యోల్బణం గణాంకాలను ప్రభుత్వం మంగళవారం విడుదల చేయనుంది. ప్రభుత్వ రాయితీల తర్వాత కూరగాయల ధరలు తగ్గడం, కొన్ని తృణధాన్యాల ఎగుమతులపై నిషేధం కారణంగా మొత్తం





ద్రవ్యోల్బణం బుట్టలో దాదాపు సగం ఆహార ధరలు ఉన్నందున ప్రధాన ద్రవ్యోల్బణాన్ని తగ్గించే అవకాశం ఉంది. అయితే పెరుగుతున్న ఇంధన ధరలు క్షీణతను పరిమితం చేసే అవకాశం ఉంది. రాయిటర్స్ సర్వే కూడా టోకు ధరల ద్రవ్యోల్బణం, నిర్మాత ధరలలో మార్పు, గత నెలలో 1.36శాతం క్షీణత తర్వాత ఆగస్టులో సంవత్సరానికి 0.60శాతం ఉండవచ్చు. దేశీయ ద్రవ్యోల్బణం కనీసం అక్టోబరు వరకు ఆర్‌బిఐ యొక్క లక్ష్య శ్రేణి ఎగువ పరిమితి కంటే ఎక్కువగా ఉంటుందని అంచనా వేసినప్పటికీ, 2025 నాటికి సెంట్రల్ బ్యాంకు 4శాతం మధ్యకాలిక లక్ష్యం కంటే ఇది ఎక్కువగా ఉంటుందని అంచనా వేశారు.

## యేడాదిలోనే మళ్లీ రూ.85వేలకు వెండి

**ముంబై, సెప్టెంబరు 9:** ఇటీవలి కాలంలో వెండి ధరలు ఎలా పతనం అయ్యాయో చూసే ఉంటారు. బంగారం ధరలకు మించి వెండి పడిపోయింది. సెప్టెంబరు నెలలో అసలు వెండి రేటు పెరిగిందే లేదు. వారం రోజుల్లో భారీగా పడి పోయింది. దీంతో ఒక్క సారిగా జీవన కాల గరిష్టాల నుంచి అందుబాటు ధరల్లోకి వచ్చింది. హైదరాబాద్ మార్కెట్లో చూస్తే వారం వ్యవధిలో 5 రోజులు పడిపోయి మరో రెండు రోజులు స్థిరంగా ఉంది. ఈ క్రమంలో కిలోపై ఏకంగా రూ.3200 దిగొచ్చింది. ఇక ఢిల్లీ మార్కెట్లో చూస్తే ఇంకా ఎక్కువగా తగ్గింది. 7 రోజుల వ్యవధిలో 6 రోజులు నేలచూపులు చూడగా, ఒక్కరోజు స్థిరంగా ఉంది. ఇక్కడ ఈ మధ్యకాలంలో కేజీ సిల్వర్ ఏకంగా రూ.3600 పడిపోవడం గమనించొచ్చు. ఆగస్టు 31న కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.80,700 వద్ద ఉండగా, ఇప్పుడు రూ.77,500కు చేరింది. ఇక జీవనకాల గరిష్ట విలువ ఈ యేడాది మేలో రూ.83,700 వద్ద నమోదైంది. అక్కడి నుంచి భారీగా పడిపోవడం మనం చూడొచ్చు. అక్కడి నుంచి చూస్తే దాదాపు 4 నెలల వ్యవధిలో ఏకంగా రూ.6వేల వరకు తగ్గింది. అయితే ఇంతలా పడిపోయిన వెండి ధర రానున్న కాలంలో మళ్లీ భారీ స్థాయిలో పెరుగుతుందని తెలుస్తోంది.



ఈ మేరకు ఒక నివేదిక అంచనా వేసింది. రానున్న 12 నెలల్లో సిల్వర్ రేటు ఏకంగా కిలోకు రూ.85వేల మార్కును చేరుతుందని తెలిపింది. 2023లో ఇండస్ట్రియల్ డిమాండ్ పెరుగుతుందన్న అంచనాల మధ్య సిల్వర్ ధరలు డీసెంట్ ర్యాలీ కనబరిచే అవకాశం ఉందని పేర్కొంది. ఇదే జరిగితే సామాన్యులకు వెండి కొనాలన్నా గగనమే అవుతుంది. ఈ యేడాది ఇప్పటికే తొలి 4 నెలల్లో వెండి ధరలు 11శాతం పెరిగాయి. రానున్న కొన్ని త్రైమాసికాల్లో వెండి ధరలు మరో 15శాతం పెరిగే అవకాశం ఉందని నిపుణులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే మరో సంవత్సరం వ్యవధిలో కేజీ సిల్వర్ ధర రూ.85వేలకు చేరుతుందని వెల్లడించింది. ప్రస్తుతం రూ.70,500ల వరకు పడిపోవచ్చని, తర్వాత మాత్రం వరుసగా పెరిగి రూ.85వేలకు చేరే అంచనాలున్నాయని వివరించింది.

## వాణిజ్యం

## కొరియర్ ద్వారా విదేశాలకు ఆభరణాల ఎగుమతి

**ముంబై, సెప్టెంబరు 9:** అంతర్జాతీయ వాణిజ్యాన్ని సులభతరం చేసే చొరవలో భాగంగా దేశీయ జెమ్ అండ్ జ్యుయెల్లరీ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ (జిజెఇపిసి) మొట్టమొదటి ఆభరణాల ఎగుమతులను ప్రారంభించింది. ముంబై నుంచి కొరియర్ ద్వారా దీన్ని మొదలుపెట్టింది. ఎయిరిండియా ద్వారా అమెరికాకు కేరట్‌లేన్ ప్లాట్‌ఫామ్ నుంచి మొదటి 4 ఆభరణాలను జిజెఇపిసి ఎగుమతి చేసింది. ఈ ఎగుమతి విలువ 1,000డాలర్లు అంటే మన కరెన్సీలో సుమారు రూ.83వేలు. కొరియర్ విధానంలో ఎగుమతులను ప్రకటించిన యేడాదిలోనే దీన్ని వేగంగా అమలు చేయడం ఆభరణాల రంగం వృద్ధిపై ప్రభుత్వ మద్దతును సూచిస్తుంది. కొరియర్ విధానంలో ఆభరణాల ఎగుమతులు కొత్త మార్కెట్లకు తలుపులు తెరుస్తుంది. అంతే కాకుండా విదేశాల్లోని రిటైల్ స్టోర్, వినియోగదారులను నేరుగా చేరుకునేందుకు వీలవుతుందని జిజెఇపిసి చైర్మన్ విపుల్ షా పేర్కొన్నారు. కొరియర్ ద్వారా ఆభరణాలను ఎగుమతి చేస్తే కార్గో విధానం కంటే 70 శాతం ఖర్చులు తగ్గించే అవకాశం ఉంది. తద్వారా దేశవ్యాప్తంగా అనేక ఆభరణాల వ్యాపారాలు ఇ-కామర్స్ రంగంలోకి ప్రవేశించేందుకు వీలు కల్పిస్తుందని చెప్పారు.



## సౌండ్ బాక్స్‌తో పేటిఎం కార్డు చెల్లింపులు

**ముంబై, సెప్టెంబరు 9:** మనదేశంలో యుపిఐ ఆధారిత పేమెంట్లు అధికంగా జరుగుతున్నాయి. వినియోగదారులు తమ ఫోన్ నుంచి క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా సులభంగా లావాదేవీలు చేసేస్తున్నారు. కరోనా తర్వాత పరిణామాల్లో ఈ వ్యవస్థ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అందులో పేటిఎం ప్రధాన పాత్ర పోషించింది. డిజిటల్ ఇండియా నినాదానికి ఆర్థిక లావాదేవీల పరంగా పేటిఎం తన వంతు పాత్రను సమర్థంగా పోషించింది. దీంతో మన చేతుల్లో చిల్లిగవ్వ లేకపోయినా, కేవలం ఫోన్ ఉండి, దానిలో ఫోన్ పే, గూగుల్ పే, పేటిఎం వంటి యాప్ ఉంటే చాలా ఎంచక్కా ఏది కావాలంటే అది కొనుగోలు చేసుకోవచ్చు. అయితే ఇప్పటి వరకూ ఈ తరహా లావాదేవీలు చేయాలంటే కేవలం పలు యాప్‌లద్వారా మాత్రమే సాధ్యమైంది. మీ బ్యాంకు అకౌంట్‌ను పేటిఎం వంటి వాటితో అనుసంధానించి, ఖాతాలోని నగదును వాడుకోవచ్చు. అయితే ఇకపై మన కార్డు ఆధారిత పేమెంట్లు కూడా చేసే విధంగా పేటిఎం సరికొత్త విధానాన్ని ఆవిష్కరించింది. ఇందుకోసం పేటిఎం కార్డు సౌండ్ బాక్స్‌ను లాంచ్ చేసింది. ఇప్పుడు ఎంచక్కా ఎటిఎం కార్డుతోనే మీరు లావాదేవీ పూర్తి చేయొచ్చు. దీనికి సంబంధించిన వివరాలు తెలుసుకుందాం..పేటిఎం తీసుకొచ్చిన ఈ కార్డు సౌండ్ బాక్స్ ద్వారా మీరు అన్ని ఎటిఎం కార్డులు అంటే వీసా, మాస్టర్‌కార్డ్, రూపేకార్డులతో లావాదేవీలు చేయొచ్చు. క్యూఆర్ కోడ్ ఆధారిత మొబైల్ చెల్లింపులకు అదనంగా ఈ ఫీచర్ వినియోగదారులు తమ కార్డును ఉపయోగించి పేమెంట్ పూర్తి చేయొచ్చు. ఇది యూజర్లతో పాటు వ్యాపారులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. పేటిఎం





సౌండ్ బాక్స్ గురించి అందరికీ తెలిసే ఉంటుంది. వ్యాపారుల వద్ద మనం చేసిన లావాదేవి వివరాలు వాయిస్ నోటిఫికేషన్ రూపంలో అక్కడ వినిపిస్తుంది. మీరు చేసిన చెల్లింపు విజయవంతం అయితే పేటిఎం పేమెంట్ ఆఫ్ రూపీస్ 100 అంటూ వినిపించే వాయిస్ ఉంటుంది. దీంతో ఫోన్ ఓపెన్ చేసి నగదు చెల్లింపు జరిగిందా లేదా అని తనిఖీ చేసుకోవాల్సిన అవసరం ఉండదు. ఇది సమయాన్ని ఆదా చేస్తుంది. వ్యాపారులకు చాలా ప్రయోజనకంగా ఉంటుంది. 2019లోనే పేటిఎం ఈ సౌండ్ బాక్స్‌ను తీసుకొచ్చింది. మన దేశంలో మొట్టమొదటిగా ఇలా ఆడియో నోటిఫికేషన్ వ్యవస్థను తీసుకొచ్చింది పేటిఎం సంస్థ.

## మహిళలకు రూ.3 లక్షలు వడ్డీలేని రుణం..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** తమ కాళ్ల మీద తాము నిలబడాలని, మంచి వ్యాపార ఆలోచనలు ఉన్న మహిళల సంఖ్య పెరుగుతోంది. అయితే చాలా మంది ఆర్థిక సహకారం కోసం ఇప్పటికీ ఎదురుచూస్తున్నారు. ఇలాంటి మహిళలు తప్పకుండా కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన నిరుద్యోగి పథకం గురించి తెలుసు కోవాల్సిందే.


దీనిని తొలుత కర్ణాటక ప్రభుత్వం ప్రవేశపెట్టింది. తర్వాత దేశవ్యాప్తంగా దీనిని కేంద్ర ప్రభుత్వం ఉమెన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కింద అందుబాటులోకి తీసుకొచ్చింది. స్కీమ్ కింద నిర్దేశించిన 88 రకాల వ్యాపారాల్లో దేనికోసమైనా మహిళలు రుణాన్ని పొందేందుకు వీలు ఉంటుంది. వితంతువులు, అంగవైకల్యం కలిగిన మహిళలకు మాత్రం ఎలాంటి రుణ పరిమితిని విధించలేదు. వారు ఈ పథకం కింద ఎలాంటి వడ్డీలేకుండా మహిళలకు రూ.3 లక్షల వరకు లోన్ పొందేందుకు కేంద్రం అవకాశాన్ని కల్పిస్తోంది. అయితే మిగిలిన వర్గాలకుచెందిన మహిళలకు మాత్రం 10-12 శాతం వడ్డీకి రుణాలను అందిస్తోంది. బ్యాంకులను బట్టి వడ్డీరేట్లలో మార్పులు ఉంటుండగా, వారి కుటుంబవార్షిక ఆదాయం ప్రకారం రుణ మొత్తంలో గరిష్టంగా 30శాతం వరకు సబ్సిడీని పొందుతారు. ఈ స్కీమ్ కింద సదరువ్యాపారంలో రాణించడానికి అవసరమైన శిక్షణను కూడా అందించడం జరుగుతుంది. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 48వేల మందికిపైగా మహిళలు స్కీమ్ కింద రుణాలను పొంది లబ్ధిని పొందారు. 18-55 యేళ్ల మధ్య మహిళలు ఈ రుణాన్ని పొందటానికి అర్హులు. వీరి కుటుంబ ఆదాయం యేడాదికి లక్షన్నర రూపాయలకు మించకూడదు. దరఖాస్తుకు ఆధార్, రేషన్ కార్డు, ఫోటోలు, బర్త్ సర్టిఫికెట్, కుల నివాస ధృవీకరణ పత్రాలు అవసరం ఉంటుంది.





## ఐపిఒకు 'సంహీ హోటల్స్'

**ముంబై, సెప్టెంబరు 9:** ఈ నెల 14న మార్కెట్లోకి ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ మద్దతుగల సంహీ హోటల్స్ ఐపిఒకు వస్తోంది. సెప్టెంబరు 14న పబ్లిక్ సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడుతోంది. యాంకర్ ఇన్వెస్టర్ల బిడ్డింగ్ కోసం ఐపిఒ సెప్టెంబరు 13న తెరవబడుతోంది. రిటైల్‌ఇన్వెస్టర్ల కోసం మూడు రోజుల పాటు అందుబాటులో ఉండనున్న ఐపిఒ సెప్టెంబర్ 18న ముగుస్తుంది. గురుగావ్ కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీ ప్రైస్ బ్యాండ్ ఇంకా ప్రకటించలేదు. అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం కంపెనీ ఐపిఒ నుంచి రూ.1,200 కోట్లు సమీకరించాలని నిర్ణయించింది. దీనికి ముందు కంపెనీ రూ.1000 కోట్లు సమీకరణను లక్ష్యంగా పెట్టుకుంది. సంహీ హోటల్స్ రూ.1,200 కోట్ల ఐపిఒలో తాజా ఈక్విటీ షేర్ల ఇష్యూతో పాటు ప్రస్తుత ఇన్వెస్టర్లకు చెందిన 1.35 కోట్ల ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్ (ఒఎఫ్ఎస్) కూడా ఉంటుందని వెల్లడైంది. ఒఎఫ్ఎస్‌లో బ్లూ చంద్ర ప్రైవేట్ లిమిటెడ్ 84.28 లక్షల ఈక్విటీ షేర్లు, గోల్డ్‌మన్ శాక్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ హోల్డింగ్స్ లిమిటెడ్ 49.31 లక్షల ఈక్విటీ షేర్లు, జిటిఐ కేపిటల్ ఆల్ఫా ప్రైవేట్ లిమిటెడ్ 1.4 లక్షల ఈక్విటీ షేర్లను విక్రయించనున్నాయి. 2019లో ఐపిఒకు అనుమతులు పొందినప్పటికీ, కంపెనీ దాదాపు ముందుకు తీసుకెళ్లలేదు. తాజా ఐపిఒ ద్వారా వచ్చే ఆదాయంలో రూ.750 కోట్లను రుణాల చెల్లింపులకు, కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించాలని కంపెనీ నిర్ణయించింది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.